ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

7-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 188, పేజీలు : 10+6 వెల : 6.50


**పాక్‌లో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్, 33 మంది మృతి** 5లో

**మూడోరోజు కొనసాగిన జ్ఞానవాపి సర్వే**

## మూగవోయిన విప్లవ శంఖం

### ప్రజా గాయకుడు

# గద్దర్ ఇక లేరు

### ఉద్యమగళంతో తెలుగునాట లక్షలాది యువజనులకు స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి

### నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగక సాగిన 'ప్రజాయుద్ధనౌక'

### నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్(77) ఇక లేరు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య విమల, ముగ్గురుపిల్లలు, సూర్యుడు, చంద్రుడు (2003లో అనారోగ్యంతో మరణించాడు), కూతురు వెన్నెల ఉన్నారు. జూలై 20న గద్దర్ గుండెపోటుతో ఆస్పత్రిలోచేరినట్లు వైద్యులు తెలి ≫2



సాహిత్యం, ఉద్యమం గద్దర్ ఊపిరి 6లో

# పరిశ్రమలకు పూర్తి అండ



### ఎంఎస్ఎంఇలకు ఆర్థిక చేయూత

### ప్రభుత్వ సేవలో 25% ఎంఎస్ఎంఇల ఉత్పత్తులు, సేవలు వినియోగం

### చిన్న పరిశ్రమలను ఆదుకొనేందుకు 'రీస్టార్ట్' ప్యాకేజీ: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న తరహా, మధ్య పరిశ్రమలు (ఎంఎస్ఎంఇలను)కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఇలకు పూర్తి ఆర్థిక చేయూతను ఇవ్వడం, మార్కెటింగ్ కల్పించడం ద్వారా మంచి గుర్తింపు ఇవ్వాలనుకుంటుంది. సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ యువతీ, యువకులు ఎక్కువ మంది ఆధారపడి ఉన్న ఎంఎస్ఇలను అభివృద్ధి చేసేందుకు వీలుగా వీటి ఉత్పత్తులకు ప్రభుత్వపర సహకారం అవసరమన్నారు. వీటి ఉత్పత్తుల వినియోగానికి ప్రభుత్వ రంగ సంస్థలన్ని తగిన రీతిలో స్పందించాలన్నారు. ఎంఎస్ఇలకు ప్రభుత్వ సంస్థలు, కార్పోరేట్ వ్యవస్థలనుంచి భారీగా రావాల్సిన బకాయిల చెల్లింపులో చొరవ చూపించాలన్నారు. ఈ పరిశ్రమల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఎపి మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ ప్రైజెస్ ఫెసిలిటేషన్ కౌన్సిల్ వాటి బకాయిల వసూళ్లలోను సహాయ పడుతుందన్నారు.ఈ కౌన్సిల్‌కు రూ.654 కోట్ల బకాయిలకు సంబంధించిన 534 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో 149 ఫిర్యాదులను పరిష్కరించారు. తద్వారా రూ.97 కోట్ల బకాయిలకు పరిష్కారించారు.385 కేసుల్లో 60 కేసులను ఈ నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో పరిష్కరించనున్నారు. కౌన్సిల్ ముందుకు కొత్తగా 65 కేసులు వచ్చాయి. మరో 78 కేసులు అర్బిట్రేషన్ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.

ఎక్కువ సమస్యలను ఇరు వర్గాలతో మాట్లాడటం ద్వారా పరిష్కారం చేస్తారు. సూక్ష్మ,చిన్న తరహా సంస్థలు ఆర్దిక ఇబ్బందులతో రుణాలను చెల్లించలేక ఎన్‌పీఎలుగా మారకుండా ఎంఎస్ఎంఇడి యాక్ట్ 2006 కింద ప్రభుత్వం కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఆర్దిక ఇబ్బందులతో రుణాలను చెల్లించలేక ఎన్‌పీఎలుగా మారకుండా ఎంఎస్ఎంఇడియాక్ట్ 2006 కింద ప్రభుత్వం ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు ≫2

### వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు, రేపు సిఎం జగన్

# పర్యటన

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల భారీవానలు,వరదలకు తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమ,మంగళవారాల్లో అంటే ఈనెల 7,8 తేదిల్లో సిఎం జగన్ పర్యటిస్తారు. అల్లూరి సీతారామరాజు,ఏలూరు,డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సీఎం జగన్ పర్యటిస్తారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజలతో ముఖ్యమం త్రి వైఎస్ జగన్ మాట్లాడతారు,7వ తేదిన ఆయన అల్లూరి జిల్లా కూనవరం, వీఆర్‌పురం వరద బాధితులతో సీఎం జగన్ సమావేశమవుతారు. రాత్రికి రాజమండ్రి ఆర్అండబి గెస్ట్ హౌస్‌లో అధికారులతో సీఎం జగన్ సమావేశం అవుతారు. ఈ నెల 8వ తేదిన కోనసీమ ≫2

# రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

### ● నీటి ప్రాజెక్టులు, రోడ్లు సర్వనాశనమయ్యాయి.. ● రాష్ట్రాభివృద్ధి దృష్టితో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి: మాజీ సిఎం చంద్రబాబు

**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో సాగునీరు నీటిని అందించేందుకు తాను పోరాటం చేస్తుంటే, అవగాహన లేని జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు అనే నా రక్తంతో నింపాలని చూస్తున్నాడని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సిఎం జగన్, వైఎస్సార్సీ పాలనపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టిడిపి వాస్తవాల చర్చావేదిక ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రంలోని కస్తూరిబా గార్డెన్స్‌లో నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఆయన వివరించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్న జగన్ ఆకృత్యాలపై ప్రజలందరూ తిరగబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది అని అన్నారు.

ఒక ప్రణాళికాబద్ధంగా భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం చేసిన ప్రతి ప్రణాళికను అవగాహన లేని జగన్ అధికారంలోకి వచ్చాక విధ్వంసం చేశాడని ఆగ్ర హంతో ప్రతి అంశాన్ని విపులంగా విశదీ కరించారు. ప్రభుత్వ విధివిధానాల వల్ల ≫12




# మల్లవల్లి రైతులకు పరిహారం చెల్లించండి

### పోలీసులు ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నారు: పవన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వ వహించడమే కాకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. మల్లవల్లి రైతులు తమ భూములకు నష్ట పరిహారం అడిగితే పోలీసులతో కొట్టించారన్నారు. రైతుల ఇళ్లలో చొరబడితే ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు. 2016లో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం ఇది.వారికి టిడిపి అండగా ఉండాలన్నారు.కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లివల్లి రైతుల సమస్యలపై తాను స్పందించి ఉద్యమిస్తానని వెలిపారు. 2016 పారిశ్రామికవాడ కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం 1,460 ఎకరాలను సేకరించింది.సాగుదారులకు ఎకరాకు ≫2



for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com for further details, connect on renault.co.in

*terms and conditions apply. *advantages up to ₹65 000/- for Kiger includes cash benefits up to ₹25 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹20 000/- on select versions. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st August 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM: RENAULT Srikakulam Mob: +91 8448481380. VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.

07-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:29 AM Page 1





ఒకే వేదికపై ఇద్దరు విప్లవగాయకులు గద్దర్, వంగపండు (ఫైల్)



సోనియాగాంధీనుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న గద్దర్ (ఫైల్)

# గద్దర్ ఇక లేరు

పారు. ఆగస్టు 3న గద్దర్‌కు బైపాస్ సర్జరీ చేయగా, కోలుకున్నట్లు కనిపించారు. అయితే ఊపిరితిత్తులు, యురినరీ సమస్యలతో గద్దర్ బాధపడుతుండటంతో ఆదివారం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించగా, మధ్యాహ్నం కన్నుమూశారు. గద్దర్‌గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్‌రావు ప్రముఖ విప్లవ కవి. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఎంతో కీలక పాత్ర పోషించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్. గద్దర్ మరణంతో సికింద్రాబాద్, అల్వాల్‌లోని భూదేవినగర్‌లోని ఆయన నివాసం వద్దకు బంధువులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో భూదేవినగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. అభిమానుల సందర్శనార్థం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహాన్ని ఉంచారు. ఆయన మృతిపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మహాబోధి విద్యాలయంలో నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు..**

సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం ఉంటుంది. ఆయన స్థాపించిన విద్యాలయం గ్రౌండ్‌లో అంత్యక్రియలు చేసేందుకు నిర్ణయించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అల్వాల్‌లోని గద్దర్ ఇంటిసమీపంలో ఉన్న మహాబోధి విద్యాలయం ఆవరణలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**ఐసీయూలోనూ పాటమ్మను వదలని ప్రజాగాయకుడు..**

ప్రజాగాయకుడు గద్దర్ తన స్వరంతో కోట్లాది మంది ప్రజల్లో చైతన్య జ్వాలను రగిల్చారు. చావుకు దగ్గరలో ఉన్నప్పుడు, చివరి క్షణాల్లో కూడా పాటను మాత్రం వదల్లేదు. అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో ఐసీయూలోనూ పాటలు పాడారని మీడియాకు చెబుతూ ఆయన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గద్దర్ సాహిత్యాన్ని, స్వరాన్ని ఎన్నటికీ మరువలేమని నెటిజన్లతో పాటు ప్రజా సంఘాలు, విప్లవకారులు, ఎమోహన్ అవుతున్నారు.

**తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంతాపం..**

తెలంగాణ తన అద్భుతమైన కవితా శైలి, నాయకత్వ పటిమతో చెరగని ముద్ర వేసిన ప్రముఖ కవి, ఉద్యమకారుడిని కోల్పోయిందని గవర్నర్ పేర్కొన్నారు.

**గద్దర్ మృతికి సిఎం కెసిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన ప్రజాగాయకుడు గద్దర్. తన పాటలతో పల్లెపల్లెనా తెలంగాణ భావజాలం వ్యాప్తి చేశారన్నారు. ఆటపాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యం రగిలించారని కొనియాడారు. ప్రజల హృదయాల్లో గద్దర్ ప్రజా యుద్ధనౌకగా నిలిచారని..ఆయన మరణంతో తెలంగాణ గొప్ప ప్రజాకవిని కోల్పోయిందన్నారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గద్దర్ మరణం చాలా బాధకరం: రాహుల్ గాంధీ**

'తెలంగాణ ప్రజాకవి, ప్రజాయుద్ధనౌక గద్దరన్న మరణం గురించి విని చాలా బాధపడ్డాను, తెలంగాణ ప్రజలపై ఆయనకున్న ప్రేమే అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసేలా చేసింది. ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగాలి.

**గద్దర్ మృతి బాధాకరం: ప్రియాంక గాంధీ**

గద్దర్ మృతికి ప్రియాంక గాంధీ ట్విటర్ వేదికగా సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అని ట్వీట్ చేశారు.

**మంత్రి కెటిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మరణం బాధాకరం అని మంత్రి కెటిఆర్ అన్నారు. గద్దర్ తన గళంతో కోట్ల ప్రజలను ఉత్తేజపరిచారని వివరించారు.తెలంగాణ పాటకు ప్రపంచ కీర్తి తెచ్చారు. ఆయన మృతి బాధించింది. ఆయన లేని లోటు పూడ్చలేనిది. ప్రజా కలలు వర్ధిల్లినంతకాలం ఆయన పేరు ఉంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

**తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు: పవన్ కల్యాణ్**

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ గద్దర్ మరణించారంటే నమ్మశక్యం కావడంలేదు. అస్వస్థతతో బాధపడుతున్న ఆయన్ను చూడటానికి కొద్ది రోజుల క్రితమే ఆసుపత్రికి వెళ్లాను. తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు, జాతీయ అంతర్జాతీయ విషయాల గురించి మాట్లాడుకున్నాం. 'మా భూమి' చిత్రంలో ఆయన గానం చేసిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చైతన్య గీతం అజరామరం' అని చెప్పారు.

**గద్దరన్న ఇక లేరన్న వార్త కలిచివేసింది: వైఎస్ షర్మిల**

ఇది అత్యంత విషాదభరితమైన వార్త. ప్రజా పోరాటాల మహా శిఖరం ఒరిగిపోయింది. మానవత్వం, త్యాగనిరతి, మహోన్నతమైన వ్యక్తిత్వం, ప్రజల గొంతు మూగబోయింది అని వైఎస్ షర్మిల అన్నారు.

**సోమవారం మధ్యాహ్నం వరకు ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం: సీతక్క**

ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహం సోమవారం మధ్యాహ్నం వరకు ఉంటుందని ఎమ్మెల్యే సీతక్క చెప్పారు. గద్దర్ అభిమానులు, ప్రజలు, గద్దర్ పార్థివ దేహాన్ని చూడలనుకుంటున్న వారు ఎల్బీ స్టేడియానికి రావచ్చునని సీతక్క చెప్పారు. సోమవారం గద్దర్ అంత్య క్రియలు జరుగుతాయి.

**ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది: ఆర్.నారాయణమూర్తి**

ఒక అన్నమయ్య పుట్టారు. దివంగతులయ్యారు. ఒక రామదాసు పుట్టారు. దివంగతులయ్యారు. ఒక పాల్ రబ్బన్ పుట్టారు. దివంగతులయ్యారు. ఒక గద్దర్ పుట్టారు. దివంగతులయ్యారు. ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది అన్నారు.



ఆదివారం ప్రజాగాయకుడు గద్దర్ మృతదేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్

# పరిహారం చెల్లించండి

రూ.7.50లక్షల పరిహారం చొప్పున ఇస్తానని నిర్ణయించింది.అయితే అప్పటి నుంచి అర్హులైన తమకు పరిహారం అందలేదంటూ అప్పటి నుంచి కొందరు రైతులు పోరాటాలె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారాహి విజయయాత్ర మూడవ దశకు సన్నద్ధమవుతున్న పవన్ కల్యాణ్ మల్లవల్లి పారిశ్రామికవాడలోని రైతులను పవన్ కల్యాణ్ ఆదివారం కలుసుకున్నారు. వారి సమస్యలను విన్నారు.సుదీర్ఘకాలం నుంచి తమ భూములకు నష్టపరిహారం అడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని రైతుల పవన్‌కు వివరించారు.ఈ విషయంలో తమకు గత ప్రభుత్వంగాని,ఇప్పటి ప్రభుత్వం నుంచిగాని సహకారం లేదన్నారు.అందుకు స్పందించిన పవన్ కల్యాణ్ ఈ విషయంలో తాను ప్రభుత్వంతో పోరాడతామన్నారు.భూములు తీసుకున్న ప్రభుత్వ న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.కులాలు,పార్టీ,ప్రాంతాల వారిగా రైతులను విడదీయలేమన్నారు.రైతుల్లో ఐక్యత లేకుంటే అనేక సమస్యలు వస్తాయన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చాక మల్లవల్లి రైతుల సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.రైతులపై దాడి చేసే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు.పరిస్థితులకు అనుగుణంగా పనిచేసే పోలీసులను తాను తప్పుపట్టనన్నారు.ప్రభుత్వం ఎమ్మెల్యేలు చెప్పినట్లే పోలీసులు వింటారన్నారు. మల్లవల్లి రైతులకు పరిహారం ఇచ్చే వరకు అండగా ఉంటామన్నారు. మల్లవల్లి రైతులపై పోలీసుల దౌర్జన్యం సరికాదన్నారు. గ్రామంలో నష్టపరిహారం కోసం అడిగిన రైతులను జైలుకు పంపి ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రభుత్వ అవసరాలకు ప్రజల నుంచి భూములు తీసుకోవచ్చునన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. మల్లవల్లి విషయంలో రైతులకు న్యాయం జరుగలేదు.పరిహారాన్ని కొందరు రైతులకే ఇచ్చారన్నారు.ఆ తరువాత రకరకాల కారణాలతో పరిహారం ఆపేసారన్నారు,వారికి జగన్ ప్రభుత్వం తక్షణం న్యాయం చేయాలన్నారు.వెంటనే బాధితులందరికి నష్ట పరిహారం అందించాలన్నారు.బెదిరించి రైతుల కనీస హక్కులను కాలరాయలేరన్నారు.ఈ విషయంలో తాము చాలా స్థిరంగా నిలిచి ప్రభుత్వంతో పోరాడతామన్నారు. రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఆ పరిస్థితి భవిష్యత్తులో ఉండదన్నారు.వచ్చే ఎన్నికలతో అరాచక శక్తులు అంతమవుతాయన్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికార లాంఛనాలతో నేడు గద్దర్ అంత్యక్రియలు

## సిఎస్ శాంతికుమారిని ఆదేశించిన తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** ప్రజాగాయకుడు,ప్రజాయుద్ధనౌక గద్దర్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజావాగ్గేయకారుడు గద్దర్ తెలంగాణ గర్వించే బిడ్డ అని సిఎం అన్నారు. జీవితాంతం చేసిన వారు చేసిన త్యాగాలు ప్రజా సేవకు గౌరవ సూచకంగా దివంగత గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సంబంధించిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. మరోవైపు ఎల్బీ స్టేడియానికి వెళ్లిన మంత్రి కెటిఆర్... గద్దర్ పార్థివ దేశానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా, గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు, కవులు,ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

# సిఎం జగన్ పర్యటన

జిల్లా ముమ్మిడివరం మండలం గురజాపు లంకలో పర్యటించనున్నారు.తానేలంక, రామాలయం పేటలో వరద బాధితులతో సీఎం జగన్ మాట్లాడతారు,అయినవిల్లి మండలం తోటరాముడి వారిపేట,కొండకుదురు సందర్శనకు సీఎం జగన్మోహనరెడ్డి వెళ్తారు.

# పరిశ్రమలకు పూర్తి అండ

చేసింది.ఈ అంశాలను అధికారులకు సిఎం జగన్ వివరిస్తూ రాష్ట్రంలో లక్షకుపైగా ఉన్న సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలను రక్షించుకోక పోతే నిరుద్యోగం గణనీయంగా పెరుగుతుందని అన్నారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ఎంఎస్ఎంఇలను ఆదుకునేందుకు రూ.1,110కోట్లు 'రీస్టార్ట్' ప్యాకేజీని అందిస్తున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు.దీని ద్వారా 10 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఎంఎస్ఎంఇల సమస్యలను పరిష్కరించే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు రంగంలో ఎక్కువ మందికి ఉపాధిని కల్పించేది ఎంఎస్ఎంఇలేనని ఈ సందర్భంగా సిఎం జగన్ అన్నారు. లాక్‌డౌన్ కారణంగా ఈ రంగం పూర్తిగా కుదేలైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.వీటిని ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు. ప్రతి పరిశ్రమకు తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు.వర్కింగ్ క్యాపిటల్ రుణాలు తక్కువ వడ్డీకి ఇప్పించేందుకు వీలుగా రూ.200కోట్లు కార్పస్ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఆరు నుండి ఎనిమిది శాతం వరకు వడ్డీ రుణాలను అందిస్తామన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి29 నాటికి ప్రామాణిక ఖాతాలు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఇలకు ఎటువంటి పూచీకత్తు లేకుండా అదనపు నిర్వాహణ మూలధనం పరిమితిని 20శాతానికి పెంచినట్లు వివరించారు.రుణ వత్తిడిలో వున్న ఎంఎస్ఎంఈలకు వాటి ఈక్విటీలో 15శాతంకు సమానంగా గరిష్టంగా రూ.75లక్షల వరకు బ్యాంకుల రుణాలను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఎంఎస్ఎంఈలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో సహా మొత్తం రూ.904.80కోట్లు మేరకు పారిశ్రామిక ప్రోత్సహకాలను మంజూరు చేసామన్నారు.ఇందులో తొలి విడుతగా రూ.450కోట్లు విడుదల చేసామన్నారు.ఈ డబ్బు చిన్న,చితక పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఇంకా ఏమీ చేస్తే ఈ పరిశ్రమలు నిలబడతాయనే విషయంలో ఆలోచించి ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.కరోనా సమయంలో ఈ పరిశ్రమలు మూతపడిన విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మూడు నెలలకు సంబంధించి ఫిక్స్‌డ్ ఛార్జీలు ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొత్తం దాదాపు రూ.188కోట్లు మాఫీ చేసామన్నారు.ఈ మొత్తం ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రా ష్ట్రంలో 97,428 పరిశ్రమలు రాష్ట్రంలో ఉండగా వాటి మీద 10లక్షల మందికి మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.అందులోను నాలుగు శాతం ఎస్సీ,ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు.ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం స్థూల,చిన్న.మధ్య తరహా పారి శ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం,ఎంఎస్ఎంఈల పట్ల ప్రత్యేక శ్రద్దను కనపర్చాలన్నారు.ఈ క్రమంలో ప్రతి జిల్లాలో మూడో జాయింట్ కలెక్టరుకు ఎంఎస్ఎంఈల బాధ్యతను అప్పగిస్తోందని తెలిపారు.జిల్లా ల్లో పరిశ్రమల అవసరాలు గుర్తించాలన్నారు ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల నుంచి ఉండే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.అందులోను నాలుగు శాతం ఎస్సీ,ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు.ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం స్థూక్ష్మ,చిన్న.మధ్య తరహా పారి శ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు.వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌళిక సదుపాయాలు అందజేయడంతోపాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు. సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్ళనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగతానికి ప్రభుత్వం అన్ని విధాల బాసటగా ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

7-8-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
షష్ఠి ఉ.10-53; రేవతి ఉ.07-53
వర్జ్యం తె.03-13 ల 04-45
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వాహన యోగం. ప్రయాణం చేస్తారు.

**వృషభం:** మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో వివాదాలు.

**కర్కాటకం:** వ్యాపారులకు యథాతథం. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** వ్యాపారులకు లాభం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు ప్రోత్సాహం.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సభ్యులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:06/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 784476
2nd Prize Rs.7000/- 68054
3rd Prize Rs.3500/-
03528 06951 13573 31473 32114
35915 48101 49249 84309 90088
4th Prize Rs.200/-
0119 2266 2504 2647 3360 4358 5113
5893 7316 7595
5th Prize Rs.100/-
0525 1197 1664 2253 3714 4119 4993
6885 7246 9915
6th Prize Rs.50/-
0186 1451 2895 4523 6686 7935 9372
0260 1571 2897 4852 6854 7997 9384
0439 1700 2913 4858 7080 8008 9406
0483 1735 3204 5037 7145 8079 9518
0719 1765 3224 5456 7149 8579 9677
0858 1789 3374 5653 7173 8634 9682
0959 1957 3516 5709 7319 8731 9708
0985 2040 3686 5888 7380 8803 9719
1070 2052 3738 6018 7404 8875 9946
1131 2077 4086 6065 7445 8892 9954
1134 2199 4162 6272 7532 8943
1311 2263 4167 6310 7596 9143
1346 2449 4189 6358 7681 9149
1365 2564 4330 6507 7837 9261
1405 2892 4506 6656 7858 9288

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 742472
2nd Prize Rs.7000/- 77845
3rd Prize Rs.3500/-
00785 11527 13525 17326 26848
35039 50729 56402 61499 69371
4th Prize Rs.200/-
0534 0555 0639 1423 2183 2638 3170
5540 7058 7588
5th Prize Rs.100/-
1599 1606 1666 1982 4082 4596 6106
7273 8107 9399
6th Prize Rs.50/-
0069 1694 2739 3854 5507 7041 8712
0203 1697 2742 3874 5660 7092 9080
0585 1702 2831 4044 5720 7136 9234
0597 1848 2963 4202 5772 7291 9350
0885 1909 3158 4291 5820 7361 9590
0900 1970 3187 4304 5872 7668 9691
0913 2125 3246 4341 5992 7709 9747
1036 2155 3255 4475 6022 7859 9787
1145 2208 3313 4738 6094 8004 9977
1169 2276 3366 4887 6113 8020 9997
1245 2284 3457 5057 6165 8044
1252 2308 3571 5168 6289 8272
1277 2383 3574 5255 6899 8362
1447 2540 3710 5314 6955 8363
1497 2731 3810 5398 6996 8682

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:06/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 536123
2nd Prize Rs.7000/- 29131
3rd Prize Rs.3500/-
31068 36865 56862 57950 59013
61111 66963 72236 81998 88150
4th Prize Rs.200/-
0488 0691 2336 2449 4651 5949 7534
8686 9025 9677
5th Prize Rs.100/-
0126 0545 0983 2081 3390 4345 6669
7264 9578 9873
6th Prize Rs.50/-
0130 1573 3023 4324 5924 7464 9035
0252 1794 3114 4503 5975 7491 9092
0360 1917 3285 4695 6092 7521 9227
0364 2049 3349 4737 6125 7571 9255
0584 2238 3367 4928 6181 7643 9398
0585 2293 3459 5029 6391 7655 9469
0586 2388 3558 5268 6422 7907 9529
0607 2435 3564 5273 6510 7935 9574
0629 2495 3574 5338 6774 7997 9637
0665 2683 3670 5525 6808 8070 9733
1020 2691 3738 5630 7014 8291
1057 2807 3791 5669 7046 8610
1207 2831 3869 5724 7406 8669
1301 2914 3905 5878 7427 8825
1354 2990 4000 5905 7438 8992

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 642291
2nd Prize Rs.7000/- 29812
3rd Prize Rs.3500/-
02737 06281 12624 12777 32311
36617 50143 71466 93379 94191
4th Prize Rs.200/-
0376 2042 3221 4025 4577 6292 7325
7899 9717 9776
5th Prize Rs.100/-
0617 1473 1526 1992 3732 5638 6603
8466 9669 9781
6th Prize Rs.50/-
0194 1300 2668 5016 6924 8297 9404
0196 1310 2680 5035 6999 8309 9445
0231 1360 2683 5057 7004 8327 9542
0245 1741 2807 5375 7051 8370 9613
0330 1770 3268 5511 7172 8418 9696
0412 1820 3302 5545 7193 8742 9708
0481 1895 3474 5647 7318 8816 9712
0510 2009 3542 5967 7326 8834 9837
0638 2378 3612 6141 7402 9083 9862
0662 2389 3635 6512 7429 9087 9958
0774 2402 3905 6615 7600 9101
0819 2435 4116 6708 7850 9182
1056 2568 4331 6726 7882 9209
1144 2573 4493 6864 8246 9239
1297 2608 4631 6899 8264 9261

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:06/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 777667
2nd Prize Rs.7000/- 74027
3rd Prize Rs.3500/-
15394 29888 29987 30980 33347
36502 38542 57640 60718 65717
4th Prize Rs.200/-
1173 2026 3131 5366 6086 7087 7599
8733 8907 8916
5th Prize Rs.100/-
0939 2292 2509 4988 5789 5806 6298
6609 7501 8030
6th Prize Rs.50/-
0121 1707 2755 3767 4850 6698 8801
0238 1744 2781 3818 4919 6723 8934
0281 1763 2812 3833 5170 6805 9225
0354 1946 2836 3928 5190 6884 9227
0475 1964 2837 3935 5313 7160 9240
0567 2161 2850 3943 5321 7325 9327
0623 2268 2980 3971 5337 7601 9351
0660 2283 3100 4051 5595 7797 9446
0676 2286 3185 4097 5682 7830 9658
0716 2354 3190 4268 5712 7845 9736
0973 2376 3214 4288 5780 7914
1106 2431 3369 4366 5914 7932
1197 2441 3394 4389 6374 8146
1318 2610 3548 4502 6398 8275
1441 2682 3716 4598 6501 8568

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 479865
2nd Prize Rs.7000/- 14853
3rd Prize Rs.3500/-
20704 21719 35063 35793 44623
45009 59318 66848 73467 75368
4th Prize Rs.200/-
2221 2750 2942 4446 5285 6060 6855
8379 8497 9618
5th Prize Rs.100/-
0743 1849 3119 3926 4802 5663 6873
7453 8599 9319
6th Prize Rs.50/-
0157 1834 3800 5572 6339 7989 9231
0422 2074 3836 5628 6660 8072 9245
0455 2626 4018 5701 6825 8129 9343
0492 2728 4090 5730 6842 8206 9508
0712 2745 4133 5733 7104 8496 9567
0759 2993 4464 5780 7262 8586 9627
0769 3169 4638 5794 7266 8626 9649
0959 3220 4730 5813 7385 8730 9715
1035 3237 4752 5903 7582 8741 9765
1064 3327 4768 5920 7637 8949 9900
1425 3406 4989 5991 7699 8959
1475 3471 5050 6054 7788 9016
1717 3544 5079 6105 7800 9141
1792 3638 5173 6132 7847 9177
1810 3722 5395 6250 7870 9219

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:06/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 168741
2nd Prize Rs.7000/- 78729
3rd Prize Rs.3500/-
02831 13443 18762 22224 27503
33748 62013 62880 78454 92179
4th Prize Rs.200/-
0279 0960 4460 5422 5488 7514 9064
9312 9658 9775
5th Prize Rs.100/-
0027 0344 1407 1486 5466 5703 6537
6883 7185 7187
6th Prize Rs.50/-
0173 1950 2870 4419 6020 6978 8503
0199 1999 2923 4423 6050 7229 8557
0220 2022 2994 4822 6077 7230 8575
0665 2057 3065 4849 6090 7295 8666
0748 2165 3112 4854 6150 7345 8699
0787 2178 3120 4873 6221 7355 8797
0852 2266 3377 4983 6282 7410 9060
1005 2315 3604 5060 6316 7979 9131
1014 2454 3746 5376 6365 8042 9611
1198 2489 3957 5449 6464 8063 9759
1249 2534 4062 5590 6466 8113
1361 2554 4072 5736 6733 8157
1377 2650 4168 5790 6770 8440
1481 2669 4373 5896 6806 8455
1553 2862 4408 5938 6907 8471

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 454379
2nd Prize Rs.7000/- 11239
3rd Prize Rs.3500/-
10238 20202 43017 45421 48335
55678 78071 80275 82359 87148
4th Prize Rs.200/-
0954 1826 1914 2856 6659 8065 8766
8873 9497 9813
5th Prize Rs.100/-
1719 2539 3173 5716 7273 7578 7913
7960 8432 9641
6th Prize Rs.50/-
0143 1708 3383 5087 6243 7380 9057
0177 1815 3418 5088 6251 7505 9340
0295 1835 3497 5141 6300 7565 9374
0491 2075 3640 5502 6551 7701 9720
0521 2166 3678 5541 6577 7806 9731
0696 2202 4041 5605 6770 7826 9742
0708 2491 4330 5641 6958 7867 9751
1068 2602 4486 5670 7125 8047 9752
1184 2668 4544 5677 7175 8144 9887
1235 2983 4714 5723 7191 8445 9910
1316 2999 4811 5817 7192 8587
1404 3182 4840 6038 7245 8695
1514 3257 4978 6060 7294 8727
1521 3312 5018 6210 7298 8853
1622 3348 5033 6224 7326 8854

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:06/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 83426
3rd Prize Rs.3500/-
14978 15352 17355 17987 22570
39120 48726 63168 67702 92066
4th Prize Rs.200/-
2513 3324 4453 4570 4725 4912 6510
8382 9074 9539
5th Prize Rs.100/-
0388 0736 1484 1836 4301 4779 6003
6294 8717 8808
6th Prize Rs.50/-
0165 1317 2974 4504 6241 7150 8711
0169 1339 2980 4895 6274 7271 8747
0190 1430 3233 4902 6290 7283 8749
0366 1469 3357 5042 6390 7400 8853
0527 1768 3373 5065 6428 7525 9023
0530 1922 3434 5157 6440 7563 9062
0602 1970 3442 5307 6468 7622 9149
0649 2072 3543 5478 6480 7686 9283
0651 2087 3643 5527 6566 8191 9289
0734 2210 3829 5783 6678 8333 9342
0765 2431 3980 5792 6700 8401
0770 2579 4102 6000 6788 8493
0853 2678 4174 6029 6917 8581
0862 2788 4188 6042 6945 8690
1004 2946 4214 6141 7025 8696

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 243323
2nd Prize Rs.7000/- 67949
3rd Prize Rs.3500/-
03464 28477 34332 38802 49995
51781 60965 63505 75749 86177
4th Prize Rs.200/-
2162 2396 3701 3756 4266 4505 8197
8825 8856 8996
5th Prize Rs.100/-
3072 3234 3736 4711 5333 6155 6590
8140 8369 8639
6th Prize Rs.50/-
0039 1291 2838 4606 5865 7753 9161
0065 1367 3224 4754 5868 7821 9191
0070 1445 3413 4847 5919 7834 9287
0265 1449 3463 4907 6002 7978 9362
0305 1512 3627 4939 6122 8110 9400
0398 1808 3647 5099 6139 8179 9455
0421 1813 3692 5246 6258 8235 9590
0490 2186 3837 5255 6314 8568 9610
0686 2394 3869 5309 6344 8730 9671
0837 2422 3999 5377 6914 8790 9973
0877 2526 4045 5450 6972 8844
1014 2709 4122 5468 6973 8897
1035 2738 4314 5584 7014 8957
1090 2770 4395 5622 7071 9054
1221 2787 4477 5696 7367 9130

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:06/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 436182
2nd Prize Rs.7000/- 71820
3rd Prize Rs.3500/-
14369 25558 36746 47379 58643
69174 69703 71444 82509 93246
4th Prize Rs.200/-
2371 2813 2838 2971 4297 5004 6055
6888 7703 9222
5th Prize Rs.100/-
3242 3463 5041 5445 6978 8536 9303
9305 9400 9809
6th Prize Rs.50/-
0009 0969 2298 4217 5950 8265 9288
0117 1062 2395 4218 5957 8329 9313
0177 1076 2398 4313 6358 8393 9335
0179 1140 2412 4342 6479 8444 9439
0248 1169 2559 4642 6892 8512 9480
0253 1218 3036 4644 6952 8589 9601
0304 1389 3131 4863 7089 8592 9684
0347 1549 3143 5067 7240 8598 9702
0596 1685 3192 5282 7290 9024 9830
0609 1689 3294 5627 7371 9027 9956
0746 2115 3346 5637 7415 9038
0786 2118 3397 5658 7760 9065
0810 2119 3494 5665 7894 9092
0908 2229 3685 5766 7900 9218
0966 2261 3859 5830 8197 9247

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 681707
2nd Prize Rs.7000/- 24928
3rd Prize Rs.3500/-
13360 24151 35908 46450 57303
57828 68257 79305 79957 92276
4th Prize Rs.200/-
1367 1611 1709 2210 3702 5795 6775
7920 8555 9714
5th Prize Rs.100/-
0657 0742 1778 2540 2828 3470 5341
8321 9404 9907
6th Prize Rs.50/-
0128 1271 3194 5023 6525 7875 9070
0241 1580 3229 5137 6581 7877 9145
0251 1702 3614 5174 6591 7948 9173
0276 1725 3674 5180 6623 8201 9370
0298 1770 3759 5288 6716 8262 9399
0428 1911 4133 5405 6798 8289 9718
0448 1953 4270 5577 7305 8348 9779
0531 1960 4275 5853 7329 8385 9830
0549 2080 4497 5877 7386 8476 9859
0658 2284 4732 6004 7450 8591 9984
0881 2486 4747 6302 7511 8695
0915 2504 4854 6328 7561 8711
1091 2644 4864 6356 7601 8716
1143 2843 4993 6481 7627 8851
1240 2905 5005 6507 7643 9038

07-08Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:29 AM Page 1



# నాలుగేళ్ల పాలనతో సుబ్బారెడ్డి సంతృప్తి!



బోర్డు సమావేశం (ఫైల్)

## దేవుని సేవకుడిగా భక్తులకు మెరుగైన సేవలు

## నేడు టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య భక్తులకు సంతృప్తికర సేవలందించడమే తమ ధర్మకర్తలమండలి ప్రాధాన్యత అని తొలిసారి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన వైవి సుబ్బారెడ్డి ఆ దిశగా నాలుగేళ్ల పాలన సంతృప్తికరంగా పూర్తి చేశారు. పలు దఫాలుగా జరిగిన బోర్డు సమావేశంలో ఎన్నో కీలక అంశాలు తీర్మానించి ఆమోదం తెలిపారు. ప్రధానంగా విఐపి బ్రేక్ దర్శనాల్లో అమలుచేసిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 సాధా రణ బ్రేక్ దర్శనాలను ఒక్క తీర్మానంతో రద్దుచేశారు. ఆ స్థానంలో ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం తరువాత మిగిలిన బ్రేక్ దర్శనాలను అందరికీ ఒకే విధానం అమలుచేసి భక్తుల మన్ననలు అందుకున్నారు. ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల ఇళ్ల స్థలాల కేటాయింపు, భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పన, సామాన్యభక్తులకు సంతృప్తికర, వీలైనంత వరకు త్వరగా సర్వదర్శనం చేయించడం వంటివి అమలుచేశారు. ఇంకా సామాన్యభక్తులు ఇష్టదైవాన్ని మరింత దగ్గరగావీక్షించే అవకాశం ఉన్న ఆర్జితసేవల ధరలను పెంచాలనే యోచన చేసినా చివరకు భారం మోపకుండా విరమించుకున్నారు. ఏడుకొండలవాడి దర్శనాల్లో ఒక్కో దర్శనానికి ఒక్కో తరహాలో ఉన్న లడ్డూప్రసాదాల వితరణ తేడాలను రద్దుచేసి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందించే విధానం అమలుచేశారు. అయితే ఆర్జితసేవలకు హాజరైన గృహస్థ భక్తులకు అప్పటి వరకు అందించే ప్రసాదాలు పెద్దలడ్డూ, పెద్దవడ,వడ, జిలేబీ వంటి వాటిని సామాన్య భక్తులకు మరింత ప్రియంగా మార్చేశారు. ఇక ముఖ్యంగా తిరుపతి,తిరుమల వాసులకు తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వతంగా బాలాజీరిజర్వాయర్ నిర్మాణం పనులు గత ప్రభుత్వం చేపట్టినా ఆ తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం దీనిపై దృష్టి పెట్టలేదు. గత నాలుగేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో తిరుమలలో ఐదు ప్రధాన జలాశయాలు నీటితో కలకళలాడుతున్నాయి. భక్తులకు నీటి కొరత లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో బాలాజీరిజర్వాయర్ పనులుకు బ్రేక్ పడింది. ఇక మరో ముఖ్యమైన కడపజిల్లా వాసుల చిరకాలం వాంఛగా ఉన్న అన్నమయ్యకాలిబాట (రాజంపేట నుంచి తిరుమలకు పార్వేటమండపం వరకు అటవీమార్గం )అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినా ఆచరణకు నోచుకోలేదు.

శ్రీవాణి ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి తెలుగురాష్ట్రాల్లోనేగాక ఇతరరాష్ట్రాల్లోనూ నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడ్డ ఆలయాల జీర్ణోద్ధారణ పనులు , ఆలయాల ధూపదీపనైవేద్యాలకు నిధులు వ్యయం చేయడం వంటి అభినందించదగిన కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణమస్తు కార్యక్రమం చేపట్టేందుకు పలు దఫాలుగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందించినా ఆచరణలో అడుగడుగునా అడ్డంకులు ఎదురయ్యాయి. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో ఉదయం, సాయంత్రం ఆధ్యాత్మిక గీతాలు, గోవింద నామస్మరణ వినిపించేలా వినూత్న కార్యక్రమం చేపట్టే దిశగా ఆలోచన చేసినా అమలుకు నోచుకోలేదు. తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం దిశగా అడుగులువేశారు. సాక్షాత్తు దేవదేవుడు వెంకన్నకు, ఇతర ఉప ఆలయాల్లోని దేవుళ్లకు వినియోగించిన పుష్పాలతో ఎస్వీగోశాలలో అగరబత్తీలు తయారీ ప్లాంట్‌ను నెలకొల్పి భక్తులకు పరిమళ అగరబత్తీలు అందుబాటులోకి తీసుకురావడం ఛైర్మన్‌గా సుబ్బారెడ్డి నేతృత్వంలోని పాలకమండలి ఖ్యాతి చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇంకా పలు అభివృద్ధిపనులు నత్తనడకన సాగుతుండటం నేటితో ముగియనున్న పాలకమండలికి ఒకింత అసంతృప్తి మిగిలింది. సోమవారం తిరుమలలో జరగనున్నచివరి పాలకమండలి సమావేశం ముందుగానే ఆదివారం టిటిడి బోర్డు సభ్యులు, కుటుంబ సభ్యులతోకలసి తిరుమలకు చేరుకోవడం, స్వామి వారి దర్శనాలకు భారీగా ఉన్నారు.



## సూర్యప్రభ వాహనంపై షణ్ముఖుని దర్శనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా ఉన్న కుమారస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఆదివారం సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యంస్వామిని చక్కగా అలంకరించారు కన్నులు మిరుమిట్లు కల్పించునట్లు ముస్తాబు చేశారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం ఎదురుగా పూజలు నిర్వహించారు. మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ ఇఒ వికెసాగర్‌బాబు, హాజరు కాగా డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్ హాజరు కాగా గ్రామోత్సవాల్ని ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. వాహనాల మండపం వద్ద స్వామి అమ్మవార్లను చంద్రప్రభ వాహనంలో ప్రతిష్టించారు. నాలుగుమాడావీధుల్లో మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

**కన్నులు మిరుమిట్లు గొల్పు అలంకారాలతో ..**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞానగిరిపై ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల ప్రధాన ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఆలయ అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు అలంకార గురుకుల్ రాజేష్,సూరి గురుకుల్స్ చక్కగా కొత్త కొత్త రకాల పూలతో ముస్తాబు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా సర్కార్ హారతి ఇచ్చి ఉత్సవాలను ప్రారంబించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలఘోషతో ఉత్సవాన్ని మొదట ఆలయంలోని నాలుగు దిక్కులా నిర్వహించారు .ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా బాబూ అగ్రహారం కోనేరు చుట్టు ప్రదక్షిణలు నిర్వ హించారు.

**భారీ ఏర్పాట్లు:**

ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా కుమారస్వామి కొండపై విస్తృత ఏర్పాట్లు చేసామని ఈ ఏడాదిభక్తులు అత్యదిక సంఖ్యలో హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఆయన తన సహచరులతో కలసి కొండపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన జనం హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో చైర్మెన్‌తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు దక్షిణా మూర్తి, వేదపండితులు మారుతీశర్మ, వంగల ఆంజనేయ శర్మ అవధాని తదితరులు పాల్గొన్నారు. పలువురు భక్తులు స్వామివారికి హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాల్లో ఆలయాధి కారులు పాల్గొన్నారు.

## డీజిల్ ఇంజన్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను పాటించండి

### సీమలో విస్తృతంగా కొనసాగుతున్న డిఆర్ఎం తనిఖీల పర్వం



రైల్వే డీజిల్ షెడ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రైల్వే డీజిల్ ఇంజన్ల నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్ అన్నారు. గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన డివిజనల్ పరిధిలో విస్తృతంగా తనిఖీలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో తనిఖీలు చేశారు. అనంతరం మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్ ఫ్లోర్‌లోని కీలకమైన అన్ని విభాగాలను పరిశీలించిన తర్వాత ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. డివిజన్‌లో క్రమేణా విద్యుత్ రైలింజన్ల సంఖ్య 80కి చేరగా డీజిల్ ఇంజన్‌లో సంఖ్య 60కి కుదించారని, అలాగే అధికారుల హోదాల్లోసైతం హెచ్చు తగ్గులను చేసినట్లు రైల్వే అధికారులు డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు వివరించారు. షెడ్‌లోకల్పించాల్సి న మౌలిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు.

## ప్రాణాలు తీసిన వివాహేతర సంబంధం?

### సెల్ఫీ తీసుకుందామంటూ గోదారిలోకి తోసేసిన ప్రియుడు

### తృటిలో తప్పించుకున్న చిన్నారి ప్రియాంక

**రావులపాలెం,ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఒక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తి ఆ మహిళతో పాటు ఆమె ఇద్దరి పిల్లల్ని గోదావరి నదిలోకి తోసేసిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ఘటనలో మహిళతో పాటు ఏడాది చిన్నారి నదిలో గల్లంతుకాగా, బాలిక తృటిలో బయట పడింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. గుడివాడకు చెందిన ఉలవ సురేష్ గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన పుప్పాల సుహాసిని (36)తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. కాగా శనివారం రాత్రి సుహాసినితో పాటు ఆమె కుమార్తెలు లక్ష్మీ కీర్తన (13), జెర్సీ(1),లకు రాజమహేంద్రవరంలో బట్టలు కొంటానని మాయమాటలు చెప్పి కారులో తీసుకొచ్చాడు. రావులపాలెం గౌతమి గోదావరి బ్రిడ్జిపైకి వచ్చాకా సెల్ఫీ తీసుకుందాం అని నమ్మించి వారి ముగ్గురిని నదిలోకి తోసేసాడు. అయితే అదృష్టవశాత్తు లక్ష్మీ కీర్తన బ్రిడ్జికి ఉన్న ప్లాస్టిక్ పైనును పట్టుకుని ప్రాణాలు కాపాడుకుంది. సుహాసిని, జెర్సీ నదిలో పడి గల్లంతయ్యారు. సురేష్ కారులో పరారయ్యాడని తెలుస్తోంది. కీర్తన 100 నెంబర్‌కి ఫోన్ ద్వారా ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను రక్షించారు. పైపును పట్టుకుని వేలాడుతున్న ఆమెకు ధైర్యం చెబుతూ పోలీసులు, హైవే మొబైల్ సిబ్బంది రిస్కూ చేసి ఆమెను కాపాడారు. గల్లంతైన వారి కోసం రావులపాలెం సిఐ ఎన్ రజనీ కుమార్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందం గోదావరిలో బోట్ల సహాయంతో బాలిక తల్లి, పాప కోసం గాలిస్తుండగా, రెండో బృందం రావులపాలెం ఎస్సై వెంకట రమణ ఆధ్వర్యంలో నిందితుడు సురేష్ కోసం గాలిస్తున్నారు.

## నేడు వరద ముంపు ప్రాంతాల్లో సిఎం పర్యటన

### ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు

### ముంపు గ్రామాలను 41.15 కాంటూరులో చేర్చాలని డిమాండ్



హెలిప్యాడ్ వద్ద పరిస్థితి సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

**చింతూరు/ కూనవరం ఆగస్టు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నేడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద భాధితులను పరామర్శించనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం,ఏలూరు జిల్లా కుక్కనూరులో సోమవారం పర్యటన ఉండగా మంగళవారం కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో పర్యటన ఖరారైంది. దాంతో అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటనకు సంభంధించి ఏర్పాట్లను పూర్తి చేసి ట్రైల్ రన్ సైతం నిర్వహించారు. గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన అల్లూరి జిల్లా కూనవరం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద కూనవరం-వి.ఆర్.పురం మండలాల వరద భాధితులతో మాట్లాడుతారు. ఉయదం 9.30గం॥ తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి కూనవరం మండలం కోతులగుట్ట వద్ద ఉన్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో సుమారు 4కిలోమీటర్లు ప్రయాణించి కూనవరం చేరుకుంటారు. బస్టాండ్ వద్ద అధికారులు వరద భాధితులతో సిఎం మాట్లాడేలా ఏర్పాట్లు చేసిన చోట కూనవరం-వి.ఆర్.పురం మండలాలకు చెందిన వరద భాధితులతో మాట్లాడుతారు. అయితె గత ఏడాది వరదల తరువాత చింతూరు మండలం కుయుగూరు చట్టిల్లో పర్యటించిన ముఖ్యమంత్రికి ముంపునకు గురైన గ్రామాలన్నింటిని 41.15కాంటూరులోచేర్చి పోలవరం ప్యాకేజి ఇవ్వాలని కోరారా. రీ సర్వే చేయించాలని ప్రజలు అభ్యర్ధించారు. కాంటూరు పరిధి అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోఉంది అని అప్పుడు మాటదాటవేశారు. గతఏడాది వరదలకు కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు, ఎటపాక మండలాల్లో తీవ్ర నష్టం జరిగింది. ఈ ఏడాది కూడా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు మాత్రమే రావటం కొంత ఉపశమనమే. అయితె ముంపు ప్రాంత వరద భాధితుల పరామర్శకు వస్తున్న ముఖ్యమంత్రి ముంపునకు గురవుతున్న ప్రతి గ్రామాన్ని 41.15 కాంటూరులో చేర్చి నష్టం పరిహారం చెల్లించాలనేది ఇక్కడి ప్రజల డిమాండ్. దీనిపై సిఎం స్పష్టతఇస్తారా లేక గత ఏడాదిలానే చేస్తారా అనేది ప్రశ్న.

## పుంగనూరు అల్లర్లలో బాధ్యులుగా 120 మంది

### ఐదు కేసులు నమోదు

### నిందితులకోసం ఆరు టీంలు ఏర్పాటు



విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఎఎస్పీశ్రీలక్ష్మీ,సిఐ అశోక్ తదితరులు

**పుంగనూరు,చిత్తూరుజిల్లా,ఆగస్టు 6,ప్రభాతవార్త:** పుంగనూరులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షో సందర్భంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులపై రాళ్లతోచేసిన దాడులలో యాభైమంది పోలీసులు గాయపడగా, వారిలో 13మంది పోలీసుల తీవ్రగాయాల పాలైన సంఘటనలో బాధ్యులను జిల్లాపోలీసులు గుర్తించారు. దాడులు జరిగిన సందర్భంగా తీసిన వివిధ వీడియోలను పరిశీలించిన నిపుణులు, పోలీసులు 120 మందిని గుర్తించినట్లు వెల్లడౌతోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షోలో పుంగనూరు పట్టణంలో కాకుండా బైపాస్‌రోడ్డులో వెళ్లేందుకు మాత్రమే అనుమతి లభించింది. ఈక్రమంలో ఆయన రావడంతో పాటూ పట్టణ పొలిమేరల్లోని భీమగానిపల్లి వద్ద తన వాహనంపైనుంచే ప్రజలనుద్దేశించి ప్రసగించారు. దీంతోపాటూ ఆయన ఉద్రేకంగా మాట్లాడడంతో అక్కడి తెలుగుదేశం కార్యకర్తలు వెంటనే స్పందించారు. ఇంతలో హఠాత్తుగా పోలీసులపై పెద్దపెద్ద రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. రెండు వాహనాలకు నిప్పంటించారు. ఈసంఘటనలన్నింటిని వీడియోలలో గమనించి,దాడులకు ప్రేరేపించిన వారిని,పాల్పడినవారిని స్పష్టంగా పోలీసులు గుర్తించినట్లు వెల్లడౌతోంది. ఇందులో పుంగనూరు,చౌడేపల్లి,సోమల,ప్రాంతాల నుంచి వచ్చిన దేశం కార్యకర్తలే కాకుండా పులివెందుల, కడప, రాయచోటి, బెంగళూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే, పట్టణంలో ప్రవేశం వద్దని చంద్రబాబే బైపాస్‌లో వెళ్లడానికి అనుమతి తీసుకుని ఉండగా, పట్టణంలోనికి ఎందుకు అనుమతించబోరనని గొడవచేసిన తెలుగుదేశం నాయకుల వల్లనే ఇంత అల్లర్లు జరిగాయని తెలుస్తోంది. జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అధ్వర్యంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి,చిత్తూరు ఎస్ఇబి ఏఎస్పీ శ్రీలక్ష్మీల నేతృత్వంలో ఏర్పడిన ఆరు విభాగాలు మొత్తం 61 మంది నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. వారిలో ప్రధాన నిందితుడు, చల్లాబాబు వ్యక్తిగత కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తిని విచారించగా,4వ తేది చంద్రబాబు పర్యటనలో అల్లర్లకు 2వతేదీ రొంపిచర్లలోని పార్టీకన్వీనర్ చల్లాబాబు ఇంటిలోనే ప్లాన్‌చేసినట్లు వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా చంద్రబాబునాయుడును పట్టణంలోనికి అనుమతించకపోతే రాళ్ళు, బాటిళ్ల దాడులు చేస్తే, పోలీసులు కాల్పులు చేస్తారని,కాల్పులలో ఒకరిద్దరు కార్యకర్తలు చనిపోతే సంఘటన తీవ్రతరమై పుంగనూరు పార్టీ ఇన్‌చార్జి చల్లాబాబు పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమ్రోగిపోతుందని,దీని వల్ల ఆయనకు, పార్టీకు ఇమేజ్‌వస్తుందని ప్లాన్ జరిగినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్రికత్తను కలిగించడంతో పాటూ పోలీసులపై టిడిపి నాయకులు,కార్యకర్తలు చేసినదాడి రాజకీయ వాతా వరణాన్ని మరింత వేడెక్కించింది. విధులు నిర్వర్తించడానికి వచ్చిన వారిపై వ్యూహంప్రకారం తెలుగుదేశం వారు చేసిన దాడులు పథకం బట్టబయలు కావడంతో ఏ1గా పోలీసు రికార్డులలోకి ఎక్కిన ఇన్‌చార్జి చల్లాబాబు,ఆయన కుటుంబీకుల ఆచూకి కోసం వెదుకులాట ప్రారంభమైంది.

## సిఎం జగన్ జేబులు నింపడానికే.. జిల్లేడు బండ ప్రాజెక్టు

### ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు ఎలా పెంచారు?

### ఉమ్మడి జిల్లా టిడిపి నేతల బృందం ఆగ్రహం



జిల్లేడు బండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన టిడిపి జిల్లా నేతల బృందం

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో :** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం జిల్లేడు బండ ప్రాజెక్టు రైతుల కోసం నిర్మించడం లేదని, అది సిఎం జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి జేబులు నింపుకునేందుకే నిర్మిస్తున్నారని ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రాజెక్టులపై చేపట్టిన యుద్ధబేరి పేరుతో ప్రాజెక్టులు సందర్శన చేపట్టిన కార్యక్రమానికి కొనసాగింపుగా జిల్లా టిడిపి నేతలు ప్రాజెక్టుల సందర్శన చేపట్టారు. టిడిపి అధినేతచంద్రబాబు కదిరి పర్యటనకు వచ్చిన నేపథ్యంలో జిల్లేడు బండ ముంపు గ్రామ రైతులు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పర్యటించాలని టిడిపి నేతల్ని ఆదేశించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాకు చెందిన టిడిపి నేతలు ముదిగుబ్బ మండలంలోని గుడ్డంపల్లి తండా సమీపంలో ఉన్న జిల్లేడు బండ రిజర్వాయర్ పనులను పరిశీలంచారు. స్థానికంగా ఉన్న రైతులు, ముంపు బాధితులు, నిర్వాసితులతో టిడిపి నేతలు మాట్లాడారు. వారి ఇబ్బందులు, అభ్యంతరాలను టిడిపి నేతలు తెలుసుకున్నారు.

ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి ఉమ్మడిజిల్లాల అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, పార్థ సారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, కందికుంట వెంకట ప్రసాద్, తిప్పేస్వామి, బండారు శ్రావణిశ్రీ, ఉమా మహేశ్వరనాయుడు, ఎంఎస్‌రాజు, నరసనాయుడు, అంబికా లక్ష్మినారాయణ, రాష్ట్ర సాధికార కమిటీల అధ్యక్షులు, ఇతర టిడిపి ముఖ్య నాయకులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల పేరుతో వైఎస్సార్సీ నేతలు ఎలా దోచుకుంటున్నారో చెప్పేందుకు ఈ ప్రాజెక్టు ఉదాహారణకు నిలుస్తుందన్నారు. 300 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయ్యే ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఈ ప్రాజెక్టు అప్పజెప్పారన్నారు. అసలు ఈ ప్రాజెక్టు నిర్వాసితులతో కేతిరెడ్డి కానీ, అధికారులు కానీ ఎప్పుడైనా మాట్లాడారా అని నిలదీశారు. రైతుల నోట్లో మట్టికొట్టి వారికి అన్యాయం చేసి ప్రాజెక్టులు నిర్మిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే కేతిరెడ్డి వచ్చి రైతులకు ఎలాంటి మామీ ఇవ్వకుండా కాకమ్మ కబర్లు చెప్పి వెళ్లారన్నారు.

## గద్దర్ మృతికి తీవ్ర సంతాపం తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సిఎం వైఎస్ జగన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఆయన మరణించారన్న వార్త ఎంతగానో కలిచివేసిందన్నారు. తెలుగునాట ఉద్యమ పాటలేకాకుండా, ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరు మరవలేనిదన్నారు. ఉన్నత విద్యావేత్త అయినప్పటికి ప్రజల సమస్యలతో పాటలకు ఊపిరి పోసిన గద్దర్‌ను మరువలేమన్నారు. బీదలపాట్లును తన పాటల్లో విన్పించి, వాటి సమస్యలకోసం ఆయనపరితపించిన విధానం మరువలేనిదన్నారు. ఆయన సిద్ధాంతాలు ఏమైనప్పటికి తుదివరకు ప్రజల కోసమే జీవించారన్నారు.

**సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన సంతాపం**

ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల ఎపి సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్‌వేణుగోపాలకృష్ణ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన అణగారిన వర్గాల సమస్యలపై తనగానంద్వారా ఉద్యమించారన్నారు. ఆయన పాట అత్యంత శక్తివంతంగా అనేక సమస్యలకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఉద్యమింపచేసిందన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ప్రజాగాయకుడు' గద్దర్ మృతి పట్ల టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. 'గద్దర్ మృతిపట్ల నా సంతాపం తెలియజేస్తున్నాను.. తన పాటలతోప్రజా చైతన్యానికి ఎనలేని కృషి చేసిన 'ప్రజా యుద్ధనౌక' గద్దర్', తన గళంతో ప్రజలను కదిలించిన గద్దర్ మృతితో ప్రజా ఉద్యమాల్లో. పోరహక్కుల పోరాటాల్లో.. ఒక శకం ముగిసినట్లు అయ్యింది... గద్దర్ కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ప్రశ్నించే స్వరం మూగబోయింది: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాగాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ మృతి విచారకరం, ఎన్నో ప్రజా ఉద్యమాలకు పురుడు పోసిన వ్యక్తి గద్దర్ అని ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు సంతాపం తెలి పారు.. తన పాటలతో ప్రసంగాలతో నూతన చైత న్యాన్ని నింపేవారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం రాజీలేనిపోరాటం చేశారన్నారు..ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## గద్దర్.. ఓ విప్లవ శక్తి: నందమూరి బాలకృష్ణ

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తన ఆటపాటలతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ మృతిపట్ల ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. గద్దర్ ఓ విప్లవశక్తి అన్నారు. ప్రజా ఉద్యమ పాటలంటే తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశవ్యాప్తంగా మన గద్దర్ గుర్తుకొస్తారన్నారు.. ప్రజా ఉద్యమాల్లో గద్దర్ లేని లోటును ఎవ్వరూ తీర్చలేరని పేర్కొన్నారు.

గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్ధిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించం

### డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎవ్వరు పాల్పడినా ఉపేక్షించమని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి కసిరెడ్డి స్పష్టం చేసారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం. దాడులకు పురికొల్పడటం వంటి చర్యలకు పాల్పడి తమకు సంబంధంలేనట్లు కట్టుకథలతో తప్పించుకోలేరన్నారు. రాష్ట్రంలో పుంగనూరు ఘటనకు సంబందించి పోలీసుల దగ్గర కచ్చితమైన ఆధారాలున్నాయన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారెవ్వరు తప్పించుకోలేరని తెల్చిచెపారు. మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిజిపి రాజేంద్రనాథ్ రాష్ట్రంలో అల్లర్లు, అవాంచనీయ ఘటనకు సంబంధించి దోషులే అభియోగాలు చేయడం, పోలీసులపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఈవిషయంలో దోషులను వదిలేది లేదన్నారు. పుంగనూరు చంద్రబాబు పర్యటన సైందర్భంగా టిడిపి కార్యకర్తలు చేసిన దాడిలో పోలీసులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. అక్కడ వాహనాలను సైతం టిడిపి కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా తగుల బెట్టారని చెప్పారు. రాళ్ల రువ్విన, నిప్పుపెట్టిన వారందరిని గుర్తించామన్నారు. ఘటన స్థలిలో సిసి కెమెరా ఫుటేజీలను విశ్లేషిస్తున్నామన్నారు. ఇప్పటికే పలువురిని గుర్తించామన్నారు. మరి కొందరు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టామన్నారు. చంద్రబాబు రూట్ ప్లాన్ మార్పు వ్యవహారం కుడా విచారణలో తేలుతుందన్నారు.

7-8Pg4 :Layout 1 1/1/02 6:28 AM Page 1



వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# ఇమ్రాన్ మెడకు చుట్టుకున్న తోషాఖానా

ఉగ్రవాదం, ఉగ్రసంస్థలకు సాయం, ఉగ్రస్థావరాలకు అనుమతులు వంటి వాటితో ప్రపంచదేశాల్లో అప్రతిష్టపాలయిన దాయాది పాకిస్థాన్ ఇపుడు అంతర్గత అవినీతి, అస్థిరతతో కొట్టుకుంటున్నదని స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయ పార్టీలనేతలపై ఒకరికొకరు కేసులు బనాయించుకోవడం ద్వారా మళ్లీ ఎన్నికల్లో పోటీకి అర్హత లేకుండా చేయాలనే లక్ష్యంతోనే ఇపుడు పాకిస్థాన్‌లో ప్రభుత్వం నడుస్తోందని జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పరిస్థితి ఇపుడు అదేరీతిలో ఉంది. పదవీచ్యుతుడు అయిన తర్వాత దాదాపు 140కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడం ఒక్కొక్క కేసు విచారణలో ఆయనకు శిక్షలు ఖరారు కావడం, ఆపై ఆయన అప్పీలుకు పోవడం వాటిని కొన్నింటిని విచారణ పెండింగ్‌లో ఉంచడం వంటివి తరచూ జరుగుతోంది. 70 ఏళ్లక్రికెటర్ రాజకీయ వేత్త రాజకీయ జీవితంలోకివచ్చి ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌పై కేసులు తామరతుంపరులుగా నమోదయ్యాయి. వీటిలో కొన్ని అభియోగాలు రుజువయ్యాయి కూడా. ఇపుడు తోషాఖానా కేసులో ఆయనకు మూడేళ్లు జైలుశిక్ష పడింది. ప్రముఖుల విదేశీ పర్యటనల్లో వచ్చిన బహుమతులను తీసుకుని ప్రభుత్వ కోశాగారంలో భద్రపరచాల్సి ఉంటుంది. అంతవరకూ బాగానే ఉంది. అలా భద్రపరిచిన వాటిలో తనకు ఇష్టమైన వాటిని తక్కువ ధరకు కొనుగోలుచేసి విదేశీ మార్కెట్లలో వాటిని అత్యధిక ధరలకు విక్రయించారని ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుతసంకీర్ణ ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. అవినీతి కేసులు విచారించే పాకిస్థాన్ అవినీతినిరోధక విభాగం ఈ కేసులు నమోదు చేసింది. ఇపుడు దిగువకోర్టులో విధించిన శిక్షపై ఆయన అప్పీలుకు అవకాశం ఇచ్చినా వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించడంతో పాకిస్థాన్ రక్షణ విభాగం ఆయన్ను అరెస్టుచేసింది. ఇస్లామాబాద్ జిల్లాలోనిసెషన్స్ న్యాయమూర్తి ఆయనపై లక్ష రూపాయలు జరిమానా కూడా విధించారు. జరిమానా విధించని పక్షంలో ఆయన్ను మరో ఆరునెలలు జైలులోనే ఉండాలని కూడా ఆదేశాలు జారీచేసారు. కేసు తీర్పు వెలువరించే సమయంలో ఇమ్రాన్ కోర్టులో లేకపోయినా ఆయన పరోక్షంగా తీర్పు వెలువడింది. శిక్ష తీర్పు వెలువడినా తాము ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేస్తామని ఇమ్రాన్ చెప్పకనే చెప్పారు. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాదు ఇపుడు పాకిస్థాన్ ప్రభుత్వం ఇమ్రాన్‌పై నమోదయిన కేసులన్నింటినీ తిరగదోడుతోంది. ఒకప్పుడు మాజీ ప్రధాని ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది. హవాలా పత్రాల్లో నవాజ్‌షరీఫ్ పాత్ర ఉందన్న అభియోగాలపై మాజీ ప్రధానిగా ఉన్న నవాజ్‌ను అప్పట్లో అరెస్టు చేయాలని కూడా చూసిన సంగతి తెలిసిందే.

పాక్‌లో పాలక ప్రభుత్వాలకు ఇదేమీ కొత్త కాదు. నాటి మేజర్ జనరల్ భుట్టోనుంచి, బేనజీర్‌భుట్టో, తర్వాత వచ్చిన ఫర్వేజ్ ముషారఫ్, నవాజ్‌షరీఫ్, ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వాల్లో సైతం ఇదే వ్యవస్థ నడిచింది. పాక్‌పాలక యంత్రాంగంలో సైనిక తోడ్పాటు కూడా ఎక్కువగానే ఉంటుంది. మిలిటరీ మద్దతుతో నడిచే ప్రభుత్వాలు కొంతకాలం కొన సాగాయి. తర్వాత మిలిటరీ అధిపతులే ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుని పాలించారు. ఇపుడు తాజాగా పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై తోషాఖానా కేసుబలమైన ఆరోపణలతో రుజువయిందనే భావించాలి. ఇదే కేసు కాకుండా ఉగ్రవాదం, హింస, దైవ దూషణ, అవినీతి, హత్య ఇలా పలురకాల అభియోగాలపై సుమారు 140కిపైగా కేసులు ఇమ్రాన్‌ఖాన్‌పై విచారణకు రానున్నాయి. ఇపుడు ఈ తోషాఖానా కేసు పాక్ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఆదేశ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హత వేటు వేసింది. సరైన నివేదికలు అందించలేదన్న అభియోగాలు ఆయన్ను వెంటాడాయి. పిటిఐ పార్టీ అధినేతగా ఉన్న ఇమ్రాన్ ఖాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు కూడా తీర్పును రిజర్వు చేసింది. ప్రత్యర్థుల కంటే ఈ కేసులో ఎన్నికల కమిషన్ కీలకంగా వ్యవహరించింది. ఇసిపిగా పిలుచుకునే ఎన్నికల సంఘం పాక్ మాజీ ప్రధానిపై క్రిమినల్ ఫిర్యాదులు చేసింది. విదేశీ పర్యటనల్లో తనకు వచ్చిన బహుమతులను కావాలనే ఆయన దాచిపెట్టారని అందుకు ఆధారాలు బలంగా చూపుతున్నట్లు వాదించింది. ప్రధానిగా ఉన్న హయాంలో ఆయన పలుదేశాల్లో పర్యటించారు. ఆ సమయాల్లో విదేశీ అధినేతలు ఇచ్చిన విలువైన బహుమతులను ఆయన ఖజానాకు ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ తన పరంచేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అవిశ్వాస తీర్మానంతో పదవీచ్యుతుడయిన మాజీ ప్రధాని తన ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా కుట్ర చేసిందని కూడా ఆరోపించారు. తన స్వతంత్ర విదేశాంగ విధానాల వల్లనే అమెరికా తన ప్రభుత్వాన్ని కూల్చివేసే కుట్రలు చేసిందని అప్పట్లో ఆరోపించారు. ప్రత్యేకించి రష్యా, చైనా, ఆఫ్ఘానిస్థాన్‌లపట్ల అనుసరించిన విధానాలు అమెరికాకు నచ్చకపోవడంవల్లనే తనను పదవీచ్యుతుడిని చేసారని ఆరోపించిన ఇమ్రాన్ ఇపుడు జైలుజీవితానికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఓపక్క సార్వత్రిక ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దుకు సమీపంలో ఉంది. ఈదశలో ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన పిటిఐ అధినేతను జైలుకు పంపించడం ద్వారా ప్రస్తుత సంకీర్ణ కూటమి రాజకీయంగాకూడా పైచేయి సాధించినట్లయింది. దిగువ కోర్టు తీర్పు మాత్రమే కావడం వల్ల అప్పీలులో ఇమ్రాన్‌కు ఊరట లభించిన పక్షంలో ఎన్నికల్లో బలమైన ప్రత్యర్థిగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహంలేదు.

# చే'నేతన్న'కు ఏదీ చేయూత?

**మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్రలేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు.**



డా॥ చిక్కా దేవదాసు

ప్రపంచ వస్త్ర నాగరికతలో భారతీయకట్టు బొట్టుకు ప్రత్యేక స్థానంఉంది. చేతి మగ్గంతో పర్యావరణ సానుకూలంగా తయారుచేసే చేనేత వస్త్రానికి ప్రపంచం అబ్బురపడింది. ప్రపంచంలో వ్యవసాయం తరువాత రెండో అతిపెద్ద ఉపాధిరంగం చేనేత. దానికి అనుబంధ రంగాలున్నాయి. నూతన ఆర్థిక సంస్కరణల అమలుతో భారతదేశం ప్రపంచంలో పెద్దఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగినా దేశంలో సంపద పెరుగుతున్నాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు అనేక రెట్లు పెరుగుతున్నాగ్రామీణ, వ్యవసాయ, చేనేత రంగాలు మాత్రం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. శతాబ్దాలుగా దేశసంస్కృతి, సంప్రదాయాలు కళానైపుణ్యానికి నిదర్శనంగా ఉంటున్న చేనేత క్రమంగా ప్రాభవం కోల్పోతుంది. పాలకులు, ప్రభుత్వాల అనాసక్తి చేనేతరంగానికి శాపంగా పరిణమించింది. తెలంగాణ చేనేత వస్త్రాలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉన్నది. అగ్గిపెట్టెలో ఆరుగజాల చీరను ప్రపంచానికి అందించిన ఘనత తెలంగాణకు దక్కింది. కుట్టులేని అంగీలు, కటింగులేని గాంధీటోపీలు స్వాతంత్ర్య పోరాటానికి అందించిన గొప్పతనం తెలంగాణాది. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దయనీయంగా మారిపోయాయి. ఆత్మగౌరవం దెబ్బతింది. ఆర్థిక భారం మీదపడింది. ఆకలి మరణాలు పెరిగి చేనేత చేయూతపై మాటలు కోటలు దాటినా ఆచరణాత్మకంగా అమలుకాకపోవడం నేటికి చేనేత బతుకులు మారకపోవడం పాలకుల వైఫల్యం. రాష్ట్ర సాధన కోసం నేతన్నలు తమ ఉనికిని చాటేలా ఉద్యమానికి ఊతమందించారు. తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత చేనేత రంగానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైంది. కాకతీయయోగా టెక్స్‌టైల్స్ పార్క్ అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని, శంకుస్థాపనచేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి లేకుండా శిలాఫలకాలకే పరిమితమై ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేనేతవర్గం క్రియాశీలక పాత్ర వహించింది. చేనేతలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేరిస్తే చేనేత పూర్వవైభవం సంతరించుకొని చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నిండుతాయి. ఆత్మహత్యలు లేని తెలంగాణ నిర్మిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు 380మందిపై చిలుకు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించకపోవడం విచారకరం. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలోగాని, మండలంలోగాని ఎక్కడగాని ఒక్క టెస్కో షోరూంలను ఏర్పాటు చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టినా అందులో చేనేత పథకం చేనేత మిత్రలాంటి పథకాలు నిధుల కొరతతో చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. చేనేత కార్మికులు నేసే వస్త్రాల విక్రయాలకు అనుగుణమైన మార్కెట్ ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోవడం, చేనేత కార్మికులకు ప్రభుత్వాలు సరైన సహకారం, పెట్టుబడి వ్యయం అందించకపోవడం వలన చేనేత రంగం నష్టాలబాటలో పయనిస్తూ ఇతర రంగాలలోకి వలస పోతున్నారు. రాష్ట్రంలో నెక్లెస్‌రోడ్‌లో నీరా కేఫ్‌లకు ఇస్తున్న ప్రాధాన్యత చేనేత ఉత్పత్తుల విక్రయాలకు షోరూం ఏర్పాటు చేయకపోవడం దారుణం. నేతన్న నేస్తం పథకం సొంత మగ్గం ఉన్నవారికి మాత్రమే ఇచ్చి, సహకార సంఘాలలో నేసేవారికి మాస్టర్ వీవర్స్ దగ్గర నేసేవారికి నేతన్నహస్తం పథకం ఇవ్వలేదు. గత ఐదేళ్లుగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. అదే విధంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి గడువు పొడిగిస్తూ పాలక వర్గాలను పర్సనల్ ఇంఛార్జులుగా కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన వాటి పరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరవై అనేక సంఘాలు నష్టాలలో



కూరుకుపోయి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కొత్త చేనేత, మరమగ్గాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికీ విధివిధానాల్లో కార్పొరేషన్‌లకు స్పష్టత లేకపోవడం చేనేత కార్మికులను మరోసారి మోసం చేయడమే అవుతుంది. ఇతర రాష్ట్రాల్లో జిఎస్టీ 40 లక్షల టర్నోవర్ మించి ఉండే తెలంగాణ రాష్ట్రం 20 లక్షలు దాటితేనే జిఎస్టీ అమలుపరచడం దారుణం. చేనేత కార్మికుడు చనిపోయిన తరువాత ఇచ్చే 'చేనేత బీమా' పథకాన్ని స్వాగతిస్తున్నాం, సంతోషించదగ్గ విషయమే కాని చేనేత కార్మికుడు బతికుండగానే 'చేనేత బంధు' ప్రకటించి తక్షణమే 10లక్షల రూపాయలు అమలు చేస్తే ఆర్థికంగా నిలదొక్కుకొని ఆత్మగౌరవంతో బతకగలరు. ప్రస్తుతం చేనేత వృత్తి గత మూడు సంవత్సరాలుగా కరోనా కారణంగాతీవ్ర ఆర్థిక ఇబ్బంది, అనారోగ్య కారణాల వలన చేనేత కార్మికులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేనేతపై కేంద్రం జీరో జిఎస్టీ ప్రకటించేంత వరకు రాష్ట్రప్రభుత్వం చేనేతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే జిఎస్టీ సొమ్ములో రాష్ట్రంవాటాని పూర్తిగా విరమించుకొని కేంద్రంతో జిఎస్టీపై పోరాడాలి. చేనేతలకు సంక్షేమనిధి ఏర్పాటు చేయాలి. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మిషన్ ఏర్పాటు చేయాలి. ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం పనికల్పించాలి. నెలకు 15వేల రూపాయల జీవన భృతి చెల్లించి ఉపాధి భరోసా ఇచ్చేందుకుగాను బతుకమ్మ చీరలు వంటి పథకాలు చేనేత వృత్తి ఉన్న ప్రతిచోటుకు విస్తరించాలి. లిక్కరుకు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక పాలసీ ఏర్పాటుచేయాలి. చేనేతకు 1000 కోట్లు కేటాయించాలి. రైతుల మాదిరిగానే నేతన్నలకు కూడా సంవత్సరానికి 36వేల పెట్టుబడి సహాయం అందించాలి. రాష్ట్రంలో చేనేత మ్యూజియం ఏర్పాటుచేయాలి. రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో చేనేత, జౌళి రంగానికి రూ.481.36 కోట్లు కేటాయించింది. దీనిలో నేతన్న బీమాకు 50 కోట్లు, 25.20 కోట్లు కార్యాలయ నిర్వహణకు, జీతభత్యాలకు 100 కోట్లు మించలేదు.

గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చి చూస్తే ఎటువంటి మార్పులేదు. కొత్తపథకాల ప్రస్తావనలేదు. చేనేత పరిశ్రమను ప్రోత్సహించిసమగ్ర అభివృద్ధిపర్చాల్సిన రీతిలో అధికార పార్టీగాని, వివిధ రాజకీయ నాయకులకు గాని చిత్తశుద్ధిలేదు. ఫలితంగా చేనేత కార్మికులు బతుకుతెరువు కోసం వలసలుపోవడం తగిన కూలీ గిట్టక నేతన్నలు అప్పులపాలై ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటి అయింది. కేంద్రప్రభుత్వం చేనేతలకు సంబంధించిన అన్ని రకాలుగా 46 శాతం టాక్స్ విధించడం, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేయడం, కేంద్ర పత్తిబోర్డును రద్దుచేయడం, సిల్క్ సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయడం, సిల్క్ ధరలు విపరీతంగా పెంచడం, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేతపై తయారు అయిన వస్త్రాలను కొనుగోలు చేయకపోవడం, 1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడం, మహాత్మాగాంధీ బున్‌కర్ బీమా యోజన పథకాన్ని రద్దుచేయడం, ఐసిఐసిఐ లాంబార్డ్‌హెల్త్ స్కీమ్‌ను రద్దు చేయడం, త్రిఫ్ట్ ఫండ్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో చేనేతలు మరింత పాతాళానికి నెట్టివేయబడుతున్నారు. 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటి మంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరిఅభివృద్ధి సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఈసంవత్సరం కేవలం 200కోట్లు బడ్జెట్‌మాత్రమే కేటాయించింది. చేనేతలకు సంబంధించిన పట్టు, నూలు, రంగులు అన్ని రకాలపై జిఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి. చేనేత వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై పూర్తిగా జీరో జిఎస్టీ ప్రకటించాలి. జిఎస్టీ నుంచి చేనేత రంగానికి సంబంధించిన వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై మినహాయించి చేనేత కార్మికులను ఆదుకోవాలని పదేపదే ఆందోళనలు చేస్తున్నా, పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వస్తుంది. చేనేతలను ఇంత నిర్లక్ష్యం చేసిన కేంద్రసర్కార్ చేనేత రంగంపై మరోసారి దొంగ దెబ్బకొట్టింది. ఇప్పుడు గుజరాత్ వ్యాపారులు అడిగిందే తడవుగా సూరత్ జరీ, ఇమిటేషన్ జరీలపై జిఎస్టీని తగ్గించింది. ఈ మేరకుతాజా జిఎస్టీ కౌన్సెల్ సమావేశంలో నిర్ణయం చేయడం ఇతర రాష్ట్రాలు తెలుగు రాష్ట్రాల్లోని చేనేతకార్మికులను మోసం చేయడం సరికాదు. చేనేత మగ్గంపై తయారు చేసే వస్త్రాలపై విధిస్తున్న పన్నులు ఒకే స్లాబ్ కింద ఉండకూడదని దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు పోరాటాలుచేస్తున్నా, పవర్‌లూమ్స్‌తో హ్యాండ్లూం పోటీపడలేదని తెలిసి కూడా కేంద్రం ఆ రెండింటిని ఒకే ఘాటన కట్టడంతో తీవ్రనష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా చేనేతలను ఆదుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్నిప్రకటించి అధికారికంగా నిర్వహించడం విడ్డూరంగా ఉంది. మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్ర లేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు. ●

**(రచయిత: జాతీయఅధ్యక్షులు చేనేత వర్గాల చైతన్యవేదిక)**

గొప్ప మేధ నలుగురూ నడచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



అబ్రహాంలింకన్

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

# హింసోన్మాదాన్ని అరికట్టలేమా?

**ఐ.పి.రావు**

దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు. తరువాత తలెత్తిన రాజకీయ నాయకులమధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మత ఆధారిత నియోజకవర్గాలు, పార్టీలు అగ్నికి ఆజ్యం పోసినట్లు బ్రిటిష్ వారి 'విభజించు- పాలించు' విధానాలు కూడా దేశ విభజనకు దారి తీసింది. అప్పటి నుంచి నేటివరకూ అనేక రూపాల్లో అనేక రకాలైన హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోవడం అదేసందర్భంలో అనేక కోట్లరూపాయల ఆస్తి బుగ్గిపాలు అవడం జరుగుతుంది. దీనికి పరాకాష్ఠగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ ముమ్ముందు కదలాడుతున్నాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే. 1960లో గుజరాత్ అల్లర్లు, 1984లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన 'గోద్రా' అల్లర్లు ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆమాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన 'మణిపూర్ హింసాత్మక సంఘటనలు' మతపరమైనవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా సెక్యులర్ దేశంగా పరిగణిస్తున్న మనదేశంలో ఇటీవలకాలంలో మతపరమైన హింసాత్మక సంఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశం అంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతి భద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజల మధ్యశాంతి భద్రతను కాపాడవలసింది పోయి ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే సుప్రీంకోర్టుకూడా తీవ్రంగా పరిగణిస్తున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 2014నుంచి నేటివరకూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం డబుల్‌ఇంజన్ సర్కారు ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈ కమ్యూనల్ అల్లర్లు ఎక్కువగా చోటు చేసుకోవడం జరిగింది. 2016నుండి 2020 మధ్యకాలంలో దేశంలో నమోదు అయిన మతపరమైన అల్లర్లు 3400అని సమాచారం. యన్.సి.ఆర్.బి నివేదికల ప్రకారం గత ఐదుసంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నమోదైన కమ్యూనల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధంగా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్‌కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు దాడులు, దోపిడీలు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై అధికారపక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయని అనేకమంది మేధావులు, విశ్లేషణకర్తల అభిప్రాయం. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన కుల, ప్రాంతీయ భాషా లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్లఅలజడులు జరుగుతున్నాయి. ఇకనైనా దేశ ప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యపద్ధతిలో రాజ్యాంగంప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్షపార్టీల నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. పీస్ కమిటీలు, శాంతిచర్చల ద్వారా సమస్యలు పరిష్కారంకోసం కృషిచేయాలి. రక్షణవ్యవస్థ న్యాయవ్యవస్థ రాజ్యాంగం ప్రకారం సమన్యాయం అందించాలి. ●

# ప్రజావాక్కు



## మతోన్మాద చర్యలు

హర్యానాలోని నూహ్‌జిల్లాలో గత అర్ధరాత్రి చెలరేగిన మతోన్మాద చర్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఈ కలహాలలో ఆయిదుగురు అమాయకులు మరణించడంబాధాకరం. విచిత్రం ఏమిటంటే ఈ శోభాయాత్ర ప్రతి యేటా జరిగేదే కానీ ఎప్పుడూ అసలు మతకలహాలకు దారి తీయలేదు. ఈ యేడాది కొందరు విద్వేషకారులు అక్కడ పనిగట్టుకుని మతబీజాలు నాటే పని ప్రయత్న పూర్వకంగా జరిగింది అన్న సమాచారం పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. మన సెక్యూలర్ దేశంలో అన్ని కులాలు, మతాల వారు సామరస్య ధోరణిలో హాయిగా కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలో కొందరు చేపడుతున్న ఇటువంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలి. ఇంతకుముందు అదే రాష్ట్రంలో జైపూర్ నుంచి ముంబై వెళ్తున్న రైలులో ఒకే రైల్వే భద్రతా జవాను నడుస్తున్న రైలులోనే తనపై అధికారిని కాల్చి చంపిన సంఘటన కూడా ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది. అల్లే పనిగట్టుకొని సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు విద్వేషకారులు ప్రజల్లో ఉద్వేగాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారిని అణిచివేసేందుకు కేంద్రప్రభుత్వం ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఎన్నికల ట్రైలర్‌గా నోటిఫికేషన్లు

ప్రభుత్వ జాబ్ నోటిఫికేషన్లు ఎన్నికల ట్రైలర్‌గా మారిపోయాయి. అవి లేక యువత మరీ ముఖ్యంగా గ్రామీణ యువత భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ధనిక పేదరిక మధ్య అంతరాలను చెరిపేయాలి. అంటే పెట్టుబడులు రాబట్టి ఉద్యోగాలు సృష్టించి అవి యువతకు చేరువయ్యేలా చేయాలి. యువత కూడా సాంప్రదాయ కోర్సులను కాకుండా విభిన్నంగా అభిరుచికి అనుగుణంగా ఉండే కోర్సులను ఎంపిక చేసుకోవాలి.

-జి.వి.సాయికుమార్, పెనుగొలను

## రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏ రాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యే వరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా సుశిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లోపాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచి దికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగాఉంటూ, చదువు కుపమాత్రం అంతరాయం లేకుండాపూర్తి చేసుకోగలుగుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ప్రజలు బుద్ధి చెబుతారు

మణిపూర్ మాడిమసయిపోయినా అక్కడి ప్రజలు అవమానాలు ఎదుర్కొంటూ వందల మంది మరణిస్తున్నా, ఆరాష్ట్రం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉన్నానాకనవసరం, ఐ డోంట్‌కేర్ అంటున్నారుమోడి. ఈవిషయంపై లోక్‌సభలో ఎంతటి గొడవ జరుగుతున్నా కూడా ఆయన పట్టించుకోవడం లేదు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై నోరు విప్పి మాట్లాడటం లేదు. అసలాయన సభకెళ్లటం లేదు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు. మణిపూర్ ప్రజలను వారి ఖర్మానికి వారిని వదిలి ఎన్నికల్లో గెలుపుకోసం తాపత్రయపడుతున్నారు. నరేంద్రమోడీ బాధ్యతారాహిత్య ప్రవర్తనను దేశ ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

-మిధునం, హైదరాబాద్

## నిబంధనలను పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి పర్యవేక్షణలో షెడ్యూల్ కులాల పేద విద్యార్థులకు కుటుంబానికి ఒక్కరికే అవకాశాలుకల్పించాలి. ఒకే కుటుంబానికి ఇద్దరు పిల్లలు లబ్ధిపొందడం వలన ధనవంతులు ధనవంతులుగా పేదలు పేదలుగా ఉంటున్నారు. కనుక ప్రతి జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ, సెలెక్ట్ అయిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఇద్దరుసీట్లు పొందిన తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఒక కుటుంబానికి ఒకే సీటు ఉండే విధంగా నిబంధనలను పాటించాలి. షెడ్యూల్ క్యాస్ట్ వికలాంగుల పిల్లలకు ఇద్దరికీ ఇచ్చి వారి పిల్లలకు అదనంగా కొన్నిసీట్లు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు


ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈనాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగాతయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయవర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

# ప్రపంచ వాణిజ్యంపై చైనా ప్రభావం

**బి. లలితానంద ప్రసాద్**

ప్రపంచీకరణతో వాణిజ్యపరంగా ప్రపంచ దేశాలన్నీ పరస్పరం అనుసంధానం అయినాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన ఒడిదుడుకులు అన్ని ఏదోరీతిలో అన్ని దేశాలపైనా వీటి ప్రభావం చూపిస్తాయి. చూపిస్తున్నాయి. అందునా ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న దేశాలలోని పెనుమార్పులు వాటితో అనుసంధానం ఉన్న దేశాలతోపాటు అధికంగాను ఇతర దేశాలపైన ఏదోరీతిలో ప్రభావం తప్పక చూపుతాయి. అందుకు తాజాగా లభిస్తున్న గణాంక వివరాలు తిరుగులేని తార్కాణాలు. నానాటికీ పశ్చిమ దేశాల్లో పెరుగుతున్న వడ్డీరేట్ల కారణంగా ఆ ప్రభావం ప్రపంచ వాణిజ్యంపైన తద్వారా ఆర్థికంగానూ ప్రతికూలంగా పడింది. ఈ కారణంగా చైనా చేసే ఎగుమతులు పడిపోవడంతో చైనాతోసహా ఇతర ఆసియా దేశాల్లో అన్ని ముఖ్య ఆర్థికవ్యవస్థలపైన ప్రభావం చూపింది. విశ్వవాణిజ్యంలో ఈ మందగమనం కొన్ని నెలలుగా ఉండగా ఇకముందు కూడా కొనసాగుతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లోని సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణం కట్టడి ప్రయత్నంలో భాగంగా వడ్డీరేట్లు పెంచడం అక్కడి ఆర్థిక మాంద్యం పెరగడానికి దోహదపడటం గమనార్హం. చైనాలో కొవిడ్-19కి ముందుతో పోల్చినప్పుడు వారి వార్షిక ఎగుమతులు ఈ జూన్ నెలలోగా ఎన్నడూ ఇంతగా పడిపోలేదు. ఈ ఎగుమతుల తరుగుదల చైనా ఒక్కదానికే పరిమితం కాదు. గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చినప్పుడు ఈ తరుగుదల తైవాన్‌లో 23 శాతం వియత్నాంలో 11 శాతం, దక్షిణ కొరియాలో ఆరు శాతం అధికారిక గణాంక వివరాల ప్రకారం తగ్గాయి. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్పుకు ఆయా సంపన్న దేశాల్లో వినియోగదారుల కొనుగోలు ప్రాధాన్యతలలో మార్పు ముఖ్య కారణం. గతంలో అధికంగా వ్యయం చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహాల నవీకరణ, వినియోగ వస్తువులు వగైరాలు లాంటివి కరోనా కాలంలో అధిక ప్రాధాన్యం వహించేవి. అప్పటి సామాజిక, ఆర్థిక, దైనందిన జీవన మార్పుల కారణాలు వాటికి ప్రేరకాలయినాయి. వీటిస్థానంలో ఇప్పుడు ఆహారం, పర్యటన, ఇతర సేవలకు సంబంధించిన వాటిపై ఖర్చు చేస్తున్నారు. ఈ మార్పులే కాక అమెరికాలో, యూరోప్‌లో పెరిగిన వడ్డీరేట్లతో రుణభారం పెరుగుతుంది. పెరిగింది. అవి విభిన్న రూపాల్లో, స్థాయిల్లో వినిమయ, వ్యాపారాలకు విస్తరిస్తుంది. పలువురు ఆర్థికవేత్తలు ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక మాంద్యానికి గురవుతుంది అంటున్నారు. దీర్ఘకాలపు ప్రపంచ వాణిజ్య అంచనాలన్నీ ఆర్థికంగా సంపన్న దేశాల అన్నింటిపైన ఈ మార్పులు గణనీయంగా ప్రభావితం చూపుతాయి అంటున్నాయి. అవి వాటిని తమ ప్రస్తుత సరఫరా గొలుసులను పునర్ వివేచనతో తయారీ రంగంలోనూ, పెట్టుబడులను తమ స్వదేశాలకు తరలించే దిశగా సంకల్పించిన




సూచనలు కనిపిస్తున్నాయి. కొందరు ఆర్థికవేత్తలు అయితే రాబోవు సంవత్సరాల్లో ప్రపంచ వాణిజ్యం మరింత మందగమనంలో ఉంటుందంటున్నారు. అది ప్రపంచ ఆర్థిక అభివృద్ధి కన్నా తక్కువ స్థాయిలో ఉండొచ్చు అంటున్నారు. ఇది సంవత్సరాల తరబడిగా ఏర్పడి ఉన్న ప్రపంచ ఆర్థిక అనుసంధానానికి భిన్నంగా కూడా పరిణమించవచ్చు అని భావిస్తున్నారు. ఇప్పటి వాణిజ్య డేటా ప్రకారం ఇది ప్రపంచీకరణ సూచికగా సింగపూర్‌లోని చైనా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హెడ్‌గా ఉన్న జీన్‌మా అభివర్ణిస్తున్నారు. వాస్తవానికి దీని బీజాలు బ్రెక్సిట్‌తోనే పడినట్లు మనం గుర్తుచేసుకోవచ్చు. ఈ జూన్ నెలలో చైనా ఎగుమతుల విలువలో 12.4 శాతం పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఇప్పుడివి 285 బిలియన్ డాలర్లకు దిగినాయి. అక్కడి జనరల్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ కస్టమ్స్ ప్రకారం మే నెలలో 7.5 శాతం తగ్గాయి. ఇవి వాల్‌స్ట్రీట్ జనరల్ ఆర్థికవేత్తలు అంచనా 9.2 శాతం కన్నా తరుగుదలలో ఎక్కువ. ప్రపంచ వాణిజ్యంలో మందగమనాన్ని చైనాలోని ఆర్థిక స్థితిగతులు విదేశీ వాణిజ్యాన్ని మరింతగా దిగజారుస్తాయి. అది ప్రపంచంలో అతిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ కావటం వలన అక్కడ బలహీన లేబర్ మార్కెట్ కారణంగా వినియోగం ద్వారా రావాల్సినటువంటి వృద్ధిమసకబారుతుంది. అదే అక్కడి రియల్ ఎస్టేట్ రంగాన్ని కృంగదీస్తుంది. అక్కడి మూడు సంవత్సరాల కొవిడ్-19 దుష్ప్రభావాల అనంతరం కోలుకోవలసిన రీతిలో కోలుకోలేక ఆశావహులను నిరాశపరిచింది. అక్కడి అంతర్గత విధానాలు, పరిస్థితులతోపాటు ప్రపంచవ్యాపిత నిరంతర పరిణామాలు కూడా అందుకు వివిధ రూపాల్లో దోహదపడ్డాయి. గత సంవత్సరంతో పోలిస్తే అమెరికాకి చైనా ఎగుమతులు ఈ జూన్‌లో 24 శాతం తగ్గాయి. అలాగే యూరోపియన్ యూనియన్ 13 శాతం పడిపోయాయి. అలాగే ఇండోనేషియా, మలేషియాతో కలిపిన ఏషియన్ 10 దేశాలకు అమ్మకాలు 17 శాతం దిగజారాయి. ఇక మనదేశంతో చైనా వాణిజ్యం కూడా వీటికిఅతీతంగా ఏమీ లేదు. తొలి అర్థభాగంలో చైనా నుండి దిగుమతులు గతంతో పోల్చినప్పుడు 0.9 శాతంతగ్గి 56.53 బిలియన్ డాలర్లు. ఇదే సమయంలో వారికి మన ఎగుమతులు 0.6 శాతం తగ్గి 9.49 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. చైనాతో మన ఈ విదేశీ వాణిజ్యలోటు మరే ఇతర దేశం కన్నా కూడా ఎక్కువ. మన ఎగుమతులకు అక్కడ గిరాకీ కొరత వలన ఈ తేడా ఏర్పడింది. వాణిజ్య మీడియా పతాక శీర్షికలోని చైనా గణంకాలు అన్నీ రాబోవు కాలంలో మారనున్న ప్రపంచ వాణిజ్య ధోరణులకు సూచికలుగా మిగలనున్నాయి. చైనా ఎగుమతుల్లో గణనీయభాగం మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా కేంద్రంగా జరగనున్నాయి. ఇందుకు తగిన ఆర్థిక అనుసంధానం చైనా తన పెట్టుబడులతో కొంతకాలంగా ఏర్పరచుకుంటూనే ఉంది. వర్ధమాన దేశాలకు చౌక విద్యుత్ వాహనాలు, స్మార్ట్‌ఫోన్లు ఎగుమతి దారునిగా ఖరీదైన పశ్చిమదేశాల వాటికన్నా చైనా పైచేయి సాధించింది. ఈమార్పులు సహజంగానే చైనా, అమెరికా నాయకత్వంలోనిపశ్చిమ దేశాలనడుమ సంబంధాలలోమార్పులు అవాంఛనీయ అధమస్థాయికి చేరాయి. 2018లో ట్రంప్‌హయాంలో చైనానుండి అమెరికాచేసుకునే దిగుమతులపై సగటు టారిఫ్ 20శాతం ఉంది. చైనా నుండి అమెరికా దిగుమతులు తగ్గినప్పటికీ ఇప్పటికీ ప్రపంచ వాణిజ్యంలో తన ఆధికత్యను కొనసాగిస్తూనే ఉంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

7-08Pg5:Layout 1 1/1/02 6:28 AM Page 1



## మోడీచే 'అమృత్ భారత్ స్టేషన్' పథకం ప్రారంభం

# 24,470కోట్లతో 508 స్టేషన్ల ఆధునీకరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని 508 రైల్వేస్టేషన్లను 24,470 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులకు ప్రధాని మోడీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేసారు. మొత్తం 27 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని స్టేషన్లలో ఈ పనులు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో 55, రాజస్థాన్‌లో 55 రైల్వేస్టేషన్లు, బీహార్‌లో 44, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 32, అస్సాంలో 25, ఒడిశాలో 22, పంజాబ్‌లో 21 స్టేషన్లు ఆధునీకరిస్తారు. గుజరాత్, తెలంగాణల్లో 21చొప్పున స్టేషన్లు ఈప్రాజెక్టులో ఉన్నాయి. జార్ఖండ్‌లో 20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో 18 స్టేషన్ల చొప్పున ఆధునీకరిస్తారు. హర్యానాలో 15, కర్నాటకలో 13స్టేషన్లను ఈ ప్రాజెక్టులో ఆధునీకరణకు వస్తున్నాయి. ఈ అమృత్ స్టేషన్లను 24వేల కోట్లతో ఆధునీకరిస్తామని, ఉత్తరప్రదేశ్‌లోని 55 స్టేషన్లకు నాలుగువేల కోట్లు వ్యయం అవుతుందని అన్నారు. మధ్యప్రదేశ్‌లో వెయ్యికోట్లు,మహారాష్ట్రలోని 44 స్టేషన్లకు 1500 కోట్లు ఖర్చు అవుతాయన్నారు. ఇక తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోకూడా ఎంపికచేసే స్టేషన్లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక ప్రయాణీకుల వసతి సౌకర్యాలు, ఆధునిక సిగ్నలింగ్‌వ్యవస్థతో కూడిన ట్రాఫిక్ వేలామణి, అంతర్‌మోడల్ ఇంటిగ్రేషన్, సైన్‌బోర్డులు, ప్రయాణీకులకు మార్గదర్శి సూచీలు వంటివి ఉంటాయి. స్థానిక సంస్కృతికి అనుగుణంగా భవనాలు ఉంటాయి. 508 స్టేషన్లను ఒకేసారి ఆధునీకరించడంద్వారా మొత్తం 1300 స్టేషన్లను అమృత్‌భారత్‌స్టేషన్ స్కీం కింద ఆధునీకరించాలన్న ప్రాజెక్టు లక్ష్యం సాకారం అవుతున్నదని అన్నారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలోభాగంగానే ఈప్రాజెక్టును అమలుచేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకరంగంరానూ, యాత్రికుల రాకపోకలకు అనువుగా వీటిని తీర్చిదిద్దుతారు. ఈ రైల్వేస్టేషన్లను సిటీ సెంటర్లుగా మారుస్తారు. బిజినెస్ కార్యకలాపాలు కూడా నిరంతరాయంగా నిర్వహించుకోవచ్చు. 40నుంచి 60 ఏళ్లపాటు వీటిని స్థిరంగా ఉండేటట్లు అభివృద్ధిచేస్తారు. స్టేషన్‌లలో రాకపోకలు కూడా అప్‌గ్రేడ్ అవుతాయి. వికలాంగులకు కూడా సౌకర్యాలుంటాయి. సైన్‌బోర్డులు, వైబ్రేషన్ కంట్రోల్, సిసిటివి కేమేరాలను కూడా ఏర్పాటుచేస్తారు. లాంజ్‌లు,ఎటిఎంలు, రెస్టారెంట్లు, వెయిటింగ్ హాళ్లు, ఛార్జింగ్ పాయింట్లు, వైద్య వసతులు, హెల్ప్ బూత్‌లు వంటివికూడా ఏర్పాటుచేస్తారు. ప్రతిరైల్వేస్టేషన్ ఆధునిక స్ఫూర్తితోపాటు ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటట్లు రూపొందించుతాయని అన్నారు. అలాగే భారత్ గౌరవ్ యాత్రా రైళ్లను మరింత పటిష్టంచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్కృతి పట్ల ఉదాహరణలు తెలిపిన మోడీ జైపూర్ రైల్వేస్టేషన్‌లో హవా మహల్, ఆమ్బేర్ కోటలు ఉంటాయని,జమ్ముతావి రైల్వేస్టేషన్‌లో రఘునాథ్ మందిర్ ఉంటుందని, నాగాలాండ్‌లోని ధిమాపూర్ స్టేషన్‌లో 16 విభిన్న గిరిజన జాతుల సంస్కృతుల చిహ్నాలుంటాయన్నారు.

# పట్టాలు తప్పిన హాజారా ఎక్స్‌ప్రెస్

### 33 మందిమృతి, 80 మందికిపైగా గాయాలు



**కరాచి, ఆగస్టు 6:** పాకిస్తాన్‌లోని కరాచిలో జరిగిన రైల్వే ప్రమాదంలో 33మంది చనిపోగా మరికొన్ని డజన్లమంది తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 80మందికి తీవ్ర గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. దక్షిణ పాకిస్తాన్‌లోని ఒక ఎక్స్‌ప్రెస్‌రైలు పట్టాలు తప్పడంవల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పాకిస్తాన్‌లోని 7500 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌పై తరచూ ఇలా ప్రమాదాలు,పట్టాలు తప్పడం మామూలైపోయాయని వాదనలున్నాయి. ఏడాదికి 80మిలియన్లమంది ప్రయాణీకుల రాకపోకలు సాగించే రైల్వే లైన్లలో ఇప్పటికీ ఆధునీకరణ లేకపోవడంవల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. రైల్వే మంత్రి ఖ్వాజా సాద్ రఫీక్ మాట్లాడుతూ ఇది చాలా పెద్ద ప్రమాదం అని అన్నారు. ఒకటి యాంత్రిక లోపం అయినా అవ్వవచ్చని, లేదా విధ్వంసకాండ కారణం అయినా అయి ఉండొచ్చని, మేం విచారణజరిపిస్తున్నట్లు మంత్రి వివరించారు. పట్టాలు తప్పిన హాజారా ఎక్స్‌ప్రెస్ దక్షిణ సింధ్‌ప్రావిన్స్‌లోని నవాబ్‌షా నగరానికి సమీపంలోని సహార రైల్వేస్టేషన్ పరిధిలోనే జరిగిందని ఆయన అన్నారు. ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారి మొహిసన్ స్యాల్ చెప్పారు. 19 మంది చనిపోగా మరో 50 మంది వరకూ తీవ్ర గాయాలపాలయినట్లు సింధు ప్రావిన్స్ ప్రభుత్వ ప్రతినిధి షార్జీల్ మెమన్ తెలిపారు. అంబులెన్సులు, ప్రైవేటుకార్లలో తీవ్ర గాయాలపాలయిన వారిని అసుపత్రులకు తరలించారు. నవాబ్‌షా ట్రౌమాకేర్ సెంటర్‌కు వీరందరినీ తరలించారు. రైల్వే అధికారులు ప్రమాదస్థలానికి రిలీఫ్ రైలును పంపించామని, ప్రయాణీకులను తరలించనున్నట్లు తెలిపారు. హాజారా ఎక్స్‌ప్రెస్ కరాచినుంచి ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రాంతానికి 33 గంటలపాటుప్రయాణిస్తుంది. హావేలియన్‌స్టేషన్ వరకూ ఈరైలు ప్రయాణిస్తుంది. మొత్తం దక్షిణం నుంచి ఉత్తరంవైపునకు 1600 కిలోమీటర్లు ఈ ఎక్స్‌ప్రెస్ ప్రయాణిస్తుంది. ఇతే దరహా ప్రమాదాలు గతంలోకూడాచోటుచేసుకున్నాయి. 2021ఝూన్‌లో రెండురైళ్లు సింధ్‌లోని దహారిక్కవద్ద ఢీకొని 65 మంది మృతిచెందగా 150 మందిరవకూ గాయపడ్డారు. మరోప్రమాదం తేజ్‌గామ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 75 మంది చనిపోగా 2005లో జరిగిన ఘోట్కివద్ద ప్రమాదంలో ఒకరైలు మరో రైలును ఢీ కొనడంతో 100 మంది చనిపోయారు.




# బ్రిజ్ భూషణ్ విధేయులు, అనితా షెరాన్ మధ్యనే పోటీ

### రసవత్తరంగా మారుతున్న రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** రెజ్లింగ్‌సమాఖ్యకు జరుగుతున్న ఎన్నికల్లో బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులకు, 2010 కామెన్వెల్త్ ఛాంపియన్ అనితా షియోరాన్‌లమధ్యనే పోటీ నెలకొన్నదని తెలుస్తోంది. బ్రిజ్‌భూషణ్ కుటుంబీకులు ఎవ్వరూ ఈ సమాఖ్య ఎన్నికల్లో పోటీచేయకూడదన్న ఆంక్షల నేపథ్యంలో మాజీ చీఫ్ తన మద్దతుదారులను అధిక సంఖ్యలో అన్ని పదవులకు పోటీకి దించారు. యుపి సంఘం ఉపాధ్యక్షుడు సంజయ్‌కుమార్‌సింగ్ బ్రిజ్‌భూషణ్ మద్దతుదారుడే. ఈనెల 12వ తేదీ జరిగే ఎన్నికల్లో అనితా ఒక్కరే పోటీలోకి దిగారు. తన నామినేషన్లను ఒడిశా యూనిట్‌ప్రతినిధిగా దాఖలుచేసారు. వాస్తవానికి ఆమె హర్యానాకు చెందినవారు. అంతేకాకుండా ఆరాఆష్ట్ర పోలీస్‌శాఖలోపనిచేస్తున్నారు. మరో ఇద్దరు కూడా ఈ పదవికి పోటీలో ఉన్నారు. జమ్ముకాశ్మీర్‌నుంచి దుష్యంత్‌శర్మ, ఢిల్లీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జైప్రకాష్‌లు తమ నామినేషన్లను ఉపసంహారించుకున్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మహేష్ మిట్టల్‌కుమార్ మత్తం జాబితాను ప్రకటిస్తారు. అధ్యక్షుడు, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు, సెక్రటరీజనరల్, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి, కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. మూడు పదవులకు నామినేషన్ వేసిన జైప్రకాష్ సెక్రటరీజనరల్ రేసునుంచి తప్పుకున్నారు. చండీఘర్‌కు చెందిన దర్శన్‌లాల్,రైల్వే క్రీడల బోర్డు సెక్రటరీ ప్రేమ్‌చంద్ లోచబ్‌లమధ్యనే పోటాపోటీ జరుగుతుంది. ఇక కోశాధికారి పోస్టుకు కూడా ఇద్దరే ఉన్నారు. ఉత్తరాఖండ్‌నుంచి సత్యపాల్‌సింగ్ దేశ్‌వాల్, దుష్యంత్‌శర్మలమధ్యనే ఉంటుంది. బ్రిజ్‌భూషణ్ శిబిరం నుంచి మొత్తం 16 మంది అభ్యర్థులు 15 పోస్టులకు పోటీచేస్తున్నారని, వారే గెలుస్తారని ధీమాగా ఉన్నారు. మొత్తం 15 పోస్టులకు 18 మ ంది రంగంలో ఉన్నామని కేవలం ఇద్దరుమాత్రమే విత్‌డ్రా అయ్యారన్నారు. హర్యానానుంచి రాకేష్‌కుమార్, జైప్రకాష్ అధ్యక్షపదవి, సెక్రటరీజనరల్‌పదవులనుంచి విత్‌డ్రా అయ్యారు. వైస్‌ప్రెసిడెంట్‌పోస్టుకు పోటీలో ఉన్నారని బ్రిజ్‌భూషణ్ వర్గం చెపుతోంది. నామినేషన్లకు ముందునుంచే రెండు గ్రూపుల్లోను రాజీ ఫార్మాలా చర్చలు జరు గుతున్నాయి. సెక్రటరీజనరల్, సీనియర్‌వైస్‌ ప్రెసిడెంట్ పోస్టులను వదులుకునేందుకు బ్రిజ్‌భూషణ్ శిబిరం అంగీకరించలేదు.

# మూడోరోజు కొనసాగిన జ్ఞానవాపి సర్వే



**వారణాసి,ఆగస్టు 6:** కాశీనగరంలోని విశ్వనాథ మందిరం సమీపంలోనే ఉన్న జ్ఞానవాపి మసీదు సర్వే మూడోరోజు కూడా కొనసాగింది. సర్వే పనులపై హిందూత్వవాదులు సంతృప్తి వ్యక్తంచేయగా మసీదుపై వస్తున్న పుకార్లపై కమిటీ బాయ్‌కాట్ చేస్తామని హెచ్చరించింది. పురావస్తు శాఖ నిర్వహిస్తున్న శాస్త్రీయ సర్వేలో 17వ శతాబ్దంలోని ఈ మసీదు ఒక హిందూ దేవాలయం కూల్చివేసి ఆపైనిర్మాణంచేసారా అన్న అంశం నిర్ధారణ కావాల్సి ఉంది. ఆదివారం కూడా ఈ మసీదులో ఎఎస్‌ఐ సర్వే నిర్వహించింది. ముస్లింవైపు పెద్దలు ఇలా దేవాలయం కూల్చి మసీదు నిర్మించారన్న పుకార్లను వ్యాపింపచేస్తే తాము సర్వేపనులను బాయ్‌కాట్ చేస్తామని, హెచ్చరించారు. హిందూ మతపరమైన గుర్తులు, చిహ్నాలు, కొన్ని వస్తువులు అక్కడ ఉన్నాయన్న వాదనలను వారు ఖండించారు. ప్రభుత్వ కౌన్సెల్ రాజేశ్‌మిశ్రా మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అయిన సర్వేసాయంత్రం ఐదు గంటల వరకూ కొనసాగింది. హిందూత్వవాదుల వైపు వాదిస్తున్న న్యాయవాది సుధీర్ త్రిపాఠి మాట్లాడుతూ డిజిపిఎస్ వ్యవస్థ ఇతర సాంకేతిక మెళకువలతోను, యంత్రాలను కూడా ఈ సర్వే పనుల్లో వినియోగించినట్లు తెలిపారు. సర్వేపనులపై హిందువుల తరపున సంతృప్తి వ్యక్తంచేయగా ముస్లిం వర్గాలు మాత్రం పుకార్లను తీవ్రంగావ్యతిరేకించాయి. అంజుమన్ ఇంతెజామియాకమిటీ జాయింట్ కార్యదర్శి సయ్యద్ మహ్మద్ యాసిన్ మాట్లా డుతూ రెండోరోజు సర్వేల్లో తమ తరపున న్యాయవాదులు పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం మాత్రం వీరితరపున ఎవ్వరూ రాలేదు. మీడియాలో పుకార్లను వ్యాపింపచేస్తున్నారని, మసీదు పునాదులవద్ద విగ్రహాలు, త్రిశూ లం,కలశ్ వంటివి లభించాయని వార్తలు ప్రసారం చేయడంపై తీవ్ర అభ్యం తరం వ్యక్తంచేసారు. ఇలాంటి పుకార్లు, ఎఎస్‌ఐ సర్వేలవల్ల చరిత్రలోని గత గాయాలు మళ్లీ పునరావృతం అయినట్లవుతుందని జాయింట్ సెక్రటరీ తెలిపారు.

# ఆయుధ ఫ్యాక్టరీలు తనిఖీచేసిన కిమ్‌జాంగ్‌ఉన్




**ప్యాంగాంగ్, ఆగస్టు 6:** దేశం ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్నా ఉత్తర కొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్ మాత్రం క్షిపణిపరీక్షలు, సైనిక సమీక్షలతో రద్దీగా గడుపుతున్నారు. తాజాగా దేశంలో ఉన్న ఆయుధ ఫ్యాక్టరీలు, క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రాల్లో పర్యటించారు. దేశ రక్షణ సామర్థ్యాలను బలోపే తంచేసేందుకు ఆయుధ శక్తిని మరింతపెంచాలని సిబ్బందికి సూచించారు. అగ్రరరాజ్యం అమెరికాతోపాటు దక్షిణ కొరియాతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సమయంలో ఆయుధ ఫ్యాక్టరీల్లో కిమ్‌పర్యటించడంప్రాధాన్యం సంతరిం చుకుంది. వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రంతోపాటు ఇతర ఆయుధ ఫ్యాక్టరీలు మానవరహిత గగనతల వాహనాలు భారీ రాకెట్ లాం చర్లకు అవసరమైన పనిముట్ల తయారీ కేంద్రాలను వరుసగామూడు రోజులపాటు ఉత్తరకొరియా నియంత కిమ్‌జాంగ్‌ఉన్ సందర్శించినట్లు అక్కడి అధికారిక మీడియా కెసిఎన్‌ఎ వెల్లడించింది. అంతేకాకుండా పలు ఆయుధాలను కిమ్ స్వయంగా పరిశీలించారు. తమ శైలికి అనుగుణంగా వ్యూహాత్మక ఆయు ధాలను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం అత్యాధునిక సాంకేతికతకలిగిన ఇంజిన్లను రూపొందించాలని కిమ్ నిపుణులకు సూచించారు. భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను అత్యాధునిక క్రూయిజ్ క్షిపణిలతోపాటు ఇటీవల కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖాండాంతర బాలిస్టిక్ క్షిపణిని ఆయన పరిశీలించారు. వివిధ ఆయుధ ఫ్యాక్టరీల్లో రైఫిళ్ల పనితీరును స్వయంగా పరిశీలించిన ఫోటోలను అక్కడి మీడియా విడుదల చేసింది.

# జైపూర్ మేయర్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం



**జైపూర్, ఆగస్టు 6:** రాజస్థాన్‌ప్రభుత్వం జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌మేయర్ మునేష్ గుర్జార్‌ను సస్పెండ్‌చేసింది. ఆమె భర్త లంచం తీసుకుంటుండగా అవినీతినిరోధకశాఖ అధికారులకు పట్టుబడటంతో ప్రస్తుతం మేయర్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇదంతా రాజకీయ కుట్రచేసారని, కావాలనే తనను తన కుటుంబాన్ని ఇరికించారని మేయర్ గుర్జార్ ఆరోపించారు. రాష్ట్ర స్థానికప్రభుత్వాల మంత్రిత్వశాఖ ఈమేరకు దాడులు జరిగిన కొన్ని గంటలకే ఉత్తర్వులు జారీచేసింది. జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ బోర్డు ఉంది. మేయర్ భర్త సుశీల్ గుర్జార్ మరో ఇద్దరు మధ్యవర్తులు నారాయణ్‌సింగ్, అనిల్‌దూబేలను అవినీతినిరోధకశాఖ రెండులక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఒక స్థలం లీజుకు సంబంధించి ఈదాడులు నిర్వహించింది. గుర్జార్ నివాసంలో సోదాలు జరిపి 40 లక్షల నగదు, ఈ లీజుకు సంబంధించిన ఫైలును స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా నారాయణ్‌సింగ్ ఇంటినుంచి ఎనిమిది లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం తన సస్పెన్షన్ ఉత్తర్వుల్లో మేయర్‌ను విచా రణపూర్తి అయ్యేంతవరకూ పదవినుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రాథమికంగా ఈకేసులో ఆధారాలు ఉన్నదీ లేనిదీ నిర్ధారణ కావాలని సూచించారు. మేయర్ గుర్జార్ మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని తనపైనా తన కుటుంబంపైనా కావాలినే కుట్రపన్ని ఇరికించారని, నిజాలు బయటికి వస్తాయని, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రజలకు మేలయిన పాలన అందిస్తారని కాంగ్రెస్ నుంచి మేయర్‌ను ఎంపిక చేసామని, అవినీతి, ఆశ్రిత పక్షపాతం కోసం కాదని రాజస్థాన్ గెహ్లోత్ మంత్రివర్గ సభ్యులు కొందరు వ్యాఖ్యలు చేసారు. లంచం తీసుకుంటున్నట్లు దాడులు జరిగిన 24 గంటల్లోనే మేయర్‌ను సస్పెండ్ చేసారని, దీన్నిబట్టే రాజస్థాన్‌లోని తమ ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపినట్లు స్పష్టం అవుతున్నదని ఎమ్మెల్యే రఫీఖ్ ఖాన్ అన్నారు. అలాగే సోదాలు,దాడుల్లో ఎసిబి రికార్డింగ్‌ను కూడా బహిర్గతంచేస్తే ప్రజలకు కూడా అవినీతి వ్యవహారాలు తెలుస్తాయని నేతలు వ్యాఖ్యానించారు.




# అనకోస్టియాలో కాల్పులు : ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. ఆగ్నేయ వాషింగ్టన్‌లోని అనకోస్టియా ప్రాంతంలో గుడ్‌హోప్‌రోడ్‌లో గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరిపినట్లు స్థానిక పోలీస్ అధికారి పమేలా స్మిత్ తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా నలుగురు గాయపడ్డారు. చనిపోయినవారిలో ఒక మహిళ సహా ఇద్దరు వ్యక్తులున్నారు. శనివారం రాత్రికాల్పుల సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ ప్రాంతంలో పర్యాటకుల సందడి అధికంగా ఉంటుందని వారిని భయాందోళనలకు గురిచేయాలనే ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈచర్యకు పాల్పడి ఉంటాడని స్మిత్ అన్నారు. వాషింగ్టన్‌లో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 150 మందికిపైగా కాల్పులఘటనల్లో మృతిచెందారు. రెండు దశాబ్దాల తర్వాత తక్కువ సమయంలో పెద్ద సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారనివాషింగ్టన్‌పోస్ట్ వార్తాకథనం ప్రచురించింది. ఆగస్టునెలలోనే మొదటి ఐదురోజుల్లో చోటుచేసుకున్న కాల్పుల ఘటనల్లో 12మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది.



# ఉక్రెయిన్ సంక్షోభం ముగిస్తే భారత్‌కు అంతకంటే సంతోషం మరొకటిలేదు

### జెడ్డాలో జరిగిన సదస్సులో ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్

**జెడ్డా, ఆగస్టు 6:** అంతర్జాతీయంగా అమలవుతున్న నియమనిబంధనలను పరిగణనలోనికి తీసుకుని చర్చలు, దౌత్యమార్గాల్లోనే సమస్యలు పరిష్కరించుకోవాలనేది భారత్ విధానమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ అన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఇదే సరైన మార్గంగా భారత్ నమ్ముతున్నదన్నారు. ఉక్రెయిన్ అంశంపై సుమారు 42దేశాల ప్రతినిధులతో సౌదీ ప్రభుత్వం నిర్వహించిన సదస్సులో ఎన్ఎస్ఎ దోవల్ పాల్గొని ప్రసంగించారు. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌చొరవతో ఉక్రెయిన్‌పై ఈ సదస్సు జరిగింది. రష్యా ఉక్రెయిన్ మధ్య సంక్షో భంప్రారంభం అయినప్పటినుంచి ముగింపు పలికేందుకు ఇరుదేశాలతో అత్యున్నతస్థాయిలో చర్చలు జరుపుతున్నదన్నారు. భారత్ ఈసమ స్యకు శాశ్వత పరిష్కారంకోసం క్రమం తప్ప కుండా చర్చలు జరుపుతున్నట్లు దోవల్ చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలుకూడా సమస్యకు ముగింపు పలికితే భారత్‌కు అంతకుమించిన సం తోషం మరోటి లేదన్నారు.చర్చలు దౌత్య మార్గాల్లోనే సమస్యలుపరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. శాంతి స్థాపనకు ఇదే సరైన మార్గం అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య ప్రారంభించినప్పటి నుంచి సంక్షోభానికి ముగింపు పలికేందుకు భారత్ తనవంతుగా ఇరుదేశాల అధ్యక్షులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ ఏడాది మొదట్లో జపాన్‌లో జరిగిన జి7 దేశాల సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధానిమోడీ సమావేశం అయ్యారు. సంక్షోభానికి ముగింపుపలికేందుకు భారత్ తనవంతు కృషిచేస్తుందని ఆయనకు మోడీ తెలిపారు. అంతకుముందు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పలుమార్లు ప్రధానిమోడీ ఫోన్ సంభాషణలు జరిపారు. ఏదేశ పరిస్థితుల్లో అయినా ఆదేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను భారత్‌గౌరవి స్తుందని, పరస్పర దౌత్యసంబంధాలతోనే సుస్థిర శాంతి స్థాపన సులువవుతుందని అన్నారు. 42 దేశాలప్రతినిధుల్లో అమెరికానుంచి ఎన్ఎస్ జాక్ సల్లివాన్, చైనా ప్రత్యేక రాయబారి యూరేసియన్ వ్యవహారాలదౌత్యవేత్త లీహుయికూడా హాజరయ్యారు.

# ఉత్తర కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద చొరబాటుయత్నం.. ఉగ్రవాది హాతం

### ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**శ్రీనగర్/జమ్ము, ఆగస్టు 6:** ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలోని నియంత్రణ రేఖకు సమీపంలో ఆదివారం చొరబాటుదారుడిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మరోవైపు.. శనివారం నుంచి భద్రతాదళాలు, ఉగ్రవాదులకు మధ్య కొనసాగుతున్న ఎదురుకాల్పుల్లో మృతి చెందిన ఓ ఉగ్రవాది మృతదేహాన్ని రాజౌరిలో స్వాధీనం చేసుకున్నారు. అమ్రోహి ప్రాంతంలోని నియంత్రణ రేఖ వద్ద చొరబాటుకు ఓ ఉ గ్రవాది యత్నాన్ని సైన్యం, కుప్వారా పోలీసులు ఉమ్మడిగా జరిపిన ఆపరేషన్‌లో వమ్ము చేశారని పోలీసు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఆయుధాలు, మందుగుండుసామాగ్రి, నిషేధిత పదార్థాలు స్వాధీనం చేసుకున్నారని, గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. శనివారం సిఆర్‌పిఎఫ్, పోలీసులు జరిపిన ఉమ్మడి ఆపరేషన్‌లో రాజౌరి జిల్లాలోని పీర్‌పంజాల్ లోయలో ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనం చేసుకోగా, గుంధా గ్రామంలో మరో ఉగ్రవాది తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ఉగ్రవాది మృతదేహాన్ని ఇంకా గుర్తించలేదని, కానీ ఎదురుకాల్పులు జరిగిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న ఔషధాలు, బూట్లపై పాక్ దేవ గుర్తులు ఉన్నాయని, వీటి ఆధారంగా మృతుడు పాకిస్థాన్‌కు చెందిన వాడుగా తెలుస్తున్నది. అంతేకాకుండా.. అక్కడ లభ్యమైన రెయిన్‌కోట్లు, తినుభండారాలు గమనిస్తే అడవుల్లోని పరిస్థితులను తట్టుకొనేందుకు ఉద్దేశించినవిగా తెలుస్తున్నదని జమ్ము అదనపుడిజిపి ముకేశ్‌సింగ్ అన్నారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, మరో ఉగ్రవాది కూడా ఇక్కడ తలదాచుకొని ఉండవచ్చని, అతడికి చెందిన ఆయుధాలు, మందుగుండుసామగ్రి ఉన్న ఓ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డిజిపి సింగ్ తెలిపారు. ఇప్పటివరకు ఎకె-47, రెండు పిస్టళ్లు, మందుగుండుసామగ్రి, తూటాలు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. త్వరలో తాము గ్రామంలో తలదాచుకున్న రెండో ఉగ్రవాదిని కూడా పట్టుకుంటామని ఆయన అన్నారు. శనివారం రాజౌరి జిల్లాలోని గుంధా-ఖవాస్ గ్రామంలో ఉగ్రవాదుల కదలికలపై పోలీసులు అందిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే వైమానికదళ హెలికాప్టర్‌లో ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వాహనాలు, పోలీసు జాగిలాలను రంగంలోకి దించారని జమ్ముకు చెందిన సైనిక అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ బర్త్వాల్ తెలిపారు. కాల్పులు చోటు చేసుకున్న ప్రాంతం వద్ద వెళ్లరాదని స్థానికులకు పోలీసులు సూచించారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జమ్మూకాశ్మీర్‌లో మూడు ప్రధాన ఉగ్రవాద వ్యతిరేక కార్య కలాపాలు చోటుచేసుకున్నాయని, ఈ సందర్భంగా జరిగిన సైన్యం, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు సైని కులు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు.




# ఇద్దరు మైనర్ల పట్ల యుపిలో ధాష్టీకం



**లక్నో,ఆగస్టు 6:** దొంగతనం చేసారన్న అనుమానంపై ఇద్దరు మైనర్లపట్ల అత్యంత దారుణంగా స్థానికులు వ్యవహరించిన సంఘ టన వైరల్ కావడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. వారితో మూత్రం తాగించడం తోపాటు ప్రైవేటు భాగాల్లో పచ్చి మిర్చిని రుద్ది మరీ చిత్రహింసలకు గురిచేసారు. అంతేకాకుండా వారికి ఏవో ఇంజెక్షన్లను కూడా ఇచ్చారు. రాష్ట్రంలోని సిద్ధార్థనగర్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన విడియోలు ఇపుడు వైరల్ వుతున్నాయి. బాధితులవయసు 10, 15 ఏళ్లు మాత్రమేనని తెలుస్తోంది. కొంతమంది వ్యక్తులు వారిని బెదిరిస్తూ తిడుతున్న సంఘటనలు విడియోలో రికార్డు అయ్యాయి. మూత్రం తాగకపోతే కొడ తామని బెదిరించారు. పౌల్ట్రీలో కోళ్లు, డబ్బు దొంగతనం చేసారని ఆరోపిస్తూ ఇద్ద రినీ పట్టుకుని నిందితులు కట్టేశారు. వారిచేతులు విరిచి ప్యాంటు కిందికి లాగి నేలపై పడుకోబెట్టారు. ఒక వ్యక్తి వారి ప్రైవేటుభాగంలోకి పచ్చిమిర్చిని చొప్పిం చాడు. బాధతో విలవిలాడుతున్నవారికి పసుపురంగులో ఉన్న ఒక ద్రావణాన్ని ఇంజెక్ట్ చేసారు. పత్రాబజార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని కొంకటిచౌరాహా సమీపంలోని అర్షన్ చికెన్‌షాప్ సమీపంలో ఈనెల 4న ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించామని, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్‌పి సిద్ధార్థ వెల్లడించారు. నిందితులు యుజేర్,అ బ్దుల్, రఫుల్లా, షేర్ ఆలీ, మహ్మద్ అకీబ్, దీపక్‌లను అరెస్టుచేసామని వివరించారు. మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వీరిలో ఒకరు పౌల్ట్రీని నిర్వహిస్తున్నట్లు పోలీ సులు వివరించారు. నిందితులపై పోక్సో చట్టంతోసహా వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు ఎఎస్పీ వివరించారు.

# లెఫ్టినెంట్ గవర్నర్‌కు నేరుగా ఫైళ్లు పంపించిన సిఎస్: సిఎం ద్వారా రావాలని తిప్పి పంపించిన ఢిల్లీ ఎల్జీ సక్సేనా

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని విస్మరించి ప్రభుత్వప్రధాన కార్యదర్శి నేరుగా ఫైళ్లను లెఫ్టినెంట్‌గవర్నర్‌కు పంపించడంపై ఆప్, లెఫ్టినెంట్ గవర్నర్లమధ్య మళ్లీ యుద్ధం మొదలయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ ఈమేరకు ఫైళ్లను నేరుగా ఎల్జీ వికె సక్సేనాకు పంపించడంపై ఆప్ ప్రతినిధులు ధ్వజమెత్తారు. ఈవిధానం సరైఐనది కాదని గవర్నర్ కార్యాలయం రాజ్‌ని వాస్ ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా గవర్నర్ ప్రధాన కార్యదర్శిని తీవ్రంగా మందలించినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందిన గంటల్లోనే ఆప్‌ప్రభుత్వం ఈవాదనను తెరపైకి తెచ్చింది. ప్రభుత్వప్రధాన కార్యదర్శి రాజ్యాంగ విధులను అతిక్రమించి వ్యవహరించారని, మేయర్ షెలీన లోబరాయ్ విజ్ఞప్తిమేరకు 2023 ఆసియా పసిఫిక్ నగరాల సదస్సుకు హాజర్యందుకు అనుమతులు కోరుతూ చేసిన విజ్ఞప్తి ఫైలును ముఖ్యమంత్రి ద్వారా కాకుండా నేరుగా పంపించారు. ఆస్ట్రేలియాలో మేయర్స్ ఫక్షరమ్ సదస్సులోను, 2023 ఆసియా పషిపికన్‌నగరాల సదస్సులోను పాల్గొనేందుకు షెల్లీఒబరాయ్ అనుమతులు కోరారు. అయితే ఈ ఫైలు పంపించిన విధానంపై లెఫ్టినెంట్ గవర్నర్ తీవ్రంగా సిఎస్‌ను మందలించినట్లు సమాచారం. సరైన విధానంలోనే ఫైలును తీసుకురావాలని ఆయన ఆదేశించారని, సంబంధితమంత్రిత్వశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి మాత్రమే ఫైళ్లు రావాలని ఆదేశించారు.తదనంతరంరాజ్‌నివాస్‌నుంచి విడుదలయిన ప్రకటనలో సీఎస్‌ను మందలించినట్లు, నిబంధనలు అతిక్రమించినట్లు ఆప్‌నేతలు చేస్తున్న వాదనలు సరైనవి కావని వ్యక్తం చేసింది. ఆప్ ప్రభుత్వ వివరాల ప్రకారం మేయర్ల సదస్సు ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్‌లో అక్టోబరు 11నుంచి 13వరకూ జరుగుతోంది. ఇందుకోసం హాజరయ్యేందుకు ఎంసిడి కమిషనర్ జూన్ 15వ తేదీనే ఈ ఫైలును పట్టణాభివృద్ధి కార్యదర్శి సంజయ్‌గోయల్‌కు పంపిస్తే వాటిని ప్రధాన కార్యదర్శికి పంపించారు. అయితేప్రధాన కార్యదర్శి మాత్రం నిబంధనలు బైపాస్ చేసి ఫైలును నేరుగా ఎల్జీ కార్యాలయానికి పంపించారు. ముందు ఈఫైలును అర్బన్ మంత్రి సౌరభ్ భరద్వాజ్‌శాఖకు పంపించాలి. అన్నిఫైళ్లను ముందు ఎన్నికైన ప్రభుత్వానికి పంపించి ఆపైనే గవర్నర్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే సిఎస్ నేరుగా గవర్నర్‌కు పంపించడంపై ఆప్‌ప్రభుత్వం మండిపడింది. ఈఫైలును వెనక్కిపంపించిన సక్సేనా సిఎంపరిశీలన తర్వాతనే తనవద్దకు రావాలని ఆదేశించింది. గతంలో అనేక కీలక అంశాల్లో ఎల్జీ సక్సేనా ముఖ్యమంత్రిని లూప్‌లైన్‌లోనే ఉంచారు. దీనితో ప్రభుత్వం మండిపడింది. తాజా పరిణామాలపై రాజ్‌నివాస్ ప్రత్యేక ప్రకటనచేస్తూ గవర్నర్ మందలించారని, ఖండించారని ఎక్కడా చెప్పలేదని, ఎక్కడా మౌఖికంగా కానీ,లిఖితపూర్వకంగా కానీ జరగలేదని రాజ్‌నివాస్ ప్రకటించింది.




7-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1



# సాహిత్యం.. ఉద్యమం గద్దర్ ఊపిరి

**డాక్టర్ విజయకుమార్ ఘంటా/విజయవాడ**



అభ్యుదయ, విప్లవ, ప్రజాతంత్ర సాహిత్యాన్ని మా నవీయ కోణం ఆవిష్కరించిన ప్రజాకవి, గాయకుడు గద్దర్ అనబడే విఠల్‌రావు. సామాజికంశాలపై అత్యంత లోతైన అధ్యయనం, జనపదం మీద అంతులేని అవగాహనతో గాయకునిగా ప్రజాకవిగా ఎదిగిన వాడు గద్దర్. తెలంగాణ సాయుధపోరాటానికి ఆయన పాట ఊపిరి. తెలుగునాట రాజకీయచైతన్య గీతాలన్నీ గద్దర్ పాటలను అనుసరించి రాసినవే! పాటతో ఆకలిలేని వ్యవస్థ కోసం పోరాడిన మహాయోధుడు. విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఒక పక్క సాంస్కృతిక ఉద్యమాలను నిర్వహిస్తునే సాయుధ పోరాటానికి మద్దతుగా నిలిచినవాడాయన. గద్దర్ 1969లో తెలంగాణా విముక్తి కోసం జరిగిన పోరులో ఓ యువక ఉత్తుంగగా ఎగిసిపడినా, 2000లు నాటికి బలీయంగా మారిన తెలంగాణా ఉద్యమం లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా వెన్నుముకై నిలిచిన సాంస్కృతిక ఉద్యమానికి గద్దరే సారథి, ఒక దశలో సాముహికంగా, మరో దశలో తెలంగాణ విముక్త పోరాటంలో ఆయన నిర్వహించిన పాత్ర మరువలేనిది. జనపద గీతాలను విప్లవ గీతాలుగా మలిచే క్రమంలో తెలంగాణా మాండలీకంలోని లేని కొత్త పదాలను ఉత్పత్తిచేసి ఆయన చేసిన ప్రయోగాలు మరువలేనివి. తెలుగు తల్లికి దోసిటలో ఎన్ని సొగసైన పదాలను గద్దర్ నిలిపాడు. గద్దర్ నడిచే యుద్ధ యోధునిగా., సమస్యలను ఎక్స్ రే కళ్ళతో శోదించి పట్టే సాహిత్య విశ్లేషకునిగా అభివర్ణించిన వారున్నారు, అప్పుడప్పుడే అక్షరాన్ని మండించే సిసింద్రీలు లాంటి కవులను అంతర్జాతీయకవుల గురించి అవగాహన ఉన్నవాడు,. గద్దర్ సాయుధ పోరాటాన్ని నమ్మిరాజకీయం చేస్తున్న దశలోనే తన పాటతో భద్రాది రామన్నను తన పాటతో ప్రశ్నించాడు. అన్నమయ్య మాదిరిగా ఆ సందర్భంలో భక్తి సాహిత్యంతో సంస్కరణ తీసుకుని వస్తున్నాడా? అన్పించే విధంగా ఆయన సాహిత్యం సాగేది. గోదావరి నది తీరప్రాంతాల్లోని ఆదివాసి జన సమస్యలపై ఆయన పాటల పోరు హోరుగా సాగింది. అణగారిన ప్రజల రాజ్యాధికారం సాయుధపోరాటం ద్వారానే అని నమ్మిన గద్దర్ కాలానుగుణంగా ప్రజాజీవితంలో చోటు చేసుకుంటున్న సమస్యల గమనించి, వాటిని పరిష్కరించడానికి బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య పంధా కార్యచరణలోకి దిగారు. పీపుల్స్ వార్, మావోయిస్టు పార్టీ, తెలంగాణ విముక్త పోరాటంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన ప్రసంగాలు, పాటలతో కోట్లాది మందిని ఉత్తేజపరిచారు. అప్పట్లో తుపాకీ చతపట్టి ఉద్యమాలు చేసిన గద్దర్ ప్రజాస్వామంలో రాజ్యాధికారాన్ని పొందడానికి ఓటు సరికాదని దాదాపు 50ఏళ్ళు నినదించిన గద్దర్ పంథా మార్చుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్నే చేపట్టారు. ఈ క్రమంలోనే గత ఎన్నికల్లో తొలిసారి ఓటేసిన గద్దర్ చివరికి గద్దర్ ప్రజాపార్టీని స్థాపించారు. రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించారు. వైఎస్సార్ కుమార్తె ష్మరిలతో కలిసి పనిచేసారు. పాటే సమాజంలో అన్ని వర్గాలను మేలుకొలిపేది పాట, పాటను సామాన్యుల చెంతకు చేర్చి. వారి నాలుకలపై నర్తింపచేసిన ఘనత గద్దర్‌దీ. .గద్దర్‌దో విన్నూత శైలి, తెలంగాణ పల్లెకారుని దుస్తులు ధరించి,. కర్రపట్టి ఎర్రజెండా చేతపట్టి ఆయన తనశైలిలో నర్తిస్తూ పాడుతుంటే, తాను ఎవ్వరిని ఉద్దేశించి పాటపాడారో ఆ పెత్తందారులు జడుసుకోవడమే కాదు, ఆ పాటల్లో లీనమై నర్తించే వారు. పాట ఆ పాట అని ప్రత్యేకించి వివరించలేని రీతిలో ఆయన పాటలు ఉండేవి, ఐ అమ్మ తెలంగాణమా ఆకలి కేకలగానమా'- అంటూ ఆయన పాట ఆరంభిస్తే తెలంగణ జనం నెత్తురు మరిగేలా నినదించేది. గద్దర్ పాటలు చాలా ఉన్నాయి. అన్నింటిలో మానవీయ విలువలనున్నాయి., ఆఖరికి ఆయన రామానుజున్ని కీర్తిస్తూ రాసిన పాటలోను సామాజికత ఉంది. ఆయన రచించిన పాట సిరిమల్లె సెట్టుకింద లచ్చుమ్మమో పాటలో తన తల్లిపడుతున్న బాధలను ఆయన పాటగా మలిచారు. పాట రాసింది వంగపండు అయినప్పటికి "యంత్రమెట్టా" ఆయన నోట విశేష ప్రచాంం పొందింది. మా భూమిలో బండెనక బండి కట్టిపాట అనుహ్యాంగా ప్రాచుర్యం పొందింది. ఒరేయ్ రిక్షాలో అన్న చెల్లెళ్ళ అనుబంధాన్ని వివరిస్తూ ఆయన "నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మ" అంటే గుండె ద్రవించాయి. గద్దర్ ఇక లేడు, కానీ ఆయన సృష్టించిన చైతన్యగీతం అజరామరం.

# పుంగనూరు అల్లర్ల బాధ్యులుగా 120 మంది

## ఐదు కేసులు నమోదు, నిందితులకోసం ఆరు టీంలు ఏర్పాటు

## పార్టీ ఇన్‌చార్జి చల్లా కూడా ఏ1?, అదుపులో 61 మంది





పుంగనూరు అల్లర్లకు కారణమైన 61 మందిని అరెస్టుచేసిచూపుతున్న పోలీసులు, మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పీసుధాకర్‌రెడ్డి, ఎఎస్పీశ్రీలక్ష్మీ,సిఐ అశోక్ తదితరులు

**పుంగనూరు, చిత్తూరుజిల్లా, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పుంగనూరులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షో సందర్భంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులపై రాళ్ళతో చేసిన దాడులలో యాభైమంది పోలీసులు గాయపడగా, వారిలో 13 మంది పోలీసుల తీవ్రగాయాల పాలైన సంఘటనలో బాధ్యులను జిల్లాపోలీసులు గుర్తించారు. దాడులు జరిగిన సందర్భంగా తీసిన వివిధ వీడియోలను పరిశీలించిన నిపుణులు, పోలీసులు 120 మందిని గుర్తించినట్లు వెల్లడౌతోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్ షోలో పుంగనూరు పట్టణంలో కాకుండా బైపాస్ రోడ్డులో వెళ్ళేందుకు మాత్రమే అనుమతి లభించింది. ఈక్రమంలో ఆయన రావడంతో పాటూ పట్టణ పొలిమేరల్లోని భీమగానిపల్లి వద్ద తన వాహనంపైనుంచే ప్రజలనుద్దేశించి ప్రసగించారు. దీంతోపాటూ ఆయన ఉద్రేకంగా మాట్లాడడంతో అక్కడి తెలుగుదేశం కార్యకర్తలు వెంటనే స్పందించారు. ఇంతలో హఠాత్తుగా పోలీసులపై పెద్దపెద్ద రాళ్ళతో దాడులకు పాల్పడ్డారు. రెండు వాహనాలకు నిప్పంటించారు. ఈసంఘటనలన్నింటిని వీడియోలలో గమనించి, దాడులకు ప్రేరేపించిన వారిని, పాల్పడినవారిని స్పష్టంగా పోలీసులు గుర్తించినట్లు వెల్లడౌతోంది. ఇందులో పుంగనూరు, చౌడేపల్లి, సోమల, ప్రాంతాల నుంచి వచ్చిన దేశం కార్యకర్తలే కాకుండా పులివెందుల, కడప, రాయచోటి, బెంగళూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే, పట్టణంలో ప్రవేశం వద్దని చంద్రబాబే బైపాస్‌లో వెళ్ళడానికి అనుమతి తీసుకుని ఉండగా, పట్టణంలోనికి ఎందుకు అనుమతించబోరనని గొడవ చేసిన తెలుగుదేశం నాయకుల వల్లనే ఇంత అల్లర్లు జరిగాయని తెలుస్తోంది. జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అధ్వర్యంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, చిత్తూరు ఎస్ఇబి ఏఎస్పీ శ్రీలక్ష్మీల నేతృత్వంలో ఏర్పడిన ఆరు విభాగాలు మొత్తం 61 మంది నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. వారిలో ప్రధాన నిందితుడు, చల్లాబాబు వ్యక్తిగత కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తిని విచారించగా, 4వ తేదీ చంద్రబాబు పర్యటనలో అల్లర్లకు 2వతేదీ రొంపిచర్లలోని పార్టీ కన్వీనర్ చల్లాబాబు ఇంటిలోనే పథకం ప్లాన్‌చేసినట్లు వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా చంద్రబాబు నాయుడును పట్టణంలోనికి అనుమతించకపోతే రాళ్ళు, బాటిళ్ళు దాడులు చేస్తే, పోలీసులు కాల్పులు చేస్తారని, కాల్పులలో ఒకరిద్దరు కార్యకర్తలు చనిపోతే సంఘటన తీవ్రతరమై పుంగనూరు పార్టీ ఇన్‌చార్జి చల్లాబాబు పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమ్రోగిపోతుందని, దీని వల్ల ఆయనకు, పార్టీకు ఇమేజ్‌వస్తుందని ప్లాన్ జరిగినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక తను కలిగించడంతో పాటూ పోలీసులపై తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు చేసినదాడి రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. విధులు నిర్వర్తించడానికి వచ్చిన వారిపై వ్యూహం ప్రకారం తెలుగుదేశం వారు చేసిన దాడులు పథకం బట్టబయలు కావడంతో ఏ1గా పోలీసు రికార్డులలోకి ఎక్కిన ఇన్‌చార్జి చల్లాబాబు, ఆయన కుటుంబీకుల ఆచూకి కోసం వెదుకులాట ప్రారంభమైంది.

# ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఉద్యోగానికి రాజీనామా చేయాలి

## బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్



: మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్

**పుంగనూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** జిల్లా పోలీసు ఎస్పీ రిషాంత్‌రెడ్డి తన ఉద్యోగాన్ని రాజకీయలబ్ధికోసమే అంకితం చేశారని, ఆయన తన ఉద్యోగానికి రాజీనామాచేసి వైకాపాకు సేవలు చేయాలని బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ సూచించారు. ఆదివారం ఉదయం ఆయన పట్టణంలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన దారుణాలకు జిల్లా ఎస్పీరిషాంత్‌రెడ్డి ప్రధాన కారణమన్నారు. జిల్లాలో నేరాలను అదుపుచేయలేకపోగా ఆయన రాజకీయాలలో తలదూర్చి అధికార పార్టీకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో చోరీలు, గంజాయి, ఎర్రచందనం సమస్యలు అధికంగా ఉన్నప్పటికి వాటిని గురించి ఎస్పీ ఏనాడూ చర్యలు తీసుకోలేదన్నారు. తాను విజయవాడ సభముగించుకుని వస్తుంటే, తిరుపతి ఎస్పీ, చిత్తూరు ఎస్పీలు తమకు అడుగడుగునా తీవ్ర అవరోధాలు కల్పించారన్నారు. చంద్రబాబు రోడ్‌షో వద్ద చెలరేగిన అల్లర్లు కారణంగా పోలీసు సిబ్బంది కూడా గాయాలపాలయ్యారన్నారు. పోలీసు సిబ్బంది, అధికారులను కూడా ఎస్పీ రిషాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డికి రాజకీయలబ్ది చేకూర్చడానికి ఉపయోగించుకున్నారన్నారు. ఎస్పీ నైతిక విలువకు తలొగ్గి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చనకంటి సాంబమూర్తి, ఆర్. హరినాథరెడ్డి, అనిల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కేరాఫ్ పుంగనూరు పేరు స్థిరపడాలి

## విశ్రాంత డిఎస్పీ సుకుమార్‌బాబు



పుంగనూరులో వాలీబాల్ పోటీల ప్రారంభం సందర్భంగా ప్రసంగిస్తున్న సుకుమార్‌బాబు

**పుంగనూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** దశాబ్దాలుగా వాలీబాల్ రంగంలో పేరుప్రఖ్యాతి చెందిందని, పుంగనూరు నుంచి జాతీయ స్థాయి పోటీలకు పాల్గొన్న క్రీడాకారులెందరో నేటి తరాలకు ఆదర్శమని విశ్రాంత డిఎస్పీ, మాజీ జాతీయవాలీబాల్ క్రీడాకారుడు కనుమకుంట సుకుమార్‌బాబు అన్నారు. పట్టణంలో రెండురోజుల పాటూ జరిగే జిల్లాస్థాయి వాలీబాల్‌పోటీల ప్రారంభంలో ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 1950 ప్రాంతాలలోనే వాలీబాల్ ఆటపట్ల యువకులు ఆకర్షితులయ్యారన్నారు. దేశస్థాయిలో నిష్ణాతులైన ఎందరో కోచ్‌లు ఇక్కడి యువకులకు సూర్తిని, తర్ఫీదును ఇచ్చారన్నారు. కోచ్ నటరాజ్‌వంటి వ్యక్తుల ఆదర్శంతో వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయిలో ఎందరో రాణించారన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఔత్సాహికులకు ప్రగతిదాత పౌండేషన్ తరపున ఉచితంగా వాలీబాల్ శిబిరాలను ఏర్పాటుచేస్తామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా మాట్లాడుతూ ఎంపి మిధున్‌రెడ్డి యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈపోటీలకు జిల్లావ్యాప్తంగా విశేషస్పందన లభించిందన్నారు. పుంగనూరులో వాలీబాల్, కబడ్డీ క్రీడల కోసం క్రీడాకారుల కోరికమేరకు ప్రత్యేక సదుపాయాల కల్పనకు మంత్రి, ఎంపిలను కోరుతామన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఫకృద్దీన్‌షరీఫ్, ఆర్టీసి మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు భరత్ భూషణ్‌లు ప్రసంగించారు.



# టిటిడి ట్రస్టులకు తిరుమల వాసుల విరాళం

**తిరుమల. ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చెందిన సూరా నరహరి, కుసుమ దంపతులు టిటిడి ట్రస్టులకు తమవంతు విరాళాలందించారు. టిటిడి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు 1లక్షరూపాయలు, చిన్నపిల్లల హృదయాలయంకు ఒకలక్ష రూపాయలు విరాళాలను ఆదివారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఇఒ స్థానికులైన దంపతులను అభినందించారు.

# టిటిడి నూతన ఛైర్మన్ భూమనకు అధికారుల బృందం అభినందనలు

**తిరుమల, ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని ఆదివారం ఉదయం టిటిడి అధికారుల బృంద కలిసింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, న్యాయాధికారి జస్టిస్ వీరాజు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు భూమన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. భక్తుల సేవకు అందరం కలసికట్టుగా పనిచేద్దామని, రాజీలేని ధోరణితో సేవలందిద్దామని భూమన అధికారులకు సూచించారు.



# అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోయిన కారు

## ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి, ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ మరో ముగ్గురు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కోరుకొండ మండలం బూరుగుపూడి అయ్యన్నగళ్ళ సమీపంలో ఉన్న బ్రిడ్జి నుండి కాలువలోకి ఓ కారు దూసుకు వెళ్లింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు విద్యార్థులు గల్లంతయ్యారని కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ కట్టా శారదా సతీష్ తెలిపారు. వారిలో ముగ్గురు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చామని, వారిని అంబులెన్స్ సహాయంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని స్థానిక ఎస్సై కట్టా శారదా సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఏలూరు శ్రీరామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు ఏజన్సీ ప్రాంతమైన మారేడుమిల్లి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఏలూరు వెళ్తుండగా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామ సమీపంలో ఉన్న అయ్యన్న గళ్ళ బ్రిడ్జి వద్ద అదుపుతప్పి కాలువలోకి కారు దూసుకుపోయిందని, ఈ ఘటన శనివారం రాత్రి 11.30 నిమిషాల ప్రాంతంలో జరిగినట్లు వివరించారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేయగా ముగ్గురిలో ఉదయకిరణ్ అనే విద్యార్థి మృతదేహం తొలుత లభ్యమైందన్నారు. మరో ఇద్దరు విద్యార్థుల గుర్తింపు కోసం గాలింపు చర్యలు చేస్తుండగా టి. హేమంత్, హార్షవర్ధన్‌ల మృతదేహాలు కూడా బయటకు వెలికి తీసినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం పంపించడం జరిగిందన్నారు. నీట మునిగిన ఎపి39హెచ్ఆర్0907 నెంబర్ గల బెలినోకారును క్రెన్ సహాయంతో బయటకు తీసుకువచ్చామన్నారు. ఈ సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి గజ ఈతగాళ్ళకి ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ సర్పంచ్‌లకు మద్దతుగా బిజెపి సమర శంఖారావం



బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్, పార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామసర్పంచ్‌లకు మద్దతుగా రాష్ట్ర బిజెపి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 10వ తేదీన విజయవాడలో నిర్వహించ తలబెట్టిన మహాధర్నాను విజయవంతం చెయ్యాలని కోరుతూ ఆదివారం ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేటలో బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొడాలి అపర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కెఎస్ అరుముగం, బి వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోలి రాఘవ, స్థానిక నాయకులు పచ్చిపాల నాగేశ్వరరావు, కాకాని వెంకటేశ్వరరావు, చేపూరి వెంకటాచారి, కల్లూరి శ్రీవాణి, కొడాలి మల్లిఖార్జునరావు, అన్నెపాగ శ్రీకాంత్, ధరణికోట వెంకటరమణ, వి రాజారామకృష్ణవర్మ, సుబ్బరాజు, కొప్పు లక్ష్మి, మేడూరి వెంకటేశ్వరరావు, పెనుగొండ రామకృష్ణ, పొన్నా ప్రభాకర్, మన్నెం మురళి, నెమలి నరేష్, పాపినేని శ్రీనివాసరావు, వీరబాబు, వేదా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలతో మహాధర్నాను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈనెల 10వ తేదీన విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరించడంపట్ల సిఎంకు కృతజ్ఞతలు



**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీస్ (ఏపిసిఓఎస్' ) కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మా ఉద్యోగుల నుంచి అభినందలు, కృతజ్ఞతలు తెలియచేస్తూ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయవలసినదిగా కోరగా, అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం ఆనందదాయకమని అన్నారు. ఆ క్రమంలో అన్ని జిల్లాల రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్ ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు జ్యోతుల సూరిబాబును సన్మానించారు.

# భూగర్భ విద్యుత్‌కేబుల్ పనులు పూర్తి: రూ.15కోట్లతో పనులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి టెంపుల్ టౌన్‌లో స్వామి అమ్మవార్లు విహరించే నాలుగుమాడావీధుల్లో విద్యుత్ వైర్లు, స్థంభాలు అడ్డం ఉండరాదనే మహోన్నత లక్ష్యంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిపాదించిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు పూర్తి అయ్యాయి. రూ.15కోట్లతో ఎస్‌పిడిసిఎల్ పనులు చేపట్టి కేబుల్‌పనులు పూర్తి చేసారు. ఇక విద్యుత్‌దీపాల ఏర్పాటు అవస్యంగా మారింది. శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి 2019లో గెలిచిన తరువాత శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన రథోత్సవంలో విద్యుత్ లైన్లు అడ్డంకిగామారటంతో ఇక్కడ అండర్ గ్రౌండ్ కేబుల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని గ్రహించి ప్రకటించారు. కేబుల్‌పనుల వరకు రూ.15కోట్లను విద్యుత్‌శాఖ భరించారు. అయితే బట్టర్‌ప్లై లైట్లను దేవస్థానం ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి నిర్ణయించారు.

**భూగర్భ పనులు పూర్తి:** గత ఏడాది శివరాత్రి సమీక్ష సమయానికే భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు చేపట్టి మూడు నెలలు దాటింది. శివరాత్రి లోపల పూర్తి చేయాలని ఎంఎల్ఏ కోరారు. కానీ సాధ్యం కాదని స్పష్టం చేసారు. దాంతో శివరాత్రి పూర్తి అయిన వెంటనే చేపట్ట పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు కాంట్రాక్టర్ పనులను చేపట్టి పూర్తిచేసారు. ఇంకా నాలుగు మాడావీదుల్లో విద్యుత్ స్థంభాలను తొలగించాల్సి ఉంది. ఈ పనులు చేయాలంటే వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. ఆ పనులను దేవస్థానం చేపట్టాలి. కానీ వారు స్పందించటం లేదు.

**విద్యుత్ స్థంభాల్లేని పట్టణం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని విద్యుత్ స్థంభాల్లేని పట్టణంగా తీర్చి దిద్దాలన్నది శాసనసభ్యుడు బియ్యపుమ ధుసూధనరెడ్డి లక్ష్యం. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారుల వెంటబడి రూ.15కోట్లతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేయించారు. ఈ పనులనూ విజయ్ ఎల్రక్టికల్స్' సంస్థకు అప్పగించారు. వారు పనులు పూర్తి చేసారు. ప్యాచ్ వర్కులు చేయాల్సి ఉంది, నాలుగుమాడావీధుల్లో 1.5కిలో మీటర్ల కేబుల్‌ను ఏర్పాటు చేసారు. నాలుగుమాడావీధులతో పాటు పిట్టల వారి సందు, ప్రసన్న వరదరాజస్వామి ఆలయం వీధి, కొండమిట్టలో తొండమ్‌లేని వినాయక ఆలయం వరకు పనులు చేసారు. ఈ పరిధిలో సింగల్‌ఫేస్ కనెక్షన్లు సుమారు 1000 ఉన్నాయి. 3ఫేస్ కనెక్షన్లు 150 ఉన్నాయి. ఇందుకు గాను 350 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్లు 10, 500 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్లు 3 ఏర్పాటు చేసారు. ఆర్ఎంయు బాక్సులు 8 ఏర్పాటు చేసారు. ఇందుకు పిల్లర్లు 105 ఏర్పాటు చేసారు. ఇలా పనులు చక చకా చేసి అండర్ గ్రౌండ్‌కేబుల్‌కు కనెక్షన్లు ఇచ్చారు. టెస్టింగ్‌చేసారు.

**విద్యుత్ పోల్స్‌ను తొలగించాల్సి ఉంది:** శ్రీకాళహస్తి నాలుగుమాడావీదుల్లో విద్యుత్ అండర్ గ్రౌండ్ కేబుల్‌పనులను కాంట్రాక్టర్ దాదాపు పూర్తి చేసారు. టెండర్లో కేబుల్‌తోపాటు విద్యుత్ స్థంభాలను తొలగించాల్సి ఉంది. అయితే విద్యుత్ స్థంభాలను తొలగించాలంటే మున్సిపాలిటి ముందుకు రావాలి. కాంట్రాక్టర్ ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఇక్కడ కూలీలను భరించాల్సి ఉందన్నారు. దాంతో తొందరపడుతున్నారు. విద్యుత్ స్థంభాలు తొలగించాలంటే వీధి లైట్లు కనెక్షన్లు వీటికే ఉన్నాయి. కాబట్టి తొలగించేస్తే పట్టణం అంధకారంగా మారుతుందని విద్యుత్ అధికారులు ఆలోచిస్తున్నారు.

**ఇంజనీర్‌కు అభినందనలు:** శ్రీకాళహస్తిలో కేబుల్‌పనులను చేయటానికి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు తిరుపతి నుంచి ఎఇఇ నాగరాజును డెప్యూట్ చేసారు. ఆయన రేయింబవళ్లు కాంట్రాక్టర్‌ను వెంట ఉండి ఎవ్వరికి ఇబ్బంది లేకుండా పనులు చేయించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రభుత్వ సంస్థలు సహకరించకపోయినా వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగించి పనులు పూర్తి చేయించారు. ఇందుకు నాగరాజును పట్టణ వ్యాపారులు అభినందించారు.



శ్రీకాళహస్తిలో ఆర్ఎంయు బాక్సుల దృశ్యం

# సిఎం కార్యాలయంలో డేటాకు భద్రత లేదు

## ప్రజల డేటాను చోరీ చేస్తున్న ప్రభుత్వం

## జనసేన ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరు

## గుంటూరు శివారు లాలుపురంలో జనసేన కార్యాలయం ప్రారంభంలో జెఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహార్

**అమరావతి. ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తూ సిఎం కార్యాయంలో డిజిటల్ సిగ్నేచర్ ఫోర్జరీ చేస్తే దిక్కే లేదని, సిఎం కార్యాలయంలో ఉన్న డేటాకే రక్షణ లేకుండా లేకపోతే, సామాన్యుడి కుటుంబాల డేటాకు భద్రత ఎక్కడ ఉంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఇన్‌చార్జి నాదెండ్ల మనోహార్ ప్రశ్నించారు.. ఈ ప్రభుత్వం ప్రజల డేటాను చోరీ చేస్తోందని అన్నారు. ప్రజల వివరాలు తెలుసుకుని హైదరాబాద్‌లో ఉన్న ఓ సంస్థకు ఇచ్చేస్తున్నారని తెలిపారు.. రాష్ట్రంలో ఏ గ్రామానికి రోడ్డు వేయాలో కూడ ఆ సంస్థే నిర్ణయిస్తోందని అన్నారు. బటన్లతో ఈ ముఖ్యమంత్రి ఎవరి జీవితాలు బాగు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.. ఆదివారం గుంటూరు శివారు లాలుపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జనసేన' పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో నాదెండ్ల మాట్లా డారు.. వలంటీర్ల గురించి మాట్లాడితే ఈ ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని అన్నారు. మాట్లాడితే 360 డిగ్రీల డేటా ఫైలింగ్ అని చెబుతున్నారని అన్నారు.. గతంలో ప్రభుత్వాలు ఫించన్లు ఇవ్వలేదా? పథకాలు ప్రజలకు అందలేదా? అని అన్నారు. ఏ నాయకుడి దగ్గరకు వెళ్లి చెప్పుకున్నా లబ్దిదారులకు పథకాలు అందేవని అన్నారు. ఇపుడు ఈ డేటా మొత్తం సేకరించి ఎవరి చేతుల్లో పెడు తున్నారని ప్రశ్నించారు. మాట్లాడితే పేటిఎం బ్యాచ్‌తో సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. మీరు ఏం చేసినా జనసేన పార్టీ సామాన్యుడి కోసం స్పందిస్తూనే ఉంటుందన్నారు. జనసేన కచ్చితంగా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుందన్నారు. జనసేన పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం మాట ఇవ్వదు అని అన్నారు. ఇచ్చాక పార్టీ కట్టుబడి నిలబడుతుందన్నారు. ఆదివారం మల్లపల్లి రైతులకు ఇచ్చిన మాట కోసం వారికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ ప్రాంతానికి వెళ్లి పవన్ కల్యాణ్ భరోసాఇచ్చారన్నారు. ప్రజా సమస్యలపరిష్కారం కోసం జనసేన అడ్డుతంగానిలబడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టిస్తోందని అన్నారు.

**ఏటుకూరు వద్ద నాదెండ్లకు ఘనస్వాగతం**

ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాదెండ్ల మనోహార్‌కు ఏటూకూరు వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.. జనసేన నాయకులు, కార్యకర్తలు బైకులు , కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.. అడుగడుగునా పూల వర్షం కురిపించి, జేజేలు పలికారు.. అంతకు ముందు ఏటుకూరు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జనసేన నాయకులు, కార్యకర్తలతో నాదెండ్ల మనోహార్



## వాలంటీర్‌ను అభినందించిన
# లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

లంకవానిపాలెం కె.కోటపాడు మండలం వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న వేచలపు గంగయ్య అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం ఆరోగ్య సమస్యతో టి.బి హాస్పిటల్లో గంగయ్య అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం ఆరోగ్య సమస్యతో టి.బి.హాస్పిటల్లో చేరారు. ఈనెల 1వ తేదీన ఆయన పెన్షన్ తీసుకోవడానికి అందుబాటులో లేకపోవడంతో వాలెంటీర్ అయినటువంటి చొప్ప వరలక్ష్మి చొరవ తీసుకుని తను పిల్లలతో ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో కూడా ఆమె భర్తను హాస్పిటల్ వరకు పంపించి తన సొంత డబ్బులతో పెన్షన్ అందించారు. పెన్షన్ అందేవిధంగా లంకవానిపాలెం వైఎస్సార్సీపీ ప్రెసిడెంట్ పెనగంటి నాయుడు దగ్గర వుండి తీసుకొని వెళ్ళారు.

వీరి ఇద్దరి ఉదాసీనతకు ఆ గ్రామం ప్రజలు గ్రామ సర్పంచ్ దొరబాబు ఆనందించి అభినందనలు తెలిపారు. వాలంటీర్ సేవలను కొనియాడారు. ఈ విషయంపై గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధికారంలో వున్నప్పుడు నీతులు, లేనప్పుడు గోతులు చంద్రబాబు నైజం

### -బాబు ఆఖరి అస్త్రంగా హింసాస్త్రం
### -చంద్రబాబుపై మండిపడ్డ ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రాదనే పరిస్థితి టిడిపి శ్రేణులకు అధినేత చంద్రబాబుకు తెలుసని అందుకే ఆ పార్టీలో విచక్షణ కోల్పోతున్న ఉన్మాదం ఆవహిస్తోందని రాజ్యసభ సభ్యులు వైయస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియాలో ఒక ప్రకటను విడుదల చేశారు. ఇతర పార్టీల నేతలను ఉసిగొల్పి వైఎస్సార్ ప్రభుత్వంపై విషం కుమ్మరించడం లేదని గ్రహించి చంద్రబాబు రాష్ట్రంలో ప్రమాదకరమైన గేమ్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అధికారంలో ఉంటే నీతులు చెప్పడం లేనప్పుడు గోతులు తవ్వడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ బంద్‌లకు పిలుపునిస్తే జిల్లాల వారీగా ఎన్ని బస్సులు తగలబెట్టారు? ఎన్ని షాపులు లూటీ చేశారు. అని సాయంత్రం రివ్యూలో మిగతా 9లో



# అక్టోబర్ నుంచి విశాఖలో...

### - వారానికి 3 రోజులు ఇక్కడే సీఎం జగన్మోహన్‌రెడ్డి - నగరంలో సీనియర్ అధికారులకు వసతి ఏర్పాట్లు -రుషికొండకు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా రాష్ట్ర పరిపాలనను నడవడానికి సర్వం సిద్ధమువుతోంది రుషికొండపై ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేస్తున్నారు అక్టోబర్ 24 నుంచి సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ కేంద్రంగాపరిపాలన సాగిస్తారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీనికి బల చేకేరుస్తూ శనివారం ఇంటెలిజెన్స్ సెక్యురిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) అధికారులు భవనాలను పరిశీలించారు. వారితో జీవీఎంసీ అధికారులు, అర్కిటెక్టల బృందం కూడా వెళ్లింది. రుషికొండ పై పర్యాటక ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని అధికారులు బయటకు బెబుతున్నప్పటికీ సీఎం కార్యాలయం కోసమే ఆగమేఘాల మీద పనులు జరుగుతున్నాయనే ప్రచారానికి మరింత బలాన్ని చేకూర్చింది. భవన నిర్మాణాలు డిజైన్ కూడా రిసార్ట్‌లు మాదిరగా కాకుండా కార్పొరేట్ కార్యాలయం తరహాలో ఉండటం గమనార్హం. భవనాల్లో ప్రస్తుతం ఇంటీరియర్ పనులు జరుగుతున్నాయి. ఆయా పనులను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులు పరిశీలించి అనుమతి తెలపాల్సి ఉంటుందని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. వీరి వెంట జీవీఎంసీ అధికారులతోపాటు స్థానిక పోలీసులు ఉన్నారు. ఉదయం 11గంటల సమయంలో లోపలకు వెళ్లిన అధికారుల బృందం మధ్యాహ్నం రెండు గంటలకు వరకూ అక్కడే గడిపింది. ఆ సమయంలో ఎవరినీ లోపలకు అనుమతించలేదు. ఇదిలా వుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఏడాది అక్టోబర్ నుంచి విశాఖ కేంద్రంగా పరిపాలన వారానికి మూడు రోజుల సాగించనున్నటులు చెబుతున్నారు. ఆయనతోపాటు అధికారులు కూడా వారానికి మూడు రోజులు ఇక్కడ మిగిలిన మూడు రోజులు అమరావతిలో ఉంటారు. ఇందుకోసం విశాఖలో రుషికొండలోని బే పార్కులో జగన్ కుటుంబంతో కలిసి నివాసం ఉంటారంటున్నారు. ఇది కూడా పర్యాటక శాఖ ప్రాజెక్టు వైసీపీ అధికారులోకి వచ్చిన యాజమాన్యంతో దానిని ఒప్పందం చేసుకున్న సంస్థను తప్పించి హెటిరో డ్రగ్స్ యాజమాన్యంతో దానిని టేకోవర్ చేయించారు. న్యాయ స్థానంలో కేసులు వచారణలో ఉండడంతో అధికారికంగా విశాఖ నుంచి పరిపాలన సాగించడానికి అవకాశం లేదు అందుకని క్యాంపు కార్యాలయం పేరుతో రుషికొండలో సీఎం పేషీ ఏర్పాటు చేసి పాలన సాగించనున్నారని తెలిసింది. మరికొన్ని చోట్ల విల్లాలు రిజర్వ్ చేసి పెట్టారు ఈ వ్యవహారాలన్నీ చూసుకొని అధికారులతో సమన్వయం చేసుకోవడానికి కీలక నేత ఒకరు ఇక్కడికి వచ్చారు. రెండు రోజులగా అవే పనుల్లో ఉన్నారు. ఇటీవల టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి సెప్టెంబర్‌లో విశాఖ నుంచి పాలన సాగిస్తారని అందులో కొత్త విషయం ఏమీ లేదని అది గతంలో ఆయన చేసిన ప్రకటనే అంటూ సమర్థించారు.

## ఎర్ర అప్పారావును పరామర్శించిన
# డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చీడికాడకు చెందిన ఎర్ర అప్పారావు అనారోగ్య కారణాల వల్ల విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. విషయం తెలిసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఎర్ర అప్పారావును పరామర్శించి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కాగా అప్పారావు అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ రైతు విభాగం అద్యక్షులుగా సేవలు అందిస్తున్నారు.



# ప్రజాగాయకుడు గద్దర్ మరణం దిగ్భ్రాంతి కలిగించింది



### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త



ప్రజాగాయకుడు గద్దర్ మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రైతు కూలీలు, శ్రామిక వర్గాల వ్యధలను ఐదు దశాబ్ధాలుగా తన గానంతో చాటి చెబ్తూ వచ్చారు. జీవితాంతం పోరాటమే శ్వాసగా బతికిన గద్దర్ గళం శాశ్వతంగా మూగబోవడం తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# హోరెత్తిన పెన్షన్ సాధన పాదయాత్ర

### - శ్రీహారిపురం నుంచి నేవల్‌బేస్ వరకూ
### - కదంతొక్కిన రక్షణరంగం కార్మికోద్యోగులు



విశాఖపట్నం ఆగస్టు 6, ప్రభాతవార్త

కొత్త టె(పె)న్షన్ వద్దు- పాత పెన్షన్ ముద్దు అనే నినాదం హోరెత్తింది డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రక్షణ రంగ కార్మికోదో ్యగులు శ్రీహరిపుంర (కోరమాండల్ గేటు) నుంచి నేవల్‌బేష్ (తూర్పు నౌకాదళ ప్రధానకేంద్రం) వరకూ చేసిన పాతపెన్షన్ పాదయాత్ర కార్మిక శక్తికి ఉద్యమస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. నగరం నలు చెరగుల నుంచి బిలబిలమంటూ ఉదయాన్నే తండోపతండాలుగా శ్రీహరిపురం చేరుకున్న కార్మికులకు నిర్వాహకుల శాంతియుత నిరసనకు తగు సూచనలు చేశారు. నగర పోలీసుల సమక్షంలో క్రమశిక్షణతో జరిగిన ఈ పాదయాత్రకు ఉమ్మడి విశాఖ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యువిఎస్ ఎన్ వర్మ లాంఛనంగా అరుణపతాకం (ఎర్రజెండా) ఊపి ఈ శ్రీకారం చుట్టారు. ఎన్‌సీఈయూనియన్, ఏన్ఏడీసీఈ యూనియన్, ఎంఈఎస్‌సీఈ యూనియన్, ఎన్ఎస్టీఎల్‌సీ ఈ యూనియన్ డీజీఎన్‌పీసీఈ మిగతా 9లో

# అమృత్ భారత్ పథకంలో దువ్వాడ రైల్వే స్టేషన్‌లో కార్యక్రమం

### 508 స్టేషన్లు అభివృద్ధికి కార్యక్రమానికి ప్రధానమంత్రి శంకుస్థాపన - రైల్వే డిఆర్‌ఎం సౌరవ్ ప్రసాద్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అమృత్ భారత్ పథకంలో దువ్వాడ రైల్వే స్టేషన్‌లో కార్యక్రమం నిర్వహించారు. 508 స్టేషన్లు అభివృద్ధి కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన ....డిఆర్ఎం సౌరవ్ ప్రసాద్ ప్రయాణికుల సౌకర్యార్థం అత్యాధునికంగా స్టేషన్ తయార్ చేసేందుకు ఏర్పాట్లు ప్లాట్ ఫామ్స్ లిఫ్ట్ వైప్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. దువ్వాడ రైల్వే స్టేషన్‌ను 26 కోట్లు వ్యయంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రసాదరెడ్డి, పద్మశ్రీ కె సూర్యరావు, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎంపీ జివిఎల్ నరసింహారావు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలెర్స్ అసోసియేషన్ వినతి

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలెర్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ రన్‌వే రీసర్వే సింగ్ కోసం ఈ ఏడాది నవంబర్ 15 నుంచి వచ్చే ఏడాది మార్చి ఆఖరు వరకు రాత్రి సిద్ధం చేస్తున్న నేవీ కమాండింగ్ యూనిట్ రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల పాటు ప్రతిరోజు దాదాపు 11 గంటల పాటు మిగతా 9లో

# వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాదె శ్రీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





11లో

పొత్తులు ఖరారు కాకపోవడంతో..

## కన్‌ఫ్యూజ్‌లో టిడిపి, జనసేన పార్టీల నాయకులు..?

### - ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్న నేతల్లో నిరుత్సాహం
### - పార్టీల అధినేతల నిర్ణయాలపై అశావాహుల్లో ఉత్కంఠ

పాడేరు, ఆగస్టు 6,ప్రభాతవార్త

రాష్ట్రంలో 'సార్వత్రిక ఎన్నికలు'- 2024 మరో తొమ్మిది నెలలు కాలవ్యవధి ఉన్నా ఎన్నికల రాజకీయ వాతావరణం మాత్రం వేడెక్కి ఉంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో దిగటానికి సిద్ధం అవుతున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీలు ఈ సారి ఎన్నికల్లో పొత్తులతో ఎన్నికల మరిలోకి దిగటానికి సమాయత్తం అవుతుంది. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమీషన్ సిద్ధం అవుతూ ఉంది. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు ఇప్పటికే నియమించిన విషయం పాఠకులకు విదితమే. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టాణం ఈ ఎన్నికలను మిగతా 11లో



ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ కంచి కామాక్షి స్కిల్స్ ఆధ్వర్యంలో...

# -10వేల మందితో విశాఖ బీచ్ రోడ్‌లో ఘనంగా హ్యాండ్లూమ్ సారీ వాక్ నిర్వహణ





విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

విశాఖ బీచ్‌లో ఆదివారం ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ కంచి కామాక్షి స్కిల్స్ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ సారీ వాక్ ఘనంగా సాగింది. వాక్‌లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని సందడి చేశారు. ఆదివారం ఉదయం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నుంచి 3 కిలోమీటర్ల మేర నిర్వహించిన రన్‌కు విశేష స్పందన లభించింది. చేనేత రంగాన్ని చీర ధరించే సంప్రదాయాన్ని నడక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం శారీరక మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ నడకలో మహిళలు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిటీలో వున్న వాకర్స్ అంతా ఉత్సాహంగా పాల్గొని డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. విద్యార్థులు నుంచి వృద్ధుల వరకు వయోభేదం లేకుండా నడకలో పాల్గొన్నారు. చేనేత చీర నడకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు విశాఖలో తొలిసారిగా వేలాది మంది మహిళలతో చేపట్టిన చేనేత చీర నడకకు అనూహ్య స్పందన వచ్చి భారీ సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని నగర నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి అనేక సంస్థల ప్రముఖ మహిళలు ఈ రన్‌లో భాగస్వాములవడం చాలా సంతోషంగా వుందని ది స్పిరిట్ ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ అధ్యక్షుడు వై సి హెచ్ దొరబాబు ఈ సందర్భంగా తెలిపారు. విశ్వప్రియ ఫంక్షన్ మిగతా 9లో

## బాధ్యతగా పనిచేయండి.. లేకపోతే చర్యలు తప్పవ్ : ఆర్వో రామలక్ష్మి

**నక్కపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త**



ఎన్నికల నిభంధనలమేరకు ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రతిష్టాత్మికంగా జరుగుతున్నఓటరు జాబితాపరిశీలన విషయంలో జరిగే కార్యక్రమంలో ఏఒక్కరు నిర్లక్ష్యం వహించినాక్షమించేది లేదని సింహాచలం దేవస్థానం డిప్యూటీకలెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి హెచ్చరించారు. మండలపరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ అంబేధ్కర్ అధ్యక్షతన నక్కపల్లి మండలంలో ఉన్న బిఎల్వోలతో ఆర్వో రామలక్ష్మి ప్రత్యేక సమావేశం అయ్యారు. బిఎల్వోలు సమావేశానికి లేటుగా హాజరుకావడం కొందరు సెలవు పెట్టడంపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇలా ఎన్నికలవిదులు పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సబ్‌కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని అవసరమైతే ఇంక్రిమెంట్లు కట్‌చేస్తామని అప్పటికీ వినకపోతే సస్పెన్సన్ తప్పవని హెచ్చరించారు. ఎన్నికల పనుల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు. ఫారం 6,7,8 నింపే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలువురు బిఎల్వోలనుప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పలేదని అసంతృప్తి వ్యక్తంచేసారు. ఓట్లనమోదు తొలగింపులో జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో కలెక్టర్ పర్యటిస్తారని ఇంతవరకూ మీరు నిర్వహించిన విదులకు సంభందించిన ఫైల్సు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇవి సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో 12వేల మంది ఓటర్లు చేరాల్సి ఉందని ఈ నమోదు చాలా తక్కువగా ఉందన్నారు. ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సమావేశాలప్పుడు బిఎల్వోలు తనతనుమతి లేకుండా సెలవు పెడితే ఇవ్వోద్దని ఎండీఓ, ఎమ్మార్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనువాసరావు, ఉపతహశీల్దార్ నీరజ, ఎన్నికలడ్యూటీ తాతాచార్యులు, ఆర్‌ఐ శివతో పాటు బంగారుపాప ఉన్నారు.

## నులిపురుగుల దినోత్సవం జయప్రదం చేద్దాం

**నక్కపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త**



ఆగష్టు 10వ తేదీన జరగనున్న జాతీయనులిపురుగుల దినోత్సవం సంధర్భంగానిర్మూలన విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తచర్యలపై పిల్లల్లో అవగాహన కల్పిద్దామని ఎండీఓ దెందుకూరి సీతారామరాజు ఈవోపిఆర్ఆర్‌డి వెంకట నారాయణ తదితరులకు పిలుపుఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయంలోఅల్బెండజోల్ మాత్రలు సెక్టర్‌వారి చేతులమీదుగా పంపిణీచేసారు. ఈ సంధర్భంగామెడికల్‌ఆఫీసర్ దాసుకన్య మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ అంగన్వాడీ పాఠశాలల్లో 15,422 మంది విద్యార్ధినీ విద్యార్ధులకు అల్బెండజోల్ మాత్రలుపంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 10వ తేదీన గైర్హాజరైన విద్యార్ధులకు 17వ తేదీన మరలా మాత్రలను పంపిణీచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాల వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎంఈవో నరేష్, ఐసిడిఎస్ ప్రాజెక్టుఅధికారి శ్రీవిద్య, సచివాలయ హెల్తుసెక్రటరీలు,ప్రభుత్వ, ప్రైవేటు స్కూలు ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ ఫైన్‌కెమికల్స్ సిఎస్ఆర్ నిధులతో శ్రీరాంపురంలో ముఠా కాలువ పూడికతీత పనులు

**పాయకరావుపేట, ఆగష్టు 6 ప్రభాతవార్త**



స్థానిక డెక్కన్ ఫైన్‌కెమికల్స్ సిఎస్ఆర్ నిదులతో ముఠాకాలువ పూడికతీత పనులు ఆదివారం చేపట్టారు. ఎన్ఆర్‌జిఎస్ నిదులతో ముఠాకాలువ పనులు చేపట్టాలని శ్రీరాంపురం గ్రామసర్పంచ్ గారా కృష్ణప్రసాద్ అధికారులను పదేపదే కోరినప్పటికీ వారిలో ఎటువంటి చలనం రాకపోవడంతో డెక్కన్‌ఫైన్‌కెమికల్స్‌ను ఆశ్రయించారు. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. తాండవా నది ప్రవహిస్తుంది. ఈనది గుండానీరు రావాలంటే ముఠాకాలువ పూడికతీత తీయాల్సిందే. లేకపోతే ఈఏడాది రైతులు వరిపండించలేని దుస్థితి ఏర్పడింది. ఈ నేపధ్యంలో రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ సమస్య డెక్కన్‌ఫైన్‌కెమికల్సు యాజమాన్యానికి వివరించి కంపెనీ సిఎస్ఆర్ నిదులతో పూడికతీత పనులు చేయించేందుకు అంగీకరింపజేశారు. సుమారు 14గ్రామాల్లో 5వేల ఎకరాలకు ఈ ముఠాకాలువ ద్వారా సాగునీరు అందుతుంది. ప్రజాప్రతినిదులు ఈ ప్రాంత రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెదరామభద్రపురం గ్రామం నుండి వయా శ్రీరాంపురం మీదుగా కుమారపురంవరకూ ప్రొక్లైన్ సహాయంతో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు కేశవరం మాజీసర్పంచ్ మేడిశెట్టిశ్రీను, ముప్పెనశ్రీను, లోవబాబు, అవతారంరాజు, గంగిరెడ్డిబుజ్జి, భద్రరావు, మోపిన నూకరాజు, ఎంపిటిసి పులగలరాము, వార్డు సభ్యులు చండక గంగారావు, బోదపాటి గోవింద తదితరులు పాల్గొన్నారు.



## పరవాడ నర్సీపట్నం డివిజన్‌లలో సెక్షన్ 30 పోలీస్ యాక్టు అమలు

**నిబంధనలను అతిక్రమిస్తే శిక్షార్హులు-ఎస్పి శిరీష**

**నక్కపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పరవాడ నర్సీపట్నం డివిజన్‌లో సెక్షన్ 30 పోలీస్ యాక్టుఅమలులో ఉందని జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయని ఎస్పి శిరీష శనివారం తెలిపారు. ఈ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని బహిరంగసభలు, ఊరేగింపులు, పబ్లిక్‌రోడ్ నందు లేదా వీధుల్లో ఇతరమార్గాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. ఆనిబంధనలను అతిక్రమిస్తే సెక్షన్ 30 పోలీస్ యాక్టుప్రకారం శిక్షార్హులుగా తెలిపారు. ఎవరైనా ముందుగా సబ్‌డివిజన్ అధికారుల అనుమతితో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పి శిరీష సూచించారు.

## చుండూరు దళిత మృతవీరులకు నివాళులు

**పాయకరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పాయకరావుపేట అంబేద్కర్ నగర్ పరిసర నిలయంలో ఆదివారం దళిత బహుజన పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆధ్వర్యంలో చుండూరు దళితమృతవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. వారిని గుర్తుచేసుకుంటూ కృష్ణస్వరూప్ కన్నీటిపర్యంతం చెందారు. ఈ సందర్భంగా వడ్లమూరి మాట్లాడుతూ 1991 ఆగస్టు 6వ తేదీన గుంటూరు జిల్లా చుండూరు దళితవాడపైన భూస్వామ్య పాంతకముఠా జరిపిన దాడి హత్యాకాండలో 11 మంది దళితులను నరికిచంపారని పలువురు మంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. ప్రత్యక్ష పోలీసులు రాజకీయులు కుట్రలు చేసి బాధితులకు తీవ్రంగా అన్యాయం చేశారన్నారు. ఈ హత్యాకాండ దాదాపు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసును బెంచికి రానీయకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన రక్షణ చట్టాలను పాలకులు అమలుచేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ 1989 చట్టను నిర్వీర్యపరుస్తున్నట్లు తెలిపారు. చుండూరు మృతవీరుల పోరాటస్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు దళితజాతి సిద్ధం కావాలనికృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీజిల్లాఅధ్యక్షులు దువ్వాద దావీదు, నాయకులు జెళ్ళా సూరిబాబు, చిరుకూరి రమణబాబు, చిరుకూరి అర్జునరావు, మాలమహానాడుసెంట్రల్ ఇంచార్జ్ మూర్తి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వందేభారత్ ట్రైన్‌కు తునిలో హాల్టివ్వాలి : ఎల్లేటి సత్యనారాయణ

**నక్కపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న వందేభారత్ సూపర్‌ఫాస్టుకు కాకినాడజిల్లా తునికి హాల్టు కల్పించాలని నక్కపల్లికి చెందిన సామాజిక కార్యకర్త మాజీసర్పంచ్ సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. తుని రైల్వేస్టేషన్‌కుఅత్యంత ప్రాధాన్యత ఉందని అటువంటి స్టేషన్‌కు అటు నర్సీపట్నం ఇటుపాయకరావుపేట ఎలమంచిలి మూడునియోజకవర్గాలు కూడలికి సంభందించిన ప్రాంతమని అటువంటి ప్రాధాన్యత కలిగిన ఉన్నప్రాంతంలో ఎక్కువమంది ప్రయాణంచేస్తుంటారని వీటిని దృష్టిలో ఉంచుకుని హాల్టు కల్పించాలని కోరారు. అనకాపల్లి ఎంపి, కాకినాడ ఎంపికుటుంబంతో పాటు ఆనియోజకవర్గాల ఎమ్మెల్యేలుకృషి చేయాలని తెలిపారు.

## సర్వేల వద్ద రోడ్డు ప్రమాదం

**ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి**

**చింతూరు ఆగష్టు 6 ప్రభాతవార్త**



చింతూరు మండలం సర్వేల వద్ద ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒరిస్సాకు చెందిన వ్యక్తి మృతిచెందాడు. మృతుడు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా హల్దికొండ గ్రామానికి చెందిన దేకెసింతజూ గుర్తించారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోషణ కిట్ల బాలింతలకు, గర్భిణిలకు సంపూర్ణ ఆరోగ్యం

**మాకవరపాలెం అగష్టు 6 ప్రభాతవార్త**



వైఎస్సార్ సంపూర్ణపోషణ కార్యక్రమంలో భాగంగా రేషన్‌తో సహా ఫౌష్టికాహార సరుకులు అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని తామరం గ్రామాభివృద్ధికమిటి చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు గొంతిహరిబాబు అన్నారు. ఈమేరకు మండలంలోని తామరం అంగన వాడి-2 కేంద్రంలో ఐసిడిఎస్ అధ్వర్యంలో బాలింతలకు గర్భిణి మహిళలకు ఫోషణ కిట్లు పంపిణిచేసారు. తామరం అంగనవాడి కేంద్ర పరిదిలోని బాలింతలకు గర్భిణి స్త్రీలకు హరిబాబు వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి చేతులమీదగా ఫోషకాహార కిట్లు అందజేసారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో మహిళలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకురావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎనలేని కృషిచేస్తున్నట్లు హరిబాబు కొనియాడారు. దీనిలో భాగంగా మహిళలు గర్భవతుల ఉన్నప్పుడే తల్లిబిడ్డలకు అవసరమైన ఫౌష్టికాహారం ఎంతో అవసరమని, బిడ్డకు జన్మనించిన పిదప కూడా బాలింత అదే అహారం సమపాలలో అందాలన్న ఉద్దేశంతో వారికి నేరుగా ఫౌష్టికాహార సరుకులు అందజేయడం మహిళల పట్ల ముఖ్యమంత్రి ఉన్న ప్రత్యేక శ్రద్ద కనిపిస్తుందన్నారు. వైస్.ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏఒక్క మహిళకు ఎటువంటి అసౌకర్యం కలుగ కూదని అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా టెక్ హోమ్ రేషన్ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణిలు బాలింతలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నేరుగా వారి ఇంటికే పోషక సరుకులు కిట్లు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిలో బియ్యంతోపాటు పాలు గ్రుడ్లు పప్పులు వంటనూనె రాగిపిండి చక్కీలు కర్జూరం మరిన్ని పోషకాలతో కూడిన కిట్లను నేరువా వారి ఇంటికే అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త శ్యామల బాలింతలు గర్భిణి మహిళలు పాల్గొన్నారు.

## గంగవరం పోర్టు నిర్వాసితులకు సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నాయకులు

**గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త**



గత నాలుగు వారాలుగా కనీస వేతనం 36వేలు ఇవ్వాలని, భేషరతుగా తీసివేసిన కార్మికులను తిరిగి విధులలో చేర్చుకోవాలని చేస్తున్న ఉద్యమానికి ఆదివారం అఖిలపక్ష నాయకులు సంఘీభావం తెలిపారు. అఖిలపక్షం తరుపున విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు, నిర్వాశిత నాయకులు పులి వెంకటరమణారెడ్డి శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా డిమాండ్లు నెరవేరే వరుకూ తమకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్వాశిత నాయకులు గొందేశి సత్యారావు, గొందేశి మహేశ్వరరెడ్డి, గంట్యాడ గురుమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీముసిరి శ్రీనివాసరావు, సుమన్‌రెడ్డి, బస అప్పలరెడ్డి, అప్పారావు, గోపి, అప్పలరాజు, తాతారావు, ఎల్లాజీరావు, పోలారావు, బాలకృష్ణ, నూకరాజు, అప్పారావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంభానికి భరోసా

**గాజువాక, ఆగష్టు 6, ప్రభాతవార్త**



జీవీఎంసీ 62వ వార్డు త్రినాధపురంనకు చెందిన దుక్కి బాలకృష్ణ(ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గ అశ్యక్షులు) ఇటీవల అనారోగంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కొంత నగదు సమకూర్చి అనంతరం పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత పీవీ సురేష్‌కు పరిస్థితి తెలిపి మరి కొంత నగదు ఆయన దగ్గర నుంచి తీసుకొని మొత్తం 30వేల రుపాయలను స్నేహితుల దినోత్సవం రోజు వారి కుటుంభానికి అందజేశారు. తమ కుటుంభానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పీవీ సురేష్, బాలకృష్ణ స్నేహితులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంభానికి నిత్యావసర సరుకులు అందజేత

**గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త**



స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఉక్కు రిటైర్ట్ ఉద్యోగి వైఎస్ఆర్‌టీయూసీ నాయకులు గొందేశి కుంచయ్యరెడ్డి సౌజన్యంతో నిరుపేద వికలంగులు అయిన పిట్టా అప్పలస్వామి కుటుంభానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, ఖర్చులు నిమిత్తం 5వేలు రుపాయలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టీయూసీ కాంట్రాక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి పిట్టారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పేదలకు మానవతా దృక్పదంతో మనకు ఉన్న దానిలో పేదలకు సహాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పిట్టా అప్పారావు, మద్ది తాతారావు, కాకి అప్పారావు, పులి పైడిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ విప్లవ కవి ప్రజా గాయకుడు గద్దర మరణం బాధాకరం : మంత్రి రాజశేఖర్

**గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త**



ప్రపంచ విప్లవ కవి, ప్రజా గాయకుడు జననాటయ్యమండలి వ్యవస్థ సభ్యులు పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా అని సకల జనులను తెలంగాణా కోసం నడిపించిన తెలంగాణా ముద్ద బిడ్డ కామ్రేడ్ గద్దర్ అకాల మరణానికి చింతిస్తున్నామని ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి, విశాఖ ఉక్కు పోరాట కమిటీ నాయకులు మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈనెల 1వ తేదీన విశాఖ స్టీల్ ప్లాంట్ రావడానికి పరిపక్షణ పోరాట కమిటీ ఏర్పాట్లు చేసిందని అయితే ఆయన జులై 15-20మధ్యలో గుండె నొప్పి రావడంతో ఆయన రావడం కుదరలేదన్నారు. ఆయన రావడానికి అవ్వకపోవడంతో చాలా సార్లు ఆయన పోరాట కమిటీ సభ్యులతో ఫోన్లో బాధపడేవారని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామన్నారు.

## తల్లిపాలు అమృతం కన్నా శ్రేష్టమైనవి

**రాజేంద్రపాలెం, సూరేంద్రపాలెం, శింగవరంలో తల్లిపాల వారోత్సవాలు**

**కొయ్యూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



తల్లిపాలే బిడ్డకు నిజమైన పౌష్టికాహారమని, అమృతంకంటే శ్రేష్టమైనవని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్‌సెక్టార్‌పరిధిలోని రాజేంద్రపాలెం, సూరేంద్రపాలెం, శింగవరం అంగనవాడికేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సంధర్భంగా తల్లిపాలయొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతీఒక్క తల్లి ఆరునెలలలోపు తమ బిడ్డలకు విధిగా మురుపాలు అందించాలని కోరారు. దీనివలన కలిగే ప్రయోజనాలను తెలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం అంగనవాడి కార్యకర్త పివి రమణమ్మ, సూరేంద్రపాలెం కార్యకర్త జిపిరమ్యలత, శింగవరం కార్యకర్త రత్నకుమారి, రాజేంద్రపాలెం మహిళాపోలీసు, వాలంటీరు గుమ్మాదేవి, పలువురు బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

## కోతులకు కొరతలేదు.. కుక్కలకు కొదవలేదు..

**రోజు రోజుకూ పెరిగిపోతున్నా పట్టించుకునే నాధుడే కరువాయె..**

**కొయ్యూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన రాజేంద్రపాలెం, కొయ్యూరు, సూరేంద్ర పాలెం, శింగవరం తదితర గ్రామాల్లో కోతులు, కుక్కలసంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుండటంతో ప్రజలు భయాందోళనల మధ్య గడుపుతున్నారు. ముఖ్యంగా కోతులబారినుండి రక్షణపొందేందుకు ప్రజలు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తోంది. పాఠశాలలకు వెళ్లి,వచ్చే విద్యార్థులపై కూడా కోతులు, కుక్కలు తరచూ దాడులుచేసి గాయపరుస్తుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందున్నారు. వ్యాపారులు కోతులకోసం దుకాణాలవద్ద ప్రత్యేక రక్షణవలయాలు ఏర్పాటుచేసుకోక తప్పడంలేదు. ఇళ్లవద్ద కూడా కోతులు ఎప్పుడువచ్చి ఏ భీభత్సం సృష్టిస్తాయోనని ఉదయం లేచిన దగ్గరనుండి రాత్రి పడుకునేవరకు కోతులకోసం ప్రత్యేక నిఘాపెట్టుకోవాల్సిన పరిస్తతి ఏర్పడింది. కొత్తగా మండలకేంద్రానికి వచ్చి,వెళ్లేవారు కొనుగోలుచేసుకున్న తినుబండారాలను సైతం కోతులు దాడిచేసి ఎత్తుకెళ్లిపోవడంతో చేసేదిలేక చూస్తూ ఉండిపోక తప్పడంలేదు. ఇటీవల కుక్కలసంఖ్య బాగా పెరిగిపోయి గ్రామాల్లో స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. కోతులను, కుక్కలను నియంత్రించాలని స్థానిక ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఇప్పటికీ ఎటువంటి నియంత్రణాచర్యలు చేపట్టలేదు. ఉన్నతాధికారులు దృష్టిసారించి గ్రామపంచాయితీలకు ప్రత్యేకనిధులు కేటాయించి కోతులు,కుక్కల నియంత్రణకు సహకరించాలని పలువురు కోరుతున్నారు.



## నులుపురుగుల నివారణ మాత్రలు లబ్ధిదారులందరికి అందాలి

**మాకవరపాలెం అగష్టు 6 ప్రభాతవార్త**



జాతీయ నులుపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా అగష్టు 10వతేదిన ప్రతీ చిన్నారికి వేసే విదంగా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ తెలిపారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో మాకవరపాలెం వైద్యాధికారి శ్రీవిధ్య బూరుగుపాలెం వైద్యులు చరణ్ అధ్వర్యంలో ఆరోగ్యసిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆరోగ్యసిబ్బందికి పలు సూచనలు అందజేసారు. మండలంలో గుర్తించిన లబ్ధిదారులు ఏఒక్కరూ మిగలకుండా ప్రతీ ఒక్కరికి నులుపురుగుల మందులు వేసుకునేలా ఆరోగ్యసిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం వైద్యాధికారి శ్రీవిధ్య మాట్లాడుతూ మండలంలో 5470మంది నులుపురుగులు వేయడానికి అబ్ధిదాలరును గుర్తించడం జరిగిందన్నారు. అగష్టు 10తేదిన జాతీయ నులుపురుగు దినోత్సవంలో భాగంగా నులుపురుగులు మాత్రలు అందేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గుర్తించిన అబ్ధిదారులకు ఒక్కరు కూడా మిగలకుండా తు.చ తప్పకుండా ప్రతీ ఒక్కరికి మాత్రలు అందేలా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. చిన్నారుల నుంచి 19సంవత్సరాలు వయస్కులు వరకూ కార్యక్రమంలో గుర్తించినట్లు వైద్యాధికారి శ్రీవిధ్య తెలిపారు. 10తేదిన అనివార్య కారణాలు వలన మాత్రలు అందని అబ్ధిదారుకులకు అగష్టు 17తేదిన మాఫ్‌రౌండ్ కార్యక్రమంలో మిగిలిన వారికి మాత్రం అందజేసే విదంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు అమె తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ రమేష్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజిని విద్యాశాఖ నుంచి ఎన్.వి.రమణ ఎంపిహెచ్‌ఓ జాన్సన్ ఆరోగ్యసిబ్బంది అశాకార్యకర్తలు పాల్గొన్నారు.



**షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో వెలసిన శ్రీవేంకటేశ్వరునిని పసుపు వర్ణంతో కూడుకున్న గులాబీ పుష్పాలతో సహస్రనామార్చన చేశారు. గాజువాక, ప్రభాతవార్త**

## లోదొడ్డిలో మీనామృతం తయారీపై గిరిజన రైతులకు శిక్షణ

**రాజవొమ్మంగి, అగష్టు 6, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయ సాగుకు దోహదపడే మీనామృతం తయారీపై గిరిజన రైతులకు శిక్షణా కార్యక్రమం ఆదివారం జరిగింది. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో యం.సిఆర్పీ కోసూరి అప్పలరాజు మీనామృతం తయారీపై రైతులకు వివరించారు. 2కిలోలు చేపలు, 2కిలోలు నల్లబెల్లం కలిపి 15 రోజులు కలిపిన ఈమిశ్రమాన్ని పూత, పిందె దశలో ఉన్న పంటలకు పిచికారీ చేయడం వలన పంట ఎదుగుదలతో బాటు దిగుబడి పెరుగుతుందన్నారు. వరినాట్లలో రెండు మీటర్లు మధ్యలో కాలిబాట ఉండేలా చేస్తే పంటకు సూర్యరశ్మి, దోమలు నివారణ, పిచికారీ చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కోడి గ్రుడ్లు, నిమ్మరసం ద్రావణాన్ని చేసి రైతులకు చూపించారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీలు లోవరెడ్డి,శ్రీను, సత్యనారాయణ, రైతులు చదల సుబ్బయ్యమ్మ, పొట్టమ్మ, ఏసమ్మ, కె.సత్యనారాయణ, బి.రాజుబాబు, పి.లోవరాజు, చదల వెంకటరెడ్డి, కె.వీరాస్వామి పాల్గొన్నారు.

## గులిరాగు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుతో రైతుకు ఆదాయం

**రాజవొమ్మంగి, అగష్టు 6, ప్రభాతవార్త**



గులిరాగి (చోడి పంట)ను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వలన అధిక దిగుబడితో బాటు ఆదాయం వస్తుందని యం.సిఆర్పీ బి.రత్నరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ కుంతీదేవివీధిలో జర్తా బుచ్చమ్మ పొలంలో 0.50 ఎకరం గులిరాగి పంట వేయడంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రత్నరాజు మాట్లాడుతూ 20 రోజులు గులిరాగి నారుని అడుగు దూరంలో నాటేముందు ఒక్కో గుంతలో ఘనజీవామృతం 10 గ్రా. వేయాలన్నారు. గులిరాగి పంట మద్యలో కలుపు నివారణకు సైకిల్ వీడరుతో కలుపు నివారణ చేయడం జరుగుతుందన్నారు. వీడరు వలన కలుపు అక్కడికక్కడే తెగిపడిపోయి అదే పచ్చిఎరువుగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీ 15 రోజుల కొకసారి ద్రవజీవామృతం వేయాలన్నారు. నారు గింజ దశలో కోడిగుడ్డు, నిమ్మరసం ద్రావణం వేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గులి రాగి ఎకరానికి 120 రోజుల్లో 10 క్వింటాళ్ళ పంట దిగుబడికి వస్తుందన్నారు. ప్రస్తుతం కిలో రూ.40లకు కొనుగోలు చేయడానికి రైతుబరోసా కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో విద్యార్థుల పౌష్టికాహారం కోసం కొనుగోలు చేయడానికి కలెక్టర్ చొరవ చూపుతున్నారని రత్నరాజు అన్నారు. వరిపొలం గట్లపై వేయడానికి కంది, జొన్న, బెండ విత్తనాలను ఇచ్చామని రత్నరాజు తెలిపారు.

### ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరినాట్లు

వంచంగి గ్రామంలో అడ్డెల్తి రాంబాబు, లోవబాబు పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరినాట్లను వేయడం జరిగిందని, రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని యంసిఆర్పీ బి.రత్నరాజు వెల్లడించారు. వరినాట్లకు ముందు వరి నారు చివర్లు త్రుంచి, కాలి బాటలు పద్ధతిలో నాట్లు వేయడం జరిగింది. దీనివల్ల కాండం తొలుచుపురుగు సమస్య రాదన్నారు. కాలిబాట పద్ధతిలో నాటడం వలన అదిక దిగుబడి, తెగుళ్ళ సోకడానికి అవకాశం తక్కువ ఉంటుందన్నారు. వరి పైరు మద్యలో అజోల్లా వేయడం వలన కలుపు సమస్య ఉండదన్నారు. వంచంగి యంపిపి స్కూల్‌లో పెరటితోటలు పెంపకం పనులు ప్రారంబించామన్నారు. వంచంగి పంచాయతీ కుంతీదేవి వీదిలో నంద నాగమణి ఇంటి వద్ద ప్రకృతి వ్యవసాయ ద్రావణాల షాపు ప్రారంబించడం జరిగిందన్నారు. నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, ద్రవజీవామృతం, ఘన జీవామృతం, అగ్ని అస్త్రం సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈకార్యక్రమంలో యంసిఆర్పీ రత్నరాజు, ఐసిఆర్పీ యం.హేమలత, కమల, యం.జోగయ్యరెడ్డి, నర్సయ్య, సిహెచ్.లక్ష్మీదుర్గ, పెదసత్యవతి, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేద్దాం

**కశింకోట ఆగష్టు 6,ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి గ్రామ ఐక్య సంఘాలు సభ్యులు ప్రత్యేక బాధ్యతను తీసుకోవాలని ఏ.సి.ఎస్.ఎఫ్ జిల్లా అదనపు అధికారి(డీ.పీ.ఎం)ఆర్.స్వామి నియుడు అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో గ్రామ ఐక్య అదనపు అధికారి ఆర్.స్వామి నాయుడు మాట్లాడుతూ మహిళా సంఘాల సమన్వయతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను మరింత ప్రోత్సహించాలని,ప్రకృతి వ్యవసాయం ద్వార పండిస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ప్రతి మహిళ రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని,తమ ఇంటి ఆవరణంలో కనీసం పెరటి తోటలు వేసి రసాయనాలు లేని కూరగాయలు,ఆకుకూరలు పండించాలని అవగాహన కలిపించారు. నాటు ఆవు ప్రాముఖ్యతను వివరించారు. రసాయానిక పురుగు మందులు,ఎరువులు వాడిన పంటల దిగుబడిని ఆహారంగా తీసుకోవడం వలన మనుషులకు పలు ఆరోగ్య సమస్యలను వస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పండించిన ధాన్యం,కూరగాయలు తినడం వలన అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.డి.పి.ఎం,డివిజన్ ఏ.సి ధర్మారావు,ఏ.పీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకున్న బస్సు -ఇద్దరు ప్రయాణికులకు గాయాలు

**చింతూరు/మోతుగూడెం ఆగష్టు 6 ప్రభాతవార్త**



చింతూరు మండలం గొడ్లగూడెం సమీపంలో ఆదివారం తెల్లవారుజామున మధురవాడ డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0340 నెంబరు గల బస్సు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అవ్వగా దగ్గరలోని గొడ్లగూడెం పిహెచ్‌సిలో ప్రాథమిక వైద్యం చేయించుకోని వెళ్ళిపోయారు. బస్సు రోడ్డు దిగిపోవటంతో వేరే వాహనం సహాయంతో బస్సును బయటకులాగారు. బస్సు ముందుబాగం కొంతమేర దెబ్బతింది.

## వాహన తనిఖీలను నిర్వహించిన పోలీసులు

**రాజవొమ్మంగి, అగష్టు 6, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామ మూడు రోడ్ల కూడలి వద్ద ఆదివారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు ఆద్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనదారుడు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోరాదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతీ ఒక్కరూ వేగ నియంత్రణను పాటించాలని అడిషినల్ ఎస్ఐ సూచించారు. జెడ్డంగి వారపుసంతలో తనిఖీలను చేసారు. ఈకార్యక్రమంలో అడిషినల్ ఎస్ఐ యం.యస్.యన్.రాజు, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## వినియోగదారుల రక్షణ చట్టంలో మరొక రెండు హక్కులను చేర్చాలి

### దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా.దామోదర్




విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

వినియోగదారుల రక్షణ చట్టంలో మరొక రెండు హక్కులను చేర్చాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగ దారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా.పల్లెపాడు దామోదర అన్నారు. శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలోని డాబాగార్డెన్‌లో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం అమలులో ఉన్న వినియోగదారుల రక్షణ చట్టం 2019 ఆరు హక్కులు రక్షణ పొందే హక్కు (2) సమాచారం పొందే హక్కు (3)ఎన్నిక చేసుకునే హక్కు (4)నష్టపరిహారం పొందే హక్కు (5)పాతినిధ్యం వహించే హక్కు (6) వినియోగదారుల విద్యను పొందే హక్కులతో పాటు ఇతర ను పొందే హక్కులతో పాటు ఇతర దేశాల్లో అమలులో ఉన్న (7)సరైన వాతావరణంలో జీవించే హక్కు (8) కనీస అవసరాలు పొందే హక్కులను చట్టంలో జోడించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడం జరిగింది. పుట్టిన ప్రతీ వ్యక్తి మరణించేంత వరకు అందరూ వినియోగదారులేనని వినియోగదారులుగా హక్కులు అమలులో ఉంటే దేశంలో ఎటువంటి మోసాలకు అవకాశం లేదని పల్లెపాడు దామోదర్ అన్నారు. అనంతరం కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ (సిసిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రవాణి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అదపురెడ్డి గోవిందరావు, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్‌లు మిగతా రెండవ హక్కుల హక్కుల ఆవశ్యకతను తెలియజేస్తూ సంబంధిత వివరాలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు.




## అంతర్జాతీయ మెజీషియన్‌కు సన్మానం



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

వాకర్స్ క్లబ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక దసపల్లా హోటల్‌లో జరిగిన సభ్యుల ప్రత్యేక సమావేశంలో విశాఖ వాసి అయిన అంతర్జాతీయ మాంత్రికుడు బి.ఎస్.రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. సభ్యుల మానసికోల్లాసానికి ప్రతినెలా జరిగే మీటింగ్‌ల్లో భాగంగా ఇంద్రజాల ప్రదర్శనల్లో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన, అంతర్జాతీయ మెజీషియన్ల సొసైటీ ద్వారా ఆస్కార్ ఆఫ్ మ్యాజిక్ అవార్డు పొందిన విశాఖ వాసి అయిన బి.ఎస్.రెడ్డిని ఘనంగా సన్మానించి విశాఖ మ్యాజిక్ డైమండ్ అనే బిరుదును ప్రదానం విశాఖ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.సత్తిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బి.ఎస్.రెడ్డి నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన ఆద్యంతం రక్తి కట్టించి ఆహుతులను మంత్రముగ్ధులను చేసి ఆశ్చర్యచకితులను చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ కార్యదర్శి వేద మధుసూదన్, కోశాధికారి విసిహెచ్‌వీఆర్ గుప్తా (రమేష్), వాకర్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఎ.ఎస్.ఎన్.ప్రసాద్, ఎ.హెచ్.ఎన్.వెంకట్రావు, క్లబ్ సభ్యులు బొడ్డు రఘు, డాక్టర్ మద్దుల రాంజీ, దుర్గా సోమేశ్వరరావు, పూసర్ల సురేష్ కుమార్, క్లబ్ సభ్యులు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

## ఘనంగా 39వ వైశ్య వధూవరుల పరిచయ వేదిక

### - ఆధునిక స్వయంవరాలు



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో విశాఖ పట్నం డాబాగార్డెన్స్‌లో అల్లూరి సీతారామరాజు కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన 39వ వైశ్య వధూవరుల పరిచయ వేదికలో సుమారు 350 మంది కాబోయే వధూవరులు వారి జీవిత భాగస్వామిని ఎంచుకునే కార్యక్రమంలో పాల్గొన్నారని సంఘం కార్యదర్శి పూసర్ల సురేష్ కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.ఎస్.మస్తాన్‌రావు తన ఉపన్యాసంలో నేటి ఇంటర్నెట్ యుగంలో నెట్ ద్వారా పెండ్లి సంబంధాలు కుదుర్చుకుంటున్న సమయంలో కూడా సాంప్రదాయ పద్ధతిలో పెండ్లి చూపుల కార్యక్రమం నిర్వహించి అనేకమంది నుంచి తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం కల్పించడం రాజుల కాలం నాటి స్వయంవరాలను గుర్తుకు తెస్తున్నాయన్నారు. రాజుల కాలంలో కూడా స్వయంవరాలు కేవలం అమ్మాయిలకు మాత్రమే పెండ్లి కొడుకును ఎంచుకునే అవకాశం కల్పించే వారని అబ్బాయిలకు ఆ విధంగా అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవనీ, కానీ ఇప్పుడు అమ్మాయి, అబ్బాయిలకు కూడా జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం ఈ ఆధునిక స్వయం వరాల్లో కలగడం సంతోషదాయకమన్నారు. ఇటువంటి బృహత్కర కార్యక్రమం నిర్వాహకులైన ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులను అభినందించారు. 40 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా నిరంతరాయంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం ఒక్క విశాఖ ఆర్యవైశ్య యువజన సంఘంనకు మాత్రమే సాధ్యమైందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కంకటాల అవిరుద్, మేనేజింగ్ డైరెక్టర్, కంకటాల గ్రూప్ ఆఫ్ కంపెనీస్, విశాఖపట్నం వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నల్లూరి నూకరాజు, తన అధ్యక్షోపన్యాసంలో మాట్లాడుతూ ఇటువంటి వధూవరుల పరిచయ కార్యక్రమాల వల్ల సమాజంలో వివాహాలు కుదుర్చుటలో ఆర్యవైశ్యులకు గల ఇబ్బందులు తొలగి ధనం, సమయం ఆదా అవడమే కాక నేటి యువతలో సాంప్రదాయాల పట్ల విలువ పెరిగేలా చేస్తుందని భావితరాలకు పెళ్ళి, భారతీయ ఆచార వ్యవహారాలపై నమ్మకం కలిగించిన వారవౌతారన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాల నుంచి ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారులు గ్రంధి దుర్గాప్రసాద్, యలమర్తి గణేష్, ఆర్యవైశ్య ప్రముఖులు విన్నకోట రామమూర్తి, సుగ్గు శివకుమార్, ఆరిశెట్టి దినకర్, పాలూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వేస్టేషన్ కాన్సలెటర్ కమిటీ మెంబర్ సన్మానించిన చేనేత సభ్యులు



అగనంపూడి, ఆగస్టు 6, ప్రభాతవార్త

దువ్వాడ రైల్వే స్టేషన్ కన్సల్టేషన్ కమిటీ మెంబర్‌గా నియమింపబడిన కొలిపాక అప్పారావును జిల్లా చేనేత అధ్యక్షులు పప్పు రాజారావు సభాధ్యక్షన జరిగిన కార్యక్రమంలో స్టీల్ పద్మశాలి సంఘం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కొలిపాక అప్పారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుంది. అని తనకు ఈ పదవి వచ్చినందకు సహకరించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జి దేవన్‌రెడ్డి ఎంపి ఎంవివి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగ సభ్యులు పుట్టా శ్రీనివాసరావు, సేసెట్టి అప్పారావు, శ్వర్ణపూడి ఈశ్వరరావు, పొనగంటి నాగేశ్వరరావు గుదే సుశీల, గజేంద్ర రావు, పోతు రాజు వెంకటరావు గెద్దం గోవింద్‌రావు, చెతా ప్రసాద్, మొండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతంలో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకుల సంరక్షణ కోసం పోలీసులతో బీచ్ పెట్రోలింగ్

### నగర పోలీసు కమిషనర్ డా.సిఎం త్రివిక్రమవర్మ



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పోలీసు కమిషనర్ డా. సిఎం త్రివిక్రమ వర్మ తీరా ప్రాంతంలో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకుల సంరక్షణ కోసం పోలీసు సిబ్బందితో మెరుగైన బీచ్ పెట్రోలింగ్ విశాఖనగరంలో ఎల్లప్పుడూ పర్యాటకులతో రద్దీగా వుండే ఆర్కేబీచ్, భీమిలి యారాడ మరియు రుషికొండ బీచ్ వద్ద పర్యాటకులకు సంరక్షణ దృష్ట్యా ఎల్లప్పుడు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి తక్షణమే సహాయం అందిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా అలల తాకిడికి గురైన తక్షణమే గుర్తించి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడడం కోసం స్విమ్మర్స్‌ను ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తున్నారు అదేవిధంగా బీచ్ పెట్రోలింగ్ వాహనాలతో ప్రజలకు ముందు ప్రాంతాల వివరాలు స్నానాలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి హెచ్చరికలు జారీ చేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారు.

## వారాహి విజయయాత్ర విజయవంతం చేయండి

### 85వ వార్డు ఇంచార్జి గవర సోమశేఖర్‌రావు



అగనంపూడి, ఆగస్టు 6, ప్రభాతవార్త

జనసేన పార్టీ జీవీఎంసీ 85వ వార్డు ఇంచార్జి గవర సోమశేఖర్ రావు ఆద్వర్యంలో వారాహి విజయయాత్ర విజయవంతం చేయుట కొరకు అగనంపూడి సిడబ్ల్యు సీలో మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, రాక్షస పాలన అందమొందించుట కొరకు ఈనెల 10వ తేదీ నుంచి ఉమ్మడి విశాఖ జిల్లాలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ తలపెట్టిన యాత్రలో ప్రభుత్వం పెద్దలు చేస్తున్న దోపిడీలు, అవినీతి ఆక్రమాలు వెలుగు తీసేందుకు వస్తున్నారని వాటిని మనం ప్రజల్లోకి తీసుకొని వెళ్లి చైతన్యపరచాలని కోరారు. వారాహి యాత్రలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ యాత్రలో క్రమశిక్షణకు మారుపేరైన జనసేనికులు నియమ నిబంధనలు పాటించాలని బైక్ ర్యాలీలో పాల్గొనేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని పోలీసు వారి ఆంక్షలు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. యాత్రలో ఇతర పార్టీల ప్రొద్బలంతో అల్లరిమూకలు జనసైనికులు ముసుగులో చేరి అవాంఛనీయ సంఘటనలు చేసే అవకాశం ఉన్నదని అనుమానాస్పదంగా ఎవరైనా ఉంటే వెంటనే జనసేన నాయకులకు కానీ పోలీసు వారికే తెలియజేశాయాలని కోరారు. జనసేనాని తలపెట్టే జనవాణి కార్యక్రమంలో సామాన్య ప్రజలను సమన్వయపరిచి తమ సమస్యలు చెప్పుకునేందుకు సహాయం చేయాలని కోరారు. మనందరం జనసేనానకి రక్షణ వలయంగా ఉండాలని కోరారు ఈ యాత్రలో సామాన్యప్రజలను భాగస్వాములు చేసి యారత జరిగే ప్రదేశాల్లో జనసేనానికిఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం నాయకురాలు శారదదేవి, జనసేన నాయకులు పి వసంత్‌కుమార్, కె.బంగారునాయుడు, నరే ంద్ర, నక్క గోవింద్, బుద్ధిరెడ్డి అప్పారావు, సీరంశెట్టి వెంకట్రావు పెదిరెడ్ల భాస్కర్, కల్లుబంటి సుధాకర్, లక్కరాజు సన్యాసిరావు ఎం రామకృష్ణ, కె సుధాకర్‌సిద్ధు, గొంతున గోపికృష్ణ, బలిరెడ్డి కుమార్ శ్రీనివాసరావుకోట శ్రీధర్, ఏ అప్పలరాజు, ఎం మంగరాజు, డాన్సర్ దిల్లు, సేనపతి గౌతమ్, ప్రసిద్ధి, సీరంశెట్టి బాబీ, హర ్షవర్ధన్ కార్తీక్, జీవై కృష్ణ, రాజు, ఎస్ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పి గంగాధర్, వై.మాధవ్, వై.అప్పలరాజు, పెద్దిరెడ్డి సాయిరామ్, ఎస్ అర్జునరావు, డి శ్రీనివాస్ ఎల్ సత్యనారాయణజి చైతన్య, లక్ష్మణ్ లోకేష్, కె శ్రీధర్, కాశీ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉన్మాది చంద్రబాబు

### జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్




అనకాపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

రాజకీయ ఉన్మాది చంద్రబాబు అని అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పుంగనూరులో పోలీసులపై జరిగిన దాడి నిరసనగా అనకాపల్లిలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రావణకాస్టుగా తయారు చేయడానికి చం ద్రబాబు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. కుప్పంలో ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ధర్నాలో ఎంపీపీ గొర్ల సూరిబాబు ఎంపీపీలు జడ్పిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ కంచి కామాక్షి స్కిల్స్ ఆధ్వర్యంలో...

## -10వేల మందితో విశాఖ బీచ్ రోడ్‌లో ఘనంగా హ్యాండ్లూమ్ సారీ వాక్ నిర్వహణ

7వ పేజీ తరువాయి

హాల్ నుంచి మూడు కిలోమీటర్లు మేర నిర్వహించిన పాదయాత్రకు భారత ఒలింపిక్స్ మెడల్ విజేత ఢిల్లీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ కరణం మల్లేశ్వరి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, దిస్పిరిట్ ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ అధ్యక్షుడు వై సి హెచ్ దొరబాబు ప్రారంభించారు. అదేవిధంగా సిఎంఆర్ డైరెక్టర మావూరి మానస ముఖ్యఅతిధులుగా విచ్చేసిన కరణం మల్లేశ్వరి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి చేనేత కారి ్మకులను శాలువా కప్పి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మానసా మాట్లాడుతూ హ్యాండ్లూమ్ సారీ వాక్ కు అనూహ్య స్పందన వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. హ్యాండ్లూమ్ చీర్ కట్టు అనేది మన ఇండియన్ ట్రెడిషన్ లో తరతరాలుగా వస్తున్నాదని అదేవిధంగా మన కంచి కామాక్షి సిల్ ్క్ల షోరూంలో అమ్మే ప్రతీ చీర నేరుగా చేనేత కార్మికుల నుంచి నేయించినవే అన్నారు. ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాల ప్రాముఖ్యత తెలుసుకుని హ్యాండ్లూమ్ సారీస్‌నే వినియోగించాలని ఆశిస్తున్నామని చెప్పడం జరిగింది.

## అధికారంలో వున్నప్పుడు నీతులు, లేనప్పుడు గోతులు చంద్రబాబు నైజం

7వ పేజీ తరువాయి

లెక్కలు చంద్రబాబు ఆ పార్టీ నాయకులను అడిగేవారని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలిపితే దద్దమ్మలని చంద్రబాబు తిట్టేవాడని ఆ పార్టీ నేతలే చెబుతారని అన్నారు.

### బీసీలకు సంక్షేమ బలం...

రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ సామాజిక వర్గానికి అదే స్థాయిలో నవరత్నాల పథకాల ద్వారా గరిష్టంగా లబ్ధి చేకూరతుందని అన్నారు.వైయస్సార్ రైతు భరోసా, పెన్షన్ కానుక, జగనన్న అమ్మఒడి, వసతి దీవెన ఇలా ప్రతి పథకంలోనూ అత్యధిక లబ్ధిదారులు బీసీలే కావడం ఇందుకు నిదర్శనని చెప్పారు. డిబీటి, నాన్ డీబీటీతో 1.56లక్షల కోట్ల రూపాయలు మేర బీసీలు ప్రయోజనం పొందారని ఇళ్ళ స్థలాల లబ్దిదారుల్లో అత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలు ఉన్నారని తెలిపారు.

### పర్యాటకుల ఆకర్షణలో మూడో స్థానంలో ఏపీ

దేశియ పర్యాటకులను ఆకర్షిస్తున్నటాప్ పది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని చెప్పారు. 2022 సంవత్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర పర్యాటక శాఖ వివరించిందని ఆయన చెప్పారు.

## హోరెత్తిన పెన్షన్ సాధన పాదయాత్ర

7వ పేజీ తరువాయి

యూనియన్ తదితర రక్షణరంగ సంస్థలు ఇందులో భాగస్వామ్యం వహించాయి డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ కామ్రేడ్‌రెడ్డి వెంకటరావు పాదయాత్ర అనంతరం తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం (నేవల్ బేస్) ప్రవేశ ద్వారం వద్ద జరిగిన ముగింపు సభకు సారధ్యం వహించారు. పెన్షన్ బిక్షకాదు ఉద్యోగుల హక్కు...దానిని సాధించే వరకు పోరాటం కొనసాగించాలని ఆయన కోరారు. హెచ్ ఆర్ ఏ పై ఓ టి, అప్రెంటిస్‌లకు ఇంక్రిమెంట్ల విషయంలో తూర్పు నౌకదళ కార్మికోద్యోగులు కార్మికులు వివక్షకు గురవుతున్నారని ముంబాయి డాక్‌యార్డ్ పరిస్థితులతో పోల్చి సోదాహరణంగా వివరించారు. ఆరేడు సంవత్సరాలైనా జీతాలకు సంబంధించిన ఎరియర్స్ ఇవ్వడం లేదని ఎప్పుడు నగదు రహిత వైద్యసేవలు సౌకర్యాలు ఆగిపోతాయో తెలియని పరిస్థితి నెలకొని ఉంది వీటిని వెంటనే పరిష్కరించాలని తూర్పు నౌకదళ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు సత్వరం పరిష్కరించకపోతే త్వరలో నేవల్ బేస్ గేట్ దగ్గరే వంటా వార్పు కార్యక్రమం మొదలు చేస్తామని హెచ్చరించారు. తన జీవిత కాలంలో సింహభాగాన్ని ఉద్యోగ బాధ్యతలు విధులలో వెచ్చించే రక్షణ రంగ కార్మికోద్యోగులకు అనుకోని ప్రమాదం హఠాన్మరణం, పదవీవిరమణ ఏది సంభవించినా వారిపై ఆధారపడ్డ కుటుంబీకులకు కనీస ఆసరాగా నిలిచే పాత పెన్షన్ విధానాన్ని కాకుండా షేర్‌మార్కెట్‌లో పెట్టుబడులపై వచ్చే లాభాలపై ఆధారపడే కొత్త పెన్షన్ విధానం సెసేమిరా కుదరదని సభలోని వక్తలు ముక్తకంఠంతో ఘోషించారు ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇతర జాతీయ ఫెడరేషన్లు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీలో ఈనెల 10వ తేదీన పెన్షన్ సాధన కోసం యావత్తు కార్మికరంగం కదంతొక్కనుంది. ఈ నేపథ్యంలో జరిగిన పాదయాత్రలో వేయి మందికిపైగా పెద్దఎత్తున పాల్గొని దిక్కులు పిక్కటిల్లే నినాదంతో విజయవంతం చేసిన కార్మికోద్యోగులు వారి కుటుంబ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. సభలో ఏఐడీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి గోపాలకృష్ణ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, టిఎన్ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె నాగార్జున రావు డీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చింతా చిట్టిరాజు, ఐఎన్‌టీయూసీ విశాఖ జిల్లా కార్యదర్శి టి సాంబశివరావు తదితరులు ప్రసంగించారు. ఎస్ బి సి సీ ఈ యూనియన్ అధ్యక్షులు టి రాజేష్‌వర్మ, ప్రధాన కార్యదర్శి బదిలీ రతన్‌రాజు, ఎం ఈ ఎస్ సి యూనియన్ అధ్యక్షులు మారుతి వరప్రసాద్, ఎన్‌ఏడిసిఈ యూనియన్ అధ్యక్షులు నూకరాజు ఐ ఎన్ సి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కాకర వి వి ఎస్ డి కుమార్ యడ్ల అంజనీరాజేశ్, తదితరులు పాల్గొన్నారు. ఎన్‌సీఈ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు ఆహ్వానం పలుకగా ఎన్ఏడీసీఈ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్‌రావు వందన సమర్పణ చేశారు.

## అమృత్ భారత్‌లో అనకాపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి



అనకాపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

అమృత భారతలో భాగంగా అభివృద్ధి చెందుతుంది రాష్ట్రంలో 5008 రైల్వే స్టేషన్లో నేడు నరేంద్రమోడీ రైల్వే మంత్రి వైష్ణవితో కలిసి మ్యూచువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. దీనిని ప్రత్యేక ప్రసారం వీక్షించిన జిల్లా కలెక్టర్ వరిపట్టాన్ శెట్టి జిల్లా పరిషత్తు చైర్మన్ సుభద్ర ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ వైఎస్ జగనో ్మహన్‌రెడ్డి కృషితో ప్రధాని నరే ంద్రమోడీ సహకారంతో 27వేల కోట్ల రూపాయలతో అమృత భారత స్టేషన్నాగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రైల్వే స్టేషన్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. రైల్వే స్టేషన్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనకాపల్లి స్టేషన్ సుందరంగా ఉంటుందని తెలిపారు. అనకాపల్లి స్టేషన్లో పేరు బొమ్మలు అమే ్మందుకు స్టాల్స్ పేరు బోమ్మలు అమ్మేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏపీలో 11రైల్వే స్టేషన్లో అభివృద్ధిలో అనకాపల్లి ఉండడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అబివృద్ధి చెందింది ఎందుకు జగన్మోహన్‌రెడ్డి కృషి వెలకట్టలేమని ఆమె కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ మాధవి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతను అగ్రమామ దేశంగా ఉండేటట్టు చేస్తున్న నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ రైల్వే సీనియర్ ఎస్టీఆర్ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, స్టేషన్ మాస్టర్ బి.వెంకటరమణ పలువురు పాల్గొన్నారు.

## లయిన్స్ క్లబ్ సేవలు అమోఘం

### ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

లయన్స్ ఇంటర్నెషనల్‌క్లబ్స్ ఆఫ్ ఎంవీపీ పాండు రంగపురం విశాఖ విరాజ్ విశాఖ సీటీ ఏరియాల వారిగా చేస్తున్న సేవలు అమోఘమని డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వరరావు అన్నారు. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఇన్ స్టాలేషన్ ఇండక్షన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో లయిన్స్ క్లబ్బులు బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరిలో ప్రేరణ కలగాలని కోరారు. ఇమ్మీడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం ఉషారాజ్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖ సా ్మర్ట్ సిటీ అధ్యక్షులు ఎం త్రినాధరావు కార్యదర్శి వల్లీ కుమారి కోశాధికారి ఐఎస్ఎన్ రాజు, ఎంవీపీ తరపున ఎం పండు, రామ్మూర్తి, శైలజ పాండుదంగ పురం లయిన్స్ విరాజ్, వరలక్ష్మి, మంజుల శ్రీదేవి సీనియర్ లయన్స్ ఎస్ఎస్ఎన్ రాజు, ప్రకాష్, ఇందిర, జానకి రోహిణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## గాజువాకలోని క్రైస్తవ సంఘాల ఐక్యమత్యంగా రాస్తారోకో నిర్వహణ

### మానవహారంగా ఏర్పడి ధర్నా




విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

గాజువాక కొత్తగాజువాక జంక్షన్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు ఆధ్వర్యంలో గాజువాకలోని క్రైస్తవ సంఘాలు ఐకమత్యంగా రాస్తారోకో నిర్వహించి మానవహారంగా ఏర్పడి ధర్నా చేయడం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి భారతదేశంలోని ప్రతి మహిళపై జరిగిన దాడిగా మనం గుర్తించి నిరసన తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ దాడి భారతమాతపై జరిగిన దాడిగా ప్రతి ఒక్కరూ పరిగణించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా గాజువాక ఎమె ్మల్యే తిప్పల నాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ మణిపూర్ మూడునెలలుగా జరుగుతున్న ఈ మారణ హోమంలో 175 మంది ప్రాణాలు కోల్పోయారని 60వేల మంది నిరాశ్రయులయ్యారని ఎన్నో గ్రామాలు ప్రజలు తమ ఊర్లు విడిచి వెళ్లిపోవడం జరిగిందని ఇలాంటి పరిస్థితి మునిపెన్నడు ఏ రాష్ట్రంలోనూ లేదని ఈ మరణ హోమాన్ని ఆపే దిశగా కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్లో క్రైస్తవుల చర్చిలపై, క్రైస్తవుల హాస్పిటల్ క్రైస్తవుల స్కూల్స్ క్రైస్తవుల ఆస్తులపై జరుగుతున్న ఉద్దేశకర పూరిత దాడులను అరికట్టాలని కోరడం జరిగింది. ఇలాంటి చర్యలు భారతదేశంలో జరగడం వల్ల ప్రపంచ దేశాలలో భారతదేశం చులకన అవుతుందని భారతదేశం ముస్లిం వ్యతిరేకి అని క్రైస్తవ వ్యతిరేక అని ప్రపంచ దేశాలలో ముద్రపడితే భారతదేశం అభివృద్ధి కుంటుపడుతుందని అందువల్ల భారతీయులను ఇతర దేశాల వారు చులకనగా చూసే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ఈ మరణ హోమం వెనుక సామాజిక ఆర్థిక రాజకీయ కోణాలు ఉన్నాయని భారతదేశ ప్రజాస్వామ్యానికి ఇది హాని కలిగించే అంశమని తెలియజేశారు. కుకీలు నాగాలు జీవన పోరాటానికి వారి హక్కుల పరిరక్షణ కు పోరాటం చేస్తుంటే కొంతమంది మైతీలు దీనిని మతపరమైన అంశంగా పరిగణిస్తున్నాయని ఇది చాలా విచారించ దగ్గ విషయమని తెలియజేశారు. రాజ్యసభ సభ్యురాలు బాక్సర్ మేరీకోమ్ అంగ్సాన్ సూకీ లాంటి వీరవనితలు గల మణిపూర్‌లోనే మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం చాలా జుగుప్సాకరమైన విషయమని చెప్పారు. అందువల్ల ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర పోషించడం తగదని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని నాగాలోని లోయ ప్రాంత ప్రజలు అయినా మైతీలు కొండ ప్రాంత ప్రజలైన కుకీలు నాగాలకు మధ్యలో సయోధ్య కుదిర్చి శాంతిని సమాధానాన్ని ఆ రాష్ట్ర ప్రజలకు అందించాలని చెప్పి కోరారు.

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ వినతి

7వ పేజీ తరువాయి

విమానాల రాకపోకల నిలిపివేత, దాదాపు ఐదు నెలల పాటు రాత్రి పూట విమాన సర్వీసుల నిలిపివేత ప్రభావం విశాఖపై తీవ్రంగా ఉంటుంది. ఈ సమయంలో దాదాపు 12 విమానాలు తిరుగుతున్నాయి. ఇందులో సింగపూర్ విమానం కూడా ఉంది. ఈ సర్వీసులన్నీ అంతర్జాతీయ ప్రయాణాలకు కనెక్టింగ్‌గా ఉంటాయి. విశాఖకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ మూసివేత వేళలు రాత్రి 11 గంటల నుంచి తెల్లవారి 5.30 వరకు మాత్రమే పరిమితం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి లేఖ రాసిన ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార రాజా, ఉపాధ్యక్షులు డిఎస్ వర్మ, ఓ.నరేష్‌కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## సుజాత నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 6, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్- 3, విశాఖపట్నం మాట్లాడుతూ 7న సోమవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి సుజాతనగర్ ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టడం జరుగుతోందని కావున సుజాత నగర్ మెయిన్ రోడ్, పెట్రోల్ బంక్ ఏరియా, ఎ-జోన్, సుజాత నగర్ ఏరియా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఓటర్ల సర్వే

మధురవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు సూచన ప్రకారం 51వ వార్డు సనపల కీర్తి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ జయరాజ్, యూనిట్ ఇన్‌చార్జి పేడాడ మధుసూదన్ రావు, యూనిట్ ఇన్‌చార్జ్ బొడ్డేపల్లి లలిత, బూత్ ఇంచార్జ్ మూల అప్పారావు, 262, 267 బూతు బిఎల్ఓల తో కలిసి డోర్ టు డోర్ ఓటర్ల సర్వే చేయడం జరిగిందని తెలిపారు.

## వాహన మిత్ర పథకంకు దరఖాస్తు చేసుకోండి



మాధవధార, ఆగస్టు 6, ప్రభాతవార్త

వైఎస్సార్ వాహనమిత్ర పథకం-2023-24 లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31న ఆర్థిక సహాయం అందించనుంది. దీనికి సంబంధించిన జి.ఓ.నెం. 45ను ప్రభుత్వం నేడు విడుదల చేసింది. ఈ నెల 7 లోగా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని డిటిసి జి.సి.రాజరత్నం తెలియజేశారు. ఇప్పటికే ఈ పథకం లబ్ధిదారులుగా ఉన్నవారితోపాటు కొత్తగా ఆటో, ట్యాక్సీ, కొత్తగా వాహనం కొనుగోలు చేసిన డ్రైవర్లు తమ ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు, భూమి వివరాలు, ఆదాయ పన్ను, ఇంటి విద్యుత్ వినియోగం, కులం, ఇతర వివరాలకు సంబంధించిన అర్హత పత్రాలతో దరఖాస్తు చేయాలని ఈ పథకం కింద ఇప్పటికే లబ్ధిదారులుగా ఉన్న వారు తమ వాహనం వద్ద ఫొటోను గ్రామ, వార్డు సచివాలయంలో అప్లోడ్ చేస్తే సరిపోతుందని గత ఆరు నెలల్లో సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించిన వారు ఈ పథకానికి అనర్హులని ఒకవేళ ఒకటికంటే ఎక్కువ ఇళ్లకు కలిపి ఒకే మీటరుంటే ఇళ్ల సంఖ్యను బట్టి ఒక ఇంటికి సగటు విద్యుత్ వినియోగాన్ని లెక్కిస్తారని వచ్చిన దరఖాస్తులను ఆరు అంచెల్లో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని 28న ఆ దరఖాస్తులను కలెక్టర్లు ఆమోదించిన తరువాత 31న ముఖ్యమంత్రి సభలో అర్హులైన లబ్ధిదారులకు ఖాతాలకు సొమ్మును పంపడం జరుతుందని కనుక ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.

## రానున్న రోజుల్లో పర్యాటక ప్రాంతంగా బోడ కొండమ్మ ఆలయం

**అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి రూ.40 లక్షల ఎంపీ లాండ్స్‌తో ఆలయ సమీపంలో వ్యూపాయింట్, టాయిలెట్స్, జలపాతం ఆధునీకరణ -స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేసిన జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ బాబు**

చింతపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం, నర్సీపట్నం-చింతపల్లి ప్రధాన రహదారి లంబసింగి ఘాట్ రోడ్డులో కొలువైన బోడ కొండమ్మ ఆలయం పర్యాటక ప్రాంతంగా రూపు దిద్దుకొనుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఆలయ సమీపంలో వ్యూ పాయింట్, అప్రోచ్ సిసి రోడ్డు, టాయిలెట్స్ ఆధునికరించేందుకు గాను అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి రూ. 40లక్షలతో ఎంపీ లాండ్స్ నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఆదివారం చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ బాబు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, మహేష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి సహజమైన పర్యాటక ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకుని బోడకొండమ్మ ఆలయ సమీపంలో అరకు ఎంపీ గొడ్డేటి మాదవి ఎంపీ నిధులు రూ. 40 లక్షలతో పలునిర్మాణ అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. వ్యూ పాయింట్ నిర్మించి స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టి పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి కుమారి, ఉప సర్పంచ్ డేవిడ్ రాజ్, ఎంపీటీసీ రావుల నాగమణి, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, గ్రామ పెద్ద చిట్టిబాబు, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, వైసిపి నాయకులు రామ్మూర్తి, గాంధీ, సురేష్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శారదా నికేతన్ పాఠశాలలో వైద్య సేవలు



అరకులోయ, ఆగస్టు 6, ప్రభాతవార్త

అరకులోయ శారదా నికేతన్ పాఠశాలలో ఆదివారం కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్, శారదా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా సుమారు 400 మంది చిన్న పిల్లలు, పెద్దల కు వైద్య సేవలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్రినాధరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్య సేవలను ఉచితంగా అందించడం గొప్ప విషయం అన్నారు. కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్, శారద ట్రస్ట్ భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాగా ఈ శిబిరంలో ఎండి డా.అవినాష్, డా.జె.సునీల్ ప్రేమ్ చంద్, డా.జి.రవీష్ రాజ్, డా.లలిత్ నారాయణ, డా.వై.వెంకటేష్ తదితరులు పాల్గొని వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో శారదా నికేతన్ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్.చిరంజీవులు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్లకు పనికి తగ్గ వేతనం ఇచ్చే ధైర్యం వైసిపికి ఉందా...

**సమస్యలపై ఉద్యమానికి సిద్ధం కండి : తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పిలుపు**

ముంచంగిపుట్టు, ఆగస్టు 6, ప్రభాతవార్త



సీతారామరాజు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఉన్న వాలంటీర్లను పనికి తగ్గ వేతనం ఇచ్చే ధైర్యం వైసిపికి ప్రభుత్వానికి ఉందా అని తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాండురంగ స్వామి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్లను వైసిపి స్వార్ధ రాజకీయాలకు ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వ తీరు ఉందని రూ. 5వేలు ఇస్తూ ఏదో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారని రూ. 5వేలతో కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని పనికి తగ్గ వేతనాలు ఎందుకు ఇవ్వట్లేదు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి వాలంటీర్లను వైసిపి కార్యకర్తలుగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం చూస్తుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని చెప్పి మోసగించారని కనీసం టైం స్కేల్ కూడా ఇవ్వలేదని వాలంటీర్లను కనీస వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించవలసిన బాధ్యత వైసిపి ప్రభుత్వం మీద ఉందని వైసిపి ప్రభుత్వానికి నమ్మే పరిస్థితుల్లో వాలంటీర్లు లేరని కనీస వేతనం కోసం ఉద్యోగం భద్రతకై వాలంటీర్లు ఉద్యమం మొదలు పెట్టాలని ఉన్నత చదువులు చదివిన వారే వాలంటీర్లుగా ఉన్నారని అయినా వారి ఉద్యోగానికి భద్రత ఎక్కడ ఉందని వాలంటీర్ల ద్వారా ఎన్నికలకు వెళ్లాలని వైసీపీ భావిస్తుందని జిల్లాస్థాయిలో మండల స్థాయిల్లో వాలంటీర్లతో సీక్రెట్ మీటింగ్ జరుగుతుందని వేలాది మంది తెలుగుదేశం పార్టీ అభిమానులే వాలంటీర్లుగా ఉన్నారని వ్యవస్థకు భరోసా ఇచ్చేదని తెలుగుదేశం ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజలకు భారంగా ఉన్న వైసీపీని బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వాలంటీర్ల సమస్యలపై పోరాటం చేయడానికి వాలంటీర్లు ముందుకు రావాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాలంటీర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని టిడిపి నేత సర్పంచ్ పాంగిపాండురంగ స్వామి డిమాండ్ చేశారు.

## పచ్చ తోరణంగా మారనున్న... లింగంపేట నూకాలమ్మ ఆలయ భూములు



గొలుగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలో లింగంపేట శ్రీ నూకాలమ్మ ఆలయంకు భూములు కలవు. ఈ భూము ల్లో ఇప్పటివరకు రైతులకు కౌలుకు ఇచ్చి ఆదాయం సమకూర్చేవారు. మారుతున్న కాలంతోపాటు భూముల వ్యవసాయ సాగులో పెరుగుతున్న పెట్టుబడులకు తట్టుకోలేని కౌలు రైతులు వెనుకడుగు వేయడంతో గత నాలుగు సంవత్సరాలుగా భూములు ఖాళీగా ఉన్నాయి. ఈ భూముల్లో ఆదాయం వచ్చే మొక్కలు నాటేందుకు అటవీశాఖ ద్వారా సోషల్ ఫారెస్ట్ ముందడుగు వేసింది. 15 ఎకరాల్లో 5 వేల మొక్కలు నాటే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ భూములు ఖాళీగా బీడీ బారిపోతున్నాయని అటవీ శాఖతో మాట్లాడి ఆదాయం వచ్చే మొక్కలు వేయాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఆలయ భూముల్లో ఫలసాయం వచ్చే మొక్కలు నాటేందుకు సోషల్ ఫారెస్ట్ ముందుకు వచ్చిందని ఇందులో భాగంగానే మొక్కలు నాటుతున్న మన్నారు. ఈ మొక్కల సంరక్షణ పూర్తిగా అటవీశాఖ దేనని అన్నారు. కొబ్బరి, జాఫర్, వేప, రాగితోపాటు పది రకాలు పండ్ల మొక్కలు, కలప మొక్కలు నాటుతున్నామని సోషల్ ఫారెస్ట్ అధికారి భాగ్య తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ తోకల సంతోష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బొందల నూకరత్నం, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, సర్పంచ్ పత్తి రమణ, గ్రామ వైస్సార్సీపీ నాయకులు జి.త్రిమూర్తులు, నాని, కవి, మంగరాజు, గణేష్, శివ, మల్లేశ్వరరావు, రాజుబాయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గడుతుల కుటుంబానికి పరామర్శ



**నాగులు పార్థివదేహాన్ని పాడే మోస్తున్న సర్పంచ్ పాంగి పాండు పాండురంగ స్వామి**

ముంచంగిపుట్టు, ఆగస్టు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారెల పంచాయితీ అదే గ్రామానికి చెందిన గడుతుల నాగులు 102 సంవత్సరాలు జీవించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అయితే నాగులు కుటుంబం వారు క్రైస్తవ మతం కావడంతో క్రైస్తవ సాంప్రదాయ ప్రకారం గ్రామంలో అంతక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్దలు పాంగి శాస్త్రిబాబు మల్లికార్జున్ అరికట్లా ఈశ్వర రావు భాస్కర్ ఆనందరావు పాస్టర్లు తదితరులు నివాళులు అర్పించారు.

## వివిధ చోరీ కేసుల్లో ముద్దాయి అరెస్టు.. బంగారం నగదు స్వాధీనం





చోడవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త

చోడవరంలో ఇటీవల జరుగుతున్న వివిధ చోరీ సంఘటనలో ముద్దాయిని చోడవరం సిఐ బి.శ్రీనివాస రావు అరెస్ట్ చేసి అతని నుండి బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి చోడవరం ఎస్ఐ అప్పలనాయుడు అందించిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా చోడవరం పట్టణ పరిసర ప్రాంతాల్లో రాత్రిపూట జరుగుతున్న దొంగతనాలపై చోడవరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రత్యేక నిఘ పెంచి చోడవరం పట్టణంలో పలుచోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు ఈ మేరకు సిఐకి చోరీ కేసులో నిందితుడి గురించి అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి చోడవరం గ్రామంలోని, చీడికాడ రోడ్లో దుర్గ కాలనీ వద్ద చోడవరం దుడ్డువీధికి చెందిన గార్ల రమేష్ అనే వ్యక్తిని మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి పలు చోరీ కేసుల్లో సొత్తు సుమారు 14 తులాల బంగారు వస్తువులు, రూ.9 వేల నగదును స్వాధీనపరచుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆదివారం తెలిపారు. సదరు దార్ల రమేష్ చోడవరంలో కార్పెంటర్‌గా పనిచేస్తూ, విలాసాలకు అలవాటు పడి తన విలాసాల కోసం రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో దార్ల రమేష్ చోడవరం గ్రామంలోని దుడ్డువీధిలో రెండు ఇళ్లలో, అలాగే బాలాజీ నగర్, గునిశెట్టివారి వీధి, విద్యానగర్, అన్నదానపువారి వీధి, వ్యాపార వీధి, బుక్క వీధి లలో జరిగిన మొత్తం 8 చోరీ కేసుల్లో నిందితుడని తెలిపారు.

## అనకాపల్లికి అమృత భారత్ ఒక వరం



మాడుగుల, ఆగస్టు 6, ప్రభాతవార్త

అమృత్ భారత్ పథకం అనకాపల్లి రైల్వే స్టేషన్‌కు ప్రధాని నరేంద్ర మోడీ మంజూరు చేయడం ఈ జిల్లా ప్రజలకు ఒక వరమని మాడుగులకు చెందిన రైల్వే బోర్డు సభ్యులు ఎస్.శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఆదివారం ఉదయం రైల్వే స్టేషన్‌లో జరిగిన అమృత్ భారత్ స్టేషన్ పథకం పర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బీవి సత్యవతితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన తర్వాత జరిగిన వీడియో సమావేశంలో పాల్గొన్నారు. అమృతా భారత దేశ పథకంలో భాగంగా అనకాపల్లి రైల్వేస్టేషన్‌కు 27.1 కోట్ల నిధులను కేటాయిస్తూ ఈ పథకంలో అనకాపల్లి రైల్వే స్టేషను కూడా చేర్చడం అనకాపల్లి జిల్లా ప్రజలకి మనకెంతో ఆనంద దాయికమని హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన ఎంపీ సత్యవతికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

## మార్పులకు అనుగుణంగా విద్యాబోధన జరగాలి

చోడవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త



మారుతున్న పరిణామాలకు మార్పులకు అనుగుణంగా సైన్సు, ఇంజనీరింగ్ రంగాల్లో విద్యాబోధన జరగాలని మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా ప్రసాదరావు అన్నారు. వస్తున్న ఆధునిక మార్పులపై విశాఖలోని గాయత్రీ విద్యా పరిషత్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల సదస్సు ఆదివారంతో ముగిసింది. దేశంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి నిపుణులు, స్టూడెంట్స్, హాజరైన ఈ సదస్సులో పైలా ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికంగా సాఫ్ట్ వేర్, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగాల్లో రోజురోజుకీ విపరీత మార్పులు, పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ పరిణామాలను అందిపుచ్చుకుని ఇంజినీరింగ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో బోధన అవసరమని అన్నారు. ఈ సదస్సులో గాయత్రి విద్యా సంస్థల కార్యదర్శి పి.సోమరాజు, ప్రొఫెసర్ పి.ఎస్.అవధాని, వివిధ రంగాల నిపుణులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎర్ర అప్పారావును పరామర్శించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, ఆగస్టు 6, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం చీడికాడకు చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు ఎర్రా అప్పారావు అనారోగ్య కారణాలవల్ల విశాఖపట్నం కె.జి.హెచ్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. విషయం తెలిసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదివారం ఎర్రా అప్పారావును పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కాగా అప్పారావు అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ రైతు విభాగం అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు.

## జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి వేడుకలు.....



దేవీపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో జక్కంపూడి రామ్మోహన్ రావుకి 70వ జయంతి వేడుకలు నిర్వహించారు. రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి జక్కంపూడి రామ్మోహన్ రావుకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతిగా కార్మిక నేతగా జక్కంపూడి చేసిన సేవలు ప్రతి పేద వాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం, చింతూరు, కూనవరం, మండల నాయకులు పాల్గొన్నారు.

## శిథిలమైన స్తంభాల తొలగింపు


భీమునిపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త



విద్యుత్ సరఫరా క్రమబద్ధీకరణ టి.నగరపాలెం పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో ఎన్నో సంవత్సరాలు నుంచి వీధిలో వెళ్లే సిమెంట్ రోడ్లుకు, పంట పొలాలపై వైర్లు వ్రేలాడుతున్న ఒరిగిపోయి శిథిలమై ఉన్న స్తంభాలను తొలిగించి ఆర్ అండ్ బి రోడ్డుకు ఒక ప్రక్కన ఎవరికీ ఇబ్బంది లేకుండా ముందు చూపుతో పంచాయితీ సర్పంచ్ చొరవ తీసుకుని పంచాయతీ నిధులు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోట్నూరు చంద్రశేఖర్ చాయ గౌతవి, ఎంపీటీసీ సభ్యులు పల్ల నీలిమ సన్యాసి రావు, పూసర్లరామారావు యాదవ్, పల్లపోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ చట్టం 30 యాక్టు వారాహి యాత్రన అడ్డుకోలేరు

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర**



నర్సీపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టే వారాహి విజయయాత్రను అడ్డుకునేందుకే పోలీస్ చట్టం 30 యాక్టును అమల్లోకి తీసుకువచ్చిందని, ఎన్ని కుట్రలు పన్నినా వారాహి యాత్రను ఎవరూ అడ్డుకోలేరని జన సేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఆదివారం నర్సీపట్నంలో నిర్వహించిన జనసేన నాయకుల సమావే శంలో సూర్యచంద్ర మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కేంద్రంగా వైసిపి చేస్తున్న భూదోపిడిలను, అక్రమాలను, కబ్జాలను బహిర్గతం చేసేందుకు పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం భయపడి పోలీసులను అడ్డుపెట్టుకొని పోలీసు 30 యాక్టు ఉపయోగించి జనసైనికులను, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్కళ్యాణ్‌ను అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వైసిపి చేస్తున్న ఆరాచకాలు, భూకబ్జాలు, దోపిడీలను యావత్ ప్రపంచానికి తెలియజేసేలా, నేషనల్ మీడియా ఫోకస్ పెట్టేలా వారాహి యాత్ర రూపొందించారని, దీనిపై భయం పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం ఇటువంటి యాక్టులు పెట్టి వారాహిని అడ్డుకోవాలని చూస్తుందన్నారు. అరచేతితో సూర్యుడిని ఎవరూ ఆపలేరన్న విషయాన్ని జగన్ రెడ్డి గుర్తించుకోవాలన్నా రు. ఇలాంటి ఇంకో 30 యాక్టులు పెట్టుకున్నా వారాహి కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, 12వ వార్డు ఇన్‌చార్జ్ గూడెపు తాతబాబు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, గొలుగొండ మండల నాయకులు వాసం వెంకటేష్, చిరంజీవి శ్రీను పాల్గొన్నారు.

## దివికేగిన ప్రజా ఉద్యమాల విప్లవ కెరటం గద్దర్

**తెలుగు రాష్ట్రాల్లో అలుముకున్న విషాద ఛాయలు -ప్రజా ఉద్యమాలకు గద్దర్ మరణం తీరని లోటు**



వి.ఆర్.పురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాల రూపకర్త, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమశ్యల పరిష్కారం కోసం తుదిశ్వాస వరకు రాజీలేని పోరాటం చేసిన విప్లవ కెరటం, ప్రజా యుద్ధనౌక గుమ్మడి విఠల్ రావు (ఎలియాస్) గద్దర్ (74) ఆదివారం అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గద్దర్ 1949 మెదక్ జిల్లా, తుప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్య దంపతులకు జన్మించారు. గద్దర్‌కు భార్య ముగ్గురు పిల్లలు. నిజామాబాద్, హైద్రాబాద్‌లో ఆయన ఇంజనీరింగ్ చదివారు. బాల్యం నుండే అన్యాయాన్ని ఎదిరించి, ప్రశ్నించే తత్వం పుణికి పుచ్చుకున్న గుమ్మడి విఠల్ రావు, అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న పీపుల్స్ వార్ నక్సలైట్ల పక్షాన జన జీవన శ్రవంతిలో ఉండి పనిచేశారు. తన పాటలు, ప్రదర్శనల ద్వార ఎందరో యువతను మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులను చేశారు.

**ఇంజనీరిగ్ చదివి.. కష్టాల కడలిలో జీవించిన మహోన్నత వ్యక్తి......**

గుమ్మడి విఠల్ (ఎలియాస్) గద్దర్ ఆరోజుల్లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విప్లవ మార్గాన్నే నమ్ముకున్న ఆయన జీవితం, తుదిశ్వాస వరకు నమ్మిన సిద్దాంతం కోసం కష్టాల కడలిలోనే సాగింది. గద్దర్ 1969లో తెలంగాణా ఉద్యమంలో చేరి, కీలక భూమిక పోషించారు. 1985లో ప్రజానాట్య మండలిలో చేరారు. ప్రజానాట్య మండలి వ్యవస్థాపకుల్లోను గద్దర్ ఒకరు. ప్రత్యేక తెలంగాణా కోసం తన పాటలతో తెలంగాణా ఉద్యమానికి ఊపు తెచ్చిన వీరుడు గద్దర్. మా భూమి తెలుగు చలన చిత్రంలో, యాదగిరి అనే పాత్రలో నటించారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి, ఏ బండ్లో వస్తవుర కొడకో నైజాము సర్కరోడ, అనే పాట పాడి, ప్రేక్షకులను మెప్పించారు.

**శరీరంలో బుల్లెట్‌తోనే ఇంతకాలం జీవితం.......**

గద్దర్‌పై 1997లో తన ఇంట్లో కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో గద్దర్‌కు రెండు బుల్లెట్ గాయాలు కాగా, ఒక బుల్లెట్ తొలగించటానికి వీలుకాలేదు. దాంతో ఆయన ఇంతకాలం శరీరంలో ఒక బుల్లెట్ ఉంచుకొనే ఇంతకాలం జీవించారు. ఈ నెల 3న గద్దర్‌కు గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. ఈ క్రమంలోనే లంగ్స్, యూరినరి సమస్యలు తీవ్రమై చికిత్స పొందుతూనే గద్దర్ తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయారు.

**నంది అవార్డును, చివరి రోజుల్లో మావోయిజాన్ని తిరస్కరించిన గద్దర్....**

గద్దర్ రాసిన మల్లెతీగకు పందిరవోలే, మసకచీకటిలో వెన్నెలవోలె నీ పాదం మీద పుట్టమచ్చనై చెల్లెమ్మ అనే పాటకు నంది అవార్డు వచ్చింది. అయితే గద్దర్ ఈ అవార్డును తీసుకోకుండా తిరస్కరించారు. ప్రత్యేక తెలంగాణ కోసం గద్దర్ తెలంగాణ సమాజాన్ని ఉర్రుతలూగించారు. తెలంగాణా సాధనలోను ఆయన పాత్ర కీలకం. అయితే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకించిన మావోయిస్టులతో గద్దర్‌కు విభేదాలు వచ్చాయి. దీంతో గద్దర్ మరి కొందరు తెలంగాణ ఉద్యమకారులతో కలిసి, నీల్, లాల్ (నీలము, ఎరుపు) రంగు జండాను చేతబూని, ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూవచ్చారు. చివరకు విప్లవ మార్గంలోనే కనుమూశారు. ఎందరో ఉద్యమ కారులకు, మరెందరో విప్లవ కారులకు, ఎందరో వాగ్గేయ కారులకు, ఎందరో విప్లవ గాయకులు, కళాకారులు, నికాసైన కమ్యూనిస్టులకు గద్దర్ ఆదర్శప్రాయులు. నేటి సమాజంలో గద్దర్ లాంటి మహోన్నత వ్యక్తులు అరుదు. నేటి, రేపటి తరాలకు ఆదర్శప్రాయుడుగా జీవించిన గద్దర్‌కు ప్రభాతవార్త అందిస్తుంది ఘన నివాళి.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

**నలభై సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు -వేడుకగా జరిగిన రుబీ జూబిలీ వేడుకలు**

భీమునిపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త



స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 6వ తారీఖు ఆదివారం భీమిలి సెయింట్ ఆన్స్ స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 1983లో ఏడవ తరగతి చదివిన వారు, 1986-88లో భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం జ్యోతి ప్రజ్వ లనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో అనుభూతులను తమ తోటి వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ స్కూల్‌లో, ప్రభుత్వ కళాశాలలో తమకు విద్యా బుద్దులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి తరపున సెయింట్ ఆన్స్ హైస్కూల్‌కి రెండు లక్షల రూపాయలు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తరపున యాభై వేల రూపాయలు అందజేశారు. అలాగే సెయింట్ ప్రాథమిక పాఠశాలకు ఇరవై ఐదు వేల రూపాయలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇరవై ఐదు వేల రూపాయలు ఈ సందర్భంగా ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) తరపున ప్రకటించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ పాఠశాల, ప్రభుత్వ కళాశాల గురువులు విద్యార్థులను ఆశీర్వదించారు. తమను గుర్తుంచుకుని ప్రత్యేకంగా సన్మానించిన ఫాబ్, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఫాబ్ ప్రతినిధులు మాట్లాడుతూ 2014లో ప్రారంభమైన ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి, అప్పటినుండి అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తోందని, ఇప్పుడు నలభై సంవత్సరాల రుబీ జూబిలీ రీ యూనియన్ కార్యక్రమం చేయడం, ఇంతమంది స్నేహితులని ఒక చోట చేర్చడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ముందు ముందు తమ స్నేహితుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధులు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు కొంతమంది ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించారు.

## 7న ఢిల్లీలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత మార్చ్

భీమునిపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త



ఆగస్టు 7న చేనేత దినోత్సవం రోజున ఢిల్లీలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జీరో జి.ఎస్.టి. అమలు చేయాలని కోరుతూ ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు జరుగు చేనేత మార్చ్ కార్యక్రమానికి పాల్గొనటానికి ఆదివారం ఉదయం 8గం.కు విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ విశాఖపట్నం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బీసీ సాధికారత రాష్ట్ర పద్మశాలి కమిటీ సభ్యులు వానపల్లి సత్య, అఖిల భారత యువజన కార్యదర్శి ఇమంది సోమేశ్, అఖిల భారత మహిళా సభ్యులు మోటూరి కనకరత్నం, వానపల్లి నరసింహారావు బయలు దేరారు.

## శ్రీ సిమ్మశైలసేవాసమితి వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శన



భీమునిపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రం, రిషికొండ, విశాఖపట్నంలో శ్రీ సిమ్మశైలసేవాసమితి వారి ఆధ్వర్యంలో జరిగిన ధార్మిక కార్యక్రమాల్లో అన్నమయ్య కీర్తనలు సరిగమ అకాడమీ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆరాధన చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులచే కోలాటం టీటీడీ హిందూధర్మ ప్రచార పరిషత్ జిల్లా ధార్మిక కమిటీ సభ్యురాలు నల్లి హరిలక్ష్మి సూచనల మేరకు వారి పర్యవేక్షణలో అద్భుతంగా జరిగింది. ఈకార్యక్రమాన్ని ఆలయ ఏఈఓ జగన్మోహనాచారి, ఆలయ సూపరింటెండెంట్ వెంకటరమణ, విశాఖపట్నం డిపిపి క్లస్టర్ సూపరింటెండెంట్ సహకరించడంతో ఈ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు భక్తులని విశేషంగా అలరిస్తాయని ఇంకా పెద్దఎత్తున చేయవలసిందిగా నిర్వాహకులని కోరడం జరిగింది. భక్తులు కూడా విశేషంగా స్పందించారు.

## మార్పు కోరుకునేవారికి గద్దర్ మృతి తీరని లోటు

**జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య**

పాడేరు,ఆగస్టు 6, ప్రభాతవార్త

ఉద్యమకారులు, ప్రజా గాయకులు ఉద్యమకారులు గద్దర్ ఇక లేరన్న వార్త తనకెంతో బాధ కలిగించిందని గిరిజన ప్రాంతాల్లో ఆయనతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ శోక సముద్రంలో మునిగిపోయారు. జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆదివారం ప్రజా గాయకుడు గద్దర్ స్వర్గస్తులైన నేపథ్యంలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గంగులయ్య మీడియాతో పంచుకున్నారు. ప్రజా ఉద్యమంలో ఆయనతో భాగం కావడం తాను చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు. ఒక ఉద్యమ కెరటాన్ని కోల్పోవడం జరిగిందని సమాజం నిత్యం ప్రగతిని కోరుకుంటుందని ఆ ప్రగతి దారుల్లో ఒక ఆశా కిరణం మనకు దూరం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్పులు కోరుకునే అత్యంత తక్కువ మంది వ్యక్తుల్లో గద్దర్ ఒకరిని తెలిపారు. కళలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లొచ్చు అని నిరూపించిన మహానుభావుడు గద్దరని పేర్కొన్నారు. తన కళలతో ప్రజలను చైతన్యం పరిచి ఎంతోమంది ప్రజాసమస్యల పరిష్కారం వైపు ఉద్యమం దిశగా నడిపేందుకు మార్గం చూపున మహానాడు గద్దరని ఆయన తెలిపారు. ఉద్యమ ప్రదాత ధృవతార అయినా ఓ మహానీయుడు మనసుంచి దూరం కావడం నిజంగా బాధాకరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో పర్యటనకు వచ్చినప్పుడు ప్రజా ఉద్యమాలు చేస్తున్నప్పుడు ఆయన తన పాటలతో ప్రజలను చైతన్యం పరిచి తాను మాటలతో ఉద్యమం వైపు నడిపించానని తెలిపారు. సమాజంలో మార్పు కోరుకునే వారికి సమసమాజ నిర్మాణం కోసం పోరాడుతున్న వారికి ఈయన దూరం కావడం తీరిన లోటని తెలిపారు. ఆయనతో కలిసి తాను పాడేరు, చింతపల్లి, రంపచోడవరం వంటి ప్రాంతాల్లో ప్రజా పోరాట ఉద్యమాల్లో పంచుకున్న సందర్భాన్ని గంగులయ్య గుర్తు చేశారు. గద్దర్‌తో ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. విముక్తి కోసం పోరాటం చేసే అటువంటి ఉద్యమనేత దూరం కావడం సామాన్య జనానికి తీరని లోటు అన్నారు.

## ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ మృతికి పాడేరు ఎమ్మెల్యే సంతాపం

పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందారనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గద్దర్ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గద్దర్ ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

### పొత్తులు ఖరారు కాకపోవడంతో..

## కన్‌ఫ్యూజ్‌లో టిడిపి, జనసేన పార్టీల నాయకులు..?

7వ పేజీ తరువాయి

ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని యోచిస్తుండటమే కాకుండా 175 నియోజక వర్గాల్లో ఏ ఎమ్మెల్యేకు మళ్లీ టిక్కెట్‌ఇస్తే పక్కాగా గెలుస్తారో అనే దానిపై పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే పలు అంశాలపై రహస్య సర్వే చేయించుకున్నారు. ఎవరికి టిక్కెట్ ఇస్తే గెలుస్తారో అనేది సిఎం వద్ద సర్వే చిట్టా ఉందని తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో వైసిపి పక్కాగా ఒంటరిగానే ఎన్నికల బరిలో ఉంటుందనేది స్పష్టం.వైసిపికి అన్ని పార్టీలు వ్యతిరేకంగానే ఉండటంతో వామపక్షాలు సైతం వైసిపితో పొత్తుపెట్టుకోవడానికి అవకాశాలు లేవు. వైసిపి వరకూ క్లారిటీగా ఉన్నా అభ్యర్థుల ఎంపికలో సర్వేలుపై ఆధారపడి ఉంది.ఇక పోతే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపితో పాటు వామపక్ష పార్టీలు అన్నీ సిద్ధంగా ఉన్నాయని ఆదిశగా ఆయా పార్టీల అదినాయత్వం ఉందనే సమాచారం ప్రచారంలో ఉంది.అయితే పొత్తుల విషయంలో పూర్తిగా ఏ పార్టీలోనూ స్పష్టత లేదు.రాష్ట్రంలో ప్రస్తుతం జనసేన-బిజెపి పార్టీలు మిత్రపక్షంగా ఉన్నాయి.అయితే తెలుగుదేశం పార్టీ కూడా జనసేనతో అంటకాగుతుంది.అయితే పొత్తుల విషయంలో మాత్ర ఇంకా ఎటువంటి ప్రకటనలు ఇరుపార్టీల నుంచి రాలేదు.అయితే జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రం వైసిపిని గద్దె దింపటానికి అన్ని పార్టీలు ఏకమైతేనే సాధ్యం అవుతుందని స్పష్టం చేస్తూనే కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వానికి మద్దతుగా పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తూ ఉన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రం ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన.బిజెపి పార్టీలతో పొత్తులు పెట్టుకుంటూ ఎన్నికల బరిలోకి దిగి 2014 ఎన్నికల్లో ఏ విధంగా ఆంధ్రరాష్ట్రంలో అధికారంలోకి టిడిపి వచ్చిందో అదే విధంగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా మూడు పార్టీలు పొత్తులతో ఎన్నికల బరిలోకి దిగాలనే లక్ష్యంతో వ్యూవహరచనలో ఉన్నారని తెలుస్తోంది. ఎన్నికలకు మరో ఆరు నెలలు సమయం ఉండటంతో పొత్తులు దగ్గర చేసి ఇరుపార్టీల అధినేతలు కూర్చోని పొత్తుల్లో భాగంగా సీట్లను కేటాయింపులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపితో పాటు వామపక్షాలతో సైతం ఎన్నికల బరిలో దిగటం పక్కా అంటూ ఆయా పార్టీల నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో పాడేరు, అరకు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.ఈ మూడు నియోజకవర్గాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలుపొందారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసిపి ఒంటరిగానే బరిలో ఉండనుంది. అధికార పార్టీ వరకూ బాగానే ఉన్నా..తెలుగుదేశం-జనసేన,బిజెపి పార్టీలు పొత్తులు ఖరారు అయితే పాడేరు, అరకు, రంపచోడవరం ఎమ్మెల్యే సీట్లు ఏ పార్టీకి కేటాయించాలో తెలియక గందరగోళం నెలకొనే పరిస్థితులు ఏర్పడటం తప్పదు.పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం విషయానికి వస్తే తెలుగుదేశం పార్టీకి గతంలో పాడేరు కంచుకోటగా ఉండేది. వైసిపి వచ్చిన తర్వాత రెండు సార్లు 2014,2019 ఎన్నికల్లో కూడా వైసిపి అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఒకరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,మరోకరు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి.గిడ్డిఈశ్వరి వైసిపి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది అనంతరం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.2019 ఎన్నికల్లో టిడిపి పాడేరు అభ్యర్థిగా పోటీ చేసి వైసిపి అభ్యర్థి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేతిలో ఓటమిపాలయ్యారు.గిడ్డిఈశ్వరి ఓటమి పాలయినా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ అధిష్టాణం ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు.అలాగే పాడేరు సెంబ్లీ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో పాడేరు జనసేన పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఓటమి చెందటంతో కొంతకాలం తర్వాత వైసిపిలోకి చేరారు.దీంతో అప్పటికే జనసేన పార్టీలో ఉంటూ అరకు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వంపూరు గంగులయ్య ఓటమిపాలయ్యారు.దీంతో జనసేన పార్టీకి మాజీ మంత్రి బాలరాజు రాజీనామా చేయడంతో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి బాధ్యతలను వంపూరు గంగులయ్యకు అప్పగించారు.వంపూరు గంగులయ్య అప్పటి నుంచి సుమారు నాలుగన్నర యేళ్లగా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంపై ఫోకస్ చేస్తూ పార్టీని బలోపేతం చేస్తూ జనసేన పార్టీ సభ్యత్వాలను ముమ్మరంగా చేయించి నియోజక వర్గంలో జనసేన పార్టీ పుంజుకునేలా చేస్తూ పార్టీని గ్రామ స్థాయిలో కూడా పటిష్టపరుస్తూ సమావేశాలు, సభలు, ర్యాలీలు, పార్టీ బలోపేతనాకి శ్రమిస్తూ వస్తున్నారు.అంతేకాకుండా పాడేరు కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని సైతం ప్రారంభించి కార్యకలాపాలు నిర్వహిస్తూ కేడర్‌ను పెంచుతూ ముందుకు వెళుతున్నారు. అల్లూరి జిల్లాలో పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీకి మంచి ఊపుతీసుకువచ్చారు. అంతేకాకుండా ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటూ వంపూరు గంగులయ్య సిద్ధంగా ఉన్నారు. జనసేన - బిజెపి భాగస్వామ్యంగా ఉన్నా ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవు.రాష్ట్రంలో వైసిపిని గద్దె దించాలంటే పొత్తులు ఒక్కటే మార్గంగా బావిస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని బాగానే ఉన్నా పాడేరు నియోజకవర్గంలో పొత్తులతో ఎవరి కొంప ముంచుతుందో నఅంటూ ఉత్కంఠగా తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ల ఆశావాహులు ఉన్నారు.టిడిపి,ఇటు జనసేన,అటు బిజెపి పార్టీల మన్యం నేతలు ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం అవుతున్న ఈ నేపధ్యంలో పొత్తుల ఉత్కంఠతో ఈ మూడు పార్టీల నేతలు కన్‌ఫ్యూజ్‌లో ఉన్నారు. మరి ఆయా పార్టీల రాష్ట్ర ఆదినాయకత్వం పాడేరు టిక్కెట్ ఏ పార్టీకి కేటాయిస్తారో నంటూ అయోమయంలో ఉన్నారు.అయితే టిడిపి.జనసేన,బిజెపి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు మాత్రం వారివారి పార్టీ కార్యక్రమాలతో నిమగ్నమై ఉన్నారు.పొత్తుల్లో ఎవరు ఉంటారో ఎవరికి మొండి చేయి దక్కుతుందో వేచిచూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పొత్తుల్లో పాడేరు, అరకు,రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల బలబాలను బట్టీ పార్టీ అధినేతలు చర్యలు అనంతరం కేటాయింపులు ఉండే అవకాశాలు ఉన్నాయని కాబట్టీ ఎవరి ప్రయత్నం వారిదంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## జ్యోతిష్య శాస్త్ర విద్య నందు కీర్తిని గడిచిన అప్పారావు సిద్ధాంతి

### ఘనసత్కారంలో కొనియాడిన కాపు సంక్షేమ సేవ నాయకులు




విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అందరి మన్నలను పొందుతూ జ్యోతిష్య శాస్త్ర విద్య నందు అప్పారావు సిద్ధాంతిఘన కీర్తి గడించారని కాపు సంక్షేమ సేన అధ్యక్షులు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి గుర్రాల శ్రీనివాస్ కొనియాడారు. ఈమేరకు ఆదివారం నరసింహానగర్ లో గల సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ నందు బయ్యపు అప్పారావు సిద్ధాంతిన ఘనంగా సన్మనించి సన్మాన పత్రం తో పాటు బంగారు గండపెండేరం బహుకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భయపు అప్పారావు కుల మతాలకు అతీతంగా అందరి క్షేమం కోరుతూ వారు అనేక రకాలైన యజ్ఞ యాగాదులు నిర్వహించారన్నారు. ఆయన కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడించేలా సనా ్మన పత్రం గండ పెండేరము బహుకరించటం తమ అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ జనసేన పార్టీ ఉత్తర ఇన్చార్జి పసుపులేటి ఉషాకిరణ్, కాపు సంక్షేమ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కరణం కళావతి విజయనగరం జిల్లా తెలగసంఘ నాయకులు పివిఆర్ వైస్ ప్రెసిడెంట్ బడా రమేష్, ప్రధాన కార్యదర్శి పాటి శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల త్రినాథ్, కాపు సంక్షేమ సేన ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి అల్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విశాఖ జిల్లా ఉమ్మడి నూతన కార్యవర్గం ఎన్నికలు

### - ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం : జిల్లా ప్రధానకార్యదర్శిగా మాసాడ శోభన్‌బాబు

పాడేరు, ఆగస్టు 6,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు పాడేరు తలారిసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రశాంతంగా జరిగాయి.ఆదివారం తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసారు.వివిద ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు ఈ ఎన్నికలకు హాజరై తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి వివాఖ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికల్లో మొత్తం సభ్యులు 1074 మంది ఓటర్లు ఉండగా 517 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సభ్యులు క్యూలైన్‌లో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి



బ్యాలెట్ బాక్సుల్లో తమ ఓటును వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా పకడ్బ ంధీగా ఎన్నికల పోలింగ్‌ను ఎన్నికల అధికారులు నిర్వహించారు.పోలింగ్ అనంతరం తలారిసింగి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల ప్రధాన అధికారి జివివి ప్రసాద్,ఎన్నికల అధికారులు ముఖిశేషాద్రి,మెల్లాకి బాలరాజు, సీదరి సన్యాసిరావు,మర్రిచెట్టు అప్పారావు, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రేగం సూర్యనారాయణ పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా ఎ ప్యానల్ అధ్యక్షుడుగా కోడా చిట్టిబాబు,ప్రధానకార్యదర్శిగా కూడా రాంబాబు,బి,ప్యానల్ అధ్యక్షుడుగా కంబిడి నీలకంఠం,ప్రధానకార్యదర్శిగా మాసాడ శోభన్‌బాబు ఎన్నికల్లో పోటీ చేసారు.ఈ ఎన్నికల్లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడుగా కంబిడి నీలకంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాసాడ శోభన్‌బాబు ఎ.ప్యానల్ పై 10 ఓట్లు మెజార్టీతో విజయవం సాదించారు.కంబిడి నీలకంఠం ప్యానల్‌కు 257 ఓట్లు పోలుకాగా,కోడా చిట్టిబాబు ప్యానల్‌కు 247 ఓట్లు పోలు కాగా 10 ఓట్లు మెజార్టీతో కంబిడి నీలకంఠం ప్యానల్ విజయం సాధించారు. 617 ఓట్లు మొత్తం పోలుకాగా ఇందులో 13 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు నిర్ధారించారు. దీంతో పది ఓట్లు మేజార్టీతో కంబిడి నీలకంఠం జిల్లా అధ్యక్షులుగా,ప్రధానకార్యదర్శిగా మాసాడ శోభన్‌బాబు ప్యానల్ విజయం సాధించినట్టు ఎన్నికల ముఖ్యఅధికారి జివివి ప్రసాద్ ప్రకటించారు. ఎన్నికల పర్యవేక్షకులుగా ఎంఎస్ ఆంజనేయులు,కూడా నాగేశ్వరరావు,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ముఖిశేషాద్రి, బోయపల్లి సింహాచలం వ్యవహారించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కంబిడి నీలకంఠం,ప్రధానకార్యదర్శిగా మాసాడ శోభన్‌బాబు గెలుపొందటంతో వారి మద్దతు దార్లు,ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మహిళా సెక్రటరీగా జె.శిరీష,మహిళా వైస్ ప్రెసిడెంట్‌గా డి.అచ్చియమ్మ,మహిళా జాయింట్ సెక్రటరీగా కె,అన్నపూర్ణమ్మ,అసోషియేట్ అధ్యక్షులుగా కిల్లో భీమరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిపి నారాయణ ఎన్నికయ్యారు.

## నేడు కూనవరంలో ముఖ్యమంత్రి పర్యటన... ఏర్పాట్లు పూర్తి

### హెలిప్యాడ్ నుండి కూనవరం వరకు బారికేడ్లు -పోలీసుల భారీ బందోబస్తు



కూనవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు వరద బాధితులను పరామర్శించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం రానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కోతుల గుట్ట వద్దకు ఉదయం 10:25ని.కు హెలికాప్టర్ ద్వారా కోతుల గుట్ట చేరుకుంటారు. 10:30ని.ల నుండి 10.50 ని.ల వరకు హెలిప్యాడ్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి పబ్లిక్‌లో మాట్లాడతారు. 11:10ని.కు పోలవరం బస్టాండ్‌లో బాధితులతో మాట్లాడతారు. రోడ్ షో ద్వారా పర్యటిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ తదితర ఉన్నతాధికారులు రెండు రోజులుగా మకాం వేసి ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు ఆదివారం రోజున ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మిలు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. హెలికాప్టర్ వద్ద నుండి కూనవరం వరకు రోడ్ షో ద్వారా రానున్నారు. మధ్య మధ్యలో బాధితులతో మాట్లాడనున్నారు. స్థానిక బస్టాండ్ వద్ద వరద బాధితులతో మాట్లాడటం జరుగుతుంది. ముఖ్యమంత్రి పర్యటన కోసం పోలవరం నిర్వాసితులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. నిర్వాసితులకు గతంలో ఇచ్చిన హామీలు ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. గతంలో ఎకరానికి రూ.1 లక్ష 15 వేలు ఇచ్చిన భూములకు 5 లక్షలు ఇస్తామన్న వాగ్దానంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ 10 లక్షలు, పునరావాసం కల్పించాలని బాధితులు ముఖ్యమంత్రిని కోరనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సూచనలు చేస్తున్నారు. ఆదివారం రోజున ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మిలు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. హెలికాప్టర్ వద్ద నుండి కూనవరం వరకు రోడ్ షో ద్వారా రానున్నారు. మధ్య మధ్యలో బాధితులతో మాట్లాడనున్నారు. స్థానిక బస్టాండ్ వద్ద వరద బాధితులతో మాట్లాడటం జరుగుతుంది. ముఖ్యమంత్రి పర్యటన కోసం పోలవరం నిర్వాసితులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. నిర్వాసితులకు గతంలో ఇచ్చిన హామీలు ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. గతంలో ఎకరానికి రూ.1 లక్ష 15 వేలు ఇచ్చిన భూములకు 5 లక్షలు ఇస్తామన్న వాగ్దానంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ 10 లక్షలు, పునరావాసం కల్పించాలని బాధితులు ముఖ్యమంత్రిని కోరనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

## బీజేపీ నేత కీ.శే.కురుసా బొజ్జయ్యకు ఘన నివాళులు

### బిజెపి నేత కీ.శే.బొజ్జయ్య విగ్రహం ఆవిష్కరించిన బిజెపి విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి పుట్ట గంగయ్య -బొజ్జయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడిన నేతలు



పాడేరు, ఆగస్టు 6,ప్రభాతవార్త

బీజేపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా బొజ్జయ్య నాల్గవ వర్ధంతి సందర్భంగా అయన స్వగ్రామం కొత్త పాడేరులో కుటుంబ సభ్యులు, కుమారుడు ఉమామహేశ్వరరావు ఏర్పాటు చేసిన బొజ్జయ్య విగ్రహన్ని బిజెపి విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి పుట్టా గంగయ్య ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహం ఆవిష్కరణ అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి పుట్టా గంగయ్య మాట్లాడుతూ విశాఖ మన్యంలో బొజ్జయ్య అంటే బీజేపీ, బీజేపీ అంటే బొజ్జయ్య అనే పేరు ఉండేదని అయన అన్నారు. గిరిజన ప్రాంతంలో బీజేపీ పార్టీని బలోపేతం చెయ్యడంలో అయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. గిరిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం అయన అనేక ఉద్యమాలు చేశారని, అహర్నిశలు గిరిజన ప్రాంత ప్రజల కోసమే అయన ఆలోచన చేసేవారని అన్నారు. కురుసా బొజ్జయ్య మొదట గిరిజన సహకార సంస్థలో ఉద్యోగం చేసేవారని, అయన ఆ ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులు కుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పార్టీ 1980లో చేరారని అనంతరం అనేక పార్టీ బాధ్యతలు చేపట్టి 1985లో బీజేపీ పార్టీ నుంచి పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గిరిజన ప్రాంతం నుంచి పోటీ చేశారని గుర్తు చేశారు. కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా, ట్రైఫ్ డైరెక్టర్‌గా కేంద్ర నామినేటెడ్ పదవులు చేపట్టారని గంగయ్య తెలిపారు. ఆయన సోదరి ఐనా కురుస పార్వతమ్మ, పెద్దమ్మిల సహకారంతో పార్టీలో అయన అలుపు లేకుండా పనిచేసే వారనీ, ఆయన తనయుడుగా కురుసా ఉమా మహేశ్వర రావు కూడా తండ్రికి తగ్గ తనయునదిగా మంచి పేరుతో బీజేపీ పార్టీ కోసం పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎల్‌కె అద్వానీ, బండారు దత్తత్రేయ, సిహెచ్ విద్యా సాగర్ రావు, కంభంపాటి హరిబాబు, అప్పటి సిక్కిం గవర్నర్ వీ.రామారావు తదితరులతో బొజ్జయ్యకు మంచి పరిచయాలు, సత్సంబంధాలు కలిగి ఉండేవారన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన స్మృతులను గుర్తు చేసుకుని కంట తడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బొజ్జయ్య సోదరి మాజీ జిసిసి డిఎం కురుసా పార్వతమ్మ, ఎంఈఓ కురుసా నాగభూషణం, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జి కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేష్, మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, వివిధ మండల బీజేపీ శ్రేణులు, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ సంస్థల ప్రతినిధులు, గిరిజన ప్రజలు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సిపీఎం జిల్లా కమిటీ సంతాపం

పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తుందని జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. గద్దర్ తన కళలతో ప్రజలను చైతన్య పరచడానికి కృషి చేశారని అనేక దశాబ్దాల పాటు యువతను ఉగ్రూత లూగించారని జానపద కళారూపాలకు విప్లవ సాహిత్యాన్ని జోడిరచి ప్రజా సంస్కృతికి పట్టం కట్టారని సామాజిక మార్పు కోసం తపన పడ్డారని ఇందుకోసం నిర్బంధాన్ని అనుభవించారని వారి మృతి అభ్యుదయ సాహిత్య లోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని అప్పలనర్స తెలిపారు.

## పుంగనూరు ఘటనపై చంద్రబాబు మీద భగ్గుమన్న పాడేరు వైసిపి శ్రేణులు

పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త



పోలీసులు ఇచ్చిన రూట్ కాదనీ, కావాలనే వేరే మార్గం ద్వారా, వారు ముందుగా ప్లాన్ ప్రకారం రౌడీలను, గూండాలను తీసుకొచ్చి మా వైసిపి కార్యకర్తల మీద రాళ్ల దాడి చేయించి అమానుషంగా ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, అగ్రికల్చర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ మినుములు సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, మండల కన్వీనర్ పలాసి కోటి బాబు, పాడేరు మండల పార్టీ ఉపాధ్యక్షులు పశుపుల సత్యనారాయణ, గబ్బడ రాజారావు, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు, సల్లా చిట్టెమ్మ, సీనియర్ నాయకులు మినుములు కన్నా పాత్రుడు, కొడా సుశీల, లకే సత్యవతి, కుంతూరు బొంజుబాబు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ ఘటనపై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మీరు ప్రశాంతంగా ఉన్న ప్రజలను భయ భ్రాంతులు గురి చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం శృష్టించి లబ్ది పొందాలని చూసే మీ కుప్పి గంతులు మా ప్రియతమ నాయకుడు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద మీ ఆటలు సాగనివ్వం అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ మీ ముగ్గురు రాజకీయ జీవిదానికి చమర గీతం పాడేది మా జగన్ననే అంటూ వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారి ఆలయంలో గుడి-బడి సేవలు

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త



మన పరిసరాల్లోని దేవాలయాలను శుభ్రం చేసే లక్ష్యంలో ఏర్పాటు చేసిన గుడి-బడి కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతోంది. గత ఏడాది జనవరి నుంచి ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విశాఖలో ఆయన శిష్య బృందం గుడి-బడి కార్యక్రమం ఆదివారం పెదగంట్యాడలో ఉన్న నూకాంబిక అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ప్రణవ పీఠాధిపతి మానసపుత్రిక అయిన ఈ కార్యక్రమం కింద మనం నివసించే పరిసర ప్రాంతాలలోని ఆలయాలను తోచిన విధంగా శుభ్రం చేస్తారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటే గాని ఆలయం శుభ్రం చేసే భాగ్యం మనకు కలగదని పురాణోక్తి. నెలకు ఒకటి లేదా రెండు పురాతన ఆలయాలను శుభ్రం చేసి వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చి ఆలయాలను పరిరక్షించాలన్నది లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను, విగ్రహాలను, ఇతర సామగ్రిని భక్త బృందం శుభ్రం చేశారు.

## నాటు సారా నుంచి మా గ్రామాన్ని కాపాడండి... ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు



నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

విచ్చలవిడిగా నాటు సారా తయారు చేయడం వల్ల చాలామంది అమాయకులు బలైపోతున్నారని, ఆ నాటు సారా భారీ నుంచి మా గ్రామాన్ని కాపాడాలంటూ మండలంలోని ధోనివాని లక్ష్మీపురం గ్రామా శివారు వాడ బలిజిపేటలో ఉన్న మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఈ నాటు సారా విషయంలో ఒక యువకుడు ప్రాణాలు తీసుకోవడానికి ప్రయత్నించాడని, ఆ విషయాన్ని గుర్తించి గమనించకపోతే ఆ యువకుడు ప్రాణాలు పోయి ఉండేవని డ్వాక్రా మహిళలు స్థానిక విలేకరులు వాపోయారు. తక్షణమే అధికారులు దృష్టిపెట్టి ఈ నాటు సారా తయారీపై దృష్టి పెట్టి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే బాబురావును సత్కరించిన సొసైటీ అధ్యక్షులు



నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబు రావును వేంపాడు, గొడిచర్ల సొసైటీల అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు (మణి రాజు) పొడగట్ల పాపారావులు ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆయన్ని కలసిన నూతన అధ్యక్షులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులను కలిసిన వారిలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, నవర నూకరాజు శర్మ, గొడుగులు బంగార్రాజు తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమానికి స్పందన



నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన ఓటరు నమోదు జాబితాలు పరిశీలన విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి స్పందన లభించింది. తహశీల్దార్ అంబేద్కర్ మండలంలోని పెద్ద తీనార్ల, రాజయ్యపేట, ఉపమాక, చిన్న తీనార్ల, జానకయ్యపేట తదితర పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. అక్కడ జరుగు



తున్న ప్రత్యేక నమోద పరిశీలన కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న బిఎల్‌వోలు, విఆర్వోలతో మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి ఎప్పటికప్పుడు ఈ ఇంటింటే సర్వే విషయంలో ప్రత్యే కముగా పరిశీలిస్తున్నారని చెప్పారు. ఇది ఇలా ఉండగా మిగతా పోలింగ్ స్టేషన్స్‌లో విఆర్వోలతోపాటు ఉప తహశీల్దార్ నీరజ పరిశీల కేంద్రాలను సందర్శించి వీఆర్వోలతో మాట్లాడారు. ఆయనతోపాటు వీఆర్వోలు కొప్పిశెట్టి చిట్టిబాబు, మూర్తి తోపాటు ఎన్నికల డిటి తాతాచార్యులు ఉన్నారు.

## విప్లవ గాయకులు గద్దర్‌కు ఘన నివాళులు



నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

విప్లవ కవి, గాయకులు కామ్రేడ్ గద్దర్ మరణానికి సంతాపం తెలియజేస్తూ నక్కపల్లి పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ గద్దర్ ఆదివారం హైదరాబాద్‌లో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు సాహితీవేత్తలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన మరణం ప్రజాస్వామిక వాదులకు తీరనిలోటని గద్దర్ అంటేనే విప్లవం... విప్లవం అంటేనే గద్దర్ ఆ విధంగా ప్రపంచానికి ఆయన విప్లవ గీతాల ద్వారా చాటి చెప్పారని సంతాపంలో తెలిపారు. ఆయన పాటలు ఎంతో మందిని ఉత్తేజింపజేసిందని, అటువంటి విప్లవకారున్ని ఈ సమాజం మర్చిపోదని, ఆయన జ్ఞాపకాలు ఎప్పుడూ ఉంటాయని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సామాజిక కార్యకర్త ఎల్లెటి సత్యనారాయణ ఉపసర్పంచ్ వీసం రాజు అన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు సంతాపంలో తెలిపారు.వీరితోపాటు నివాళులర్పించిన వారిలో హాకీ కార్యదర్శి కొల్లాటి తాతాజీ, అల్లాడ కొండబాబు, నర్సి దిలీప్, ముద్దా సన్యాసిరావు, లంక సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైబోయిన పుట్టినరోజు వేడుక

నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త



నక్కపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ జన్మదిన వేడుకలను టిడిపి అభిమానులు ఆదివారం రాత్రి మండలంలోని గుడిచర్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు పార్టీ నాయకులు వెలగా శ్రీను, అయినంపూడి అప్పల రాజు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరావు, గొలగాన రామకృష్ణ, అల్లు చంటి, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకు అందాలు అదరహో - ఆకట్టుకుంటున్న సందర్శన ప్రాంతాలు




అరకులోయ, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక రంగంలో తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ సోయగాలు అదరహో అనిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా, విశాఖ ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆంధ్ర కాశ్మీర్‌గా పిలవబడే అరకులోయ ప్రకృతి అందాలు పర్యాటకలను తన అంద చందాలతో కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవనం, కాఫీ హౌస్, దుంబ్రిగూడ చాపరాయి జలపాతం, బొర్రా గృహాలు, సుంకరమెట్ట, అనంతగిరి వ్యూ పాయింట్లు, కాఫీ ప్లాంటేషన్లు, ఎత్తయిన పర్వతం నుంచి జారిపడే జలపాతాల అందాలు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. దీనికి తోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలపాతాలు వరద ఉద్రిక్తతో ప్రవహిస్తుండడంతో చూపరులను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. ఇలా ఒకదాని తర్వాత ఒకటి అరకులోయ సోయగాలు పర్యాటకల మదిని దోస్తూ వారి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతున్నాయి. దీనికి తోడు రోడ్డు, రైలు ప్రయాణాలు అరకు పర్యాటకంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ద్విచక్ర వాహనాలపై రోడ్డు ప్రయాణం పర్యాటక యువతను ఉర్రుతలూగిస్తుంటే, రైలు మార్గంలో విస్టోడం కోచ్‌లో ప్రయాణం పర్యాటకులకు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇదిలా ఉండగా వచ్చే నవంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలలో పర్వతాలన్నీ పసుపు చీర కట్టుకునే విధంగా దర్శనమిచ్చే వలిసేల సొగసులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అంతేకాకుండా అదే సమయంలో దట్టంగా కురిసే పగ మంచు పాల సముద్రాలను తలపిస్తూ మళ్లీ మళ్లీ చూడాలనిపించే అనుభూతినిస్తాయి. ఇలా అరకులోయ అందాలు అదరహో అనిపిస్తూ పర్యాటకుల దోస్తూ ప్రపంచ పర్యాటక పటంలో తన పేరును చిరస్థాయిగా నిలుపుకోంది.



## వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాది శ్రీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాఖపట్టణం, ఆగస్టు 6, ప్రభాతవార్త

వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం చాలా ఆనందకరమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం తన పుట్టిన రోజు వేడుకలు విశాఖపట్టణం వైభవంగా జరిగాయి. దీనిలో భాగంగానే ఆయనను వేమన సంక్షేమ సంఘం నాయకులు సత్కరించి కేక్ కట్ చేయించారు. నగరంలోని ఎమ్మెల్యేల గెలుపును అవంతి, నాగిరెడ్డి, వాసుపల్లి కెకె రాజు, సుధాకర్, ఆదారి ఆనంద్ కుమార్, అదీప్ రాజు చూసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సత్య నాగేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమి రామకృష్ణ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుమార్ రెడ్డి, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు సూరి రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, వేమన సంక్షేమ సంఘం ప్రతినిధులు, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరులో ప్రజా గాయకుడు గద్దర్ జ్ఞాపకాలు

### గద్దర్ మృతితో పలువురు సంతాపం



పాడేరు, ఆగస్టు 6,ప్రభాతవార్త

ప్రముఖ ప్రజాగాయకుడు గద్దర్ అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.ప్రజా గాయకుడు గద్దర్ మృతి చెందారనే వార్త విని పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ గద్దర్‌తో తమకున్న పరిచయాలను నెమరివేసుకున్నారు.ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ 1990 సంవత్సరంలో గిరిజన హక్కుల పరిరక్షణ సంస్థ(ఒపిజిఆర్) అధ్యక్షులు వంపూరు గంగులయ్య అధ్యక్షతన పాడేరు ప్రభుత్వ జూనియర్ కళశాల మైదానంలో నిర్వహించిన ఒపిజిఆర్ మహాసభలకు గద్దర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.గద్దర్‌ను చూసేందుకు అలాగే గద్దర్ విప్లవగేయాలు స్వయంగా వినేందుకు గిరిజనులు వేలాదిగా అప్పట్లో ఈ సభకు హాజరాయ్యరు.ఈ సందర్భంగా స్థానిక లాడ్జీలో పాత్రికేయుల సమావేశంలో కూడా గద్దర్ పాల్గొనడంతో ఆ ఒపిజిఆర్ మహాసభ ఎంతో ఆకర్షణీయంగా మారింది.తడుముకోకుండా విప్లవ గేయాలు పాడుతూ ఎర్రటి టవల్ చేతపట్టి,కాళ్లకు గజ్జలు కట్టి పాట పాడుతూ కర్రచేతపట్టి నృత్యం చేస్తూ గద్దర్ చేసే ప్రతీ ప్రదర్శన యువకులతో పాటు చిన్నాపెద్దా తేడాలేకుండా ఎంతోఉత్సాహంగా ఉండే గద్దర్ పాటలు ఎంతో ఆకర్షణీయం.గద్దర్ అనారోగ్యంతో మృతి చెందారనే వార్త విన్న ఈ ప్రాంత వాసులు ధిగ్భ్రాంతికి గురయ్యారు. గద్దర్ అన్న మృతికి పలుగిరిజన సంఘాలు,ప్రజా సంఘాలు,వివిద పార్టీలు సంతాప సానుభూతిని తెలియజేశారు. 1990లో గద్దర్ పాడేరులో పర్యటనను వారి జ్ఞాపకాలను ఈ ప్రాంత వాసులు గుర్తు తెచ్చుకున్నారు.

## వారం రోజులుగా అంధకారంలో 15 గ్రామాలు?

కొయ్యూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

వారం రోజులుగా విద్యుత్ సరఫరాలేక మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీలోని 15 గ్రామాలు అంధకారంలో ఉన్నట్టు తెలుస్తోంది. బూదరాళ్ల పంచాయితీ పరిధిలోని వంతమర్రి, కునుకూరు, పోకలపాలెం, రాజులపాడు, చీడిపల్లి, నల్లబిల్లి, రాజులపాడు, కన్నవరం, బొడ్డుమామిడి తదితర 15 గ్రామాలకు పూర్తిగా విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. దీనితో ఈ గ్రామాల గిరిజనులు అంధకారంలో గడపకతప్పడంలేదు. తమ గ్రామాలకు విద్యుత్ సరఫరాను పురుద్ధరించాలని పలుమార్లు సంబంధిత విద్యుత్‌శాఖ సిబ్బందికి, అధికారులకు చెప్పినా ఫలితం లేకపోయిందని, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలు చేపట్టలేదని గిరిజనులు వాపోతున్నారు.

7-08Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1



# రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

≫ ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయని, దానికి అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబునాయుడన్నారు. 2014 తరువాత నదీజలాల సక్రమ, సమగ్ర వినియోగంపై ఒక విధానం సిద్ధం చేశామని చంద్రబాబు అన్నారు. ఏ రాష్ట్రానికి లేని విధంగా సాగునీటి వనరుల లభ్యత మన రాష్ట్రానికి ఉందని, వీటిని సక్రమంగా వినియోగించుకుంటే వ్యవసాయ రంగంలో దేశంలోనే మన రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన ఐదు నదుల అనుసంధానంతో నీటి కరవు అనేది ఉండదన్నారు. తెలుగుగంగ, హంద్రినీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు చేపట్టిందే నందమూరి తారక రామారావన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఓపెన్ కెనాల్ ద్వారా నీరు ఇవ్వాలని ప్రారంభించి పూర్తిచేసి, దాంతోపాటు సోమశిల కెపాసిటీని పెంచి దానిని ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. దీనివల్ల నెల్లూరు జిల్లాకు నేడు లబ్ధి జరుగుతుందన్నారు. పోలవరం పూర్తి చేయడానికి సమయం పడుతోందని, పట్టిసీమ లిఫ్ట్ కట్టామని, దీనివల్ల కృష్ణా డెల్టాకు నీరు అందించగలుగుతున్నామన్నారు. పట్టిసీమతో గోదావరి నీకు కృష్ణాడెల్టాలకు ఇచ్చి, డెల్టాకు రావాల్సిన నీటిని పొదుపు చేసి, శ్రీశైలం నుండి రాయలసీమకు నీరు ఇచ్చామని పేర్కొన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమతో రెండు ప్రాంతాలకు లబ్ధి జరిగిందని చంద్రబాబు వివరించారు. పట్టిసీమ వల్ల 120 టిఎంసీల నీరు పొదుపు చేసి, 250 టిఎంసీల నీటిని రాయలసీమకు ఇవ్వొచ్చన్నారు. గోదావరి నీటిని పెన్నాకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన పనుల్లో మొదటి ఫేజ్ పనులకు శంకుస్థాపన చేశామని అదే వైకుంఠపురం ప్రాజెక్టన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తీసుకువస్తే రాయలసీమకు నీరును అందించవచ్చన్నారు. గోదావరి నీరు వస్తే 5జిల్లాలకు సాగునీరు వస్తుందన్నారు. తక్కువ ఖర్చుతతో ఎక్కువ ఎకరాలకు నీరిచ్చే అవకాశం ఉండే రాష్ట్రం మనదే అవుతుందని చంద్రబాబు తెలిపారు. దేశంలో బివోటి ద్వారా నేషనల్ హైవేకు నాంది పలికింది. మాజీ ప్రధానమంత్రి వాజ్‌పాయితో మాట్లాడి నెల్లూరు టూ చెన్నై రోడ్డును వేసిన ఘనత టీడీపీదేనన్నారు. వైసీపీ పేటీయం గాళ్లకు ఈ వాస్తవాలు తెలియదన్నారు. స్వర్ణచతుర్భుజి ద్వారా హైవేల నిర్మాణం నా ప్రతిపాదనల తరువాతనే పట్టాలెక్కిందన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ కోసం 2014-19వరకు రూ.68వేలకోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రూ.22వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. టిడిపి హయాంలో నెల్లూరుతో కలిసి సీమ జిల్లాలకు రూ.13939 కోట్లు ఖర్చుపెడితే వైసీపీ హయాంలో రూ.2637కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. ఈ జిల్లాకు వెలుగులు తెచ్చిన ప్రాజెక్టు తెలుగుగంగ అన్నారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ద్వారా నెల్లూరుకు 146 టిఎంసీల నీరు అందుబాటులోకి వచ్చిందని ఆయన చెప్పారు. తెలుగుగంగతో కృష్ణా జలాలను పెన్నాలో కలిపి దేశంలో నదుల అనుసంధానానికి అన్న ఎన్టీఆర్ నాంది పలికారన్నారు. రాజశేఖర్‌రెడ్డికి ఇరిగేషన్‌పై అవగాహన ఉందని, కానీ ఈ మూర్ఖుడు జగన్‌కి పులివెందులకు నీళ్ళు ఎక్కడ నుంచి వచ్చాయో కూడా తెలియని పరిస్థితన్నారు. టిడిపి హయాంల సోమశిల ప్రాజెక్టుఐ రూ.611కోట్లు, కండలేరుకి రూ.142 కోట్లు ఖర్చు పెట్టామని, కండలేరు అనుమతులు తెచ్చి 1.30లక్షల ఎకారలకు అదనపు ఆయకట్టు తెచ్చి, కండలేరు లిఫ్ట్‌కు రూ.54కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు టిడిపి హయాంలో రూ.134కోట్లు ఖర్చుపెడితే, వైసీపీ కేవలం 18 కోట్లు ఖర్చు పెట్టంది. ఇప్పుడు పనులు కూడా సాగడం లేదన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్‌కు ఫేజ్ 1 టిడిపి హయాంలో రూ.521కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ కేవలం రూ.82 కోట్లు ఖర్చు పెట్టిందని ఈ ప్రాజెక్టులో మిగిలిన 30శాతం పనులను కూడా పూర్తి చేయకపోవడం దారుణమని చంద్రబాబు మండిపడ్డారు. ఆల్తూరుపాడు ప్రాజెక్టుకు టిడిపిహయాంలో రూ.293కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ రివర్స్ టెండరింగ్‌లో దాన్ని అటకెక్కించిన ఘనుడు జగన్ అని విమర్శించాడు. సంగం బ్యారేజీకి టిడిపి హయాంలో రూ.88 కోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ మిగిలిన 17శాతం పనుల పూర్తిచేసి ప్రారంభోత్సవం చేసుకున్నారు. నెల్లూరు ఫ్లడ్ బ్యాంక్సుకు టిడిపి హయాంలో రూ.142కోట్లు మాత్రమే ఖర్చు చేశామని, వైఎస్సార్సీ రూ.10కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గోదావరి నీటిని 5దశల్లో పెన్నాకు తెచ్చేందుకు ఆనాడు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఫేజ్ 1లో భాగంగా రూ.6020కోట్లు మంజూరు చేసి పనులు మొదలుపెట్టామని పేర్కొన్నారు. పెన్నా డెల్టా ఆదునీకరణకు టిడిపి హయాంలో రూ.126కోట్లు ఖర్చు పెట్టామని, జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 365తో 198 ప్రాజెక్టులను ఫ్రీక్లోజర్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు పూర్తి చేయలేదని, అయితే పెద్దిరెడి కోసం రూ.3500కోట్లతో కొత్త ప్రాజెక్టు మొదలుపెట్టడం దుర్మార్గమన్నారు. దీంతో రూ.600కోట్లు పెద్దిరెడ్డి బిల్లులు తీసుకున్నాడని ఆయన ఆరోపించారు. ఆవులపల్లి ప్రాజెక్టుకు అనుమతి లేకుండా మొదలు పెట్టారని, దీంతో ఎన్జిటి రూ.100కోట్లు జరిమానా విధించిందని తెలిపారు. రాష్ట్రానికి వరమైన పోలవరాన్ని జగన్ నాశనం చేశాడని, దేశంలో ఏ నేషనల్ ప్రాజెక్టు కూడా సకాలంలో పూర్తి కాలేదన్నారు. అందుకు ఆ ప్రాజెక్టును రాష్ట్రం చేపట్టిందన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చేసరికి పోలవరంపై కాంట్రాక్టర్లు కోర్టులో కేసులు వేసి ఉన్నారన్నారు. ఆ వివాదాలు అన్నీ పరిష్కరించామని చంద్రబాబు అన్నారు. టిడిపి హయాంలో పోలవరంపై రూ.11, 537 కోట్లు ఖర్చుపెట్టి, 72శాతం పూర్తి చేశామని, జగన్ వచ్చిన తరువాత పోలవరం కాంట్రాక్టర్‌నే మార్చేశాడన్నారు. తప్పుడు నిర్ణయాలు వద్దు అని పిపిఎం, కేంద్రం చేసిన సూచనలను జగన్ పట్టించుకోకపోవడం అతని చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పనబాక లక్ష్మి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, దేవినేని ఉమ, కంభం, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్, పనబాక కిష్టయ్య, నెలవల సుబ్రమణ్యం, మేకపాటి క్రిష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీకుర్తి రవీంద్ర, పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, దొడ్డపనేని రాజా నాయుడు, జన్ని రమణయ్య, చేజర్ల వెంకటేశ్వ ర్లురెడ్డి, జెడ్ శివప్రసాద్, చెంచలబాబుయాదవ్, ఆనం కైవల్యారెడ్డి, ముప్పాళ్ల విజేతరెడ్డి, తాళ్లపాక అనూరాధ, మన్నెం పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, రాపూరు సుందరరామిరెడ్డి, ధర్మవరం సుబ్బారావు, మామిడాల మధు, మస్తానయాదవ్, కప్పిర శ్రీనివాసులు, కె బాలకృష్ణచౌదరి, జలదంకి సుధాకర్, రాధా కృష్ణ మనాయుడు, బొమ్మి సురేంద్ర, విసికె ప్రసాద్, పనబాక భూలక్ష్మి బొల్లినేని వెంకటరామారావు, శ్రీనివాసులు, మాల్యాద్రి చౌదరి రైతుల సంఘాల నాయకులు వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొన్నారు.

# వాస్తవాలు వివరించేందుకే ప్రాజెక్టుల సందర్శన

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** సాగునీటి రంగానికి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయం, నిర్లక్ష్యంపై ప్రశ్నించి వాస్తవాలు వివరించేందుకు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపట్టామన్నారు. ఏ రాష్ట్రానికి లేని సాగునీటి వనరుల లభ్యత మన రాష్ట్రానికి ఉందని, వీటిని సక్రమంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సాగునీఉ అందివ్వచ్చన్నారు. పట్టిసీమ వల్ల గోదావరి నీరు కృష్ణా డెల్టాకు ఇచ్చి డెల్టాకు రావాల్సిన నీటిని పొదుపు చేసి శ్రీశైలంనుంచి రాయలసీమకు నీరు ఇచ్చామన్నారు. పట్టిసీమ వల్ల 120 టీఎంసీల నీరు వైకుంఠపురం వల్ల 130 టీఎంసీల నీటిని పొదుపు చేసి ఆ 250 టీఎంసీల నీటిని రాయలసీమకు ఇచ్చామన్నారు. గోదావరి నీటిని పెన్నాకు తీసుకువచ్చేందుకు ప్రతిపాదించిన పనుల్లో మొదటి ఫేజ్ పనులకు శంకుస్థాపన చేశామని, అదే వైకుంఠపురం ప్రాజెక్టు అన్నారు. ప్రస్తుతం కృష్ణానది ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేదు. అదే గోదావరి నీరు వైకుంఠపురానికి తరువాత నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కు తీసుకువచ్చి ఉంటే నీరు అందుబాటులో ఉండేదన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తీసుకు రాగలిగితే వెలిగొండ ప్రాజెక్టుకు కూడా నీరు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ కోసం 2014 నుంచి 19వరకు రూ.68.293 కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. వైసీపీ కేవలం రూ.22.165 కోట్లు ఖర్చు పెట్టిందని, ఇలా చేస్తే ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో 16 లక్షల సాగు భూమి ఉంటే 10 ఎకరాలకు సాగునీటి లభ్యత ఉందన్నారు. ఎన్ఎస్పీ జవహార్ లాల్ కెనాల్‌కు ఆనాడు ఆధునీకరణ పనులు చేశామన్నారు. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానన్నారు. టీడీపీహయాంలో రూ.1414 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ రూ.953 కోట్లు ఖర్చు పెట్టిందని ఆరోపించారు. భూసేకరణకు రూ.1300 కోట్లు ఇస్తామని చెప్పి ఆ మొత్తం కూడా ఈ ప్రభుత్వం విడుల చేయలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి నాడు పనులు వేగవంతం చేశామన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో టీడీపీ హయాంలో రూ.81 కోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ మొత్తం రూ.22 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల గుండ్లకమ్మ గేట్లు కూడా కొట్టుకుపోయాయని, కనీసం రూ.కోటి రూపాయల ఖర్చు



అయ్యే గేటు పనులుకూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వకపోవడంతో వారు పనులకు నిరాకరించారని, ప్రభుత్వంపై నమ్మకం లేక కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదన్నారు. గుండ్లకమ్మ గేటు పెట్టలేని ప్రభుత్వం మూడు రాజధానులు కడుతుందా అని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వాహణకు కనీసం నిధులు ఇవ్వలేని ఈ ప్రభుత్వామని ఏమన్నాలని ప్రశ్నించారు. కృష్ణా పశ్చిమ డెల్టా వ్యవస్థలో ఆధునీకరణ కోసం రూ.1239 కోట్లు ఖర్చు పెట్టాం, వైసీపీ కేవలం రూ.200 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. గుంటూరు ఛానెల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ ఉందని, టీడీపీ హయాంలో దీని కోసం రూ.274 కోట్లు మంజూరు చేశామని, ఆ పనులు అటకెక్కించారని వాపోయారు. కాలువ పనులు పూర్తి చేయకపోవడం వల్ల నిర్మాణ వ్యయం పెరుగుతుందన్నారు. వైసీపీ కొరిశపాడు అని పేరు పెట్టుకున్నందుకు ఈ ప్రభుత్వం కనీసం ఆ ప్రాజెక్టు పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.27కోట్లు ఖర్చు పెట్టామని, సోమశీల ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.27 కోట్లు ఖర్చు పెట్టామని, సోమశీల నుంచి 1.5 టీఎంసీల నీరు ఇచ్చామని, ప్రస్తుతం కాలువల పూడికలు కూడా తీయలేదని ఎద్దేవ చేశారు. పాలిటిపాడు రిజర్వాయర్‌లో 2016 హెడ్ వర్క్స్ పూర్తి చేశామని, మోపాడు ప్రాజెక్టులో మరమ్మత్తులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కంభం చెరువు ఆధునీకరణ పనులు ఈ ప్రభుత్వం అటకెక్కించిందని, ఆసియా ఖండంలో రెండో అతి పెద్ద మానవ నిర్మాత ట్యాంక్ ఇదని అన్నారు. సాగునీటి రంగంలో శ్రీ కృష్ణదేవరాయల కృషికి గుర్తుగా గండికోటలో ఆయన విగ్రహం పెడతామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 365 జీవో ద్వారా 198 ప్రాజెక్టుకు ప్రీ కోజర్ చేశారని, ఈ పనులకు టెండర్లు కూడా పిలవకూడదని జీవో ఇచ్చారని, ఈ జీవో వల్ల గుంటూరు ఛానెల్ పనులు కూడా నిలిచిపోయాయన్నారు. పోలవరం ఈ రాష్ట్రానికి ఒక వరమని, రెండు వేల టీఎంసీల నీరు సముద్రానికి వృధాగా పోతున్నాయన్నారు. నదుల అనుసంధానం చేస్తే వృధాగా పోతున్న గోదావరి నీటిని వినియోగించుకోవచ్చన్నారు. 2014లో పోలవరం ముంపు మండలాలను ఏపీలో విలీనం చేయకపోతే ప్రమాణ స్వీకారం చేయను అని నేను ప్రధానికి చెప్పానని, దీంతో నాడు 7 మండలాలను ఏపీలో కలిపారని చెప్పారు. పోలవరంలో అనేక లిటిగేషన్‌లు, సమస్యలు ఉంటే అన్నింటిని పరిష్కరించి 72 శాతం పనులు పూర్తి చేశామన్నారు. దయాఫ్రం వాల్ పూర్తి చేశాం, కుడి కాలువ పూర్తి చేశాం, 180 టీఎంసీల నీరు కృష్ణా డెల్టాకు తెచ్చామన్నారు. జగన్ రావడంతోనే రివర్స్ టెండర్లు అని పోలవరాన్ని దెబ్బతీశాడని ఆరోపించారు. కాంట్రాక్టర్‌ను, అధికారులను మార్చుతూ జగన్ నిర్ణయం తీసుకున్నాడని, దీనిపై పీపీఎ, కేంద్రం చేసిన హెచ్చరికలను కూడా జగన్ పట్టించుకోలేదన్నారు. 2020లో వరదలు వచ్చాయని, దీంతో దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందన్నారు. అసలు వరద ఎప్పుడు వచ్చిందో, ఎప్పుడు దయాఫ్రం వాల్ దెబ్బ తిన్నదో ఈ ప్రభుత్వం చెప్పలేకపోయిందన్నారు. జగన్ వచ్చిన తరువాత కట్టిన గైడ్ బండ్ కూడా కుంగిపోయిందన్నారు. ఇంత పెద్దప్రాజెక్టు విషయంలో అంత నిర్లక్ష్యంగా ఉన్న జగన్‌ను ఏమనాలని ప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలో రూ.11,537 కోట్ల పనులు పూర్తిచేశామని, 72 శాతం పనులు పూర్తి చేశామని, కేంద్రం నాడు ప్రశంసించిందన్నారు. నేడు పోలవరాన్ని నిషేధిత ప్రాంతం చేశారని, ఎత్తుకూడా తగ్గించారని, నిర్వాసితులకు కూడా న్యాయం చేయలేదని, దీంతో వాళ్ల తమను తెలంగాణలో కలపాలని అడుగుతున్నారని చెప్పారు. అందుకే రేపు పోలవరం వెళ్తున్నానని, పోలవరానికి జగన్ చేసిన నష్టాన్ని అక్కడికి వెళ్లి వివరిస్తానన్నారు. తెలుగుదేశం హయాంలో తెచ్చిన లిఫ్టులు అన్నీ పడకేశాయన్నారు. కరువు ప్రాంతాల్లో తెచ్చిన డ్రిప్ సబ్సిడీలను ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 3.50 ఎకరాల ఆయకట్టు తగ్గిందన్నారు. 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి తగ్గిందన్నారు. నాడు వ్యవాసయంలో 11 శాతం వృద్ధి సాధించామని, నేడు సాగు తగ్గిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియా కోసం గుండ్లకమ్మ ప్రాజెక్టును బలిపెట్టడం చాలా బాధకరమన్నారు. ఇంత చెత్త ప్రభుత్వాన్ని నా జీవితంలో చూడలేదన్నారు. నాడు అలమట్టి ఎత్తుపెంచకూడదు అని ముఖ్యమంత్రులతో కమిటీ వేసి ఎత్తు పెంచకుండా ఆపామని, సాగునీటి విషయంలో అంత గట్టిగా నిలబడ్డామన్నారు. రానున్న రోజుల్లో కృష్ణా నదికి నీటి లభ్యత తగ్గుతుందన్నారు. పైన ఉన్న ప్రాజెక్టుల కారణంగా ఏపీకి వచ్చే నీటి విషయంలో ఇబ్బందులు వస్తాయన్నారు. గోదావరి నీటిని కృష్ణాకు తీసుకురావడం ద్వారా నీటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చన్నారు. అందుకే నదుల అనుసంధానంపై దృష్టి పెట్టామన్నారు. 10 ఏళ్లు టీడీపీ వరుసగా అధికారంలోకి ఉండి ఉంటే ఈ ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యేవని అన్నారు. హైదరాబాద్‌లో నేను మొదలు పెట్టిన అభివృద్ధిని తరువాత ప్రభుత్వాలు కొనసాగించాయని, అందుకే నేడు అక్కడ ఎకరం రూ.100 కోట్లు పలికిందన్నారు. ఏపీలో సహజ వనరులు ఉన్నాయని, సీ కోస్ట్ ఉందని, సక్రమంగా అభివృద్ధి జరిగి ఉంటే ఏపీ ఈపాటికి ఎక్కడో ఉండేదని అన్నారు.

# సింగరేణికి పూర్వవైభవం తేవాలి

- అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించండి
- 'దళితబంధు', 'గిరిజనబంధు'ల్లో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సింగరేణితో ఆస్ట్రేలియా మొజాంబిక్‌లో మైనింగ్ చేయించే అనుభవం వున్న ముఖ్యమంత్రి ముందు ఆ సంస్థ తన కాళ్లపై తాను నిలబడేలా పూర్వవైభవం తేవాలని బిజెపి నాయకుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కోరారు. తెలంగాణ ఆవిర్భావం స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతిపై ఆయన లఘు చర్చలో పాల్గొని 2014లో సింగరేణిలో 62వేల కార్మికులు పనిచేసేవారి ఇపుడు ఆ సంఖ్య 42వేలకు తగ్గిందని ఆయన చెప్పారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం మంచి నిర్ణయమని అయితే అందులో 240 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను కూడా క్రమ బద్ధీకరణ చేయాలని కోరారు. ఆర్టీసి కార్మికులకు బకాయి వున్న రెండు పిఆర్‌సిలు కూడా ఇవ్వాలని సిపిఎస్ సంబంధించిన ఆర్థిక అంశాలను త్వరగా కార్మికులకు లాభదాయకంగా వుండేలా పరిష్కరించాలని ఆయన సూచించారు.



దళితబంధు, గిరిజనబంధు, బిసిలకు ఇచ్చే ఆర్థిక లబ్ది పథకాలు పేదలను ప్రాధాన్యతగా తీసుకొని ముందుగా మంజూరు చేయాలని ఆయన కోరారు. 132 బిసి కులాలకు లబ్ధికలిగేలా పథకాలు రూపొందించాలని ఆయన కోరారు. బిజెపికి కనీసం శాసనసభలో రూమ్ కూడా ఇవ్వలేదని స్పీకర్ పట్ల అసం తృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అవమాన పరచడం ప్రజా స్వామ్యాన్ని అగౌరపచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రోటోకాల్ కాపాడేందుకు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందిచాలని కోరారు. సమానవనికి సమానవేతనం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వాలని కోరారు. 33 మెడికల్ కాలేజిలు, అప్‌గ్రేడ్ చేసిన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా వైద్యపరికరాలు కూడా సమకూర్చాలని ఆయన సూచించారు. సెకండ్ ఏఎన్ఎం ఫస్ట్ ఎఎన్ఎం చేసే విధులు ఒకటనని వారికి జీతాల్లో ఎందుకు తేడా ఉండాలని దానిపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో రిజ్వేషన్ కల్పించాలని ఆయన సూచించారు. పాఠశాలలో అన్ని సబ్‌జెక్టుల టీచర్లను నియామకం చేయాలని కోరారు. తెలుగు బోధించేవారు మ్యాథ్ చెప్పే దుస్థితి వుందని ఆయన అన్నారు. గెస్టులెక్చరర్లకు 12 నెలలు జీతాలు ఇవ్వండి అని అన్నారు. విద్యార్థులు అధికంగా వుండే స్కూళ్ళను రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చాలని ఆయన కోరారు.

# అసెంబ్లీని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

## కొద్దిసేపు ఉద్రిక్తత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశల సందర్భంగా ముట్టడి పర్వం కొనసాగుతూనే వుంది. అసెంబ్లీ సమావేశాలు మొదలైన రోజు నుంచి వరుసగా రోజు ఏదో ఒక రాజకీయ పార్టీ లేదా సంస్థ తరపున శాసనసభ ముట్టడికి ప్రయత్నాలు జరుగుతుండడం తెలిసిందే. ఆదివారం నాడు ఎస్ ఎఫ్ఐ విద్యార్థులు, నేతలు ఒక్కసారిగా అసెంబ్లీ వైపు దూసుకురావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులకు మూడేళ్లుగా పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిపులు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌లు 5177 కోట్ల రూపాయ లు వెంటనే విడుదల చేయాలని ఆందోళనకారులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలలో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు సర్కారును కోరారు. ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లోకి విద్యార్థి సంఘాలను అనుమతించవద్దని సెక్యులర్ పేరు తో విద్యా శాఖ డైరక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటయించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం ఆమోదింప చేయాలని వారు కోరారు. కాగా ఆందోళనకారులు అసెంబ్లీ లోపలికి చొచ్చుకు పోయేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకోవడంతోపాటు వారిని బలవంతంగా వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భేటీ

## 9 నుంచి 31వ తేదీ వరకు కార్యక్రమాలు

## ప్రతి గ్రామానికి చేర్చేలా ప్రచారం నిర్వహించాలి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా నేను పుట్టిన నేల నను కన్న దేశం(మేరీ మాటి-మేరా దేశ్) కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రకార్యాలయంలో మేరీ మాటి - మేరా దేశ్ జిల్లా నేతలతో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల నుంచి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు అయ్యారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో దేశవ్యాప్తంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్న వేళ భారతదేశ వైభోవోపేతమైన చరిత్రను, దేశ స్వాతంత్ర్య కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు 9వ తేది నుంచి అక్టోబరు 31వ తేది వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మన మట్టికి మనస్సులు, మన వీరులకు వందనం అనేది ఈ కార్యక్రమ నినాదం అన్నారు. ఆగస్టు 13 నుంచి 15వ తేది వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు అవసరమైన ప్రచారం కల్పించేలా మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. నేను పుట్టిన నేల నను కన్న దేశంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో జిల్లా స్థాయిలో, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణ ద్వారా దేశ కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ప్రతి వీరుడు, వీరమాతలకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా



మూడు దశల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఘనమైన భారతదేశ సంస్కృతి, వారసత్వాలకు ప్రోత్సాహించడం, ప్రచారం చేయడ అన్నారు. దేశ ఐకమత్యం, సారభౌమత్వం కోసం నిరంతర కృషి, దేశ రక్షణ కోసం దేశాభివృద్ధికోసం త్యాగాలు చేసిన వారందినీ గుర్తుచేసుకుని, గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్ని గ్రామాల్లో ప్రతి వ్యక్తి తన చేతిలో మట్టిన పట్టుకుని, వ్యక్తిగతంగా లేదా బృందంగా సెల్ఫీలు తీసుకుని వెబ్‌సైట్‌లో పోస్టు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలను నాటుతూ అమృత పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. మన దేశ స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను మొదలుకుని, నేటి అభివృద్ధి పథంలోన ప్రయాణం వరకు ప్రతి అంశాన్ని దేశ ప్రజలకు గుర్తుచేయడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. దేశం పట్ల గౌరవభావాన్ని ప్రేమను భక్తిని భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని రగించేలా ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. దేశ చరిత్రంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేయాలన్నారు.

# రైల్వే అభివృద్ధికి కేంద్రం మద్దతు సంతోషకరం

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటునందించడం సంతోకరమని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపనచేశారు. విజయనగరం రైల్వేస్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కోలగట్ల మాట్లాడుతూ దేశానికి,రాష్ట్రానికి ఒక ముందుచూపు కల నాయకత్వం ఉన్న కారనంగా నే పురోగమనిస్తున్నాయని అన్నారు. పొరుగున ఉన్న ఒడిషా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బంగ వంటి రాష్ట్రాలకు ఇది ముఖ్యకూడలి వంటిదని అన్నారు.అటువంటి రైల్వే స్టేషన్‌ను అబివృద్ధి కి ఎంచుకోవడం అబినందించదగ్గ విషయమని అన్నారు.35 కోట్ల రూపాయిల వ్యయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇక్కడి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఆధునీకరణ జరిగి ప్రయానికులకు ఆధునిక వసతులు అందుబాటులో కివస్తాయని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో, ప్రజా రవాణాలో రైల్వేలది ఎంతోకీలక పాత్ర అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), రైల్వే నిర్మాణ విభాగం చీఫ్ ఇంజినీర్ కె.ధనుంజయరావు,బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని,పార్టీ నాయకుడు బొబ్బిలి శ్రీను , రైల్వే అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే భద్రత, రైల్వే ప్రయాణికుల బాధ్యతలు, ప్రయాణికులకు రైల్వేలు కల్పిస్తున్న సౌకర్యాలపై రైల్వే ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఉత్తరాంధ్రలో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తా

## బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్



**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో పార్టీ అభ్యర్తులకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి కూడా తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించిన అభ్యర్థులు గెలుపులకు శక్తివంతులు లేకుండా శ్రమిస్తానన్నారు. ఉత్తరాంధ్ర జిల్లా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, విశాఖ జిల్లా అధ్యక్షుడు కోల గురువులతో సమన్వయం చేసుకుంటూ అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఉత్తేజపరుస్తూ అభ్య ర్థులను అఖండ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

# మేదర్ల సమస్యలపై త్వరలో నిరసన ప్రదర్శనలు

- మేదరి సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మేదర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించకపోతే త్వరలో రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో మేదర్లు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.మురళీకృష్ణ ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఆయన ఆదివారం తమ సమస్యలు, డిమాండ్లలపై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెదురు వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న 90వేలమంది కార్మికులను ప్రభుత్వం




సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ, యాదగిరి, వెంకటేష్, లక్ష్మణ్ తదితర సంఘ నాయకులు

ఆర్థికపరంగా ఆదుకోవాలని, ఈ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్న మేదర్లకు గత 6 సంవత్సరాలుగా ప్రభుత్వం వెదురు సరఫరా చేయకపోవడంతో అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సదరు సొసైటీలకు తగినంత వెదురు సరఫరాచేయాలని; 2023 సంవత్సరం నుండి ప్రభుత్వం పెంచిన ధరలను రద్దుచేసి 2018నాటి పాత ధరలను ప్రామాణికంగా తీసుకుని చేతి వృత్తి చేసుకునే మేదరులను ఆదుకోవాలని; రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో మేదర్లకు వృత్తివిద్య నైపుణ్య ఉచిత శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసి సుశిక్షితులకు 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలన్న తదితర డిమాండ్లను వివరిస్తూ, తమ సమస్యలు, డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం తప్పదన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కోశాధికారి మహేష్, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాటం చేసింది టిఆర్ఎస్ మోసం చేసింది కాంగ్రెస్: విప్ బాల్కసుమన్

**హైదరబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ కోసం కెసిఆర్ నేతృత్వంలో పోరాటం చేసింది బి ఆర్ ఎస్ మాత్రమేనని మోసం చేసిందఇ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ బాల్కసుమన్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ లఘు చర్చలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అంటు మంత్రి పదవుల కోసం గళం ఎత్తేవారి ఆరోపించారు. 1954, 1969 2009లో ఇలా అనేకసార్లు తెలంగాణను కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. 14 ఎఫ్, ఫ్రీజోన్ అంశంపై కెసిఆర్ పోరాటం చేస్తే మన కాంగ్రెస్ నాయకులు రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి పంచన చేరి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. శ్రీకాంతచారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య వంటి విద్యార్థులు బలిదానాలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమకారులపై తుపాకితో పరిగెత్తిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడని ఆయన గుర్తుచేశారు. అంతకుముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో రైతులకు సాగునీటి కష్టాలు తొలిగిపోయాయని చెప్పారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని ఆయన చెప్పారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

# వైసిపి టికెట్ రేసులో మహిళల ముందంజలో సవరపు



**పార్వతీపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

వైసిపి పార్టీ అది నుంచి మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నదన్నది నిజం. ఈ కోణంలోనే సవరపు జయమని పేరును వైసిపి అదిష్టానం ఖరారు చేయవచ్చని ప్రస్తుతం ప్రజలలో వాడి వేడి చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. వైసిపి శ్రేణులు కూడా ఈమె పేరును స్వాగతిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు ముందుకు వస్తున్న తరుణంలో మళ్ళీ తెరపైకి మహిళా రిజర్వేషన్ నినాదం ముందు వరుసలో నిలిచిందని చెప్పోచ్చు. అనిన పార్టీలు చాలా వరకు మహిళా రిజర్వేషన్ని పరిగణలోకి తీసుకోనుండటంతో అనుహ్యంగా మళ్ళీ మహిళలు టిక్కెట్ రేసులోకి వచ్చినట్లు చెప్పుకోవచ్చు. ఈ విధంగా చూసుకుంటే పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా బలమైన వ్యక్తి జోగారావు ఉన్నప్పటికీ రిజర్వేషన్లో భాగంగా టిక్కెట్ మారవచ్చేనే ఊహగానాలు వినవస్తున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎస్సీ కమిషన్ సభ్యురాలు సవరపు జయమణి పేరు బలంగా వినిపిస్తోంది. గతంలో ఈమె కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో మంచి పేరును సంపాదించడం ఈమెకు కలిసి వచ్చిన అంశమని చెప్పోచ్చు. అలాగే ఈమె ఎమ్మెల్యేగా పార్వతీపురం మున్సిపాలిటీ, మండలాల్లో తన సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల్లో కూడా ఈమెకు సౌమ్యురాలు, అందరినీ కలుపుకు పోయే వ్యక్తి అనే ముద్ర ఉండటం ఈమెకు కలిసి వచ్చే అంశమని చెప్పోచ్చు. అంతేకాకుండా ఈమె హయాంలో పార్వతీపురం ఏరియా ఆసుపత్రి ఎంతో అభివృద్ధి చెందిందని, పాలిటెక్నిక్కళాశాల, టిటిడి కల్యాణ మండపం, స్థానికంగా బీటీ రోడ్లు చాలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నది వాస్తవం అన్నది ప్రజల మాట. అలాగే సీతానగరం మండలం అధ్యక్షురాలుగా 1995లో ఎంపిపిగా, 2001లో జడ్పీటీసీగా, వివిధ పార్టీ పదవులు అదిష్టించడంతో ఈమెకు సీతానగరం మండలం, బలిజిపేట మండలంలో కూడా తనదైన ముద్ర వేసుకుని ప్రజల్లో మంచిపట్టుఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్పుకోవడం గమనార్హం. ఈమె చేసిన మంచి ప్రజలు మరిచిపోలేని పరిస్థితి ఉన్నారంటే అతిశయోక్తి లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో జోగారావు, టిట్కో చైర్మన్ జమ్మున్న ప్రసన్నకుమార్లతో పాటు ఈమె కూడా టికెట్ రేసులో నిలబడ్డారన్నది వాస్తవం. జోగారావు, జమ్మునల నడుమ టిక్కెట్ రేసు బలంగా నడుస్తున్నందున అదిష్టానం ప్రత్యామ్నామంగా వారితో సమానంగా రాజకీయ ప్రాబల్యం కలిగిన సవరపు జయమణికి టిక్కెట్ ఇచ్చే అవకాశం కూడా లేకపోలేదని రాజకీయ వర్గాల అభిప్రాయం. ఎటు నుంచి చూసిన జయమణికి టిక్కెట్టు వచ్చేఅవకాశం ఎక్కువగా ఉండటంతో ఇటు వైసిపి శ్రేణులు, అటు ప్రజలు ఆమెకు టిక్కెట్టు ఇస్తే ప్రజల తరపున ఉండి ఆమెకు గెలుపు అందటం ఎక్కించడం ఖాయమని ప్రజల నోట వినిపిస్తున్న మాట.

# 38 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యావసర సరుకులు

**కొత్తవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని తుమ్మికాలపల్లి గ్రామంలో పర్ దపీపుల్ చారిటబుల్ ట్రస్టుచైర్మన్ విశ్వనాథ్ హరికుమార్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ట్రస్టు యూనివర్సిటీ వెల్ఫేర్ వారి సహకారంతో 38 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయిట్రస్టు రామ్మూర్తి, డాక్టర్ సంతోష్, నాయుడు, పర్ది పీపుల్ ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రామ్మూర్తి మాట్లాడతూ స్వామివారు ఆశీర్వాదాలు మీకు ఎల్లప్పుడూ ఉండాలని ఈ నెల ట్రస్టు తరపున మేము ఇచ్చామంటే అది స్వామివారి ప్రసాదమని రానున్న రోజుల్లో స్వామి ఈ ట్రస్టుకు మరిన్ని ఆశీర్వాదాలు కల్పిస్తారని ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని వారి చేస్తున్న సేవలు మరువలేనివని చిన్న వయస్సులో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందడం గొప్ప విషయమని అన్నారు. ట్రస్టు చైర్మన్ విశ్వనాథ హరికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రస్టులో చేరాలని ఒకరు చేరడం వల్ల ఒక వృద్ధురాలకు ఆకలి తీర్చేవారు అవుతారని రానున్న రోజుల్లో ఓల్డ్ ఏజ్ హోం కట్టడమే మా ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ శ్రావణ్కుమార్, సభ్యులు గోవిందరావు, వరం పట్నాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీని బలోపేతం చేయాలి



**దత్తిరాజేరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని అభివృద్ధి చేయాలని గజపతినగరం నియోజవర్గ నాయకులు మర్రాపు సురేష్ అన్నారు. మరుపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో దత్తిరాజేరు మండలం జనసైనికులకు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక జనసేన సైనికుడు తయారవ్వాలని ప్రతి ఇంటి మీద జనసేన పార్టీ జెండా ఎగురవేయాలని పల్లె పల్లెకు ఈ నెల 20 నుంచి జనసేన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు మీ గ్రామం వస్తామని అవినీతి లేని పాలన అందిస్తామని ఇంకా ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులకి పవన్ కల్యాణ్ సీఎం అయితే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేదల జీవితాల్లో వెలుగులు నింపుతారని మన రాష్ట్రానికి కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగులకు కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తారని పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు అధిక సంఖ్యలో చేరికలు ఉంటాయన్నారు. జనసైనికులు గ్రామస్థాయి నుంచి కష్టపడి పార్టీని నడిపిస్తారని పార్టీ మ్యానిఫెస్టో ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ సీఎంగా చేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదాడ మోహన్, సామిరెడ్డి లక్ష్మణ్, బెజవాడ అనిల్ చరణ్ సూర్య, అశోక్, సత్యనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎంఇఒలకు ఘన సన్మానం

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త**



మండలం నుంచి బదిలీపై వెళ్ళిన మండల విద్యాశాఖాధికారులకు, మండలానికి కొత్తగా నియమితులైన విద్యాశాఖాధికారులకు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక బి.ఎస్.ఆర్.కల్యాణ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులపై అధికారులకు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం నుంచి బదిలీపై వెళ్ళిన గుమ్మలక్ష్మీపురం ఇన్చార్జి ఎంఇఒ నారాయణస్వామికి టి.శంకరరావుకు మండలానికి చెందిన ఉపాధ్యాయుల బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానం నిర్వహించారు. అలాగే నూతనంగా నియమితులైన ఎంఇఒలు బి.చంద్రశేఖర్రావుకు బి.జనార్ధన్నాయుడుకు ఇద్దరికి స్వాగతిస్తూ ఉపాధ్యాయులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బిడ్డక బీముడు వ్యవహరించారు. అదేవిధంగా ఈ సభకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఇఒ జెఎన్ రథో, రిటైర్డ్ హెచ్ఎం గుడ్ల హరిప్రసాద్, తాడికొండ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రవికుమార్, టిక్కబాయ్, ఆశ్రమ పాఠశాల ప్రధానపాధ్యాయులు జ్ఞాన ప్రకాష్, కురుపాం ఎంఇఒ ఎస్.సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కేడి కాలనీ ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, అడ్డంగూడ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కె.సూర్యనారాయణ ప్రదర్శించిన జాలారి నృత్యం, అందరినీ ఆకట్టుకున్నాయి.

# జేఈఈ అడ్వాన్స్డ్లో సత్తా చాటిన సాయి



**సోంపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త**

పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించాడు ఎర్రముక్కాం గ్రామానికి చెందిన అంబటి సాయికిరణ్. ఎర్రముక్కాం గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు అంబటి మోహనరావు కుమారుడు అంబటి సాయికిరణ్ ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాల్లో ర్యాంకును సంపాదించి ఐఐటి ధన్బాద్లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సంపాదించాడు. ఇంతకు ముందు ఎపిఆర్జెసి ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించారు. తన విజయానికి తల్లిదండ్రులు, పెదనాన్న కృష్ణమూర్తి మాస్టర్ ప్రోత్సహించారని అన్నారు. ఇంతటి ఘనతను సాధించి గ్రామ కీర్తిని చాటి చెప్పిన సాయికిరణ్కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఇక ఎవరనీ వదిలేదీలే!

**శృంగవరపుకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త**



ఇక వదలేదులే గంజాయి అక్రమ రవాణాపై ఒక గట్టి నిఘా పెట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ఏజెన్సీ నుంచి విజయనగరం జిల్లా పరిధిలో గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఎస్.కోట మండలం బొడ్డవర ప్రాంతంలో అరుకు ఏజెన్సీకి వెళ్లే ముఖద్వారంలో పోలీసు చెక్పోస్టును ఏర్పాటు చేశారు. చెక్పోస్టు వద్ద జిల్లా కేంద్రం నుంచి ఒక ఎఆర్ ఎఎస్ఐ అలాగే ఎస్.కోట పోలీస్ సర్కిల్, కొత్తవలస సర్కిల్ నుంచి ఒక హెచ్సి, పీసీతో పాటు మొత్తం ముగ్గురును ప్రతీ రోజూ 12 గంటలు డ్యూటీ నిమిత్తం ఏర్పాటు చేశారు. అయితే అరుకు ఏజెన్సీ ప్రాంతం పర్యటక ప్రాంతం కావడంతో అరుకు పర్యాటక ప్రాంతానికి రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల్లోని పలు ప్రదేశాలు నుంచి ప్రతీరోజూ అత్యధిక సంఖ్యలో పర్యాటకులు అలాగే ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులను కొనుగోలు పలు వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా కొందరు గంజాయి స్మగ్లరుల ఇదే అదునుగా అరుకు గంజాయిని తరలిస్తున్నారు. అయితే వాహనాల రాకపోకలలో విపరీతమైన రద్దీ ఏర్పడటంతో దీంతో బొడ్డవర పోలీసు చెక్పోస్టు వద్ద వాహనాల తనిఖీలు చేయడంలో ఏర్పాటు చేసిన ముగ్గురు పోలీసు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొవలస వస్తుంది.

చెక్పోస్టు వద్ద ఎస్ఈబీ సిబ్బంది ఏర్పాటు :

బొడ్డవర పోలీసు చెక్పోస్టు వద్ద ప్రస్తుతం ఉన్న ముగ్గురు పోలీసు సిబ్బందికి తోడుగా ఎనిమిది మంది ఎస్ఈబీ సిబ్బందిని ఏర్పాటు చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఆస్మాపర్విన్ ఆదేశాలు మేరకు బొడ్డవర పోలీసు చెక్పోస్టు వద్ద అక్రమ గంజాయి రవాణాను అరికట్టేందుకు ఎస్ఈబీ సిబ్బందిని నియమించారని ఎస్.కోట ఎస్ఈబీ సిఐ ఎస్.దర్మారావు 'ప్రభాతవార్త'కు తెలిపారు. చెక్పోస్టు వద్ద ఏర్పాటు చేసిన ఎనిమిది మంది ఎస్ఈబీ సిబ్బంది జిల్లా కేంద్రంతో పాటు ఎస్.కోట, కొత్తవలస, గజపతినగరం, చీపురుపల్లి, భోగాపురం తదితర ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో నుంచి ప్రతిరోజూ సాయంత్రం ఏడు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు చెక్పోస్టు వద్ద పహారా విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఇక బొడ్డవర పోలీసు చెక్పోస్టు వద్ద ఇటు పోలీసు అటు ఎస్ఈబీ కలిసి సంయుక్తంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందు గట్టి నిఘాతో పాటు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తారని ఇక ఎవరినీ వదిలేదిలే అని సిఐ దర్మారావు తెలిపారు.

# సమాజాభివృద్ధికి పత్రికలే మూల స్తంభాలు : శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

## విజయనగరంలో ఎపియుడబ్ల్యుజె వార్షిక సర్వసభ్య సమావేశం



**విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సమాజాభివృద్ధికి పత్రికలే మూల స్థంభాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎపియుడబ్ల్యుజె అసోసియేషన్ జిల్లా శాఖ 26వ వార్షికోత్సవ సభలు జరిగాయి. సంఘం రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలో గతంలో పోలిస్తే పెనుమార్పులు సంభవించాయని అన్నారు. సాంకేతిక అభివృద్ధి చెందిన దరిమిలా ఎల క్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేగవంతం అయిందని అన్నారు. ఎన్ని మార్పులు సంభవించినా ప్రింట్ మీడియా కు ఆదరణ తగ్గలేదని అన్నారు. కరోనా కష్టకాలంలో, హుద్ హుద్ సమయాల్లో కూడా మీడియా ప్రతినిధులు ప్రాణాలకు తెగించి అంకిత భావంతో విధులు నిర్వర్తించారని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. విజయనగరం పట్టణంలో గతంలో రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా మిగిలి పోయిన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల తమకు గౌరవం, సోదర భావం ఉన్నాయని అన్నారు. పత్రికల ద్వారా గాని, సూచనల ద్వారా తమకు తెలిసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూడా కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పనిచేస్తాయని అన్నారు. ఎంఎల్సిలు ఇందుకూరి రఘురాజు, డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్బాబు) మాట్లాడుతూ జర్నలిజం రంగంలోనికి పురుషులతో పాటు స్త్రీలు ప్రవేశించాలని అన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ జర్నలిస్టులు పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుక్త ధర్మాన్ని పాటించడం గొప్ప విషయమని అన్నారు. ఎంఎల్సిలు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు నిత్యం ప్రజల కోసం పనిచేస్తుంటారని అన్నారు. జనసేన నాయకురాలు లోకం మాధవి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పత్రికలే కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు సుభిక్షంగా ఉండేలా పత్రికలు ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకుడు గురాన అయ్యలు, ఎపిడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధనరావు, సామ్నా అధ్యక్షుడు నల్లి ధర్మారావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆచూరిశివ, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి పిఎస్ఎస్వి ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిమిలి అచ్చుతరావు, ఎన్.ఈశ్వరరావు, కూన పాపారావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

## ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

## బొప్పడాంలో ఘనంగా 'గడప గడపకు...'



**నెల్లిమర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బొప్పడాం గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబళ్ల కిరణ్కుమార్, ఎంపీటీసీ బొంతు పురుషోత్తంనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామంలోని అన్ని వీదుల్లో తిరిగి ప్రజల సమస్యలనుతెలుసుకున్నారు. అలాగే ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి గత నాలుగేళ్ల కాలంలో అందిన ఆర్థిక సదుపాయాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరిగి ఫ్యాన్కు ఓటేసి జగన్మోహనరెడ్డిని సిఎం ను చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అంబళ్ల కిరణ్కుమార్, ఎంపీటీసీ బొంతు పురుషోత్తంనాయుడు, పార్టీ నాయకులు పంచాది శ్రీరాములునాయుడు, కంది శ్రీనివాసరావు, రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, జమ్ము సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మెకానిక్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే

**గరుగుబిల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

బోరు మెకానిక్ శంకరరావు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బోరు మెకానిక్గా పని చేస్తున్న కలిశెట్టి శంకరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి మృత చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి గరగుబిల్లి పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నివాసముంటున్న కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే వెంక మండల పరిషత్ అధ్యఒఉలు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, స్థానిక ఎంపిటిసి సభ్యులు దేవాతి నారాయణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామునాయుడు, తెర్లి ఎల్లంనాయుడు, పెద్దింటి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# క్షేమంగా చేరుకున్న కేజీబీవీ విద్యార్థినిలు

## ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు

**బూర్జ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

జిల్లాలోనే సంచలనం సృష్టించిన బూర్జ మండల కెజిబి విద్యార్థుల అదృశ్యం ఆదివారంనాటికి తెరపడింది. ఎస్సై అశోక్బాబు మూడు బృందాలతో అమ్మాయిల అదృశ్యం సంఘటన చేధించగలిగారు. బూర్జ మండలం కొల్లివలసలో ఉన్న కస్తూరిభా గాంధీ విద్యాలయంలో ఇంటర్, ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో చదువుకుంటున్న అమ్మాయి, ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో చదువుకుంటున్న మరో అమ్మాయి కలిసి బుధవారం అదృశ్యమైన విషయం పాఠకులకు విధితమే. ఎస్సై అశోక్బాబు మూడు బృందాలతో గత నాలుగు రోజులుగా విశాఖపట్నం, నూజివీడు హైదరాబాద్ వంటి పట్టణాల్లో పర్యటించి చేధించగలిగారు. ఇంటర్ సెకండియర్ అమ్మాయి, హైదరాబాద్లో ఉన్న మహిళా ఫ్రెండ్ ఇంటి వద్ద క్షేమంగా ఉన్నారని తెలుసుకున్నారు. ఎస్సై తన పోలీస్ బృందంతో యువకుని సహాయంతో హైదరాబాద్ పట్టణంలోని జీడిమెట్ల వద్ద పట్టుకోగలిగారు. అక్కడ నుంచి నేరుగా వారి వాహనంలో బూర్జ పోలీస్ స్టేషన్కు తీసుకు వచ్చి కేజీబీవీ ప్రిన్సిపాల్ గాయత్రి సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. కొంతసేపు ఆ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఇష్టానుసారంగా భవిష్యత్తు నిర్ణయానికి అందరూ అంగీకరించారు. ఆ విద్యార్థుల మాటల్లో వారి గ్రామాలకు అందుబాటులో ఉన్న జూనియర్ కళాశాలలో చదువు కొనసాగించేందుకు వారు అంగీకరించారు. అందరూ అనుకున్నట్లుగా టీనేజ్లో ఉన్న ఆవిద్యార్థులు ప్రేమాయణంలో పడి బయటకు వెళ్లిపోయి ఉంటారని అనుమానం నిజం కాదని పోలీసులు స్పష్టం చేశారు. స్వేచ్ఛా జీవనం కోసమే వారు ఇటువంటి పని చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా గత నాలుగురోజులుగా మానసిక వేదన పడిన తల్లిదండ్రులు నేటితో ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సై అశోక్బాబు ఏఎస్సై ఎం.వి.రమణ, హెచ్సి సూర్యనారాయణ, పోలీసులు ఢిల్లేశ్వర్, కె.స్నేహ, బాబూరావు తదితరులు చాకచక్యంతో పట్టుకోగలిగారు.

# ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.ఎస్.ఆర్ మూర్తికి కన్నీటి వీడ్కోలు

**గజపతినగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త**



ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.ఎస్.ఆర్ మూర్తి శనివారం రాత్రి విజయనగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన విజయనగరంలో చికిత్స పొందుతున్నారు. శనివారం పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆదివారం తెల్లవారుజామున ఆయన స్వగృహంనకు మృతదేహాన్ని తీసకొచ్చారు. ప్రజల సందర్శనార్థం ఉదయం 10.30 గంటల వరకు ఉంచారు. విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు తెలుగుదేశం రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ, జడ్పీటీసీ గారతవుడు, రౌతు రాజేశ్వరి, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీదర్, మంత్రి అప్పలనాయుడు, బిఎస్ర్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజలు పెద సంఖ్యలో మృతదేహాన్ని దర్శించి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రగా బిఎస్సార్ మూర్తి, వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళి దహన సంస్కరణలు పూర్తి చేశారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**గుర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని గరికివలస గ్రామ సమీపంలో పేకాట శిబిరంపై ఎస్.ఐ హరిబాబు నాయుడు తమ సిబ్బందతో ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో 18 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారివద్ద నుంచి 10600 రూపాయలు స్వాదీనం చేసుకున్నారు. ఇక్కడ ప్రతి రోజూ కోత ఆట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్.ఐ తమ సిబ్బందతో చాకచక్యంగా దాడి నిర్వహించి పట్టుకున్నారు. పట్టుబడ్డ నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా పేకాట ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారు పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్.ఐ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మెంటాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పట్టణంలో కె.ఎల్.పురంలో గల ఒక ప్రైవేటుహాల్లో ఆదివారం ఫ్రెండ్స్ షిప్ డేను పురస్కరించుకుని మెంటాడ జడ్పీ హైస్కూల్ 1995-96 పదోతరగతి బ్యాచ్ ఆత్మీయ కలయిక 2023 వేడుకగా ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాది మూడు జిల్లాలతో పాటు దేశ, విదేశాల్లో స్థిరపడ్డ బాల్య మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యాభ్యాస కాలం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉద్వేగ భరిత వాతావరణంలో ఒకరినొకరు తమ సంతోషాన్ని పంచుకున్నారు. విలువలతో కూడిన నాటి ఉపాధ్యాయులు వారితో తమకున్న సన్నిహిత్యాన్ని వారి నుంచి నేరుచకున్న విద్యాబోధనలు గుర్తు చేసుకుని బావోద్వేగాలకు లోనయ్యారు. బాల్య స్నేహం, ఆ స్నేహంలో ఉన్న అనుబంధంను చాటిచెబుతూ ప్రతి ఏటా స్నేహితుల దినోత్సం నాడు ఆత్మీ కలయిక క్యాక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ఈ వేడుకలకి నేతృత్వం వహించిన కన్నా సాహెబ్ తెలిపారు.

# టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

## నియోజక వర్గ ఇన్చార్జ్ బంగార్రాజు




**నెల్లిమర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు ఇప్పటినుంచే ప్రణాళిక బద్దంగా కష్టపడి పనిచేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్ల, మండల కమిటి అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా తయారీ, కొత్త ఓటర్ల చేర్పు, మరనించిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులదేనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు ఎల్ఎల్ నాయుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్కుమార్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న తదితరులు పాల్గొన్నారు

# మెళియాపుట్టి మండలంలో హోరెత్తిన స్థానిక నినాదం

**మెళియాపుట్టి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం కమల కళ్యాణమండపంలో పాతపట్నం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద్రావు ఆధ్వర్యంలో స్థానిక వాదం పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ కార్యకర్తల నినాదం అనే కార్యక్రమానికి భారీగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాట్లాడుతూ ఈసారి స్థానికులకే పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ టిక్కెట్ ఇవ్వాలని బమ్మిడి జగన్నాధం అన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిని పాతపట్నం ఎమ్మెల్యేగా స్థానిక నాయకుడు తులసి వరప్రసాద్ను గెలిపించి తీరుతామని మెళియాపుట్టి మండల నాయకులు రట్టిని సర్పంచ్ శామ్యూల్ అన్నారు. స్థానిక నాయకులకు మాత్రమే పాతపట్నం నియోజకవర్గం మీద పూర్తిస్థాయి పట్టు ఉంటుందని మీరు మాత్రమే అత్యంత వెనుకబడిన మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని ఈ సందర్భంగా పలువురు నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు సర్పంచ్ హరి, కరజాడ ఎంపీటీసీ రవి, వైస్ సర్పంచ్లు కృష్ణారావు, రాజపురం మున్నా, వైసీపీ నాయకులు ముల్లెటి శ్రీను, విజయ్రెడ్డి, శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపుసంఘం అధ్యక్షులు కోయిలపు శ్రీనివాస్రావు, పాతపట్నం మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మజ్జి భుజంగరావు, అన్ని మండలాల్లో తాజా, మాజీ సర్పంచ్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్స్కూల్ విద్యార్థికి ట్రిపుల్ ఐటిలో సీటు




**హిరమండలం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

2023 సంవత్సరం పది ఫలితాల్లో మండలస్థాయిలో అత్యధికమార్కులు (584) సాధించిన హిరమండలం పెద్దకోరాడలోని సన్స్కూల్ విద్యార్థి పొన్నాన సుమంత్ ట్రిపుల్ ఐటి రెండో విడత ప్రవేశాల కౌన్సెలింగ్లో ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ జి.జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది సుమంత్ను అభినందించారు. మా పాఠశాల క్రమశిక్షణకు, విద్యాబోధనకు మారుపేరుగా నిలుస్తుందని ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధిస్తూ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు.

7-8Pg 9cheli :Layout 1 1/1/02 6:19 AM Page 1




# చర్మం బాగుండాలంటే..



చర్మ సంరక్షణ విషయంలో భారతీయులు ఓ రకంగా అదృష్టవంతులనే చెప్పుకోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓసారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతోపాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్యానికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్, డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.



- అదేవిధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మసంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయిలు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- .రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.
- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. ❑

# అనాథ పిల్లలకు ఆమే అమ్మ!



**చిన్నీ రాజూ పాలు తాగారా.. అన్న పిలుపు తో ఆ పసి ముఖాల్లో ఆనందం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఆమె కూడా అంతే ఏళ్లుగా పిల్లలను వదిలిన తల్లిలా వాటిని తడిమి మరీ చూసుకుంటారు. ఇంతకీ ఆమె ఆ ప్రేమ కురిపించేది ఎవరిపై అనుకుంటున్నారు. ఒక్క వేటుతో మనుషులను చంపే చిరుతలు, వన్య మృగాలు, తల్లిలేని చిరుత కూనలను కన్నబిడ్డలుగా సాకుతోంది సావిత్రమ్మ. ఆమె ప్రేమను చూసే అనాథ చిరుత పిల్లలను అధికారులు ఆమె సంరక్షణకే వదిలేస్తుంటారు. అనుకోకుండా ఈ పనిలో చేరినామె ఇంతపేరెలా తెచ్చుకున్నారో తెలుసుకుందాం..**

తల్లి చనిపోయిన వదిలెల్లిన వన్యమృగాల పసికూనలు పసి పిల్లల్లాంటివే నెమ్మదిగా పాలు అలవాటు చేయాలి. ఓపికతో లాలించాలి. అందుకే ఇవీ నా కన్నబిడల్లాంటివి. మా కర్ణాటకలోని బన్నేరుఘట్ట, మావారు జంతు ప్రదర్శనశాలలో కాపలాదారుగా చేసేవారు. 2000లో అనారోగ్యంతో చనిపోయారు. ఇద్దరు చిన్నపిల్లలు. నాకేమో ఇల్లు తప్ప మరోలోకం తెలియదు. స్కూల్లో చేర్చడం కాదుకదా. తిండీ పెట్టలేని పరిస్థితి. అప్పుడు మావారి అన్నయ్య ఆదుకున్నారు. జంతు ప్రదర్శనశాల వాళ్లు ఆర్థికసాయం చేయబోతే నాకు ఉద్యోగం వచ్చేలా చూశారు. అక్కడ పర్యవేక్షకురాలిగా చేరా. రెండేళ్లు గడిచాయి. అంతా సజావుగా సాగుతోందనుకుంటే మరో కుదుపు. వాకు అండగా ఉన్న బావగారూ చనిపోయారు. దీంతో వాళ్లబ్బాయి. బాధ్యతనీ నేనే తీసుకున్నా ఈలోగా నాకు బన్నేరుఘట్ట జంతు సంరక్షణశాలకి బదిలీ అయ్యింది.

**పిలుపు వింటే...** కేర్‌టేకర్ పని.. నాకేమో దాని గురించే తెలీదు. అధికారికి అదే చెబితే.. మీ పిల్లల్ని చూసుకుంటావు కదా.. ఇదీ అంతే అన్నారు. చనిపోయిన, తల్లి నుంచి విడిపోయిన క్రూరమృగాల పిల్లలను మా వద్దకి పంపిస్తారు. వాటి సంరక్షణ నా పని. ఆయన చెప్పడంవల్లో ఏమో. ఆ కూనలూ నాకు పసిపిల్లల్లానే కనిపించేవి. అందుకే కన్నా, బుజ్జీ అంటూ ముద్దు చేస్తుంటా. వీటిని పెంచడం అంత సులువేమీ కాదు. ప్రతి అరగంటకీ పాలు పట్టాలి. అవేవీ ముట్టుకోవు. బలవంతంగా పట్టిస్తే వాటి ప్రాణానికే ప్రమాదం. ఒళ్లో పడుకోబెట్టుకొని, శరీరాన్ని నిమురుతూ జాగ్రత్తగా తాగిస్తుంటా. నిపుణుల సూచనలూ గుర్తుంచుకోవాలి. క్రమంగా మాంసం అలవాటు చేయాలి. అలా ఓ కూనను ఆరునెలల నుంచి ఏడాది వరకు పెంచి సఫారీకి తరలిస్తాం. పెంపుడు జంతువులేకాదు. వన్యమృగాలూ ప్రేమ, విశ్వాసాన్ని చూపిస్తాయి. నా గొంతు వినడం ఆలస్యం.. చుట్టూ చేరతాయి. అందుకే అవి ఆహారానికి అలవాటైతే ఎంత ఆనందంగా ఉంటుందో. వాటిని సఫారీలకు తరలిస్తోంటే బిడ్డ దూరమైనంత బాధతో



కన్నీరు ఉబుకుతుంది. నాకే కాదు. వాటిదీ అలాంటి పరిస్థితే! ఓసారి చిరుతను సఫారీకి తరలిస్తే. రోజులు తరబడి తిండే ముట్టలేదు. కంగారుపడిన అధికారు ఫోన్ చేశారు. స్పీకర్ ఆన్‌చేయమని చెప్పి 'చిన్నీ.. తిన్నావా' అంటూ మాట్లాడా. వెంటనే తినేసింది. ఇలా కొద్దిరోజులు చేశాక కానీ అలవాటు పడలేదు. ఈ 22 ఏళ్లలో ఇలాంటి సంఘటన లెన్నో చేశా.

ఇప్పటివరకు వందల్లో చిరుతలు, పులులు, సింహాలు, పక్షులు, జింకలను సంరక్షించి సఫారీకి తరలించాం. 8మంది బృందానికి ప్రధాన పర్యవేక్షకురాలిగా ఉన్నా.

**అనుబంధం.....** వన్య మృగాల శైలి భిన్నంగా ఉంటుంది. వీటి గోళ్లు, పళ్లకు పదునెక్కువ. నేను వాటి బోనులోకి వెళ్లడం ఆలస్యం చుట్టేసుకుంటాయి. లాలన కోరుతూ గీరడం, కొరకడం చేస్తాయి. బయటి వ్యక్తులొస్తే ఒక్కోసారి కోపంతోనూ దాడి చేస్తుంటాయి. అప్పుడేం అనిపించదుకానీ పడుకున్నాక మంట, నొప్పి మొదలవుతాయి. పిల్లల పెద్దవాళ్లయ్యారు. ఇది చూసి నువ్వికా విశ్రాంతి తీసుకోవచ్చుగా అంటారు. ఏళ్ల అనుబంధం. అవీ నా పిల్లలే! వదలాలంటే మనసొప్పదు సావిత్రమ్మ చూసుకుంటుందని ధైర్యంగా ఆ కూనలను ఎక్కడెక్కడి నుంచో నా దగ్గరికే తీసుకొస్తుంటారు. అలా ఎన్నో జీవాలకు అమ్మనవుతున్నానన్న సంతృప్తి.. ఇంతకన్నా ఇంకేం కావాలి. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# చదువుకోవడానికి అనుకూలంగా..

**పిల్లలను ఆటల నుంచి చదువు వైపు మళ్లించాల్సిన బాధ్యత పెద్దవాళ్లదే. దీని కోసం పిల్లలకు ఇంట్లో ప్రత్యేకంగా సౌకర్యవంతమైన చోటొకటి ఏర్పాటు చేసివ్వాలంటున్నారు నిపుణులు.**

హోంవర్క్ చేయాలన్నా లేదా పాఠ్యాంశాలను బాగా



అర్థమయ్యేలా చదువుకోవాలన్నా.. చుట్టుపక్కల వాతావరణం ప్రశాంతంగా ఉండాలి. ముందుగా పిల్లలకు ఏకాగ్రత చెదరనివ్వని చోటును ఇంట్లో ఎంపిక చేసివ్వాలి. దాన్ని వారి గదిగా కేటాయిస్తే మరీ మంచిది. అక్కడే ప్రతిరోజూ తమ వర్క్‌ను పూర్తిచేసుకొనేలా అవాటు చేయాలి. బయటి వాతావరణం కనిపించేలా ఉంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇంట్లోకి వచ్చేపోయేవాళ్లెవరూ కనిపించకుండా ఉండేలా, టివి శబ్దాలు వినిపించని గదిని వారికివ్వాలి. లేదంటే వారి ఏకాగ్రత తప్పుతుంది.

**కిటికీ పక్కగా..** గదిలో కిటికీ పక్కగా స్టడీ టేబుల్, కుర్చీతోపాటు దగ్గర్లో పుస్తకాల అలమర ఉండాలి. అవసరమైన పుస్తకాలను అప్పటికప్పుడే తీసుకొనే సౌకర్యం ఉంటే పిల్లలకు ఆసక్తి దూరమవ్వదు. బల్లపై ఓ పక్కగా ఇండోర్ మొక్కనుంచాలి. దాని పెంచే బాధ్యతా వాళ్లదే. చిన్న స్నాక్స్ బాక్సు, పెన్సిళ్లు, పెన్నులు, స్కేలు వంటి టూల్ బాక్సు వంటివి సర్దడానికి కూడా చోటుండేలా బల్ల పరిమాణం విశాలంగా ఉండాలి. ఒక టేబుల్ ల్యాంప్ ఏర్పాటు చేస్తే ఇంకా మంచిది. కిటికీ నుంచి బయటకు చూసినప్పుడు తోట లేదా బాల్కనీ, ఆకాశం కనిపిస్తుంటే వారికీ తెలియని ఉత్సాహం. సహజసిద్ధమైన వెలుతురు, మొక్కలు, పూలు వంటివి వారి ఒత్తిడిని దూరం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. గోడపై.. స్టడీ టేబుల్‌కుఎదురుగా స్కూల్ టైం టేబుల్, క్యాలెండర్ వంటివి అంటించాలి. గది గోడలకు ఆల్ డెకరేషన్స్ బాధ్యత వారికే అప్పగించండి. పిల్లల అభిరుచి మేరకు బొమ్మలు గీసి అంటించమనొచ్చు. వారి లక్ష్యాన్ని ప్రతిబింబిచేలా. విమానం, అంతరిక్షం వంటి వాల్‌పోస్టర్లతో అలకరించుకోమని సలహా నివ్వాలి. గదిలో పుస్తకాల అలమరతో పాటు చిన్న లైబ్రరీ అలాగే బొమ్మలను సర్దుకొనే కప్‌బోర్డు సౌకర్యం ఉంటే చాలు. ఆ గది వారికిష్టమైన ప్రాంతంగా మారిపోతుంది. ❑







# పాపాయి జారిపోకుండా..

నెలల పిల్లల్ని ఎత్తుకోవడమే కష్టమనుకుంటే.. వారికి స్నానం చేయించడం తల్లులకు పెద్ద సవాలు! ఎందుకంటే ఒంటికి సబ్బు, షాంపూ రుద్దే క్రమంలో వారు చేతుల్లోంచి ఎక్కడ జారిపోతారోనని భయపడుతుంటారు. అలాగని టబ్ బాత్ చేయిద్దామా అంటే.. అందులోనూ కుదురుగా కూర్చుంటారో, లేదోనన్న భయం. ఈ సమస్యను తీర్చేందుకే 'బేబీ బాత్ టబ్ సీట్ చెయిర్స్' ప్రస్తుతం అందుబాటులోకి కొచ్చాయి. చెయిర్ మాదిరిగా, స్విమ్మింగ్ పూల్ ట్యూబ్ తరహాలో, కంఫర్టబుల్‌గా కూర్చొని స్నానం చేసే కుర్చీ లాంటివి, నెట్టెడ్ తరహాలో రూపొందించినవి, వివిధ రకాల బొమ్మల ఆకృతుల్లో రూపొందించినవి. ఇలా చాలా డిజైన్లలో ఇవి మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిని ఆయా సూచనల ప్రకారం బాత్ టబ్‌లో అమర్చితే.. సురక్షితంగా పాపాయికి స్నానం చేయించచ్చు. అంతేకాదు.. ఈ సీట్స్‌పై పడుకున్నా, కూర్చున్నా బేబీ జారకుండా ఉండేందుకు.. యాంటీ స్లిప్ షీట్ ఒకటి దాని ఉపరితలంపై ఫిక్స్ చేసి ఉంటుంది. చిన్నారిని ఇందులో కూర్చోబెట్టి.. తను నీటితో ఆడుకుంటుంటే.. మీరు గబగబా స్నానం చేయించేయచ్చు. స్నానం అంటే ఏడ్చే పిల్లలకు ఈ గ్యాడ్జెట్ మరింత ఉపయుక్తం. ఇక పాపాయి స్నానం పూర్తయ్యాక ఈ చెయిర్‌ని శుభ్రంగా కడిగి ఆరుబయట ఆరబెడతే.. మరునాడు తిరిగి ఉపయోగించుకోవచ్చు. ❑











# దీంతో మరకలు మాయం

ఉల్లి ఉండని వంటిల్లు ఉండదేమో. ప్రతి కూరలో ఉప్పుతో పాటు తప్పనిసరిగా కనిపిస్తుంది. ఆమ్లెట్ మొదలు మాంసాహార కూరల అన్నింట్లో ఇది ఉండాల్సిందే. సలాడ్లలో సైడ్ డిష్‌గానూ కనువిందు చేస్తుంది. ఇన్ని సుగుణాలున్న ఉల్లి రుచినే కాదండోయ్.. శుచినీ అదేనండి శుభ్రతనూ ఇస్తుంది. వంటసోడా, ఉప్పులాంటి పదార్థాలతో కలిసి ఇంటిని శుభ్రం చేస్తుంది.



**ఎగ్జాస్ట్ ఫ్యాన్..** నూనె, దుమ్ము, ధూళితో మురికి పట్టిన ఈ ఫ్యాన్‌ను శుభ్రం చేయాలంటే కొంచెం ఇబ్బందే. సగం ఉల్లిపాయ ముక్కను వంటసోడాలో ముంచి దాంతో ఫ్యాన్‌ను తుడవండి. కాస్త గట్టిగానే రుద్దితే జిడ్డు తొలగి పోతుంది.

**గిన్నెల మసి వదిలేలా..** మురికి పట్టిన లేదా బాగా మాడిన గిన్నెలను ఉల్లిపాయ ముక్కతో రుద్ది చూడండి. కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత ఎప్పటిలానే శుభ్రం చేయండి. మార్పు మీకే తెలుస్తుంది. లోహ పాత్రలు మెరిసేలా.. స్టీలు, ఇత్తడి, రాగి పాత్రలను మెరిపించాలా. ఉల్లిపాయ ఉంటే చాలు. ఇక మెరుపులే, ఉల్లిపాయ ముక్కలనుకచ్చాపచ్చాగా దంచాలి. ఈ మిశ్రమంలో లోహ పాత్రలను రుద్దితే సరి. ఇలా చేస్తే గిన్నెలపై పట్టిన చిలుము లాంటివి పోవడమే కాకుండా కొత్తవాటిలా మెరుస్తాయి.

**గ్యాస్ స్టవ్..** వంట చేసేటప్పుడు అన్నం, పప్పు, కూర.. ఇలా రకరకాల పదార్థాలు స్టవ్‌పై పెటడం సాధారణమే. వీటినివెంటనే తుడవకపోతే మొండి మరకలుగా మారతాయి. అయితే సులువుగా వీటిని వదిలించాలంటే మీ దగ్గర ఓ చిన్న ఉల్లిపాయ ముక్క కాస్తంత ఉప్పు ఉంటే సరిపోతుంది. స్టవ్‌పై ఉప్పు చల్లి, ఉల్లిముక్కతో బాగా రుద్ది కాసేపు అలా వదిలేయాలి. ఆ తర్వాత శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే మరకలు పోతాయి. ❑

కాసేపటి శుభ్రమైన పొడి వస్త్రంతో తుడిచేస్తే చాలు.

**మరకలు మాయం..** దుస్తులపై పడిన ఇంకు, ఇనుము మరకలను ఉల్లిరసం తొలగిస్తుంది. మరకలపై ఉల్లిపాయ ముక్కతో కాసేపు రుద్ది ఆరనివ్వాలి. అప్పటికీ మరక పోకపోతే మరోసారి రుద్ది కొన్ని నిమిషాలు పిండితే మరక మాయం.

# మహాశివుడి తల్లి!



బెజ్జమహాదేవి గొప్పశివభక్తురాలు. శివుడికి తల్లి లేదని బాధపడేది. తల్లి ఉంటే జుట్టు జడలుకట్టనిచ్చేదా? బూడిత పూసుకోనిచ్చేదా? పామును మెడలో వేసుకోనిచ్చేదా? విషం తాగనిచ్చేదా? శ్మశానంలో ఉండనిచ్చేదా? తల్లి లేనందువల్లే అలా కష్టస్థితిలో ఉన్నాడనే బాధ తీవ్రమై ఆ లోటు తీర్చాలనుకుంది. తల్లి ఆలన పాలన లేకుండానే ఇంతగా ఎదిగిన వాడు, తల్లి ఉండి యోగక్షేమాలు చూస్తే ఇంకెంత పెద్దవాడయ్యేవాడో! అనిపించింది. ఆ వెంటనే శివయ్యను పసిబాలుడిగా, తనను తల్లిగా భావించుకుంది. పసిబిడ్డకి చేసే సేలన్నీ శ్రద్ధగా చేసింది. పచ్చికను విభూతిగా పెట్టేది. కళ్లకి కాటుక పులిమేది. పాలుపట్టి జోకొట్టి బజ్జోపెట్టేది. బెజ్జమహాదేవిని పరీక్షించటానికి శివుడు జబ్బుచేసినట్టు నటించాడు. ఆమె కంగారుపడిపోయింది. పాలు తాగటం లేదు కనుక అంగిటిముల్లు అనుకుని మందువేసి తోచిన ఉపచారాలు చేసింది. ప్రయోజనం లేక బాధపడింది. నిష్ఠూరమాడింది. అమ్మవ్వ ఇంట్లో ఆడి ఆడి అలిసిపోయావట! పిట్టవ్వ కోసం పిట్టు అమ్మటానికి వెళ్లావట. ఇంకా ఏవేవో చెబుతున్నారు. ఇంట్లో నీకేం తక్కువ లేదుగా చెప్పినట్టు విని, పెట్టింది తింటే జబ్బుచేసేది కాదు. ఇది స్వయంకృతం. అయినా నీ బాధ నేను చూడలేకపోతున్నాను. ఏం చేసినా తగ్గటంలేదు. ప్రాణానికి ప్రాణమే మందు. కనుక నీ కోసం నా ప్రాణాలు వదులుతాను అని ప్రాణత్యాగానికి సిద్ధమైంది. అప్పుడు శివుడు ప్రత్యక్షమై నీవంటి తల్లి ఉండగా నాకేమీ కాదు. నువ్వు నేటి నుంచీ అమ్మవ్వగా ప్రసిద్ధి పొందుతావు అంటూ ఆమెకి మోక్షం ప్రసాదించాడు. ❑

ఆధ్యాత్మికం

# ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీనా?




ఆడవాళ్లకు, నగలకు అవినాభావ సంబంధం ఉందనడంలో సందేహం లేదు. అయితే వీటిని ఎంత ఇష్టంగా ధరించినా.. వీటి తయారీలో వాడే కొన్ని లోహాలు కొంతమంది చర్మతత్వాలకు సరిపడవు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ నగల విషయంలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంటుంది. ఫలితంగా చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, మంట.. వంటి సమస్యలొస్తాయి. మరి, వీటి నుంచి విముక్తి పొందడమెలాగో తెలుసుకుందాం రండి..

- ఆర్టిఫిషియల్ నగల తయారీలో నికెల్ అనే లోహాన్ని వాడుతుంటారు. చాలామందిలో అలర్జీ రావడానికి ఇదే ముఖ్య కారణమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సున్నితమైన చర్మతత్వం ఉన్న వారిలో దీని కారణంగా దురద, దద్దుర్లు, ఎరుపెక్కడం. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అలాంటి వారికి ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు.
- నగల అలర్జీ ఉన్నవారు వాటిని ధరించే ముందు మాయిశ్చరైజర్, పౌడర్, క్యాలమైన్ లోషన్స్ వంటివి రాసుకోవాలి. ఇవి చర్మానికి కవచంలా పనిచేసి లోహపు ప్రభావం, చర్మంపై పడకుండా చేస్తాయి.
- అవుట్‌ఫిట్ ఏదైనా.. కొంతమంది మెడ దగ్గరగా ఉండే చోకర్, నెక్‌పేస్. వంటి బిగుతుగా ఉంటే జ్యుయలరీని ఎంచుకుంటారు. దీనివల్ల గాలి ఆడక కూడా అలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంతవరకు వదులుగా ఉండే నెక్‌పీస్‌లు, లాంగ్ చెయిన్స్.. వంటి ఎంచుకోవాలి.



- ధరించే ముందు పారదర్శక నెయిల్ పాలిష్ (ట్రాన్స్‌పరెంట్ నెయిల్ పాలిష్)ను నగలపై ఓ కోటింగ్ వేసి.. ఆపై వేసుకోవడం మంచిది. ఇది నగల్లోని లోహాల ప్రభావం చర్మంపై పడకుండా కాపాడుతుంది.
- ఆర్టిఫిషియల్ నగలే కదా అని వీటి విషయంలో చాలామంది అంత శ్రద్ధ తీసుకోరు. తడిసినా, చెమట పట్టినా.. అలాగే వాటిని బాక్సుల్లో భద్రపరుస్తుంటారు. ఆ తడిదనం వల్ల నగల నాణ్యత దెబ్బతింటుంది. ఇది కూడా చర్మ అలర్జీలకు ఓ కారణమే. కాబట్టి నగల్ని భద్రపరిచే ముందు పూర్తిగా ఆరనివ్వడం మేలు. అలాగే తేమ అధికంగా ఉండే ప్రదేశాలకు వీటిని దూరంగా ఉంచాలి.
- నగల వల్ల చర్మంపై దురదగా అనిపిస్తే.. ఆ ప్రదేశంలో కలబంద గుజ్జును అప్లై చేసుకోవాలి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు సమస్య నుంచి త్వరిత ఉపశమనం కలిగిస్తాయి.
- గోల్డ్, సిల్వర్ కోటింగ్‌తో తయారుచేసిన వాచ్‌లను ధరించడం వల్ల కొంతమందిలో రాషెస్ రావడం చూస్తుంటాం. ఇలాంటి వాళ్లు లెదర్, క్లాత్, వంటి మెటీరియల్‌తో తయారుచేసిన వాచ్ బెల్టుల్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకోవచ్చు.
- ఆర్టిఫిషియల్ జ్యుయలరీతో అలర్జీ సమస్య వస్తుందనుకునే వారు ఆ నగలకు లోపలి వైపు ప్లాటినం కోటింగ్ చేయించుకుంటే ఫలితం ఉంటుంది.
- చాక్లెట్స్, నట్స్, వంటి పదార్థాల్లో నికెల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన కారణంగా తరచూ అలర్జీ బారిన పడే వారు ఆయా పదార్థాల్ని దూరం పెట్టడం మంచిది.



ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీ సమస్య పదే పదే వస్తున్నా. ఉపశమనం కలగకపోయినా.. చర్మ వ్యాధి నిపుణుల్ని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమం. ❑

## ఆటో యూనియన్ అధ్యక్షునిగా ఎర్రయ్యరెడ్డి



ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

భగవతి శ్రీస్వేచ్ఛావతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షునిగా ఉలాసి ఎర్రయ్యరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ మేరకు సంతపేటలో గల సంఘ భవనంలో నూతన కార్యవర్గ ఎన్నికలు, 24వ వార్షికోత్సవం జరిగింది. ఉపాధ్యక్షునిగా డబ్బూరి ముకుందరావు, కార్యదర్శిగా పైల కేశవరావు, సంయుక్త కార్యదర్శిగా జె.కుమార్, కోశాధికారి పి.తిరుమల నియమితులయ్యారు. మాజీ సభ్యులు కొండ శంకర్‌రెడ్డి, అనపాన బైరాగిరెడ్డి, బత్తుల గోపి, ఆర్.జాన్ సమక్షంలో ఎన్నికలు జరిగాయి.

## 17వ వార్డులో తెలుగుదేశం మహాశక్తి

ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డులో తెలుగుదేశం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, కౌన్సిలర్ పత్రితవిటయ్య, జిల్లా తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలుగుదేశం మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో 17వ ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్, పైల నారాయణ, గిలాయి కృష్ణ,మల్లా సిర్ధార్ద, కూన అన్నపూర్ణ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు 21వ వార్డులో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు.

## గురునాధ్‌రెడ్డిని పరామర్శించిన ఎన్ఇఆర్



రణస్థలం, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నారువ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు జీరు గురునాధ్‌రెడ్డిని ఆపార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గురునాధ్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు టొంపల అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ గురాల రఘునాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందాసు త్రినాధరావు, మండల కార్యవర్గ సభ్యులు నడుకుదిటి చినబాబు, జీరు సూరప్పన్న, ఇనుకోటి రామకృష్ణ, కొంతాల సూర్యారావు, నిద్రబంగి రాము పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అల్లివలసలో సినీహీరో షకలక శంకర్ సందడి

రణస్థలం, ఆగస్టు 6 ప్రభావార్త



సినీనటుడు షకలక శంకర్ ఆదివారం అల్లివలస గ్రామంలో సందడి చేశారు. తూర్పుగోదావరి జిల్లా వాసులపై అద్భుతమైన పాటను షూటింగ్ చేస్తున్న నేపధ్యంలో ఆయన బృందంతో కలిసి అల్లివలస గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా హిరో షకలక శంకర్ మాట్లాడుతూ సిక్కోలు జిల్లాలో చాలామంది కళాకారులు, గాయకులు, నృత్యకళాకారులు ఉన్నారని వారందరిని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో రణస్థలం మండలంలో షూటింగ్‌కు ఎంచుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చిత్రాలకు శ్రీకాకుళం జిల్లాలో షూటింగ్‌లు చేస్తామని ఆయన తెలిపారు. వీరిని చూసేందుకు సమీప గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో జనం తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బవిరి ప్రదీప్, వుద్వాల అంజిబాబు, కొరియోగ్రాఫర్ ఎంజే సంజయ్ (డీ షో అభ్యర్థి) కెమెరామేన్ స్వామి, అల్లివలస సర్పంచ్ చీకటి ఎర్రయ్య, పండోడు, పొట్టివాడు తదతరులు పాల్గొన్నారు.

## వరుసగా నాలుగోసారి ఎన్నికైన చింతాడకు శుభాకాంక్షలు తెలిపిన పూర్ణ



కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

కొత్తూరు సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులుగా నాలుగోసారి ఎన్నికైన చింతాడ సూర్యనారాయణకు నీలకంఠాపేరం వైసీపీ నాయకులు, మండల ప్రధానకార్యదర్శి మఠం పూర్ణ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ అభినందన కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ వెంట వైకాపా మండల సోషల్ మీడియా కన్వీనర్ గేదెల చిన్నబాబు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, నీలకంఠాపురం వైసీపీ నాయకులు, మఠం నరసింహరావు, సోమేష్, తిరుపతిరావు, మహేష్, జనార్ధనరావు, అఖిల్, చిన్నారావు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

సంతబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార




మండల కేంద్రం సంతబొమ్మాళిలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో దేశ నాయకులు జీవిత చరిత్రలు, నీతికథలు పుస్తకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా 18 మంది విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన పుస్తకాలను చదువుకున్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.రామకృష్ణ,రీడర్ భీమారావు, బాబూరావు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

### జెడ్పీటిసి జంపు కన్నతల్లి


వీరఘట్టం, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా 2022-23 సంవత్సరంలో జరుగుతున్న సామాజిక తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీటీసీ జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని కత్తుల కవిటి గ్రామంలో ఎపిఓ జి.సత్యంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహిచిన సామాజిక తనిఖీ గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2022-23 సంవత్సరంలో కత్తుల కవిటి పంచాయతీకి సంబంధించి ఒక కోటి 29లక్షల రూపాయలు ఉపాధిహామీ పథకం పనుల ద్వారా ఖర్చు చేయడం జరిగిందని, పేదబడుగు బలహీన వర్గాల ప్రజలు ఉపాధితో ఎంతో లబ్ధి పొందుతున్నారని అన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న సామాజిక తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని ఆమె కోరారు. ఎక్కడ ఎటువంటి అవకతవకలు ఉన్నా తక్షణమే గుర్తించాలన్నారు. పేదల అభ్యున్నతి కోసమేవారి జీవన ప్రమాణాలు మెరుగుదల కోసమే ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని కన్నతల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ కొత్తవలస పరిమళ, ఎస్ఆర్‌పి గోవిందరావుతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గోల్డెన్ గ్రూప్ స్నేహితుల రక్తదానం

నరసన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త



నరసన్నపేటలోని గోల్డెన్ గ్రూప్ స్నేహితుల బృందం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదివారం ఎస్‌విఎల్ కళ్యాణ మండపంలో జరిగిన శిబిరంలో భాగంగా జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 22 మందికి పైగా రక్తదానాన్ని అందజేశారు. తంగుడు సీతారామరాజు మాట్లాడుతూ ఈ శిబిరం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు.

## రెచ్చగొట్టే ధోరణి టీడీపీ మానుకోవాలి

### పోలీసులపై టీడీపీ వైఖరి ఖండిస్తున్నాం

### చంద్రబాబుపై క్రిమినల్ కేసులు పెట్టాలి

### విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, పరిపాలన విధానం చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు ప్రజలకు రెచ్చగొట్టే ధోరణి చేస్తూ అలజడిలకు, అక్రమాలకు పాల్పడుతుందని ఈ విధానం మానుకోవాలని టీడీపీ నాయకులకు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హితవు పలికారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు కడపలో టీడీపీ నాయకుడు చేసిన రాద్ధాంతం మరువక ముందే నేడు పుంగనూరులో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుతో సహా పలువురు టీడీపీ నాయకులు చేస్తున్న అలజడిలు, దౌర్జన్యాలపై ఆమె స్పందిస్తూ చంద్రబాబునాయుడు అతను అనచరులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పర్యటనలో టీడీపీ నాయకులు ప్రజలకు రెచ్చగొట్టే విధానం అనుసరిస్తున్నారని అదే దోరణితో పర్యటనలు చంద్రబాబునాయుడు చేస్తున్నాడని వంశధార నిర్వాసితుల వద్దకు ఏ ముఖం పెట్టుకుని రేపు మీరు వెళతారని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో యూత్, రకరకాలప్యాకేజీలు అంటూ చెక్కుల రూపంలో పరిహారం ఇస్తూ కమీషన్లు దోచుకున్నారని, నేడు జగనన్న పాలనలో బటన్ నొక్కి సరాసరి నిర్వాసితుల అకౌంట్‌లోకి చెల్లించిన విధానం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసీ చైర్మన్ కొండాల అర్జునరావు, ఎంపీపీ దొర సావిత్రమ్మతో పాటు నియోజకవర్గ ఎంపీపీలు, జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



నందిగాం, ఆగస్టు 6 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో నందిగాం మండలం నౌగాం సర్పంచ్ పుష్య సత్యం తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం తన ద్విచక్ర వాహనంపై గ్రామం నుంచి పలాస వెళ్తున్న క్రమంలో గరుడఖండి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రైవేటు వాహనంలో పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు స్థానికులు సర్పంచ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

### ఏపీటీఎఫ్ మందస మండల శాఖ డిమాండ్

మందస, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో 117 జీఓ ద్వారా రిఅపోర్షన్‌కి గురైన ఉపాధ్యాయులకు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు డిడిఓలు లేని ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు, హైస్కూల్ ప్లస్ పాఠశాలలలో పీజీటీలుగా నియమితులైన ఉపాధ్యాయులకు మరియు 2వ మండల విద్యాశాఖ అధికారులుగా నియమితులైన వారికి జూన్, జూలై నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఎపిటిఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం జీతాల సమస్యకి సంబంధించిన మెమోరాండంను స్థానిక తహశీల్దార్‌కి అందించడం జరిగింది. ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ మందస అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల ఢిల్లీశ్వరరావు, దున్నచంద్రశేఖర్, ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, కార్యవర్గ సభ్యులు డి.రామారావు, బి.రామారావు, ఎస్.నారాయణరావు, పిటిజి గైర్వాణి, చిరంజీవి, డి.వైకుంఠరావు, సింహాచలపతి, ఎస్.కిరణ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, ఎస్.అప్పారావు, ఎస్.జగన్నాధం, ఎల్.సాంబమూర్తి, బి.రామారావు, ప్రభాకర్ పట్నాయక్ ఇతర మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వూనా రవి

కంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గ తెలుగుయువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ వూనా రవిని నియమించినట్లు ఎమ్మెల్యే అశోక్ ఆఫీసు వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నియోజకవర్గస్థాయి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్యే అశోక్‌బాబు ఆదేశాల మేరకు వూనా రవిన నియమించినట్లు తెలిపారు. రవి ఈ సందర్భంగా తనను ఎన్నుకున్నందుకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను, కాళ్ల జయదేవ్, ఎంపి రామ్మోహన్‌నాయుడు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాచంద్రాబాబు, కార్యదర్శి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం ఆహర్నిశలు శ్రమించి 2024లో జరిగే ఎన్నికలకు తన వంతుగా పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో స్నేహితుల దినోత్సవం

కంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త



కంచిలి మండలం మండపల్లి కాలనీ వద్ద గల సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమంలో దక్షత లేని అభాగ్యులు, వయోవృద్ధులు వారి మధ్య స్నేహభావం ఉండాలనే ఉద్దేశ్యంతో సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల మోహన్ ఆశ్రమంలో అందరిచే ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టించారు.

## ఓటమిని సహించలేని క్రూరత్వం చంద్రబాబు నైజం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

### రక్తపాతం లక్ష్యంగా చంద్రబాబు స్కెచ్

### ప్రాజెక్టుల పరిశీలన ముసుగులో భారీ కుట్ర

### తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలతో లబ్ధి పొందాలనే వ్యూహం

### పుంగనూరు ఘటనకు పూర్తి బాధ్యత చంద్రబాబు నాయుడుదే




కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త

నాడు వంశధార నిర్వాసితులను నట్టేటా ముంచేసి నేడు వారిని కలవడానికి వస్తున్న మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనపై ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హిరమండలం వంశధార నిర్వాసితుల కడుపులు కొట్టింది తలలు బద్దలు కొట్టింది చంద్రబాబు అండతో కాదా? మళ్లీ ఏ ముఖం పెట్టుకుని వంశధార నిర్వాసితుల వద్దకు వస్తున్నారని మాజీ సిఎం చంద్రబాబు నాయుడు మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిలపై ఆమె మండిపడ్డారు. మాజీఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తికి జగనన్న పేరు చెప్పుకుంటేనే ఎమ్మెల్యే పదవి వచ్చిందన్నది ప్రజలందరికీ తెలుసునని ఆమె గుర్తు చేశారు. మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట మాటలు పట్టించుకోవల్సిన అవసరం లేదనిఆయన విజ్ఞత ఏమిటో వైఎస్సార్ సీపీ పార్టీకి ద్రోహం చేసినప్పుడే ప్రజలందరూ తెలుసుకున్నారని ఆమె ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రలకు విఘాతం కలిగించడంతో పాటు మరీ ముఖ్యంగా నిన్న పుంగనూరులో చంద్రబాబు సృష్టించిన విధ్వంసకాండకు నిరసనగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఆమె క్యాంపుకార్యాలయం నందు మీడియా ప్రతినిధుల సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు వైఖరిని వ్యతిరేకిస్తూ చంద్రబాబునాయుడు పాల్పడిన దురాగత చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వైభవంగా తులసమ్మ సంబరం

ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త



ధనరాజ తులసమ్మ సంబరం వైభవంగా జరిగింది. 21వ వార్డు గొల్లవీధికి చెందిన పాత్రికేయులు దక్కత గోపినాధ్‌రెడ్డి, రోజా దంపతుల ఆధ్వర్యంలో తులసమ్మ సంబరం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్లు దక్కత లక్ష్మిభాయి, దనపాన ఉమా తదితరులు పాల్గొన్నారు. కార్జివీధి నుంచి గజముద్దలతో కాళికాదేవి మేళతాళాలతో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

## రామ్మూర్తి మృతి పార్టీకి తీరని లోటు



ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

జిల్లా డిపిఆర్ఓ కార్యాలయంలో పిఆర్ఓగా పని చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు రఘుపాత్రుని రామ్మూర్తి మృతి పార్టీకి తీరని లోటు అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆయన గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, మాజీ ఎమ్మెల్యేసాయిరాజ్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## ఆక్రమణలో ఆర్అండ్‌బి రహదారి

### ప్రధాన జంక్షన్‌లు కావడంతో పలు ప్రమాదాలు

ఆమదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఆమదాలవలస పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పార్వతీశునిపేట జంక్షన్‌లో ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతున్నాయి. అలికాం-బత్తిలి ఏబీ రోడ్డు నుంచి పాలకొండ ఏబి రోడ్డుకు అనుసందానంగా ఉండే పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అనునిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున రద్దీగా ఉంటుంది. బత్తిలి నుంచి వచ్చే వాహనాలు శ్రీకాకుళం వైపు వెళ్లేందుకు ఆమదాలవలస పట్టణాన్ని దరిచేరకుండా అలి తక్కువ సమయంలో చేరుకునే ఏకైక మార్గం ఇదే. ఇలాంటి రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పార్వతీశునిపేట జంక్షనే మలుపు వద్ద ఎక్కువ స్థలం వాహన రాకపోకలకు కేటాయించడంతో వాటినికొందరు ఆక్రమణలు చేసి రహదారి మలుపను మూసి వేస్తున్నారు. రోడ్డుపై పాకలువేస్తూ ముందు వాహనాలకు పార్కింగ్ చేయడం వల్ల వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పట్టణానికి దగ్గరగా ఉన్న ఈ జంక్షన్‌లో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున ఆర్అండ్‌బి రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఆర్అండ్‌బి శాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## మొక్కలు మాటున కాకి లెక్కలు!

### చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు



ఆమదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త

పచ్చదనాన్న పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న లేఅవుట్‌లో మొక్కలు పెంపకం పథకం అపహాస్యమవుతుంది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన ఈపథకంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం ఉద్యమంలా చేపట్టిన ఈ పథకం జగనన్న లేఅవుట్‌లో నీరుగారిపోతుంది. ఇందుకు ఉదాహరణగా మండలంలో గాజులకొల్లివలసలో నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడానికి జగనన్న లేఅవుట్‌ను సుందరంగా తయారు చేయడానికి 44 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. జగనన్న లేఅవుట్ హౌసింగ్ కాలనీకి ఇరువైపులా అంతర్గాత రహదారులు ఇరువైపులు (ఎవెన్యు ప్లాంటేషన్) మొక్కలు వేశారు. వీటి నిర్వహణకు ఉపాధిహామీ నిధులు ఉపయోగించారు. అయితే జగనన్న లేఅవుట్‌లో పచ్చదనం పర్యావరణ కాగితాలకే పరిమితం అయ్యిందే తప్పా క్షేత్రస్థాయిలో ఎక్కడ మొక్కలు కనిపించడం లేదు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంపై ఆది నుంచి సంబంధిత శృాఖ అధికారులకు చిత్తశుద్ధి లేకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపమే అని చెప్పుకోవచ్చు. మండల ఉపాధిహామీ పథకం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా అయి ప్రభుత్వ సంకల్పం అపహాస్యం పాలైందని స్థానికులు వ్యంగ్యంగా పేర్కొంటున్నారు. ఈ మొక్కలుపై సమాచారం ఇచ్చేందుకు సిబ్బంది సముఖుఖత వ్యక్తం చేయడం లేదంటే విధి నిర్వహణలో వీరి చిత్తశుద్ధి ఇట్టే ఊహించవచ్చును. జగనన్న లేఅవుట్ కాలనీలో మొక్కలు సంరక్షణ మాటున లక్షల్లో బిల్లులు పెట్టుకుని వారే స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జగనన్న లేఅవుట్‌లో నాటిన మొక్కలు ఒక్కటి కూడా లేదు. తప్పుడు లెక్కలు చూపుతూ ఉపాధిశాఖలో అవనీతికి ప్రోత్సహిస్తున్న సిబ్బందిపై క్షేత్రస్యాఇలో విజిలెన్స్ అధికారులు, జిల్లా అధికారులు డ్వామా పీడీ స్పందించి జగనన్న లేఅవుట్‌లో ఎవెన్యూ ప్లాంటేషన్ నిదులు దుర్వినియోగంపై సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని జగనన్న కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో మేలు

కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త



తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు, బాలింతలకు, గర్భవతులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మండలంలోని చిన్నసాన పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పలువురికి పౌష్టికాహార కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చారని దాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే ముఖ్యమంత్రిని మనందరం ఆదరించాలని అన్నారు. ఆయన పాలనలో అన్ని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఈ పథకం ద్వారా గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ప్రత్యేక పోషకాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనెల పావని, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఈనెల 24న ఆలయ ప్రతిష్ఠ ముహూర్తం



కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో నిర్మిస్తున్న కనకదుర్గ ఆలయం ఈ నెల 24 నుంచి 26 వరకు ప్రతిష్ట మూహుర్తం జరుగనుందని ఉపాధ్యాయులు చందు తెలిపారు. ప్రస్తుతం ఆలయానికి రంగులు వేసే కార్యక్రమం జరుగుతుందని విగ్రహాలు కూడా త్వరలోనే రానున్నాయని ఆయన తెలిపారు.

**గీతాయజ్ఞం:**

చీపుర్లపాడు పంచాయతీ వూడికలపాడు గ్రామంలోని శ్రీరామక్షేత్రంలో గీతాయజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చాతుర్మాస వ్రతంలో భాగంగా ఆదివారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ నిర్వాహకులు సనపల కరుణకుమార్ తెలిపారు. గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఈ యజ్ఞంలో పాల్గొన్నారు.

07-08Pg10exHMNWJQEAR:Layout 1 1/1/02 6:26 AM Page 1



# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా వీరేంద్ర సెహ్వాగ్



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స హైదారబాద్ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. ముందుగా హెడ్‌కోచ్‌బ్రియాన్ లారాపై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో దెబ్బతినడానికి లారాయే బాధ్యుడని ఫ్రాంచైజీ భావిస్తోంది. మరోవైపు బ్రియాన్ లారా సైతం ఐపిఎల్‌కోచింగ్‌కు సుముఖంగా లేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఆతడు వెస్టిండీస్ టీమ్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కొత్తకోచ్‌కోసం వేట ప్రారంభించినట్లు టీమ్ వర్గాలు పేర్కొన్నాయి. ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. రజనీకాంత్‌సైతం సన్‌రైజర్స్ వైఫల్యంపై స్పందించాడు. అప్‌కమింగ్‌సీజన్‌లో అయినా మంచి ఆటగాళ్లను తీసుకుని జట్టును పటిష్టంచేయాలనిసూచించారు. ముందుగా హెడ్‌కోచ్‌ను మార్చాలని టీమ్ ఓనర్ కావ్య మారన్ నిర్ణయించింది.కొత్తకోచ్‌గా టీమిండియా మాజీ డాషింగ్‌ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అయితే బాగుంటుందని పంజాబ్‌కింగ్‌స మెంటార్‌గా ఐపిఎల్ ఆడిన ఆతడి అనుభవం జట్టుకు ఉపకరిస్తుందని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. ఆతడితోపాటు టామ్‌మూడీ, రవిశాస్త్రి,మైక్ హెస్సెన్ పేర్లను పరిశీలిస్తోంది. సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌మాత్రం సెహ్వాగ్‌ను కోచ్‌గా నియమించాలని కోరుతున్నారు.

# స్టువర్ట్‌బ్రాడ్‌కు అరుదైన 'నైట్‌హుడ్' హోదా!



**లండన్:** క్రికెట్‌కు కొద్దిరోజులక్రితమే గుడ్‌బై చెప్పిన ఇంగ్లండ్ పేస్‌బౌలింగ్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌కు అత్యున్నత గౌరవం దక్కనున్నది. ప్రపంచ క్రికెట్‌కు ముఖ్యంగా ఇంగ్లండ్‌క్రికెట్‌కు చేసిన సేవలకుగాను బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలనియుకెప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్ ఎంపిలంతా బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారని తేలింది. క్రికెట్ అభిమానులు, సాధారణప్రజలనుంచి కూడా ఈ డిమాండ్ ఎక్కువ ఉంది. బ్రాడ్‌నైట్‌హుడ్‌కు అర్హుడని యుకె ఆల్‌పార్టీ పార్లమెంటరీ గ్రూప్‌కూడా తీర్మానించింది. అందుకు ఆదేశప్రధాని రిషిసునక్‌కూడా సుముఖంగానే ఉన్నారని తేలింది. బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇస్తే ఆతని పేరుకు ముందు సర్ వచ్చి చేరుతుంది. క్రికెట్‌లో అతితక్కువమందికే ఈ గౌరవం దక్కింది. సర్‌బిరుదును ఇంగ్లండ్‌ఆటగాడు ఫ్రాన్సిస్ ఎడెన్ లేసీ, ఆసీస్ ఆటగదాడు డాన్‌బ్రాడ్‌మన్, జాక్ హాబ్స్, లెన్ హటన్; రిచర్డ్ హ్యాడ్లీ, గ్యారీసోబర్స్, కర్ట్‌లీ,ఆంబ్రోస్, ఆలిస్టర్‌కుక్, ఆండ్రూ స్ట్రాస్ వంటి పలువురుక్రికెట్ దిగ్గజాలకు నైట్‌హుడ్ లభించింది. భారత క్రికెటర్లలో విజయనగరం మహారాజ్‌కుమార్‌కు నైట్‌హుడ్ దక్కినప్పటికీ క్రికెటేతర కారణాలచేత ఈ గౌరవం లభించింది. యాషెస్ 2023 చివరి టెస్ట్‌మూడోరోజు ఆటలోనే స్టువర్ట్ బ్రాడ్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెల్లడించాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలిరెండు టెస్ట్‌లు ఓడిపోయి వెనుకబడినా తర్వాత అనూహ్యంగా పుంజుకుని 2-2తో డ్రాచేసుకుంది.

# నేనేమీ ఇప్పట్లో రిటైర్‌కాను!

## అమెరికాలో హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ టెస్ట్ వన్డేజట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలేదని క్లారిటీ ఇచ్చాడు. 36ఏళ్ల రోహిత్‌పై కొంతకాలంగాపుకార్లు షికార్లుచేస్తున్నాయి. ఎవరికితోచిన విధంగా వారు హిట్‌మాన్ రిటైర్మెంట్‌పై వ్యాఖ్యలుచేసారు. హిట్‌మ్యాన్ తాజాగా అమెరికాలో జరిగిన ఒక కార్యక్రమంలో తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలతేదని, అన్నాడు. అంతేకాకుండా వచ్చే ఏడాది అమెరికా, కరీబియన్ దీవుల్లోజరిగే టి20 ప్రపంచకప్‌కూడా అందుబాటులో ఉంటానని చెప్పకనే చెప్పాడు. ఇది తెలిసి ఆతని అభిమానులు సంబరపడుతున్నాడు. రోహిత్ క్లారిటీ ఇచ్చిన విడియో ఇపుడు నెట్టింట చక్కర్లుకొడుతోంది. గత ఏడాది టి20 వరల్డ్‌కప్ తర్వాత రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లీకూడా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. రోహిత్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీలకు పరిమితం అయిన నేపథ్యంలో హార్ధిక్ పాండ్యా భారత టి20 జట్టు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ విరాట్‌లు టి20లకు రిటైర్మెంట్‌ప్రకటించకపోయినా సెలక్టర్లు వారిని ఎంపికచేయకుండాయువ క్రికెటర్లకు ఛాన్స్‌లిస్తున్నారు. విండీస్‌లోని టి20 సిరీస్‌కు కూడా సెలక్టర్లు వీరిద్దరినీ ఎంపికచేయకపోవడం గమనార్హం.

# రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత్ జెర్సీతోనే ఉంటా

## మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్



**న్యూఢిల్లీ:** మణికట్టు మాంత్రికుడిగా పేరున్న యుజ్వేంద్ర చాహల్‌కు ఇటీవల ఛాన్స్‌లు తక్కువవుతున్నాయి. టీమిండియా తోపాటు కొనసాగుతున్నా తుదిజట్టులో చోటు సాధించలేకపోతున్నాడు. రిజర్వు బెంచ్‌కేపరిమితం అయిపోతున్నాడు. తాజాగా విండీస్‌తో వన్డేసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. అయితే టి20 సిరీస్‌లోని తొలిమ్యాచ్‌లో ఆడే ఛాన్స్ వచ్చింది. మూడు ఓవర్లు వేసి కీలకమైన ఓపెనర్ల వికెట్లను చాహల్ పడగొట్టి సత్తాచూపించాడు. విండీస్‌తో రెండో టి20 మ్యాచ్‌లో ఆశతో ఉన్నాడు. క్రికెట్ అంటే జట్టుగా ఆడాల్సి ఉంటుందనిచ చెస్ మాదిరిగా ఒక్కరే ఆడరని చాహల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. జట్టుకూర్పు మా తొలిప్రాధాన్యం . ఇందులో కొత్తేమీలేదు. లోయర్ ఆర్డర్‌లో ఏడోస్థానంలో రవీంద్రజడేజా అక్స‌ర్‌పటేల్‌లు వస్తారు. జట్టులోముగ్గురు స్పిన్నర్లు ఉండాలంటే పిచ్‌పరిస్థితి అందుకు తగ్గట్టు ఉండాలి. ప్రస్తుతం కుల్‌దీప్‌యాదవ్‌కు ఛాన్స్‌వచ్చింది. నాకు ఎప్పుడు ఛాన్స్‌వచ్చినా నా సత్తా చూపించేందుకు యత్నిస్తా. ఖాళీగా ఉండను. నాప్రాక్టీస్‌చేస్తూనే ఉంటా. మేం ప్రొఫెషనల్ ఆటగాళ్లం. సుమారు రెండునెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నా. మొన్న ఐపిఎల్‌లో ఆడా. ఎవరైనాసరే రెండు సిరీస్‌లకు ఎంపికయి పక్కన ఉంటే ఆతడు జట్టునుంచి దూరం అయినట్లు కాదు. నేను సంతోషంగానే ఉన్నా. జట్టులోని 15 మందిలో 11 మంది మాత్రమే బరిలోకి దిగుతారు. నేను ఆడినపుడు కుల్‌దీప్‌కు ఛాన్స్‌రాలేదు. ఇపుడు ఆతడు ఆడుతున్నాడు. తుదిజట్టులో లేకుండా రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత జెర్సీ వేసుకునే ఉంటానని అన్నాడు. నలుగురి కెప్టెన్సీలో ఆడాలనని, దోనీ పెద్దన్నకాగా తర్వాత విరాట్;రోహిత్‌లు వచ్చారని, ఇపుడు హార్ధిక్‌నాయకత్వంలో ఆడుతున్నట్లు చాహల్‌చెప్పాడు.

# బచ్చాగాళ్లను పంపించమని మేం కోరలేదే..!

## నెటిజన్ల ట్రోలింగ్‌పై కెప్టెన్ మహ్మద్ హ్యారిస్



**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 టైటిల్‌ను పాకిస్థాన్ ఏ గ్రూప్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే. భారత్‌ఏ కేటగిరీతో జరిగిన ఫైనల్‌లో 128 పరుగుల భారీ తేడాతో పాక్ ఏజట్టు గెలిచింది. అయితే ఈమ్యాచ్‌లోపాకిస్థాన్ అడ్డదారిలో విజయం సాధించిందని భారత ఫ్యాన్స్ మండిపడ్డారు. జట్టులో 20-23 ఏళ్లకుర్రాళ్లు ఉంటే పాకిస్థాన్, శ్రీలంక జట్లు మాత్రం అంతర్జాతీయ క్రికెట్ ఆడిన 30 ఏళ్ల ప్లేయర్లను ఆడించారని ఆరోపించారు. ఎమర్జింగ్ ఆసియా కప్ ఫైనల్‌లోసెంచరీతో చెలరేగిన తయ్యబ్ తాహిర్‌వయసు 30 ఏళ్లు అని ఆతడు పాకిస్థాన్‌తరపున మూడు అంతర్జాతీయ టి20లు కూడా ఆడాడని భారత అభిమానులు గణాంకాలతోసహా బయటపెట్టారు. ఈ విమర్శలపై పాకిస్థాన్ ఏ టీమ్ కెప్టెన్ మహ్మద్ హారిస్ ఘాటుగా స్పందించాడు. పిల్లల బచ్చాగాల్లను ఎవరు పంపించమన్నారని ప్రశ్నించాడు. అయితే తమకంటే భారత కుర్రాళ్లకే ఎక్కువ అనుభవం ఉందన్నాడు. మేం ఎమర్జింగ్ ఆసియాకప్ గెలిచిన తర్వాత చాలామంది మా గెలుపును ఎగతాళిచేసారన్నాడు.

సీనియర్లతో బరిలోకి దిగి గెలిచారని ట్రోల్‌చేసారని, వాళ్లందరినీ ఒక్కటే అడుగుతున్నా మేం పిల్ల బచ్చాలను పంపించమని చెప్పలేదే ఇంకా మా జట్టులో చాలామందికి అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుబశం ఉందని చెపుతున్నారు. మేం ఎన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాం? సయీం ఐదు మ్యాచ్‌లు ఆడితే నేను ఆరుమ్యాచ్‌లు ఆడాను అని అన్నాడు. టీమిండియా కుర్రాళ్లు సుమారు 260 ఊఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడారు.అది ఎవ్వరూ పట్టించుకోరా అని హ్యారీస్ ఘాటుగా స్పందించాడు. 20 ఏళ్ల యశ్‌ధుల్ కెప్టెన్సీలోని భారత్ ఏజట్టు అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. చివరిలీగ్‌మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌ను చిత్తుచేసింది. కానీ ఫైనల్‌లో మాత్రం ఒత్తిడిని అధిగమించలేకపోయింది. టాస్ గెలిచి బౌలింగ్ తీసుకోడంతోపాటు రాజవర్ధన్ హంగర్గేకర్‌నోబాల్ వేయడం టీమిండియా గెలుపును దెబ్బతీసింది.

# ఆస్ట్రేలియా టోర్నీలో రన్నరప్‌గా ప్రణయ్

## చైనా షట్లర్ చేతిలో ఫైనల్స్‌లో ఓటమి



**సిడ్నీ:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్‌ప్రణయ్ తీవ్ర నిరాశపరిచాడు. చైనా షట్లర్ వాంగ్ హాంగ్‌యాంగ్‌చేతిలోపోరాడి ఓడిపోయాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోప్రణయ్ 9-21, 23-21, 20-22 తేడాతో వాంగ్ హాంగ్‌చేతిలో పరాజయం చెందాడు. వరుసగా రెండో బిడబ్ల్యుఎఫ్ టైటిల్‌నెగ్గే అవకాశం జారవిడుచుకున్నాడు. సుమారు 90 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌పోరులోప్రణయ్ ఆఖరి క్షణం వరకూ పోరాడాడు. తొలిసెట్‌లోచైనా షట్లర్ ఆధిపత్యం చెలాయించడంతో ప్రణయ్ కనీస పోటీ ఇవ్వలేక 9-21తో ఓటమి పాలయ్యాడు. రెండోసెట్‌లో పుంజుకున్న ప్రణయ్‌చైనా షట్లకు పోటీ ఇచ్చాడు. ఈగేమ్‌లో చివరకు 23-21తేడాతో విజయం సాధించాడు. దాంతో నిర్ణయాత్మక సెట్‌లోప్రణయ్ అదే జోరుచూపించినా చివరకు ఓటమి తప్పలేదు. 19-17తో ఆధిక్యంలోనిలిచిన ప్రణయ్‌ను చైనా షట్లర్ అధిగమించాడు. ఒకదశలో వాంగ్ 20-20స్కోరుతో సమంచేసాడు. అక్కడినుంచి నువ్వానేనా అన్నట్లు ఇద్దరు షట్లరు పోటీపడ్డారు.వరుసగా రెండు పాయింట్లను ఖాతాలోవేసుకున్న చైనా షట్లర్ 22-20 స్కోరతో గేమ్‌తోపాటు టైటిల్‌కూడా సాధించాడు. మేలో జరిగిన కౌలాలంపూర్ మలేషియా మాస్టర్స్ సూపర్500 టోర్నీలో వాంగ్‌హాంగ్‌యంగ్‌ను ఓడించి ప్రణయ్ విజేతగా నిలిచాడు. కానీ ఈసారి అతడిపైనే ఫలితం సాధించలేకపోయాడు.

# పోస్టాఫీస్‌ల్లోనే అధిక వడ్డీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** గత కొన్ని త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాల వడ్డీరేట్లు గణనీయంగా పెరిగాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే పోస్టాఫీస్ టైమ్ (పిఒటిడి)డిపాజిట్ల వడ్డీ రేటు కూడా 2023 జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి 7.5



శాతానికి చేరుకుంది. ఈ సమయంలో ప్రధాన ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు 7నుంచి 7.25 వడ్డీరేటును అందిస్తున్నాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మెరుగైన రాబడి కోసం మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ అనేది బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల మాదిరిగానే ఉంటుంది. మీరు ఒక నిర్దిష్ట కాలానికి స్థిర వడ్డీ రేటుతో డబ్బును పెట్టుబడి పెట్టాలి. ముందుగా నిర్ణయించిన రాబడిని పొందుతారు. ప్రభుత్వ మద్దతుతో, పోస్టాఫీసు టర్మ్ డిపాజిట్‌లోని డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీరేటును పొంద వచ్చు. 7.75 శాతం వడ్డీ రేటుతో ఐదేళ్ల పిఒటిడి అందించే దాని కంటే డిసిబి బ్యాంకు మాత్రమే 0.25 శాతం ఎక్కువ అందిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు ఐదు సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిల పై 7.25 శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎస్‌బిఐ 6.5శాతం వడ్డీ రేటును అందిస్తుంది. చాలా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఐదేళ్ల ఎఫ్‌డిల కంటే ఐదేళ్ల పోస్టాఫీస్ టర్మ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడితే సాపేక్షంగా ఎక్కువ వడ్డీని పొందుతారు. ఐదు సంవత్సరాల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లలో వడ్డీ త్రైమాసికానికి లెక్కిస్తారు. దరఖాస్తును సమర్పించడం ద్వారా వార్షిక వడ్డీని ఖాతాదారుని పొదుపు ఖాతాలో జమ చేయవచ్చు. ఆన్‌లైన్‌లో పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ తెరవడానకి, మీరు ఇండియా పోస్ట్‌లో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉండాలి. లేకపోతే మీరు ఏదైనా పోస్టాఫీస్‌లో ఖాతాను పోస్టాఫీసులో డిపాజిట్‌తెరవడానికి మీరు భారత దేశ నివాసి అయి ఉండాలి. 10యేళ్లు పైబడిన మైనర్ తన పేరు మీద పోస్టాఫీసులో ఖాతాను తెరవవచ్చు. ఐదేళ్ల పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ముందస్తుఉపసంహారణ ఎంపిక అందుబాటులో లేదు. కాబట్టి ఒకసారి పెట్టుబడి పెడితే, మీ డబ్బు ఐదేళ్ల పాటు లాక్‌అయి ఉంటుంది.

# 10% పెరిగిన స్మార్ట్‌ఫోన్ల గిరాకీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత్ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ ఈ యేడాది ప్రథమార్థంలో 6.4 కోట్ల యూనిట్ల సరఫరాతో 10శాతం వృద్ధిని నమోదు చేసిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) గణాంకాలు వెల్లడించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ల ఎగుమతు లు 3.4 కోట్ల యూనిట్లతో 3శాతం క్షీణించాయి. 16వేల రూపాయల కంటే తక్కువ ధర కలిగిన స్మార్ట్ ఫోన్ల వాటా గతేడాది 70శాతం నుంచి ఈ సారి 65శాతానికి తగ్గాయి. మిడ్-రేంజ్ విభాగం అంటే రూ.16వేల నుంచి 32 వేల రూపాయలలోపు మధ్య ఖరీదైన స్మార్ట్‌ఫోన్ల వాటా 22శాతంతో ఫ్లాట్‌గా ఉందని, మిడ్-టూ-హై-ఎండ్ విభాగం అంటే రూ.32 వేల నుంచి రూ.50వేలలోపు ఉన్న స్మార్ట్‌ఫోన్ల వాటా 5శాతంతో 34శాతం వృద్ధి చెందింది. రూ.50వేల కంటే ఎక్కువ ఖరీదైన ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల వాటా అత్యధికంగా 75శాతం వృద్ధి చెంది 9శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. సులభరీతిన ఫైనాన్స్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ యేడాది ద్వితీయార్థంలోనూ వృద్ధి మరింత పుంజుకుంటుందని ఐడిసి ఇండియా ప్రతినిధి ఉపాసన జోషి పేర్కొన్నారు. శాంసంగ్, వివో, వన్‌ప్లస్ 54శాతం వాటాతో 5జి విభాగంలో ముందు వరుసలో ఉండగా, ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 13, వన్‌ప్లస్ నార్డ్ సిఇ3 లైట్ ఈ త్రైమాసికంలో అత్యధిక డిమాండ్ ఉన్న 5జి ఫోన్‌లుగా నిలిచాయి.



# ఉద్యోగులకు సేల్స్ ఫోర్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన శ్రామిక శక్తిలో 10 శాతాన్ని తొలగించనున్నట్లు ప్రముఖ దిగ్గజ సంస్థ సేల్స్ ఫోర్స్ ఈ యేడాది ప్రారంభంలోనే ప్రకటించింది. అయితే ఈ నిర్ణయం 7వేల మందిపై ప్రభావం చూపింది. ఇందుకు అదనంగా 2 గంటల సుదీర్ఘ విడియో కాల్ అనంతరం తాజాగా 50 మంది సేల్స్, కస్టమర్ సక్సెస్ టీమ్ ఉద్యోగులపై వేటు వేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ లేఆఫ్స్ ఇక్కడితో ఆగవని తెలుస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 8వేల మందికి ఉద్వాసన పలకాలని సేల్స్ ఫోర్స్ భావిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే ఈ తొలగింపులు కేవలం యుఎస్‌లోనా లేదా ఇతర దేశాలకూ విస్తరిస్తాయా అన్న ప్రశ్నకు మాత్రం కంపెనీ ప్రతినిధులు స్పందించలేదు. గతంలో తొలగించిన వారికి కంపెనీ మంచి సపరేషన్ ప్యాకేజీని అందించి మద్దతిచ్చినట్లు ఇండస్ట్రీ నిపుణులు గుర్తుచేస్తున్నారు. యుఎస్‌లో లేఆఫ్స్ బాధితులకు దాదాపు 5 నెలల జీతం, ఆరోగ్య బీమా సహా కెరీర్ బిల్డప్ కోసం ఇతర ప్రయోజనాలు అందించింది. కాగా భవిష్యత్తులోనూ ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలకు అనుగుణంగా మంచి ప్యాకేజీతో ఉద్యోగులను సేల్స్ ఫోర్స్ సాగనంపుతుందని భావిస్తున్నారు.




# కొత్త మార్కెట్లకు ఎగుమతులపై దృష్టి: జిజెఇపిసి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** డిమాండ్ పుంజుకోవడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో భారత రత్నాభరణాల ఎగుమతులు మెరుగుపడతాయని జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) వెల్లడించింది. ఎగుమతులను విస్తరించేందుకు వియత్నాం, కంబోడియా, థాయిలాండ్, మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంకలతో సహా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎగుమతులను ప్రభావితం చేశాయి. అమెరికా, యూరప్‌లలో పండుగ డిమాండ్ కారణంగా ఈ యేడాది ద్వితీయార్థంలో ఎగుమతులు ఊపందుకుంటాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం కొత్త ఎగుమతి మార్కెట్లపై దృష్టి సారించామని కూడా అన్నారు.



ఇండియా ఇంటర్నేషనల్ జ్యుయెల్లరీ షో (ఐఐజెఎస్) ఈ నెల 3-7వ తేదీనమధ్య ఐదు రోజుల పాటు జరగనుంది. 65 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 50 వేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనావేస్తున్నట్లు షా పేర్కొన్నారు.

## వాణిజ్యం

# ఐపిఒకు ఐటిసి హోటల్స్!

**ముంబై, ఆగస్టు 6:** ఐటిసికి చెందిన హోటళ్లను త్వరలో స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించారు. ఆగస్టు 14న జరగనున్న బోర్డు సమావేశంలో తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఒక నివేదిక పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనలను అనుసరించి స్టాక్ ఎక్ఛేంజీలో లిస్ట్ కానున్నట్లు జులై 24న ఒక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఇది కార్యరూపం దాల్చడానికి దాదాపు ఆరు నుంచి తొమ్మిది నెలల సమయం పట్టనుంది. ఆగస్టు 14న జరిగే మీటింగ్‌లో విభాగాల వారీగా రాబడి, ఆస్తులు, స్టాండ్‌లోన్ ఆదాయం మొదలగు వాటిని పరిగణలోకి తీసుకుని లిస్టింగ్ గురించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో బోర్డు సభ్యులు ఉన్నారు. ఐటిసి తన హోటల్స్ వ్యాపార విభజనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రతిపాదిత పునర్నిర్మాణం వేగంగా విస్తరిస్తున్న హోటల్ వ్యాపారంలో సరైన మూలధనంతో మరిన్నిపెట్టుబడులను సాధించడానికి ఇది మరింత ఉపయోగపడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఐటిసి దాని పోర్ట్‌ఫోలియోలో 120కిపైగా హోటల్స్‌ను కలిగి ఉంది.



# 10 కోట్లకు చేరువగా నిర్మాణ రంగం కార్మికులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని నిర్మాణ రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 2030 నాటికి 7.06 కోట్ల నుంచి 10 కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక వెల్లడించింది. ఈ దశాబ్దం చివరి నాటికి నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికుల వాటా 9.7 శాతం నుంచి 10.5శాతానికి పెరుగుతుంది. నివాస మార్కెట్లో డిమాండే ప్రధానంగా దేశీయ స్థిరాస్తి రంగం వృద్ధికి దోహదపడుతుంది. దాంతో పాటు కమర్షియల్, రిటైల్, ఆతిథ్య, వేర్‌హౌసింగ్ విభాగాలు మద్దతిస్తున్నాయి. పెరుగుతున్న జనాభా నుంచి వస్తున్న గిరాకీని తీర్చేందుకు నిర్మాణాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న డిమాండ్‌తో నైపుణ్యం ఉన్న కార్మికుల కోసం డెవలపర్లు, నిర్మాణ సంస్థలు, కన్సల్టింగ్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మాణ రంగానికి అవసరమైన ఉపాధి అవసరాన్ని తీర్చేందుకు దేశంలో అధిక జనాభా కీలక ప్రయోజనకారిగా ఉంది. అయితే నిర్మాణ సంబంధిత విద్యా నేపథ్యం ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అందించడం పరిశ్రమలో పెద్ద సవాలుగా ఉందని వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.